
# శ్రీభావనామహర్షి మాహాత్మ్యము

(మార్కండేయ మహర్షి యజ్ఞపుత్రుడు భావనామహర్షి -
సూర్యభగవానుని పుత్రిక శ్రీభద్రావతి అమ్మవారు)



రచయిత
కీ॥ శే॥ కాకితము గోవిందదాసకవి
పాడిపేట - తిరుపతి



# శ్రీభావనామహర్షి మాహాత్మ్యము

(మార్కండేయ మహర్షి యజ్ఞపుత్రుడు భావనామహర్షి-
సూర్యభగవానుని పుత్రిక శ్రీభద్రావతి అమ్మవారు)


రచన

కీ॥శే॥ శ్రీకాకితము గోవిందదాసకవి

పాడిపేట, తిరుపతి.



తిరుపతి

2013.

శ్రీభావనామహర్షి మాహాత్మ్యము

ప్రథమ ముద్రణ : 2013

ప్రతులు : 1000

వెల : రూ. 100/-

This Book has been published with the
Finance assistance of
**Tirumala Tirupati Devasthanams, Tirupati**


ప్రతులకు :

1) అఖిలభారత మార్కండేయ పద్మశాలీ అన్నసత్రం
10-128-7, వి.వి.నగర్, చిత్తూరు బైపాస్ రోడ్డు,
తిరుచానూరు, తిరుపతి - 517 503
సెల్ : 9491310299

2) శ్రీభద్రావతీసమేత భావనామహర్షి దేవాలయం,
తిరుచానూరు సమీపం,
పాడిపేట, తిరుపతి - 517 503
సెల్ : 98668 55536

డి.టి.పి.
శ్రీవారి గ్రాఫిక్స్, తిరుపతి.
సెల్ : 99484 34277

ముద్రణ
అరుణోదయ ఆఫ్‌సెట్ ప్రింటర్స్,
సీతారాంపురం, విజయవాడ-2
ఫోన్: 9949945599



ఈ గ్రంథం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆర్థిక
సహాయంతో ముద్రించబడినది.

ఈ గ్రంథ ముద్రణ అనంతరం వచ్చే విమర్శలకు, చట్టరీత్యా
తీసుకునే చర్యలకు గ్రంథసేకరణకర్తగా మాదే బాధ్యత.

శ్రీమతి బిట్రా మునెమ్మ, కృష్ణయ్య
సెల్ నెం. 94913 10299



# నివేదన

డా॥ సముద్రాల లక్ష్మణయ్య
తిరుపతి.

పవిత్రాత్మ స్వరూపులారా!

'సుకవితా యద్యస్తి రాజ్యేన కిమ్?' అన్నట్లు మంచి కవిత్వం ఉంటే రాజ్యాధికారంతో పనిలేదు. రాజ్యాధికారం వ్యక్తికి సౌఖ్యాన్ని కల్గించవచ్చు. కాని సత్కవిత్వం దానిని మించిన ఆత్మానందాన్ని ప్రసాదిస్తుంది.

అనంతమైన కాలంలో ఎందరో కవు లుద్భవించారు. ఎన్నో కావ్యాలు వ్రాశారు. ఉత్తమరచనలు చేసిన వాల్మీకి వ్యాసాదుల కీర్తి చిరస్థాయిగా నిల్చిపోయింది.

కవితాశక్తిని సద్విషయాలను వివరించడానికి ఉపయోగించాలే కాని అసద్విషయాలకై వినియోగించరాదు. కవి సమాజానికి మార్గదర్శకుడు కావాలి. అతని కావ్యం పాఠకులలోని జాడ్యాన్ని తొలగించి చైతన్యం సమకూర్చాలి.

కొందరు కవులు భగవంతు డిచ్చిన కవితాశక్తిని భగవత్పరమైన విషయాలను వర్ణించడానికే వినియోగిస్తారు. ఇది ఉత్తమ పద్ధతి. నేరుగా భగవంతుణ్ణి వర్ణించకున్నా భగవదంశ సంభూతులైన మహనీయులను వర్ణించే కవిత్వం కూడా ప్రశస్తి కెక్కుతుంది.

**యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా ।**
**తత్తదేవావగచ్ఛ త్వం మమతేజోఽంశసంభవమ్ ॥**

అని గీతలో భగవద్వచనం. ఐశ్వర్యం, సౌజన్యం, ఉదాత్తత, లోకోత్తర గుణాలు గలవారు భగవదంశ సంభూతు లనడంలో సందేహంలేదు. అట్టి

లోకారాధ్యులై లోకానికి మార్గదర్శకులైన మహాపురుషుల చరిత్రలను వర్ణించే కవులు ధన్యులు.

సప్తర్షులను గూర్చి మనం పురాణాలలో చదువుతున్నాం. వారి గోత్రాలలో జనించినవారి వంశక్రమాలను గురించి గూడా విన్నాం. ఈ వంశాలు, వంశానుచరిత్రలూ గ్రంథస్థాలైనప్పుడే భావితరాలవారు ఆ గ్రంథాలను చదివి శ్రేయస్సు పొందగలరు. అట్టి గ్రంథాలు సద్గ్రంథాలుగా ఖ్యాతి పొందుతాయి.

**'శూరుల జన్మంబు సురల జన్మంబు**
**ఏఱుల జన్మంబు నెరుగంగ నగునె?'**

అన్నట్లు శూరులు, ఏరులు, దేవతలు ఎక్కడ జన్మించి ఎట్టి చరిత్ర సృష్టిస్తారో తెలియదు. ఈ జాబితాలో కవులను గూడా చేర్చాలి. ఏకవి ఎక్కడ జన్మిస్తాడో, ఎలాంటి లోకోత్తరమైన కార్యం రచిస్తాడో ముందు ఊహించలేము. కాని ఆ మహానుభావుడు పుట్టి లోకానికి సదా ఉపాసింప దగిన రామాయణాది రచనలను చేసినప్పుడు లోకమంతా అతణ్ణి గుర్తిస్తుంది, ఆరాధిస్తుంది.

భారతీయులందరూ ఋషుల వంశంలో జన్మించినవారే. అందుకే మనవారు తమ తమ గోత్రాలను ఋషుల సంబంధం కలవిగా పేర్కొంటుంటారు.

'మన వంశానికి మూలపురుషుడు ఒక ఋషి' అన్న భావన కల్గినప్పుడు మానవులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆత్మవిశ్వాసం కలవారు ఎట్టి ఘనకార్యాన్నైనా సాధించగలరని శ్రీవివేకానందస్వామి పదే పదే చెప్పేవారు.



భారతీయులలో పద్మశాలికులస్థులవంశానికి మూలపురుషుడు భావనామహర్షి. బ్రహ్మ నిర్దేశంతో మార్కండేయమహర్షి ఆచరించిన యజ్ఞంలో ఈ ఋషి జనించాడు. వస్త్రాల సృష్టికర్తగా ఈ ఋషి ప్రసిద్ధుడు.

కూడు, గుడ్డ, గూడు – ఈ మూడూ మనిషి ముఖ్యావసరాలు. ఇందులో కూడు ప్రాణరక్షణకూ, గుడ్డ మానరక్షణకూ, గూడు శీతాతపాల నుండి రక్షణకూ అవసరమై ఉన్నాయి.

వస్త్రాలు మానరక్షణకు మాత్రమే కాక సౌందర్య పోషణకు గూడా ఉపకరిస్తున్నాయి. వస్త్రధారణలో ఉన్న వైవిధ్యం మనకు తెలిసినదే. రంగురంగుల వస్త్రాలు ప్రకృతిలోని చిత్రవిచిత్ర వర్ణాలు గల పువ్వుల లాగా శోభ కల్గిస్తాయి.

అట్టి వస్త్రాలకు సృష్టికర్తగా విఖ్యాతిగాంచిన భావనామహర్షి వస్త్రధారుల కందరికీ పూజనీయుడే. విశేషించి వస్త్రాలను తయారు చేసే పనిని వంశానుక్రమంగా పాటించే పద్మశాలీయులకు ఆ మునీంద్రుడు పరమారాధ్యుడు.

అంతేకాదు. ఆయన మహాశూరుడు. ఇంద్రాదులకు కూడా అజేయుడైన కాళువాసురుణ్ణి నేల గూల్చిన మహాపరాక్రమవంతుడీ ఋషి. పులులనే తనసైనికులుగా వినియోగించుకొన్న ఘను డీయన.

ఈ ఋషి భద్రావతిని ధర్మపత్నిగా స్వీకరించి గృహస్థధర్మం నిర్వర్తించాడు. ఆ దంపతులకు జనించిన సంతానమే పద్మశాలీయులు. ఇప్పటికీ ఎక్కువమంది ఈ వంశజులు తమ కులవృత్తినే పాటిస్తూ సమాజసేవ కావిస్తున్నారు.

ఇట్టి మహనీయుని దివ్యమైన చరిత్రను ఆ వంశంలోనే ప్రభవించిన శ్రీకాకితము గోవిందదాసకవిగారు రచించడం ప్రమోదావహం. పందొమ్మిదవ శతాబ్దం ఉత్తరరార్ధంలో తిరుపతికి సమీపంలోని 'పాడిపేట' అన్న గ్రామంలో పుట్టిన శ్రీగోవిందదాసకవి సహజకవితా సంపన్నుడు. శారద ఈ కవి ననుగ్రహించింది. శతకాలు, స్తుతులే కాక ఉత్తమ ప్రబంధాలు గూడ రచించగల కవితాశక్తి ఈయనకు స్వాధీనమయింది.

ఈ కవి రచనలలో మూడాశ్వాసాలు గల్గి 900పైచిలుకు గద్యపద్యాలతో రచింపబడిన శ్రీ భావనామహర్షి మాహాత్మ్యం తలమానికమైనది. ఎందరో సమకాలికులైన కవులు పూర్వం ఈ గ్రథంలో ఈ కవీంద్రుని ప్రతిభా వైభవాన్ని వివిధ రీతుల శ్లాఘించి యున్నారు.

యజ్ఞకుండంలో భావనాముని జననం, వస్త్ర నిర్మాణ విద్యను శివానుగ్రహంతో ఆ ముని సాధించడం, భద్రావతిని పరిణయమాడడం, కాళువాసురుని సంహరించడం, భద్రావతీ భావనామునులకు విష్ణుని అనుగ్రహంతో సంతానం కల్గడం, వారిలో వంశనియమాలు ఏర్పడడం మున్నగు విషయాలు ఈ గ్రంథంలో వర్ణించబడినాయి.

ప్రబంధలక్షణాలలో ముఖ్యమైన నగరవర్ణన, ప్రకృతివర్ణన, సూర్యోదయ, సూర్యాస్తమయ చంద్రోదయవర్ణనలు, వివాహం, సంతానప్రాప్తి ఇత్యాది విషయాలు ఇందులో ఇంపైన కవితా పద్ధతిలో వర్ణించడం వల్ల ఈ గ్రంథానికి ప్రబంధగౌరవం కల్గింది.

కవి సహజంగా ప్రతిభాసంపన్నుడు. దానికితోడు అనేక పూర్వప్రబంధాలలో ఈయనకు గాఢమైన పరిచయమున్నది. పద్యనిర్మాణం ఈ కవికి వెన్నతో పెట్టిన విద్య.



పురాణాలలో ఉన్న మూలకథకు పద్మశాలీయులలో ప్రచారంలో ఉన్న కథాంశాలను గూడా జోడించి రచనను ఉదాత్తంగా ఈ కవి తీర్చి దిద్దినాడు. పద్మశాలీయులకే కాక సాహిత్యాభిరుచి గల వారందరికీ ఈ ప్రబంధం పఠనీయమై ఉన్నదనడం సత్యదూరం కాదు.

మధవాంకితంగా రచింపబడిన ఈ ప్రబంధం 1939లో మొదట ముద్రితమైనది. చాలాకాలంనుండీ దీనిప్రతులు లభించడం లేదు.

ఇది గమనించి పాడిపేట గ్రామానికే చెందినవారు, గ్రంథకర్తకు సమీపబంధవులూ అయిన శ్రీకృష్ణయ్యగారు ఈ గ్రంథాన్ని తెచ్చి నాకు చూపారు. నేను పుస్తకం పరిశీలించి అందలి అత్యుత్తమ కవిత్వం చూచి ఆశ్చర్యం పొందాను. మనకు సమీపభూతకాలంలో తిరుపతికి సమీపంలోనే ఇట్టి కవులు ఉత్తమ రచనలు కావించినారన్న విషయం నాకు అమందానందం కల్గించింది.

వెంటనే నేను ఈ గ్రంథం పునర్ముద్రణకు ప్రయత్నించవలసిందిగా కృష్ణయ్యగారిని ప్రేరేపించాను. వారు తి.తి.దేవస్థానం వారి ఆర్థిక సహాయం కోరి అందుకై ప్రయత్నించి సఫలీకృత ప్రయత్నులయ్యారు. వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

కావ్యం పరమరమణీయంగా నడిచింది. అందువల్ల ఎడనెడా ఇందులో కనిపించే భాషాదోషా లేవైనా ఉంటే అవి కవిప్రతిభ ముందు వెలవెల పోతున్నాయి కాన సహృదయులు వాటిని పట్టించుకోవలసిన పనిలేదు.

'పురోభివృద్ధి గోరువారు పూర్వవృత్తాంతమును మరువరాదు' అని మహర్షి సద్గురు శ్రీమలయాళస్వాములవారు చెప్పేవారు. శ్రీగోవిందదాస

కవిగారు తమ వంశానికి మూలపురుషులైన శ్రీమార్కండేయ మహర్షినీ, శ్రీభావనామహర్షినీ, వారి వంశజులనూ విస్మరించకుండా వారి దివ్యచరిత్రను భవ్యమైన రచనతో ప్రబంధం కావించి ధన్యులైనారు.

శ్రీకృష్ణయ్యగారు కూడా ఈ బాటలోనే పయనించి తమ పూర్వుడైన శ్రీగోవిందదాసకవిగారి గ్రంథాన్ని యిలా వెలుగులోకి తెచ్చి కృతకృత్యులయ్యారు.

ఇక పాఠకులు ఈ గ్రంథరాజాన్ని పఠించి చరితార్థు లగుదురుగాక!

మహా మహోపాధ్యాయ
- సముద్రాల లక్ష్మణయ్య
స్పెషల్ ఆఫీసర్
పురాణ ఇతిహాస ప్రాజెక్టు
తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి
11-11-2013.

ఓం
శ్రీరామ

# మాధవవాంకిత మహనీయ ప్రబంధం
# శ్రీభావనామహర్షి మాహాత్మ్యం

**కవి పరిచయం**

ఈ ప్రబంధ రచయిత శ్రీ కాకితము (పాడిపేట) గోవింద దాసకవి. వీరు శారదాదేవి అనుగ్రహం పరిపూర్ణంగా పొందిన మహాభాగ్యకవితాశీలి వీరు మహాపుణ్యక్షేత్రమైన తిరుపతికి సమీపాన గల పాడిపేట వాస్తవ్యులు. క్రీస్తుశకం 1878లో వీరు జన్మించారు. 15 సంవత్సరాలకే ఒక గురుదేవుని అనుగ్రహముతో శారదా మంత్రాన్ని ఉపదేశం పొంది అనతి కాలంలో మంత్రసిద్ధిని పొందిన భాగదీయుడితడు.

**కారణజన్ముడు**

వీరు కారణ జన్ములైన మహాకవుల కోవలోని వారు. అందుచేతనే వీరు బాల్యమునుండి గురువువద్ద విద్యాభ్యాసమనునది చేయకపోయినను అపూర్వరీతిలో సాహిత్యశాస్త్రమంతయునూ - వీరికి కరతలామలకమయి మహాప్రబంధ నిర్మాణమతిసులభతరంగా విరచించుటకు కారణమైనది. "ప్రపేదిరే ప్రాక్తన జన్మవిద్యాః' అని కాళిదాసు మహాకవి చెప్పారుకదా.

**కావ్యమంతటా ప్రబంధ నిర్మాణ చాతుర్యదర్శనం**

మూడాశ్వాసాల ప్రబంధరాజమయిన భావనామహర్షి మహత్మ్యం గ్రంథములో యే ఘట్టాన్ని పరిశోధించినా, నన్నయ్య, తిక్కన, పోతన, శ్రీనాథుడు, పెద్దన్న, రామరాజభూషణ, ముక్కుతిమ్మన మొదలయిన మహాకవుల పద్యభావములతో ప్రకాశించే పద్యరత్నాలు కోకొల్లలుగా కనిపిస్తాయి.

### వీరిరచనలు పలు విధాలు

శతకాలు-నాటకాలు-గేయాలు-నీతిశాస్త్రాలు, ప్రబంధాలు మొదలైనవి వారి ప్రతిభా పాటవాల నైపుణిని ప్రసన్నంచేస్తాయి. శ్రీవేంకటేశ్వర శతకము 108 దృష్టాంతాలంకారసంశోభిత పద్యాలతో కవి ప్రతిభా పాండిత్యాలకు దర్పణమై నిలిచింది. ఈ శతకం తిరుమల తిరుపతి దేవస్థానం తాత్పర్యాది విశేషాలతో మరల పునర్ముద్రణ చేస్తున్నారు. ఆ శతకం ఎంత కవితా ప్రౌఢిమ కలదో, ఎంతగా జనాదరణ పొందిందో ఆ ముద్రణ విషయం మనకు తేటతెల్లంచేస్తూ వుంది. ఆ శతకం 5 గంటల సమయం సి.డి.గా ఈ పీఠికా రచయితనయిన నాచే ఉపన్యాసము చెప్పబడి ఆయా ప్రసార సాధనాల ద్వారా బహుళ ప్రజాదరణ పొందుతూ వుంది. ప్రపంచ తెలుగు మహాసభలలో అమాత్యధీమణి శ్రీమతి గల్లా అరుణకుమారిగారి సువర్ణ హస్తాలతో ఆ సి.డి. ఆవిష్కరింపబడటం కూడ కవిగారి కవితామాహాత్మ్యము తప్ప అన్యంకాదు.

### నాటకాలు

ఇక బలగరుడ-సత్యగర్వాపహరణ-పురూరవ, పద్మావతి వివాహ మహోత్సవాద్యనేక నాటకంబులు, వీరు రచించి ప్రదర్శింప చేసినారు. అభినయ కళలలో కూడా వీరికి అభినివేశము మెండుగా కలదు.

### భజనగీతాలు

శ్రీవేంకటేశ-శ్రీరామచంద్ర-శ్రీపద్మావతీ, సీతాదేవి మొదలైన విష్ణు పారవశ్యాన్ని బోధించే దేవతా మూర్తులపై వీరు రచించిన భజన గీతాలు పరమ రమణీయమై జనాదరణ పొందాయి.



### మహారాజావారితో స్నేహం

ఈ మహాకవి కార్వేటినగర మహాసంస్థానాధీశులు రాజా సర్వోత్తమ తిరుమలేంద్రరాజువారి సత్కార పురస్కారాలు పొంది వారితో వేటకు కూడా వెంటవెళ్ళే మహాస్నేహితుడిగా గౌరవాన్ని పొందినారని పెద్దలు పాడిపేటలో ఇప్పటికీ వివరిస్తూంటారు. ఈ కవిని గూర్చి మహిమలు కూడా కొన్ని పరంపరగా ప్రచారములో వున్నాయి. అబక కాలడం, పొగరుబోతైన ఒక తుంటరి గుర్రంమీద నుండి పడి చనిపోవడం ఆసక్తికరమైన సంఘటనలు పాడిపేట పెద్దలు చెపుతున్నారు. మహనీయుల విషయాలు కొన్ని అసాధ్యాలుగా మనకు కనిపిస్తాయి. కొన్ని జరిగిన దాఖలాలు నమ్మకతప్పదు. దానికి వారు ఏ బడులలో చదువులు చదువుకోకుండానే అనేక మహాకావ్యాలు రచించడం అబ్బురపరచే విషయం కదా మరి. దైవానుగ్రహం ఎంతటి అసాధ్యాన్నాయినా సుసాధ్యం చేస్తుంది. దానికి వీరు ప్రథమ ఉదాహరణ పాత్రులౌతారు.

### ఇక ఈ ప్రబంధ విషయం

ఈ గ్రంథములో కథకు ప్రధాన నాయికా నాయకులు భద్రావతీ భావనా మహర్షులు. వీరు వస్త్ర నిర్మాతలలో ఒకరైన పద్మశాలీయ బహూత్తముల వంశానికి మూలపురుషులు. లోకాలోక వాసులందరికీ దిగంబరదోషాన్ని పోగొట్టి వస్త్రదాతలయినవారు.

### భావనామహర్షి

ఈ మహర్షి సాక్షాత్ శ్రీమన్నారాయణుని ప్రధానాంశ సంభూతులై జన్మించినవారు. సూర్యభగవానుని పుత్రిక అయిన భద్రావతిని వివాహమాడారు. వీరికి కలిగిన సంతతి నుండి పద్మశాలీయుల కులం ఏర్పడింది.

**పద్మావతి అమ్మవారికి పుట్టింటివారు**

పద్మశాలీయులకు తిరుచానూరు పుణ్యక్షేత్రంలోని శ్రీపద్మావతి అమ్మవారు కులదేవత. అమ్మవారికి పుట్టింటివారుగా ప్రఖ్యాతిపొంది యిప్పటికి అమ్మవారి బ్రహ్మోత్సవాలకు పుట్టింటి పట్టుచీరలు కైంకర్యంగా యిచ్చే గౌరవం ఆ కులంవారు కలిగి యున్నారు. వారు అమ్మవారికి సభక్తికంగా యిచ్చే పుట్టింటి సారెతో వారు మొదటి పూజాకైంకర్యాలతో అమ్మవారి అతిపవిత్రమై బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయంటే ఇంక ఆకులంవారికి పూజ్యగౌరవార్హతలు వేరే మాటలలో వివరింపపనిలేదు.

**చదువుతుంటే ఎంతో ఆసక్తి కలిగించే కథలు ఎన్నో**

ఈ ప్రబంధములో వారి వంశానికి మూలపురుషుడైన భావనామహర్షి చరిత్ర మరియు వారు సర్వదేవతలకూ అన్ని లోకాలకూ వస్త్ర ప్రదాతృత్వం మొదలయిన ఆసక్తికరమయినవిషయాలు ఈ ప్రబంధం చదివి మనం తెలుసుకోవచ్చు.

**ఫణితపు నాగభూణష కవిమదనూరుఒంగోలు జిల్లా**

భావింపంగ ప్రశస్తగ్రంథచయముల్భాసిల్లగా వ్రాసియెం
తో వా క్రొవ్విడిమరాజమన్ననలచేతో మోమున్ బొంది రా
జీవాక్షున్మదిలోన నిల్పి సతమున్ సేవించుచున్నట్టి
గోవిందాఖ్యకవీంద్రుబ్రోచు కరుణన్ గోపాల కృష్ణుండిలన్.

**కార్యంపూడి నాగేంద్రుడు- పేరాల-ప్రకాశం జిల్లా.**

ఎందరో పూర్వ కవులు నింపగు కావ్యములన్ రచించి రా
చందము నీ ప్రబంధమున సన్ను డతవర్ణనలాది లక్షగా
నందప్రభావ సంపదలు నా మది మెచ్చగ వ్రాసితీవు గో
వింద కవీంద్ర నీకవిత విశ్వమునం జిరకీర్తిగాంచెదున్



చేనేత వృత్తిలో - వస్త్ర నిర్మాణంలో కోటానుకోట్ల కార్మికులు శ్రామికులు చాలా మందియున్నారు. వారంతా నేత కార్మికులుగా పరిగణింపబడుతున్నారు. కాని వారిలో అసలయిన నైపుణ్యం గల నేతకళాకారులు కొందరున్నారు. వారిలో పేర్కొనదగిన మొదటివారు పద్మశాలీయులు, దేవాంగులు వీరిద్దరకూ ఆయా సంకల్ప పరంగా పురాణాలననుసరించి శైవము, వైష్ణములని రెండు భేదాలు తప్ప యిరువురు ఒకే వర్గానికి చెందినవారుగా పరిశీలన వల్ల తెలుస్తున్నది. అది ప్రత్యేకంగా శోధింపవలసిన విషయమైవుంది.

పద్మావతీ అమ్మవారికి పద్మశాలీలు పట్టువస్త్రాలు ఆడపడుచు లాంచనాలు సమర్పిస్తారు. మహాశివరాత్రినాడు పరమశివునికి, మొదటి కల్యాణవస్త్రముగా తలపాగ దేవాంగులు సమర్పిస్తారు. ఈ రెండు పురాణాలు అధ్యయనము చేసినవారికి 'పద్మశాలీలు' దేవాంగులు శివ, కేశవ అద్వైతాన్ని ప్రబోధించిన బోధకులుగా కూడా మనకు దర్శనమిస్తారు.

మహాశక్తిసంపన్నులూగా సాక్షాత్తు సరస్వతి అమ్మవారి అనుగ్రహం పరిపూర్ణంగా పొందిన కాకితం గోవిందదాసుకవి కవితా మాధుర్యం సర్వసమగ్రంగా అధ్యయనము చేసి తెలుసుకోవడం మనముందున్న ప్రస్తుత కర్తవ్యం. దానిని నిర్వహిద్దామని సవినయంగా తెలుపుతూ... శెలవు.

**- డా॥ వొలుకుల శివశంకరరావు**
ఎం.ఏ., పిహెచ్.డి.
ధారణావధాన చక్రవర్తి
ప్రధానాచార్యులు
ఓరియంటల్ కళాశాల,
తిమ్మసముద్రం

# పీఠిక

కనకాభిషేక, నవరత్నాభిషేక, మౌక్తికాభిషేక, హంస వాహనారోహణ,
మకరకుండల, సింహ లలాట సువర్ణ హస్త ఘంటాకంకణ సత్కారశాలి.

**పంచాంగ కర్త**

సిద్ధాంతి రత్న - వాస్తు సమ్రాట్ - దైవజ్ఞ సార్వభౌమ

**దైవజ్ఞ : వంగర సత్యనారాయణ సిద్ధాంతి**

---

అనుభవజ్ఞులు, లోకజ్ఞులు ఐన శ్రీమాన్ కాగితము గోవిందదాస కవిగారు చరితార్థులు. 1878లో జననమయ్యారు. 15 సంవత్సరాల ప్రాయంలో ఒక మహాత్ముడిచ్చిన శారదాదేవి ఉపాసనతో సిద్ధి పొందారు. వాక్కు పరాశక్తి ఆ జగదేకమాత యొక్క కటాక్షమే నిరక్షరాశ్యులైన వాల్మీకి, కాళిదాసులను అఖండ కవితా సుధారస ధారాధౌరేయులను జేసింది. అట్లే మన గోవిందదాస కవిగారును శారదాదేవి మంజు మంజీర శింజితములకు పులకించి పోయారు. తాను వ్రాసిన గ్రంథాన్ని మహాకవి పోతన వలె మాధవాంకిత మొనర్చి శ్రీకైవల్య పదప్రాప్తినే కోరుకున్నారు. భగవద్భజన యోగ్యమైన పాటలు, పద్యాలతో పాటు ఆంధ్రనీతి శాస్త్రము, శ్రీవేంకటశైల నాథ శతకము, బలగరుడ సత్యగర్వాపహరణ, పురూరవ, పద్మావతీ వివాహ మహోత్సవాద్యనేక నాటకములు రచించిన మన కవిగారిని సహృదయులైన స్థానికులు వ్యాస ప్రోక్త సంస్కృత భావనా మహర్షి మాహాత్మ్యము, కొమర వోలు మదనగోపాలాంకిత ద్విపద కావ్యములు సమర్పించి పద్య ప్రబంధముగా వ్రాసి లోకోపకారమొనర్చు మని కోరగా 1927 మొదలు గృహ కృత్యములు తీర్చుకొనుచు రెండు సంవత్సరములలో 1929కి ఈ గ్రంథము వ్రాసి ముగించినట్లు కవిగారు వ్రాసుకున్నారు. అంటే వారికప్పటికి 50 సం. వయస్సు దాటినది. జీవితంలో అన్నీ అనుభవించి ఆటుపోట్లకు తట్టుకొని లోకాన్ని అర్థం చేసికొన్న పరిపూర్ణమైన వయస్సది. 916 పద్య గద్యాలతో 3 ఆశ్వాసముల గ్రంథము మృదుమధుర శైలిలో సహృదయ జన రంజకముగా వ్రాసినారు. గ్రంథమాద్యంతమూ జాతులు, ఉప జాతులతో నడిచిననూ మధ్యమధ్య 4 పంచచామరాలు, 3 ఉత్సాహములు, 2 మత్తకోకిలలు, 2



తరలములు, 1 మాలిని, 1 కలహంసోత్సాహ వృత్తములు వ్రాసిరి. ఇట్టి మారుమూల వృత్తములు ఛందశ్శాస్త్రము చెప్పుకొనక వ్రాయనలవి గాదు. అందుచే గోవిందదాస కవిగారిది కావ్యాలంకార ఛందశ్శాస్త్రములు తడవని చేయిగాదు. గ్రంథము జాను తెలుగు నుడికారముతో సామాన్యునికర్థమగు రీతి సంస్కృతాంధ్ర కవుల ప్రార్థనము, కవి వంశావళి, షష్ఠ్యంతములు ప్రబంధ లక్షణములతో ఆద్యంతము నడిపించితిరి. ఆపై మృదుమధుర వాగ్విలాసి శ్రీమాన్ కార్యంపూడి రమాకాంత కవిగారు - పేరాల, నారాయణ మంత్ర ప్రభావ గ్రంథ రచనా ధురీణులు శ్రీమాన్ ఫణితపు నాగభూషణ కవిగారు - మదనూరు, గ్రంథమంతయూ పరిశీలించి పరిష్కరించి గ్రంథానికి మెరుగులు దిద్దారు. కొలనుకొండ నివాసి 18వ శతాబ్ది నాటి కవి బ్రహ్మశ్రీ పోచిరాజ వీరనామాత్య ప్రణీతంబైన మార్కండేయోపాఖ్యానాంతర్గత శ్రీభావనార్షి మాహాత్మ్యము వీరి రచనకు ముందు 1913లోనే అచ్చయి అందుబాటులో నున్నది. కానీ గమనించినట్లు లేదు. అదీ 3 ఆశ్వాసముల గ్రంథమే. శ్రీమాన్ కాగితము గోవిందదాస కవిగారు 1929లో వ్రాసిన గ్రంథం 10 సం.లకు 1939లో అచ్చయి, మరలా 74 సంవత్సరములకు నేడు పునర్ముద్రణకు ముస్తాబయినది. అమృతోత్సవ సమయము గాన చాలా సంతోషము.

ఇది సమయము సందర్భము గాన మన పద్మశాలి బహూత్తమ సహోదరులెల్లరకు మన జాతి పురా వైభవ ప్రశస్తి తెలియుట అవసరమను కొనుచున్నాను.

నూట ఇరవై సంవత్సరాల వెనుకటి మాట 19, 20 శతాబ్దాల సంధికాలం నిద్రాణమందున్న పద్మశాలి వంశం మేల్కొంచిన వేళ. పద్మశాలి బహూత్తమ వంశానికి భానూదయమైన వేళ. ప్రొద్దుపొడుపు. సంఘసంస్కర్తలు, ధర్మశాస్త్ర కోవిదులు, కవులు, కళాకారులు, వైయాకరణులు, వేదవేదాంగ పారంగతులు, పురోహితులు, శతావధానులు, కార్తాంతికులు, పంచాంగ కర్తలు, వాస్తువేత్తలు, హరికథకులు, గాయకులు, నాటకావతంసులు, ఒకే సమయంలో ప్రభవించి దేశంలో సంస్కరణోద్యమం సహస్ర ముఖాలతో విలసిల్లిన సమయం. ఎక్కడ చూచినా పద్మశాలి సభా వేదికలే. ఎవరి నోట విన్నా సంఘసంస్కరణ

మాటలే. గోత్ర ప్రవరల చర్చలే. పల్లె పల్లెకు, సందుసందుకు సంఘ విప్లవ చైతన్యం వెల్లివిరిసింది. అదే సమయంలో 1893లో చిత్తూరు జిల్లా నారాయణ వన ప్రాంత పద్మశాలీయుల ద్రవ్య సహాయంతో శ్రీభావనాఋషి మాహాత్మ్యమను పద్మశాలి కుల పురాణమును తొలుదొల్త కల్పితములతో సమయవాడు పురాణం కొండప్ప ముద్రించాడు. ప్రారంభమున కొంత చివర రెండు అధ్యాయాలు ప్రత్యేకంగా కల్పన చేశాడు. 11 అధ్యాయాలతో ముగియవలసిన గ్రంథం 12, 13 అధ్యాయాలతో రూపుదాల్చింది. సమయవారి మూల పురుషుడైన పాకసేనుడు కాళువాసురుని యుద్ధంలో భావనార్షికి సహాయపడినందుకు కృతజ్ఞతగా పాకసేనుడి సంతతి పద్మశాలి సంఘానికి కైవారములు పల్కుచూ పురాణం వినిపించే పండితులుగా వుండి వారిచేత పోషింప బడుదురని అనుజ్ఞనిచ్చినట్లుగా రెండు అధ్యాయములు వ్రాయించి చివర చేర్చాడు. పద్మశాలి పురాణంలో గ్రంథ ప్రకాశకుని కులాన్ని పొగుడుతూ వ్రాసుకున్నాడు. పద్మశాలీయులకు కేవల యాచకులుగా నుండుటకు ఇష్టం లేక పద్మశాలీయులకు పూజ్యులుగా కొన్ని చోట్ల, భద్రావతీ పరిణయ కాలమందు సూర్యునిచే భావనార్షికి అరణముగా నీయబడిన పండితులుగా కొన్ని చోట్ల, సాధనాసురులు సమయ వారేయని తమ ఇష్టం వచ్చినట్లు సాంకర్యం చేసి 13వ అధ్యాయం వరకూ సాగదీశాడు. ఈ సమయవాండ్రు చేసిన దుష్పాండిత్య ద్రోహములు కనుగొన దలచిన వారు కొండనామునిచే ముద్రించిన గ్రంథం సాంతమూ చదివిన యెడల మహా ద్రోహములు, మాయా కల్పితములు, బయల్పడగలవు. సమయము వారు, కోనపులులు, పడగ రాజులు అను బిరుద నామములు ఇచ్చినారని వ్రాసుకొన్నాడు. ఈ గ్రంథం పట్టుకొని ఈతడు రాయలసీమ ప్రాంతమంతయూ తిరిగి గట్టిగా ప్రచారం చేసికొన్నాడు. కోస్తా జిల్లాలకు జేరి ముఖ్యంగా భట్టిప్రోలులో గద్వాల సంస్థాన పండితులు శ్రీమాన్ జొన్నాదుల రామస్వామి శాస్త్రిగారు- పేరాలలో శ్రీమాన్ కార్యంపూడి రాజమన్నారు శతావధాని గారు ఈతని కల్పితములను ఖండించి పరాభూతుని జేశారు. ఆ కుల గ్రంథమును మనవారందరి చేత బహిష్కరింప జేశారు. అంతటితో నాతని ప్రచారమాగిపోయినది.



పద్మశాలీయుల మూలపురుషులలో అప్రస్తుతమైన కుత్స, వత్సాదులను కల్పించి భృగు వంశమున కంటగట్టియున్నారు. ఇది ప్రమాదకరమైన విషయము. ప్రసన్న మార్కండేయ నాటక రచయిత శ్రీమాన్ తిరుక్కోవులూరి తిరుమల ఇమ్మడి పెద్ద స్వాములు- శ్రీకుమారాది వరాహాచార్య స్వాముల వారుకూడా బహుముఖ పురాణ గ్రంథ పరిశోధన చేసి కుత్స, వత్స, మృగ శృంగాది నామములే గ్రంథమందు గానరావనియు స్పష్టంగా నిర్వచించి యున్నారు. కాబట్టి భృగు మార్కండేయాదులకు కుత్స వత్సాదులకెట్టి సంబంధం లేదు. అట్టి సంబంధం వల్ల మన వంశ ప్రాశస్త్యం దెబ్బతినును. అనాదినుండి **"సిరికి పుట్టింటివారు హరికి అత్తింటి వారు"** అను కుల గౌరవ ప్రతీతికి భంగం వాటిల్లుచున్నందున మధ్యకాలంలో కల్పిత ఋషులైన కుత్స, వత్సాదులు మన సంబంధులు కారని శ్రీవిష్ణు, పద్మ, బ్రహ్మ, బ్రహ్మాండ, భాగవతాది పురాణములు వక్కాణించుచున్నవి. పురాణమనే ఇంటిపేరు తగిలించుకొన్న సమయవారు ఇష్టానుసారం కథను తారుమారు చేసి కొన్నిచోట్ల - కొన్ని శ్లోకములు ప్రక్షిప్తములు చేసినారు. ఇంతకూ ఇంటిపేరు తీసివేసి పురాణమను ఇంటిపేరు తమ కులములో పౌరుష నామముగా నిలుచునట్లు, తామే పద్మశాలి పురాణకర్తలను గౌరవమందదలచి తమ ఇంటిపేరు సుస్థిరపరచుకున్నారు. ఒకవేళ తాటియాకులలో ఉన్న చరిత్ర ప్రతి వ్రాసిచ్చి నంతమాత్రాన ఇంత తతంగం చేయనక్కర్లేదు. ఈ చర్యలన్నీ చూస్తే "కాలందొడుగు పాదుకలు తలకెక్కెన్" అన్నట్లుగా తోచుచున్నది. పద్మశాలీయులకు సమయవాండ్రకు ఉన్న సంబంధం బ్రాహ్మణులకు-విప్రవినోదులకు, వైశ్యులకు-వీరముష్టులకు, విశ్వబ్రాహ్మణులకు-రుంజలకు గల స్వామి భృత్య న్యాయము వంటిదై యున్నది. పాకసేనుడు భావనార్షి సేనలో ఒక అంగమగు పెద్దపులులకు కాపరిగా వుండేవాడు. అతని సంతతివారే కోనపులులు లేక సమయవారు లేక పడిగవారు. యుద్ధ సమయమున భావనాఋషి ఆజ్ఞచే పులులతో వచ్చి సాయపడుటచే సమయవారనియు, పులుల కాపరియగుటచే కోనపులులనియు జెండా మోసుకు తిరుగువారగుటచే పడిగవారనియు అతని సంతతికా పేర్లు వచ్చినవి. వీరు పద్మశాలీయులను ఆశ్రయించి వారిచ్చే త్యాగధనముచే జీవించేవారు. రానురాను

ప్రచారములు లేక సేవలు చేయక కేవలం యాచన మీదనే ఆధారపడి జీవించుట వల్ల అది తగదనీ శుభాశుభ కార్యములందు అవసరాన్నిబట్టి తోడ్పడి త్యాగరూపములో డబ్బు సహాయం పొందవలెనని మహాసభవారు తీర్మానించారు. అప్పటినుండి వీరి సంచారములు ఆగిపోయినవి. ఇప్పటికొక ఘట్టమయినది.

శ్రీమాన్ కార్యంపూడి రాజమన్నారు శతావధాని గారు తలపెట్టిన సంస్కరణలు వార్ధక్యం వలన వారు జీవించియుండగా జరుగలేదు. తరువాత వారి అన్నగారి కుమారులు "పద్మశాలి పితామహా" వేంకటకృష్ణ శతావధాని గారు, కడప జిల్లా అప్పయరాజుపేట వాస్తవ్యులు ప్రముఖ సంఘసేవా పరాయణులు శ్రీమాన్ నూకల వేంకట సుబ్బయ్య గారి స్నేహ సహాయ సహకారములతో ప్రప్రథమ అఖిలభారత పద్మశాలి మహాసభలు పుల్లంపేట 1921లో శ్రీమాన్ ఆకురాతి శ్రీరంగనాయకులు గారి అధ్యక్షతన వైభవోపేతంగా జరిగినప్పుడు ఈ గ్రంథమును పరిశీలించి సంస్కరింపించుటకు శ్రీమాన్ వేంకట కృష్ణ కవిగారి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పరచి 1923 మంగళగిరిలో మాన్యశ్రీ నూకల వేంకట సుబ్బయ్యగారి అధ్యక్షతన సభలు జరుగు నాటికి సంస్కరణ కృషి జరగనందున మరో సంస్కరణ కమిటీ వేసి ఆ కమిటీకి వేంకట కృష్ణయ్యగారు మార్గదర్శకులుగా వుండి సభవారి ఆదేశానుసారం కడప వాస్తవ్యులు కావ్య స్మృతి పురాణతీర్థ బ్రహ్మశ్రీ జనమంచి శేషాద్రి శర్మగారిచే సంస్కరింపించి పీఠికను కూడా వ్రాయించి ముద్రణకు సిద్ధంచేసి సభవారిచే ఆమోదింప జేసిరి. పలు కారణముల వల్ల ఎట్టకేలకు హైదరాబాదులో 1969 శ్రీసౌమ్య ఉగాదినాడు 'పద్మశాలి కులరత్న' శ్రీఆకురాతి శ్రీరంగనాయకులు గారి అధ్యక్షతన శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీగారు మన కుల పురాణమును ఆవిష్కరించిరి. ఇదియే పద్మశాలీయులకు ప్రామాణిక కుల గ్రంథము. ఈతరం వారికి అఖిలభారత మహాసభ తీర్మానించిన పాఠం గురించి గాని కమిటీ గురించి గాని 1929 జూన్ శ్రీశుక్ల నామ సంవత్సర జ్యేష్ఠ మాస సంచిక "పద్మశాలి"లో ప్రకటించిన విషయం గానీ తెలియదు. మన సంఘ పెద్దలు, మహా పండితులు ఎంతో కృషిచేసి మనకందించిన సంస్కరణలేమీ వీరికి తెలియవు. ఏదో ఆవేశంలో చాలా పుస్తకాలు వెలువడ్డవి. అవి అన్నియు మన పురాణ కథకు అనుకూలంగా



లేవు. నేటికి మనకు మన పురాణం పరిశుద్ధమైనదిగా లభించినది.

ఇప్పుడు మనలను వేధించుచున్న ప్రశ్నలు రెండు. వానిని గూర్చి సవిస్తరముగా తెలిసికొని తీరవలయును. ఒకటి ః శ్రీభావనార్షికి పుత్రులు నూర్గురా? లేక నూట ఒక్కరా? రెండు ః గోత్ర విషయము.

**1. పుత్రులెందరన్న విషయం చర్చిద్దాం...**

**" పీవర్యాం వేద శిరసః పుత్రావంశ కరాశ్శతం**
**మార్కండేయా స్సమాఖ్యాతాః ఋషయో వేదపారగాః"**

-

వేద శీర్షునికి పీవరి (భద్రావతి) యందు వేదపారగులగు మార్కండేయులను (పద్మశాలి) పేరుగల నూర్గురు కుమారులు గల్గిరని బ్రహ్మాండ పురాణం అనుషంగ పాదం 1వ అధ్యాయమున కలదు. ఇంకనూ ముఖ్యంగా ...

వేదశీర్షుడు సంతానార్థియై వైకుంఠమునకేగి శ్రీహరిని స్తోత్రము చేసెను. అంతట మాధవుడు – "వేదశీర్షా! నీయందు ప్రసన్నుడనైతిని. ఈ పద్మమును తీసుకొనుము."

**" అస్మిన్ సరోరుహే సంతి దళాని శత సంఖ్యయా**
**ఏకైక దళ మారభ్య భక్షయన్ నియతేంద్రియః"**

ఈ పద్మంలో నూరు దళములున్నవి. ఒక్కొక్క దళమును ప్రారంభించి ఇంద్రియ నిగ్రహము గలవారై భక్షింపుము.

**" ఏకాదశీ వ్రతం కుర్వన్ శత పుత్రా నవాప్నుహి**
**భవజ్జాతా స్సుతాస్సర్వే పద్మ పత్రాశనశ్రియా"**

ఏకాదశీ వ్రతమును చేయుచుండుము. నీకు నూర్గురు కుమారులు గల్గుదురు. పద్మ పత్రములు మీరనుభవించుటచే గల్గిన సంతానమునకు,

**"పద్మశాలీయ నామానః భవిష్యంతి కలౌయుగే**
**ఇత్యుక్త్వా వేదశీర్షత్వం గచ్ఛేత్యాజ్ఞాం దదౌముదా"**

వారందరూ "పద్మశాలీయు"లను పేరుగల వారై కలియుగములో విశేష ప్రఖ్యాతి నొందుదురు. ఇట్లు శ్రీహరి ఆనతిచ్చిన వేదశీర్షుడు నమస్కరించి వారి ఆజ్ఞానుసారం సంతోషమున స్వస్థానము చేరుకొనెను.

"దశమ్యా మేకభుక్తించ దళభుక్తిం హరే ర్దినే
ద్వాదశ్యాం పారణం కృత్వా చకారైకాదశీ వ్రతం"

అంతట వేదశీర్షుడు భగవదాజ్ఞతో దశమి నాడు ఏకభుక్తాన్నీ ఏకాదశి నాడు పద్మదళము ప్రసాదముగా స్వీకరించుట, ద్వాదశి నాడు పారణము. ఈవిధంగా ఏకాదశి వ్రతమును చేసెను.

" ఏవ మేకాదశీ పూజాం విధాయ శత సంఖ్యయా
భద్రావత్యాం సుతాన్‌లేభే శతం శ్రీభావనామునిః"

ఈవిధంగా వేదశీర్షుడు శత సంఖ్యలు ఏకాదశీ వ్రతములను చేసి భద్రావతి యందు నూరుగురు పుత్రులను కనెను. ఈవిధంగా నూరు వ్రతములను చేసి నూర్గురు పుత్రులను కనినట్లు పద్మసంహిత ఉత్తర ఖండమున చెప్పియుండగా నూట ఒక్కరని చాలామంది పుస్తకాలు వ్రాసి ప్రజలను తప్పు త్రోవ పట్టించుచున్నారు. స్పష్టముగా శతపత్ర పుష్పము అని మాత్రమే మూలమందున్నది. గాన **శత మార్కండేయులు** మాత్రమే గాని ఏకోత్తర శత మార్కండేయులు కారు.

**2. ఇక గోత్ర విషయము-** మనలో చాలామందికి మార్కండేయ గోత్రమనగా మృగండుని పుత్రుడు మార్కండేయుడే స్ఫురించుచున్నాడు. ఆయన గోత్ర కర్త కాడు. శ్రీభావనార్షికి కల్గిన నూర్గురు పుత్రులందరికీ మార్కండేయులనియే పేరు పెట్టిరి. అట్లు పెట్టుమని శ్రీమహావిష్ణువే శాసించెను. ఈ వృత్తాంతము విన్న పితామహుడైన మార్కండేయుడు మనుమలంతా తన పేరుతో ఉన్నందున పరమానంద భరితుడైనట్లు పద్మసంహితోత్తర భాగమందున్నది. ముఖ్యంగా విద్యా వినయ రూప సంపన్నులై అశ్వనీ దేవతల పుత్రికలతోనూ, వన మహర్షుల పుత్రికలతోనూ వివాహం గావించినందుకు ఏకగోత్ర జనిత దోషము లేదు.

" నా సత్యదేవ దుహిత్యా రూపయౌవన శాలినీః
వేదోక్త సద్విధానేన శుభలగ్నే శుభే దినే"

- పరిష్కృత కుల పురాణం 8-83

రూప యవ్వన సౌభాగ్యములతో నలరారు అశ్వనీ దేవతల పుత్రికలతోను ఒకానొక



శుభ దినమున శుభ లగ్నమున వేదమునందు చెప్పబడిన విధంగా వివాహములు చేయించెను. విద్యా కుశలులైన వారి పుత్ర పౌత్రులతో భోగములనుభవించుచూ చిరకాలం భువిని నివసించెనని కులగ్రంథ మష్టమోధ్యాయము స్పష్టీకరించుచున్నది.

" ఏతేషాం వైభవం శ్రుత్వా పూజ్యా వన మహర్షయః
"స్వపుత్రికా" స్సమానీయ చక్రుర్వైవాహికమ్ శుభమ్"

- పద్మసంహితోత్తర ఖండము

ఈ మార్కండేయులు విద్యావినయ సౌశీల్యతలు, శౌర్య ధైర్య పరాక్రమ వైభవాలు విని దేవతలకు, ప్రజలకు వస్త్రములు తయారుచేసి మాన సంరక్షణ చేసిన మహనీయులు బహూత్తములుగా సంభావించి వన మహర్షులు వివాహములు గావించిరి.

" మౌని వరుడగు భృగు పుత్రియైన కతన
లక్ష్మి మన ఇంటి కన్యాలలామ యయ్యె
నిందునే మనకు **"సిరికి పుట్టింటి వారు-
హరికి అత్తింటి వార"**ను ఖ్యాతి గలిగె."

నిస్వార్థ నిర్విరామ కృషితో ఈ ప్రబంధానికి వెలుగురేఖలు ప్రసాదించిన ప్రముఖ సంఘసేవా పరాయణులు భృగు కులోద్భవులు శ్రీమాన్ బిట్రా మునెమ్మ-కృష్ణయ్య దంపతులకు శ్రీ మద్భద్రావతీ భావనా మహర్షుల సంపూర్ణ కృపాకటాక్షములు లభించుగాక!

ప్రబంధానికి ద్రవ్యసహాయమొసగిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థాన పాలకులకు పద్మశాలి బహూత్తమ సంఘము తరపున సాష్టాంగ దివ్య ప్రణామములర్పించుచున్నాను.

ఇతిశ్రీః



తెనాలి
18-11-2013

స్వసంఘ విధేయుడు
- వంగర సత్యనారాయణ సిద్ధాంతి.

ఈ కావ్య కథానాయకుడైన శ్రీభావనామహర్షులవారి వైశిష్ట్యము, ఏతద్వంశీయులైన పద్మశాలీయుల ప్రశస్తి క్రీ.శ. 1542 అక్టోబరు 23వ తేదీకి సరియైన శుభకృత్ సంవత్సర కార్తీక శుద్ధ పౌర్ణమినాడు శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల మనుమడైన చిన తిరువేంగళనాథుని (చిన్నన్న)చే విరచింపబడిన ఒక తామ్ర (రాగిరేకుల) శాసనంలో ప్రముఖంగా కొనియాడబడింది. ఈ చారిత్రకాంశం ఈ సందర్భంలో ప్రముఖంగా ప్రస్తావింపదగియున్న విశేషం!

అనాటి పద్మశాలికుల ప్రముఖులు పై శాసనంలో శ్రీమాన్ తాళ్లపాక చిన్నన్నగారిని **"దేవరవారు మాకు గురువులు గనుక, దేవరవార్లకు మేము ప్రియశిష్యులము గనుక............................. లక్ష్మీదేవి పుట్టింటివారుగా మమ్ముల నిర్ణయంచేసి, మాకులం వుద్ధరిస్తిరి గనుక"** అని కొనియాడియున్నారు. ఈ చారిత్రకసత్యం పై తామ్రశాసనంలో అక్షరబద్ధం అయివుండటం అత్యంత ముఖ్యమైన సంగతి!

**'సిరికి పుట్టింటివారు, శ్రీహరికి అత్తింటివారు'** పాడిపేట వాస్తవ్యులు, **పద్మశాలీయ వంశప్రసిద్ధులునైన** శ్రీమతి బిట్రా మునెమ్మ, శ్రీకృష్ణయ్య దంపతులు 'మాధవాంకిత'మైన ఈ కావ్యాన్ని సేకరించి, తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆర్థిక సాహాయ్యంతో పునర్ముద్రించటం మిగుల అభినందింపదగిన విషయం!

గురుభక్త శిఖామణులైన వీరు ఈ కావ్యాన్ని సరళ వచనంలోనికి అనువదింపజేసి, ప్రచురిస్తే, అక్షరాస్యులందరూ శ్రీభావనా మహర్షి మాహాత్మ్యాన్ని పఠించి, ఆనందించే సదవకాశం కలుగుతుంది! శ్రీనివాసుని కృపావిశేషం వల్ల అది అచిరకాలంలోనే సిద్ధింపగలదని ఆశంసిస్తున్నాను.

– కె.జె.కృష్ణమూర్తి

ఓం

# మహిమాన్వితమీ మాహాత్మ్యము

**పూజ్యపాద శ్రీశ్రీశ్రీ స్వస్వరూపానన్దగిరి స్వాములవారు**

శ్రీవసిష్ఠాశ్రమ సంస్థాపకులు, శ్రీనివాసమంగాపురం, తిరుపతి.

పవిత్రాత్మ స్వరూపులారా! శ్రీ శారదా ప్రసాదలబ్ధ కవిత్వ పటుత్వ మహత్వ సంపదలు గల శ్రీకాకితము గోవింద దాస కవిగారు ఎన్నో శతకములు, నాటకములు మొదలగు రచనలు చేయుటయే గాక, తమకుల ప్రతిష్ఠను ఇనుమడింప జేసే భద్రావతీసమేత శ్రీ భావనా ఋషి మాహాత్మ్యమును పద్యకావ్యముగా రచించి జన్మ సాఫల్యతను బొందిరనుటలో అతిశయోక్తి లేదు.

వీరు సహజ కవులు, పోతనామాత్యులు భాగవతమును శ్రీరామచంద్రులవారికి అంకిత మచ్చినట్లే, వీరున్నూ స్వప్నమందు మాధవుని సంకల్పము మేరకు ఈ రచనను మాధవాంకితము చేయుట వీరి భక్తిమయ జీవితమునకు గీటురాయి. వీరి రచన ఆద్యంతము ద్రాక్షాపాక సమానము. సుమధురమై, భక్తిరస ప్రధానమైనదిగ నున్నది.

యజ్ఞ సంభవుడైన భావనామహర్షి దైవతంబనుటలో సందేహము లేదు. కారణ జన్ముడైన ఈ ఋషి అనుగ్రహముతో లోకులు మానసంరక్షణ చేసి కొనుటకు వస్త్రములు సృజింపబడినట్లు చరిత్ర తెలియజేయుచున్నది. అంతేకాక, కాళువాసురాది రాక్షస సంహారము చేసి, లోక సంరక్షణ చేసిన వారు శ్రీభావనా ఋషీంద్రులు.

ఇట్టి ఋషి పరంపరకు చెందిన పద్మశాలి వంశీయులు ఎంతో ధన్యులు. నిజమునకు ప్రతి మానవుడును ఋషిసంతతివారే. సుమా! "మనోరిమే

# అభినందన

ఆచార్య కె.జె.కృష్ణమూర్తి
కో-ఆర్డినేటర్,
మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వాఙ్మయప్రాజెక్ట్,
తి.తి.దే. అన్నమాచార్య ప్రాజెక్టు.

తిరుపతి
12-11-2013

"శ్రీభావనామహర్షి మాహాత్మ్యము" - అనే ఈ కావ్యం అనేక విధాలైన విశిష్టతలుగలదై అలరారుతూవుంది. భక్తిరసభరితమయిన సహజసుందరశైలి ఇందులో తొలుదొలుత పేర్కొనదగివుంది. ఈప్రబంధ రచయితయైన కాకితము గోవిందదాస కవివర్యుడు 'శారదా వరప్రసాద లబ్ధకవితాధురంధరు' డైన సహజపాండిత్య సమంచితుడు; భక్తజనకల్పకుడైన తిరుపతి వేంకటేశ్వరుని భక్తుడు ; అన్నిటిని మించి శ్రీసీతారామ పరబ్రహ్మచరణారవిందమరందపానా నందుడు.

ఈ మాహాత్మ్యకావ్యంలోని ఇతివృత్తం పద్మశాలీయుల వంశఋషీశ్వరుడైన శ్రీభావనామహర్షి-భద్రావతిల పవిత్ర జీవితగాథ. త్రిమూర్తుల అనుగ్రహాన్ని సంపూర్ణంగా సంపాదించి, సమస్తదేవతలకేగాక, బ్రహ్మసృష్టిలోని సకల మానవావళికి వివిధవస్త్రాలను సమకూర్చిన మహనీయుని మహిత చరిత్ర!

వేదవ్యాసమహర్షి విరచించిన బ్రహ్మాండ, మార్కండేయాది పురాణాలనుండి సంకలనం కావింపబడిన సంస్కృత గ్రంథం, కొమరవోలు మదనగోపాలస్వామికి అంకితంగా (ఒకానొక పూర్వకవి) రచించిన ద్విపద కావ్యం - ఈ రెండిటియొక్క ఆధారంతో గోవిందదాసకవీంద్రుడు ఆవశ్యకమైన కథను సమన్వయించుకొని ఈ కావ్యాన్ని రచించియున్నట్లు గ్రంథాదియందుగల 'విజ్ఞప్తి'ని బట్టి వెల్లడౌతున్నది.

స్వీకరించిన కథావస్తువును ముచ్చటగా మూడాశ్వాసాల్లో గోవిందదాసభక్తకవి మృదుమధురశైలిలో జాల్వారిన 916 గద్యపద్యాలలో వెలయించియున్నాడు.



ఆరంభంలో సంస్కృతాంధ్రకవులను సంప్రార్థించిన అనంతరం -కుకవులను నిందింపక- తన రచనలో తప్పులుంటే సవరిస్తూ, లేగలు ఆవుల పాలను గ్రహించినట్లు కవితాసారాన్ని స్వీకరింవలసినదిగా ఈ కవి భంగ్యంతరంగా ఆర్యులను (సహృదయులను) సంప్రార్థించినాడు :

కII లేఁగలు నావులపాల్గానఁ
గా గట్టిగఁ గ్రుమ్మురీతిఁ గావ్యాదులలోఁ
గాఁ గల సారముఁ గైకొన
సాగియుఁ దప్పులను జెప్పసాగుదు రవనిన్.
– I ఆశ్వా. 26. ప.

ఇది వినయపూర్వకమైన అభిప్రాయప్రకటనలో గోవిందదాస కవిశేఖరుడు పాటించిన వినూత్న పద్ధతి!

కథాగమనానికి అనువుగా ఈ కావ్యంలో ఆ యా సన్నివేశాలలో చక్కని వర్ణనలు సరసంగా చోటుచేసికొని వున్నాయి. ఉదాహరణకు నైమిశారణ్యవర్ణన, భావనాముని తపస్సు, కాళువాసురునితో కావించిన యుద్ధవర్ణన, చంద్రోదయ, సూర్యోదయవర్ణనలు, ఉదయాద్రిమీద భద్రావతీ భావనామహర్షుల కల్యాణవర్ణన-మొదలయినవి ముఖ్యంగా పేర్కొనదగి వున్నాయి.

ఈ క్రింది శార్దూల విక్రీడిత వృత్తం - భావనామహర్షి పరమశివుణ్ణి ప్రార్థించే ఘట్టంలోనిది - ఈ కావ్యశైలికి మచ్చుతునకగా పరికింపదగివుంది:

శా. సర్వామ్నాయపయోధి పూర్ణశశివై సన్మౌనిసారంగ హృ
త్పర్వంబుప్పతిలంగఁ జేయు కరుణన్ భాసిల్లు నవ్యాత్మ! నిన్
గీర్వాణీశ్వరుఁ, డాదిదేవ, మునులున్ కీర్తింపఁగా లేరు; ఈ
యుర్విన్ బ్రోచు మహామహుండవగు నీవున్ నన్ను రక్షింపవే!
– II అశ్వా. 265 ప.

మానవాః"- మనుమహర్షి సంతతివారమగుటచే మనకు మానవులమని పేరు సుమా!

ప్రసిద్ధ చరిత్ర కలిగిన ఈ గ్రంథాన్ని పునర్ముద్రితము చేసి ప్రజలకు అందించాలనే తపన కలిగిన శ్రీమతి బిత్రాముసెమ్మ మరియు భర్త కృష్ణయ్య దంపతులు ఎంతో ధన్యులు.

సమస్త జనులు సుఖ శాంతులతో విరాజిల్లాలని ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ శెలవు.

శ్రీవశిష్ఠాశ్రమం, ఇట్లు,
ది. 3. 11. 2013. అమ్మ సేవలో,
స్వస్వరూపానందగిరి స్వామి.

## అభినందనలు

కటకం వెంకటరావు (పంచాంగకర్త)
వాస్తు, వైద్య, జ్యోతిష్య, యోగ, పిరమిడ్ మరియు
రెమిడి శాస్త్ర నిపుణులు, హైదరాబాద్.
09849012452

శ్రీ కాగితము గోవిందదాస కవిగారికి నా వందనములు. ప్రియాత్మస్వరూపులైన పద్మశాలి కులబాంధవులారా! పద్మము జ్ఞానమునకు సంకేతము.

పద్మశాలి అంటే జ్ఞానము కలవారుగా గుర్తింపబడినారు. లోకజ్ఞానము, శాస్త్ర జ్ఞానము, బ్రహ్మజ్ఞానము, ధర్మజ్ఞానము, కళాజ్ఞానము పొందియున్నారు. శివభక్త మార్కండేయ చరిత్ర పద్మవంశ ప్రతిష్ఠ, పద్మావతి, వేంకటేశ్వరుని బంధువర్గము వారైన మనము చతుర్వేదములు పురాణములు వ్రాసిన కవులు పద్యరూపములో వెలసిన సుందరకాండను వ్రాసిన ఘనత కాగితము వారికి దక్కినది. గోవిందనామములు పలికిన గోవింద దాసకవి ధన్యజీవి. అలకబోసిన తీరు అభినందనీయం. సంభావనలను సమకూర్చలేవు. సాహిత్యమునకు సరసుడవు నీవు సహకారముకు స్వామిచెంత చేరినావు.

ఓ కవిపుంగవా! పద్మావతి అమ్మవారి అనుగ్రహము పొంది సువర్ణముఖీనదీ ప్రవాహతీరమైన తెనాలి, శ్రీకృష్ణదేవరాయలనోట పలికినపేట, పాడిపేట అని చెప్పగా విన్నమాట ఆ పేటలో 1878లోజనించి బాలప్రాయమందు శారదాదేవికృపకు పాత్రుడవై ఆ దేవి వరప్రసాదము వలన కావ్యాలంకార, చందశ్శాస్త్రాది. గ్రంథపరిశోధన లేకున్నా విద్యనభ్యసించకనే సహజకవివై భగవత్భక్తితో మొదట ఆంధ్రనీతి శాస్త్రము, సుగుణశతకము, ఆర్యశాస్త్రాల, భగవత్భజన కృతులు రచించి

శ్రీలక్ష్మీనారాయణులను కీర్తించి ఆ దేవదేవుని కొలువున తరించి మహా బలగరుడ సత్యాగర్వాపహరణ, పురూరవ, పద్మావతి వివాహోత్సవాది నాటకములు రచించి కళాపోషకులను చేసి నీవును నేర్పించి తరించినాడవు అని మీరు రచించిన ప్రబంధములో అక్కడక్కడ కవుల పొగడిన పీఠికలలో కనబడుచున్నది. ఒకనాడు కలలో శ్రీలక్ష్మీ నారాయణుడు సమేతుడై నిన్ను మేల్కొల్పిన పద్మపురాణములోని మార్కండేయ పుత్రుడైన శ్రీభద్రావతి భావనా మహర్షి మాహాత్మ్యమును ప్రబంధముగా రచించి నాకంకితముచేయమని ఆనతీయగా దిక్కునమేల్కొని ప్రణమిల్లి పాదములకు నమస్కరించి మీ ఆజ్ఞానుసారంగా పూర్వకవుల శైలిలో మీకంకితము చేయవలెననిన నా జిహ్వయందు ఆ శారదా దేవిని ప్రార్థించి రచించి మీ పాదపద్మములకు అంకితము చేయువాడనని ప్రతిజ్ఞ తెలిపియున్నారు. మరుదినమున తిరుమలేంద్రరాజు కడకేగి జరిగిన వృత్తాంతము రాజుగారికి వివరించి శెలవుగైకొని పురమునకేగి నిష్ఠగను వ్యాసమునిచే రచింపబడిన సంస్కృత ప్రబంధములోని మూలాలకు ఆధారంగా శ్రీభద్రావతి సమేత మూలాలకు ఆధారమగు శ్రీభద్రావతీ సమేత భావనామహర్షి మహత్యమును రచించి మాధవాంకితముచేసి లోకానికి అందించిన ఆ దివ్యపురుషుల, చరిత్రను మానవులకు అర్థమయ్యేటట్లు రచించి ధన్యులైనారు. మీకు ఆత్మశాంతి కలిగించుమని శ్రీలక్ష్మీనారాయణుని నేను అనుదినము ప్రార్థించుచుండెడి వాడను. నా కీ పీఠికవ్రాయమని తెలిపిన శ్రీమతి బిట్రామునెమ్మ శ్రీ బిట్రాకృష్ణయ్య దంపతులకు, ముద్రించుటకు ధనరూపేణా సహాయంచేసిన టి.టి.డి. యాజమాన్యానికీ శ్రీలక్ష్మీనారాయణులకు నా హృదయపూర్వక శతకోటి వందనాలు.

– కటకం వెంకటరావ

## ముందుమాట

ఆమంచి ఆంజనేయస్వామి (గురుస్వామి)
ఆల్ ఇండియా పద్మశాలి పురోహిత అధ్యక్షులు,
రాజమహేంద్రవరం. 98484 59978

పాడిపేట బిట్రాకృష్ణయ్య దంపతులు పంపిన భావనామహర్షి మహాత్మ్యం అను ప్రబంధమును చక్కగా పరిశీలించినాను. చక్కగా అక్కడక్కడ పరిశీలించినాను. ఇందులో సారాంశము మార్కండేయ యజ్ఞ పుత్రుడైన శ్రీభావనామహర్షి అని సర్వలోకాలకు వెలుగునిచ్చే సూర్యుని పుత్రిక అయిన శ్రీ భద్రావతి అమ్మవారు అని ఇందలి సారాంశము. వీరిరువురికి వివాహము జరిపించుటకు నారదమహాముని సంకల్పించి శివకేశవులను, లక్ష్మి పార్వతులను, సరస్వతి బ్రహ్మలను, దేవతలను పెండ్లి పెద్దలుగాపెట్టి లోక కల్యాణార్థం వివాహము జరిపించినట్లు శ్రీలక్ష్మి అమ్మవారు యీ పెండ్లికి జ్యోతిని పట్టి అడపడచు లాంచనాలు భద్రావతి భావనామహర్షి సమర్పించినట్లు దేవతల సంరక్షణకొరకు కాలువాసుదు అను రాక్షసుని సంహారణ జరిగినట్లు దేవమానవులకు వస్త్రములు సమర్పించినట్లు పూర్వకవుల శైలిలో యీ ప్రబంధము అలరాలినట్లు ద్రాక్షాపాకం వలె రచించిరి. కార్వేటినగరాధీసుని మన్ననలు పొందిరి. శ్రీలక్ష్మీనారాయణులు కవిగారికి కలలో ప్రత్యక్షమై యీ ప్రబంధ కావ్యమును రచించి మాధవాంకితము చేసినట్లు కవి తెలిపియున్నారు. వీరికి ఆత్మశాంతి కలిగించమని శ్రీలక్ష్మీనారాయణుని నేను మనస్ఫూర్తిగా ప్రార్థించుచున్నాను. యీ గ్రంథమును సేకరించి తిరుమల తిరుపతి దేవస్థానముల ఆర్థిక సహాయముతో ముద్రించుటకు శ్రమించిన శ్రీ బిట్రా కృష్ణయ్య దంపతులకు శ్రీఅలమేలు మంగమ్మ కృప కలుగుగాక అని అమ్మవారిని ప్రార్థించు చున్నాను.

## పాడిపేటకే వన్నె తెచ్చిన జానపదకవి
## నటుడు, కళాకారుడు శ్రీ పసుపులేటి కృష్ణయ్యగారు
## (మల్లెముచ్చట్లు) కీ॥శే॥ కాకితం గోవిందదాసుకవిగారిని కీర్తిస్తూ
## వ్రాసిన జానపద కవిత

కవిగారు అన్నారు ఊరంతా
వరకవి అన్నారు కవులంతా

పుట్టిన ఊరు పెట్టిన పేరు
పాట పాటలో చూపెట్టినారు
పాడిపేటలో పుట్టిన మీరు
కోట దాటి కవితలు పలికారు ॥కవిగారు॥

మీ కవితలు విన్న రారాజు గారు
కాళిదాసునే మరిపించావన్నారు
అపురూపమైన కవితలన్నారు
మీలాంటి కవులెంతో అరుదన్నారు ॥కవిగారు॥

అరిచేతికేసేది హరి చందనాలు
చేతులు కలిపేది హరి వందనాలు
ఏనుగు తెచ్చి పూలమాలేసింది
ఘనంగా సన్మానం చేశారు మీకు ॥కవిగారు॥

పల్లకిలో మీరు కూర్చున్నారయ్యా
బాకులు బల్లేలు యెలబారినాయి
చేతి కడియాలు చెవికుండలాలు
అందగాడవని మురిసిపోతున్నాయి ॥కవిగారు॥

పట్టు పంచేమో నీటుగా వుంది
పట్టు శాలవే నిలువనంటాది



పాడిపేటలోన పల్లకి ఆగింది
పల్లెంత మీకు దండాలు పలికింది ॥కవిగారు॥

కాగితం వారిని పిలిపించినారు
కవితల పండుగ జరిపించినారు
పుణ్యమెరిగిన వర కవిగారు
కవి కాదు మీరు కారణజన్ములు ॥కవిగారు॥

పలసంగా మీరు నవ్వుతావుంటే
మీ నవ్వులే పూలై వూరంతా రాలింది
కోయిల తీయ్యని కూతలేస్తుంటె
నాలోని కవితలు పూతలేస్తున్నాయి కవిగారు ఏమన్నారంటే...

తిరుపతి గంగను చూడమన్నారు
తిరుమల కొండెక్కి పొమ్మన్నారు
గిరుల వెలుగులు చూడమన్నారు
నరులకు నామాలే అందమన్నారు ॥కవిగారు॥

గొడుగుల శెట్టిని చూడమన్నారు
శెట్టికి తలగుడ్డే అందమన్నారు
దండిగాను మల్లె దండల మధ్య
దయగల దేవుణ్ణి చూడమన్నారు ॥కవిగారు॥

భజన గురువుల్ని చూడమన్నారు
బలమైన గుర్రాలే అందమన్నారు
ఏనుగు దంతాలు చూడమన్నారు
మంగతల్లికి నత్తు అందమన్నారు ॥కవిగారు॥

పూలసరాలు చూడమన్నారు
నాద స్వరాలు వినమన్నారు
నారద తంబుర్రే అందమన్నారు
నీరద వేణికి ఆనందమన్నారు ॥కవిగారు॥

పుణ్యపురుషులకు మొక్కమన్నారు
పూల తేరు పట్టి లాగమన్నారు
తేరులో దేవుణ్ణి చూడమన్నారు
ఊరంతా హారతులందమన్నారు ॥కవిగారు॥

శ్రీవారి మొక్కులు తీర్చమన్నారు
చక్రాన్ని ముంచేది చూడమన్నారు
మూడుమునకలే ముఖ్యమన్నారు
మునిగి లేసేదే పుణ్యమన్నారు ॥కవిగారు॥

శ్రీహరి పెళ్ళి చూడమన్నారు
పెళ్ళికి నీ కళ్ళు చాలవన్నారు
ముగ్గుల జోరు చూడమన్నారు
ముత్యాలు జవిరేదే అందమన్నారు ॥కవిగారు॥

కవిగారు కల్లో కనిపించినారు
కవితలు మాకు నేర్పించినారు
కర్పూర జ్యోతిని చూడమన్నారు
కవితలు రాసి పాడమన్నారు ॥కవిగారు॥

తేది: 28.07.2008

రచన:
మీ పసుపులేటి క్రిష్ణ
జానపద కవి గాయకులు



## శ్రీగోవింద దాసుగారు తన స్వగ్రామానికి తెలియ జేస్తూ ఇలా వ్రాశారు.

- ఆదిమూలం. నారాయణాచారి

క. హాటక వసనుని పురికిని
దీటగు తిరుపతి కివప్పి దిక్కున జనునా
బాటకు లోనయి జ్ఞానులు
కూటంబన పాడిపేట కుంభిని నమరున్

మాదికూడా ఆ గ్రామమే మాచిన్న తనంలో మాకు బడిగుడి వారి యింటి ప్రక్కనే ఆటస్థం కూడ అక్కడే నేను ఉదయం నుండి సాయంకాలం వరకు వారి యింటి సమీపంలోనే యుండేవాడను. వారిని చూచే భాగ్యం నాకు 12సంవత్సరాలు కలిగింది. కవికి అక్షర జ్ఞానం లేకపోయినా గ్రాందిక భాషలోనేమాట్లాడేవారు. పూర్వకవులు ఎట్లా వుంటారో తెలియదు. కానీ కవియొక్క ఆకారము, చూస్తే కవులు యిలా వుంటారని పించేది కుండలాలు, కరకంకణం, చేతికర్రతో హుందాగా కనబడేవారు. ఆయన ఆద్వర్యంలో మా గ్రామంలో నాటకరంగానికి ఆయనే ఆద్వర్యం వహించేవారు. శ్రీకృష్ణరాయబారం, గయోపాక్యానము మొదలైన నాటకాలు, వేయించారు పద్మావతి పరిణయం శీనివాస వైభవం మాచిన్నతనంలో చూచి ఆనందించాము మా భాగ్యం. ఇప్పటికే ఆ పోటోలు యున్నవి.

ఆయనను యెంతోమంది భక్తులు శిష్యులు సందర్శించేవారు. ఆయన చివరి రోజులలో తనను సందర్శించి వారితో యిలా అన్నారు. నన్ను చివరిసారి గాచూడాలంటే 14.12.52వ తేదీన రమ్మన్నారు. మా ప్రక్క గ్రామస్తు లోకరు ఆయనను వారింట పెళ్ళికార్యానికి ఆహ్వానిస్తూ పెళ్ళి పత్రిక కొత్త బట్టలు సమర్పించారు. కానీ దాసుగారు ఆ రోజున నేను రాలేని తెలిపారు ఆ పెళ్ళి రోజ ఉదయం యింటి ముందువున్న బావిలో

నీరుతోడి వారిచ్చిన కొత్త బట్టలు తడిపి ఆరబెట్టాడు. తరువాతి స్నానము చేసి పొడి బట్టలు ధరించి యింటిలో ప్రవేశించి యింటిలోనున్న ఎర్ర చందనపు యింటి కూసాము దగ్గర పద్మాసం వేసుకుని కూర్చుని తన యొక్క తుది స్వాసను విడిచారు. యింతలో ఆయన చెప్పినట్లు చివరి దర్శనానికి అతని భక్తులు వచ్చారు. యిలా అయిన తుది స్వాసను విడిచె కాలాన్ని గూడా ఆయన తెలిసి కొన్న మహా జ్ఞాని ఇది నా యొక్క అనుభవము.

క. కవి కోకిల వాల్మీకివ
కవివర నీవెవరు చెప్పు కాళీదాసా
కవికుల తిలకా తెలుపుము
కవి భారతి వర ప్రభావి గాకను యింకన్

ఇట్లు
ఆదిమూలం. నారాయణాచారి
విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయుడు
పాడిపేట.



## అలిమేలుమంగవంశీయులు పద్మశాలీలు డిసంబరు - 2012

2. కె.జి.క్రిష్ణమూర్తిగారు-తరిగొండ వెంగమాంబ ప్రాజెక్ట పరిశోధకులు.

తాళ్ళపాళ చిన్నన్న తామ్రశాసనాలను పరిశీలించగా అలివేలు మంగమ్మ పద్మశాలీల యింటి ఆడపడుచని శ్రీనివాసులు వేంకటేశ్వరస్వామి వీరి అల్లుడని వివరించబడియున్నది.

పద్మశాలీల ఆరాధ్యదేవతా మూర్తులైన శ్రీ భద్రావతి సమేత భావనారాయణస్వామి వార్లు శ్రీ భద్రావతి అమ్మవారు శ్రీ సూర్యభగవానుని ఛాయాదేవి పుత్రిక అని భావనామహర్షి స్వామివారు మార్కండేయుని యజ్ఞ పుత్రుడని తాళ్ళపాక కవులు తామ్రశాసనాలలో రచించబడి యున్నారు. శ్రీభావనామహర్షి దేవతలకు మానవులకు మానసంరక్షణకొరకు వస్త్రములను సృష్టించిన కర్తజనులెల్లరు పూజనీయుడైన దైవము అని వివరించినారు.

5. డిసంబరు 2012 పద్మపీఠము మానపుత్రిక అలివేలు మంగవంశీయులు పద్మశాలీలు అని పేజి నెంబరు 18,19,20 పేజీలలో పూర్తి వివరాలతో పి.వి.ఆర్.కె.ప్రసాద్ ఐ.ఎ.ఎస్.గారు అప్పటి తిరుమల తిరుపతి దేవస్థానముల ఇ.ఓ.గారు వివరించియున్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానములవారి ఆర్థిక సహాయ సహకారములతో ముద్రింపబడినది యీ గ్రంథము.

1. సప్తగిరి ఎడిషన్ తిరుమల తిరుపతి దేవస్థానము ఫిబ్రవరి 78లో అలిమేలు మంగమ్మ సాక్ష్యమిచ్చిన అద్భుత సన్నివేశమును విద్వాన్ కుమారి షడ్దర్శనం విజయ లక్ష్మి ప్రొద్దుటూరు. పేజి నెంబరు 13, 14లో 26లో శ్రీ పద్మావతి అమ్మవారు పద్మశాలీయుల ఆడపడుచు అని ధృవీకరించ బడియున్నది.

పై పత్రికలో పేజీ నెంబరు 42లో 'వెంకటేశ్వరుని చూడరే మీరు యిక సద్గతిని చేరుకొనరే' అని గేయము పాడిపేట కాకితము. గోవిందదాస కవిగారు రచించిన శ్రీవేంకటేశ్వరునిశతకములోని పాటను ముద్రింపబడి యున్నది. శ్రోతలు గమనించగలరు.

2. శ్రీనివాసమంగాపురంలో వెలసిన కళ్యాణ వేంకటేశ్వరుడు రచన కామిశెట్టి శ్రీనివాసులు తిరుమల తిరుపతి దేవస్థానములు 2008 అప్పటి ఇ.ఓ.కె.వి.రమణాచారి ఐ.ఎ.ఎస్.కార్యనిర్వహణాధికారి అలిమేలు మంగమ్మ భక్తుడైన తాళ్ళపాక చిన్నన్నగారు అలిమేలు మంగమ్మను ప్రార్థించగా ఆమె తన పుట్టింటివారు పద్మశాలీలు అని సాక్ష్యము పలికినట్లు ముద్రించబడినది.

3. శ్రీనివాసమంగాపురమను మరియొక బుక్ నందు పేజీ నెంబరు 89లో చిన్నన్న లేకీ తిరువెంగళనాథుడు యీ అలిమేలు మంగాపురంలోనే శ్రీపద్మావతి అమ్మవారు పద్మశాలీల ఆడపడుచు అని చెప్పియున్నది. (పరిష్కరింప చేసినాడు)

**కీ॥శే॥ ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ పద్మశాలి** గారి జ్ఞాపకార్థమై నిర్మించిన పద్మశాలీ భవన్‌లో గ్రంథములను చదువరులకు అందించుటకు సహకరించిన అధ్యక్షులు నీలి గిరిధరరావు (విజయవాడ) గారికి, కార్యనిర్వహణాధికారి బిట్లా ఉప్పలయ్య (హైదరాబాద్) గారికీ, కమిటీ సభ్యులకు మరియు మెంబర్లకు మా ధన్యవాదములు - **శ్రీమతి బిట్రా మునెమ్మ - శ్రీ కృష్ణయ్య**

# కృతజ్ఞతలు



తిరుపతి సమీపమున స్వర్ణముఖినదీతీరాన పాడిపేట పద్మశాలీలము. పేరు బిట్రా కృష్ణయ్య, ధర్మపత్ని మునెమ్మ, మాసంతానము హేమలత, గాయత్రి, లక్ష్మి, పి.జి. విద్యావంతులు. మాతండ్రి బిట్రా పెద్ద చంగయ్య, తల్లి శేషమ్మ. మా తాత ఎల్లమునస్వామి, ధర్మపత్ని ఆదెమ్మ, ఆమె అన్నగారు శ్రీ కాకితము గోవిందదాసుగారు, మాతండ్రిగారికి మేనమామ, మాకు తాతగారు, మా చిన్నతనములో మా గ్రామానికి వచ్చేవారు. మార్కండేయోద్భవ దీర్ఘాయుష్మాన్‌భవ శ్రీభద్రావతీ సమేత శ్రీభావనామహర్షి సంతతి వారని మమ్ము దీవించేవారు. అప్పటికి నా వయస్సు 16 సంవత్సరములు. మా తండ్రిగారు భావనామహర్షి కథను వినిపించేవారు.

పద్మావతి అమ్మవారిని, శ్రీవేంకటేశ్వరస్వామివారిని కీర్తించిన పాటలు చిత్తూరుజిల్లాలోని రామాలయాలలో కవిగారు రచించిన భజన కీర్తనలను నేటికీ ఆలపించు చున్నారు. కవి రాజుగారి ఆస్థాన పండితులని, సరస్వతీపుత్రులని గొప్పగా చెప్పేవారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవములలో అప్పటి మిరాసిదారుల ఆహ్వానము మేరకు భజన బృందము ఉత్సవ సందర్భాలలో తిరుమాడవీధులలో పాడేవారట. అధికారుల మన్ననలను పొందేవారట.

తిరుమలలో స్వామివారి ఉత్సవాలలో పాల్గొనదలచి మహంతుల వారిని కోరినట్లు వారు నిరాకరించినట్లును, పిమ్మట గోవిందదాసుగారు కొలిమి మండపం దగ్గర (ఇప్పటి ఊంజల మండపం) తన భజనబృందమును ప్రారంభించి 1.రారా వేంకటరమణా రాక్షసహరణా, 2.గరుడవాహనా రూరుధుడై వెడలెను, 3.జన్మోహనావతారుని నిగమగోచరము, 4.వేంకటేశ్వరుని జూడరే మీరు యింక సద్గతిని చేకొనరే అనే గేయాలను పాడుతుంటే భక్తులు గుంపులుగా చేరి వాహనసేవకు అడ్డమైనారని, మహంతువారు కోపించి విచారించగా, వారు కార్వేటి నగరరాజు ఆస్థానకవులని, సరస్వతి వరప్రసాదని. పద్మావతి అమ్మవారి సమీప గ్రామమైన పాడిపేటవారనీ, తెలుసుకొని మహంతువారు, వారిని పూలమాలతో

సత్కరించి, వారిని వాహనసేవలో వారికి పాల్గొనవలయునని, కోరిరని పెద్ద మల్లెముచ్చట్ల కృష్ణయ్య, ఆదిమూలం నారాయణాచారి, గ్రామంలో కొందరు నేటికిని కథలుగా చెప్పుచున్నారు. ఇంతటి మహనీయుని, నిలువెత్తు చిత్రపటమును అభిమానులు, పగడాలకన్నయ్య ప్రొఫెసర్ యస్.వి. ఇంజనీరింగ్ కాలేజి జె.రంగారెడ్డి బి.ఎస్.ఎన్.ఎల్. భావనామహర్షి దేవాలయం-పాడిపేటలో ఆవిష్కరించారు.

కవి రచించిన శ్రీభావనామహర్షి మాహాత్మ్యమును సేకరించి మళ్ళి ముద్రింపవలెనను సంకల్పముతో మహామహోపాధ్యాయ బిరుదాంకితులు, పురాణ ఇతిహాస ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసరు తి.తి.దే. గౌరవనీయులు సముద్రాల లక్ష్మణయ్యగారిని కలిసి విషయం వివరించగా వారు మరుగునపడిన యీ ప్రబంధ కావ్యమును, లోకానికి అందించమని నన్ను ప్రోత్సహించినారు.

ముద్రణకొరకు తి.తి.దే. ముద్రణాలయ చీఫ్ ఎడిటర్‌ను కలిశాను. వారుగ్రంథపరిశీలకులకు పంపి, వారి అనుమతి పొంది, ముద్రణకు తి.తి.దేవస్థానముల ఇ.ఓ.గారు ఆర్థిక సహాయం అందించేటట్లు చేశారు. ఈ భాగ్యమును కలిగించినందులకు సహకరించినవారికందరికీ మా గ్రామంతర్భుత శ్రీపద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి వారికి, మాదంపతుల శతకోటివందనములు. ఈ పుస్తకమును సకాలంలో డి.టి.పి. & డిజైనింగ్ చేసిచ్చిన శ్రీవారిగ్రాఫిక్స్ అధినేతలు డా॥ యస్.దశరథ, గుణభూషణ్‌గార్లకు, ఈపుస్తకమును అందంగా ముద్రించి ఇచ్చిన గార్లకు కృతజ్ఞతలు.

ఈ గ్రంథమును మాధవాంకితం చేసినట్లు కవిగారు మూలములో తెలిపియున్నారు.

ఇట్లు

శ్రీమతి బిట్రా మునెమ్మ - శ్రీకృష్ణయ్య

ఆలయధర్మకర్త,

శ్రీ భావనామహర్షి దేవస్థానం,

పాడిపేట, తిరుపతి-517 503

సెల్ నెం. 9401301299

# పరిచయము

శ్రీ భావనామహర్షి మాహాత్మ్యమను యీగ్రంథముఁ రచించిన కవి శ్రీపద్మశాలీయ వంశోద్భవుండగు కాకితము గోవిందదాసకవి. వీరి నివాసస్థానము శ్రీ తిరుపతి సమీపంబునుండు పాడిపేట. వీరు క్రీ.శ. 1878 సంవత్సరమునకు సరియగు బహుధాన్యనామ సంవత్సరమున జనించి బాల్యమునందే అనగా 15 సంవత్సరముల వయస్సున నొక మహాత్మునిచే శారదోపాసన మంత్రరాజంబునుం బడసి తద్దేవీ వరప్రసాదంబున కావ్యాలంకార ఛందశ్శాస్త్రాది గ్రంథపరిశోధనలేకయే భగవద్భజనయోగ్యంబగు కృతులననేకములొనర్చి భక్తి పారవశ్యతచే నుండుటంబట్టి గోవిందదాసుయను నామంబునుంగల్గె. తదాది మహారసభరితంబుగాఁ ఆంధ్రనీతిశాస్త్ర, శ్రీవేంకటశైలనాయక శతకాద్యనేక పద్యకావ్యంబులను బలగరుడ సత్యగర్వాపహరణ, పురూరవ, పద్మావతీ వివాహమహోత్సవాద్యనేక నాటకంబులను రచించి ప్రసిద్ధికెక్కి యిప్పుడీ కవి కులాభిమానమున్వహించి మృదుమధుర సులభశైలిని శ్రీ భావనా మహర్షి మాహాత్మ్యమను నీ గ్రంథముఁ మూడాశ్వాసముల పద్య కావ్యముగా రచించె. నిందు నీకవితామాధుర్యము చదువరులకు నత్యంతానందంబుఁ గలుఁగఁజేయుననుటకు నిస్సందేహమని నా నమ్మకము. రసోద్దీపకమగు నీగ్రంథమునలి కొన్నిపద్యంబులిం దుదహరించుచున్నాడను.

ప్రథమాశ్వాసంబున దేవతాప్రార్థనలో

ఉ. అర్ధశరీరసంపదల - నన్నియునిచ్చితి! బేసికంటిలో
నర్ధమునిచ్చు టెట్లు పర - మార్థముఁదానికి నీకునీడుగా
వ్యర్థముఁజేయ కేనిడుదు - నార్యయటన్నపురారి సత్యమున్
వర్ధిలఁగోరుగౌరికృప - వాక్పటుశక్తి నొసంగఁవేడెదన్.

ద్వితీయాశ్వాసంబున భావనార్షి భద్రావతినింజూచి వర్ణించునప్పుడు,

సీ॥ కురులు షట్పదముల - గుంపుల నెదిరించు
నాననంబమృతాంశు - నూనమెంచుఁ
నాసికసంపంగి -నాణ్యంబడంగించు
చెక్కులద్దంబుల చెల్వుడించుఁ
పలుకులుచిలుకల - జిలుగులఁదొలఁగించుఁ
వాణికోకిలవాణి - వడినడంచుఁ
కనుబొమల్మరుని వి - ల్లంటులనుజయించుఁ
గర్ణముల్ శ్రీకార - గరిమఁద్రుంచుఁ

తే. గళముశంఖంబునకు నున్న - వళులనెంచుఁ
స్తనయుగంబులు గిరిగర్వ - మునుహసించుఁ
నడుముమృగరాజుకున్న ను న్నతముమించు
నౌర యీలేమవర్ణింప నజునివశమె.

తృతీయాశ్వాసంబున శంకరుఁడు సూర్యునితో బాంధవ్యఁ ముఁదెల్పుట.

చ. కులమునుశీలమున్ గుణముఁ - కోమలవిద్యధనంబు భూతవ
త్సలతయుఁ శాంతమున్ పరమ - ధర్మముఁసత్యముకీర్తి నైష్ఠికా
దులుఁగల బాంధవంబుకదు - దుర్లభమబ్బుటఁగాన నేడు నా
కలిమి లభించునీకు నటుఁ గావునదెల్పెద నాలకింపుమా.

ఇట్టి రసవంతంబులను పద్యంబులెన్ని యో నీగ్రంథంబునఁ గన్పట్టుచున్నవి. గ్రంథవిస్తరభీతిచే నాశ్వాసంబున కొక్కొకటియే జూపించితినిఁ గనుక నీగ్రంథము నాంధ్రరీతిని మున్నెందరో వ్రాసినట్లు



ఁగన్పించుచున్నవి గాని దీని పరిహృదయానందదాయకమై గన్పట్టకున్నవి. కాబట్టి నీగ్రంథంబాచంద్రార్క స్థాయియై వెలయునట్లు శ్రీసీతారామ పరబ్రహ్మమూర్తికి యే నమస్కరించి ప్రార్థించుచున్నాడను.

శా. భావింపంగప్రశస్త గ్రంథచయము - ల్భాసిల్లగాఁవ్రాసి యెం
తోవాక్ప్రౌఢిమఁరాజమన్ననల చే - తోమోదమున్ బొంది రా
జీవాక్షు న్మదిలోననిల్పి పతమున్ సేవించుచున్నట్టి శ్రీ
గోవిందాఖ్య కవీంద్రుఁబ్రోచు కరుణన్ - గోపాలకృష్ణుండిలన్

ఇట్లు
పండితవిధేయుడు.
**ఫణీతపు నాగభూషణకవి,**
మన్నూరు, వంగోలుతాలూకా

జదువరులారా! శ్రీ భావనామహర్షి మాహాత్మ్యము అను ఈ పద్యకావ్యమును రచించినది కాకితము గోవిందదాసకవి. వీరు పద్మశాలీయులు. తిరుపతి సమీపమునందుండు పాడిపేట వీరివాసస్థలము. షష్టిసంపూర్ణమైన వృద్ధులు, అనుభవజ్ఞులు. వీరు బాల్యము నుండియు కవితారచనకుఁదొడంగిరి. ఆంధ్రనీతిశాస్త్రాద్యనేక పద్య కావ్యంబులను పద్మావతీ వివాహమహోత్సవాది నాటకములను రచించి ప్రసిద్ధికెక్కిరి. ఈ భావనామహర్షి మాహాత్మ్యము వీరి రచనలలో నొకటి. వీరుస్వకులాభిమానముచే ఈగ్రంథరచనగావించినట్లు గ్రంథకర్త యే విజ్ఞప్తి యందు వ్రాసియున్నారు. వ్యాసప్రోక్తమని సర్వసాధారణముగా నెఱుంగబడుచున్న సంస్కృతగ్రంథమును మఱొండు ద్విపదగ్రంథమునుదక్క భావనామహర్షి చారిత్రమును రసవంతముగ వివరింపగల పద్యకావ్యము లేనట్లు తోచుచున్న దనునట్టికొఱత ఈగ్రంథమువలన దీరుచున్నది. మూడాశ్వాసముల యందించుమించుగ 1000 పద్యములలో భావనార్షివంశ చారిత్రమును సకలజన హృదయానంద కరముగ ఈ కవి రచించి యున్నాడు. శైలిమధురమై మృదువుగనున్నది. భక్తిరసోద్దీపనమగు పోతనభాగవత రచనాశైలి ఈగ్రంథమునందు వెల్లివిరియుచున్నది. ఈకవి సహజ పాండిత్యుఁడు. అచ్చటచ్చట వర్ణనలయందు ప్రబంధ కవులధోరణి జూపట్టుచున్నది. ఈ గ్రంథము మాధవాంకితము. భావనార్షిచరితమును రచింప సంకల్పించుకొని శయనింప స్వప్నమున మాధవుఁడు తన్నామాంకితంబుగ నీ గ్రంథము రచింపగోరినట్లును తదాజ్ఞను కవినెరవేర్చినట్లును గ్రంథాదిని జూపట్టుచున్నది ఇయ్యదికూడ ప్రబంధకవులమార్గమే. భావసంపదను అర్థగాంభీర్యమునకును శైలికిని ఒక్కపద్య మిందుదహరింప బడుచున్నది.



ఉ. గిత్తయుఁసింగమున్ ఫణియుఁ - గేకియుఁమూషక భైరవాదులన్
మొత్తమునొక్క చోవిడచి - ముచ్చటలూరఁగ వాటివైరమున్
బొత్తిగఁబోవసాధుగుణ - బోధయొనర్చిన పుణ్యమూర్తి యా
చిత్తజవైరిశాంతమును - సేగియులేని పదంబునాకిడున్.

ఇందలివృత్తము కేవలవ్యాసప్రోక్తమగు సంస్కృత గ్రంథమును గాని తదితరములగు గ్రంథములగాని యనుసరింపదు. పద్మశాలికుల గ్రంథ కమిటీవారు నిర్ణయించి ప్రకటించినకథను పూర్తిగ ననుసరించుచున్నది గాన నియ్యది పద్మశాలీయ లోకమెల్ల ఆదరింపఁదగినదిగానున్నది. అనుభవశూన్యుండనగునేను ఈఉత్తమ రచనను గూర్చి వ్రాయగడంగుట సాహసము. ఈగ్రంథమునకు సంపూర్ణాదరణమునొసంగి కవిని ప్రోత్సహింతురని విశ్వసించుచున్నాను.

ఉ. ఎందరొపూర్వసత్కవులు - నింపగుకావ్యములంరచించి రా
చందము నీప్రబంధమున - సన్నుత వర్ణనలాది లక్షణా
నంద ప్రభావసంపదలు - నామదిమెచ్చగవ్రాసితీవు గో
విందకవీంద్ర! నీకవిత - విశ్వమునం జిరకీర్తిఁగాంచెడున్.

సకలజనవిధేయుఁడు,
కార్యంపూడినాగేంద్రుడు,
పేరాల.

# విజ్ఞప్తి

మహాశయులారా! తనపల్లెగ్రామనివాసుండును పాకనాటి కులోద్భవుండును కీర్తిశేషుడైన శెవిరెడ్డిగారి గంగిరెడ్డి కొమారుండగు శ్రీమాన్ రామకృష్ణారెడ్డిగారును చిత్తూరుజిల్లా బంగారుపాళెం యిలాకా గురుకువారిపల్లెమజరా కొత్తూరుగ్రామం కీర్తిశేషులైన గుఱ్ఱము ముసలనాయుడుగారి ధర్మపత్నియైన చిన్నమ్మ గర్భజన్య చింతామణి యనంబడు శ్రీమాన్ గుఱ్ఱము వెంకటప్పనాయుడుగారును, తిరుత్తణి నమీపంబు నందుండు శింగర రాజు పురంబను ఆవులనాయుడుకుప్పములో కీర్తిశేషులగు గెడుపూరు రామానాయుడుగారి ధర్మపత్నియగు పాపమాంబగారి గర్భపయఃపారావారా రాకాసుధాకరుండగు శ్రీమాన్ గెడుపూరు మునుస్వామినాయుడుగారును ఇంకాకొందరు మిత్రులు నొకానొక దినంబున మధ్యాహ్నంబునకేతెంచి నన్నుంగాంచి "మీరనేక గ్రంథములు వ్రాసితిరి. మీకులదైవంబగు శ్రీ భావనామహర్షి మాహాత్మ్యము వ్యాసప్రోక్త సంస్కృతగ్రంథమున్నదని జెప్పితిరే! దానినాంధ్రమున పద్యకావ్యంబుగా రచియింపుఁడ"ని ప్రోత్సాహపరచి సంతుష్టాంతరంగుండనై తగుమూల గ్రంథంబును విచారించుచుండ అదియెరింగి పద్మశాలిమహాజనసభ నిర్మాణ పితామహుండగు కీర్తి శేషులైన పేరాల కార్యంపూడి వెంకటకృష్ణ కవిగారును పుల్లంపేట పద్మశాలి విద్యాదాన సభాధ్యక్షుండై యుండిన కీర్తిశేషులైన అప్పయ్య రాజుపేట నూకలవెంకటసుబ్బయ్యగారును, ప్రథమంబును పద్మశాలి పత్రికాధిపతియైయుండిన కీర్తిశేషులైన అప్పయ్యరాజు పేట నూకలచిన్నయ్యగారును నన్నుంబిలిపించి బ్రహ్మాండ, మార్కండేయ, పద్మాది కంన్నిపురాణంబులందు సూచింపబడి తత్కథాక్రమంబు విపులంబుగా



వ్యాసమునీంద్రునిచే రచియింపబడికొమరవోలు మదనగోపాలాంకిత ద్విపదకావ్యమును నా కొసంగి దీనిని పద్యకావ్యంబుగా రచించి మన కులోపకారంబును గావింపుడని వాక్రుచ్చుటంజేసి తద్గ్రంథంబుల ననుసరించి 1927 సంవత్సరము మొదలు నా గృహకృత్యంబుల దీర్చుకొనుచు సుమారు రెండుసంవత్సరములకు ఈగ్రంథమును నాశక్తికొలది రచియించితిని. దీనిని కీర్తి శేషులైన పేరాల కార్యముపూడి రాజమన్నారు అష్టావధానిగారి కుమారులగు శ్రీమాన్ కార్యముపూడి రమాకాంతము కవిగారును ఒంగోలుతాలూకా మడనూరు (మన్నూరు) గ్రామనివాసులగు శ్రీమాన్ పణితపు నాగభూషణంకవిగారును, నాయందు శ్రద్ధకు వారికి ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధిఁ గలుగఁజేయునట్లు యే నీశ్వరుని సర్వదా ప్రార్థించుచున్నాడను.

ఆర్యులారా! ఈ కాలంబున భావకవిత్వంబే రసవంతంబుగా నూహింపంగల చదువరులు కొన్నిలక్షణ దోషంబులున్న గమనింప కుందురనియే నానమ్మకము. అయిన ప్రమాదజనిత దోషంబుల తప్పొప్పులపట్టిక నీగ్రంథాంతమున గూర్పంబడి యున్నది. గుర్తింతురుగాక. యిందలి శబ్దార్థభావ లక్షణదోషంబు లేమైన నున్న జదువరులు విమర్శగా నెఱింగించిన రెండవ ముద్రణంబున సరిజేయించి ముద్రింపించగలవాడను.

ఇట్లు,

గ్రంథకర్త,

**కాకితము గోవిందదాసకవి,**

పాడిపేట.

తిరుపతి సమీపము

## పండితాభిప్రాయములు.

### శ్రీగోవిందదాస కవిగారూ వందనములు.

తాముప్రీతిపూర్వకముగ నాకుఁపంపిన భవద్విరచిత శ్రీభావ మహర్షిమహాత్మ్యమను ప్రబంధరత్నమును వ్రాతప్రతి స్థాలీ పులాకన్యాయమ్మున నచటనచట ఁజదివితివి. ఆనందమయ్యెను. తామి దివరకు రచించి శతక నాటకగేయాదులకు నిది తిలకాయమానంబుగ నున్నది.

సీ. పదియునెన్మిదియు నా - ఁబరగువర్ణనలతో
మెరసియలంకార - విరళమొంది
పదగుంభనంబుల - బాకభేదంబుల
కావ్యరూప విశేష - కలనవెలసి
శబ్దవైచిత్రిత - జానొంది యర్థవై
ఖరిమించి శ్లేషచే - గరిమనొప్పి
రసముచిప్పిలిరీతి - రంజలి ధ్వనిఁగూడి
కుంటనినడతోడఁ గొమరుమిగిలి

తే. యలరు శ్రీభావనార్షి మ - హాత్మ్యచరిత
మిలగలప్రబంధములలోనఁ - దిలకమగుచుఁ
బండితజనంబులెల్లరుఁ - బ్రస్తుతింప
భూతములునిల్చునందాకఁ బొదలుఁగాత.

చ. మును ఁగవుతెల్లఁగావ్య వర - ముల్ రచియించిరివానిమించలా
గున మనమల్లనేరమని - కోవిదసంఘము నిద్రవోవ మే
ల్కొనుడని హెచ్చిరించివెలు గొందు ప్రబంధచిరత్నరత్నమున్
జననికి నాంధ్రజవ్వనికి - జక్కసమర్పణసేసితేసఖా!



మ. యుగభేదంబున గద్య మోద్విపదయో - యూహించిభావంబు లూ
రగ గైతల్ సవరించు కాలమిది యా - రజ్జుల్ వృధాయంచు నిం
పుగ దేవో చితభాషనున్న కవితన్ - బొల్పొందగా మానవుల్
సుగమార్థంబనఁ దెల్పుజేసితివిగా - సూర్యగ్రణీధీమణీ.

శా. శ్రీవాణీ వరలబ్ధపాండితి సుధా - స్యూతంబునొక్కైత రా
జీవాక్షార్పణ మీప్రబంధము మహా - చిత్రంబుతొల్వాముసన్
నీవాబమ్మెరపోత రాజవనుచున్ - నిక్కంబుగాదల్తు నా
భావంబందున పద్మశాలికుల దీ - పా రామభక్తాధిపా.

తే. కావ్యరమఁబెంచి గుణపతిఁ గాకఁజేసి
శ్రీనివాసునకర్పించి - చెలగితీవు
నీకు నిహపరములయందు - నిఖిలసౌఖ్య
తతికిఁగొఱఁతయె గోవింద - దాసవర్య.

అప్పళాయగుంట — ఇట్లు పండితవిధేయుఁడు
10-5-1939. — కనుమలూరు శివరామయ్య.

కవివర్యా!

ఉ. నీకవితాపటుత్వమును - నీపదగుంభనముల్ ధరిత్రియం
దేకవికైనఁగల్గునె గ - ణింపభళీ తొలిబామునందు వా
ల్మీకిపదాబ్జముల్ గొలిచి - మేటికవీంద్రుఁడవై జనించితో
కాకితవంశతోయనిధి - కంజవిరోధి లసద్గుణాంబుధీ.

 మ. ధరణీనాలధులు గౌరవింప మునుస - ద్గ్రంధంబులన్ వ్రాసి స
స్థిరకీర్తిన్ వహియించినట్టి కవితా - శ్రీమంతులంబోలె స
చ్చరితారత్నముఁ భావనార్షికథ ద్రా - క్షాపాక మింపారఁగన్
గురుబుద్ధిన్ విరచించితీవు వినయా - గోవిందదాసాహ్వయా.

సీ. బాల్యంబుమొదలు స - ద్భుజనకీర్తనలల్లి
యెల్లదిక్కుల వెదఁ జల్లినావు
సంగీతసరణి సు - శ్లాఘ్యంబుగను విష్ణు
చిత్రలీలలు విర - చించినావు
ఆంధ్రనాటకము ల - త్యంతహర్షంబొప్ప
విరచించియాడించి - వెలసినావు
సద్గుణఖని మహా - శాంతమూర్తి యని కో
విదులెల్లఁ బొగడ శో - భిల్లినావు

తే. జన్మఁదరియింప నిపుడుఁ బ్ర - శస్తమైన
భావనార్షి చరిత్రంబుఁ బరగవ్రాసి
యశముఁగాంచితివమల గు - ణాగ్రగణ్య
కావ్యనైపుణ్య గోవింద - కవివరేణ్య.

ఉ. బమ్మెరపోతరాజకృత భాగవతుంబునఁ గానవచ్చు శ
బ్దమ్ములుభావముల్ యతులుఁ బ్రాసగణమ్ములుఁజూడ నీచరి
త్రమ్మునం గానవచ్చెను సర - స్వతియే భవదీయజిహ్వ యం
దిమ్ముగఁజేరిబల్కి నటు - లెంచెద నాయెద ధీవిశారదా.

శా. శ్రీ శంపాంగి మనోజ్ఞబంభరుఁడు రా - జీవాయతాక్షుండు ఖం
కేశబ్రహ్మ బిడౌజపూజితుఁడు ని - ష్ఖేదాంతరంగుండు తా



రేశాహస్కరలోచనుం డసురమ - త్తేభౌఘ సింహుండు స
ర్వేశుండెన్నడుఁ బ్రోచుఁగాతనిను గో - విందాఖ్యధీవారిధీ.

ఇట్లు విబుధజనవిధేయుఁడు,
**శిద్దా శ్రీనివాసకవి,**
మాండవ్యపురమను గాజులమండ్యం.

శ్రీవాణీ ప్రసాదలబ్ధ కవితావిశారదా!

చ. సరసమృదూక్తి గుంభనల - చాతురిదెల్పెడు నాటకంబులున్
సరసిజనేత్రుసత్కథలు - చారుసునీతి గుణార్ణవంబులౌ
వరశతకంబులున్ గృతు ల - వారిగ నీవురచించిభూమిలో
నరవరుమన్ననల్ బడసి - నావుగదా కవితావిశారదా.

మ. అరవిందాసను రాణిసత్కరుణ న - త్యానంద చిత్తుండనై
స్థిరకీర్తింవహియింపగోరి జగతిన్ - శ్రీ భావనామౌని స
చ్చరితంబున్ విరచించితీవు సుకవుల్ - శ్లాఘింప ధీదేవతా
గురువర్యా కవిరాయ సద్గుణచయా - గోవిందదాసాహ్వయా.

ఇట్లు సర్వసాధుజనవిధేయుఁడు,
బ్రహ్మ శ్రీ కుంజమూరు గోపాలాచార్యయతీంద్రులవారి ప్రియశిష్యుండఁగు,
**తిరుమండ్యం దిగవింటి నారాయణదాసకవి,**
బ్రాహ్మణపట్టు.

గోవిందదాసకవివర్యా!

ఉ. కాకితమన్వయాంబునిధిఁ - గల్వలుతేఁడువనంగఁబుట్టి యీ
లోకమునండనేకకథ - లున్నొనరించి కులోపకారమున్

జేకొనిభావనార్షివరు - శ్రీయుత దివ్యచరిత్ర పండితా
నీకము సంస్తుతించునటు - లీవురచించితి వద్యృతంబుగన్.

క. గోవిందదాసకవివన
గా వసుధనేక గ్రంథ - కల్పనమణిగా
భావింపఁబడిననీకును
గావించెద వందనములుఁ - గైకొనుమిపుడున్.

ఇట్లు సాధుజనవిధేయుఁడు,
**బొజ్జాకృష్ణదాసు,**
బహుదుర్ పేట, శ్రీకాళహస్తి.

కవిపుంగవా!

సీ. పద్మాలయామనో - పతిసేవ సంతతం
బునసల్పుచుండెదు - ఘనుఁడవయ్య
బాలప్రాయమునందె - పద్యకవిత్వము
న్విరచించుచుండు - కోవిదుండవయ్య
కృతులు నాటకములు - శతకముల్రచియించి
వెదజల్లుపర తత్త్వం - వేత్త వయ్య
నయమొప్పకార్వేటి - నగరాధిపతికడ
మన్ననన్ గైకొని - మనితివయ్య

తే. తుదకుస్వకులాభిమానివై - మదినిగోరి
భావనామహర్షిమహాత్మ్యంబు - భక్తితోడఁ
దగనమర్చిన సద్గుణ - ధనుఁడవయ్య
దానగుణధుర్య గోవింద - దాసవర్య.



క. నీకవితామాధుర్యము
నీకవి మృదుపదముకూర్పు - నీవిరచితమున్
యేకవి రచించగలఁడో
కాకితగోవిందదాస - కవిసువిలాసా.

ఇట్లు,
**అడిగోపుల వెంకటరంగకవి,**
ఈతముక్కల.

విద్వజ్జనోత్తములారా!

శ్రీ గోవిందదాస కవితల్లజుఁడు, కులదైవముపై, వంశీయులపై గల భక్తి పారవశ్యమును జూపుటకును, సహజపాండిత్యమును విద్వజ్జనులకు వెల్లడించుటకును ఈ భావనామహర్షి మహాత్మ్యం నోలలాడుచున్నయది. యీగ్రంథమును నా యెరింగినంతవట్టు పలు మారుచదివియుంటిని. యిందుగల పదపద్యములు, భావములు, లక్షణములు, సంస్కృతాంధ్ర భాషామిశ్ర పదగుంభితమై లోక, శాస్త్ర, కావ్యాదర్శ, సార, సర్వస్వ సంపన్నమై కల్పలతికంబోలి అనన్యా దృశ కవితాధారతో ద్రాక్షాపాక ప్రచురమై యేవక్రతలు నెఱసులుఁదోపక ఆద్యంతమును సలక్షణ మృదుమధుర రసపద్యభావరచనలతో జదువజదువ సహృదయ జనహృదయాకర్షణముఁ జేయఁజాలి ఆబాలవృద్ధ మనోరంజకమైయున్న యది. ఈమహాగ్రంథమును భాషాభిమానులగు విద్వాంసులును కులాభిమానులగు ఉత్తములును జూచి సతతాయుష్యముఁగలిగి వర్ధిల దీవించ బ్రార్థించుచున్నాడను.

ఉ. సుందర భావనార్షికథ - శోభిరవ్రాసి జగత్ప్రసిద్ధమున్
బొంది నిరంతరంబు పరి - పూర్ణమనంబున విష్ణుపూజ నా
నందముతోడసల్పు సుగు - ణంబులప్రోవనఁజాలినట్టి గో
వింద కవీంద్రువేడి పది - వేలనమస్కృతులాచరించెదన్.

ఇట్లు,

**గాత్రం జాలయ్య, యాతముక్కల.**

కవికోకిలా!

చ. సురచిరభావసంపదల - సొంపుననింపుగ నాంధ్రభాషకున్
మెఱుఁగులుఁదెచ్చు వర్ణనల - మేలగుశైలి రసప్రపూర్ణమై
బరగుకథాచమత్కృతి ప్ర - భావము నచ్చునబోసినట్లు సు
స్థిరముగ నొప్పు నీకవిత - శ్రీహరి సత్కృపఁగ్రాలునిమ్మహిన్.

తే. గీ. కాకితాలన్వయాంబోధి - కమలవైరి
యగుచుభావనాముని మహా - త్మ్యముఁరచించి
భాసిలఁగజేసె గోవింద - దాససుకవి
కిచ్చునాయురారోగ్యము ల్లచ్చిమగడు.

ఇట్లు,

**మాచర్ల కృష్ణమూర్తి, యాతముక్కల.**

ఆర్యా! వందనములు. మీచే విరచితమగు శ్రీభావనామహర్షి మహాత్మ్యమను కావ్యమును నాద్యంతము సాంతముగ విమర్శింప నానందబాయెను.



ఉ. నీరసికత్వమున్‌తలప - నీకవితాయుత కల్పనాతతుల్
మీ రెను పూర్వసత్కవుల - మెప్పునుగాంచెడి భావపూరితా
స్వారసమైన నీసరస - స్వాగతజృంభణ మేలుధీమణీ !
సారసనాభుడిచ్చెడిని - సద్విజయంబును నీకునిత్యమున్.

ఇట్లు

**బాలకవి తేలప్రోలు మునిస్వామి,**
కామినాయునిపల్లె. (చిత్తూరు జిల్లా.)

గోవిందదాస కవివర్యా!

క. పుట్టితివిశాలికులమున
బట్టితి వాశారదాంబ - పదములు నిలువం
బెట్టితివి వంశకావ్యము
గట్టిగ శ్రీభావనార్షి - కథదెలియుగతిన్.

క. గోవిందదాస కవివర
నీవిద్యాధనముఁబొంగడ - నేనెంత మహా
భావ వ్యాకరణజ్ఞులె
భావించి నుతించినారు - భగత్కృపగాన్.

ఇట్లు,

**కంచి వేంకటరామన,** మద్రాసు.

వంశవర్ధనా !

ఉ. నీవుననేకగ్రంథములు - నిర్మలభావముతో రచించి యా
భూవలయంబునందు బుధపూజిత పుణ్యచరిత్రుఁడైన నా
పావన భావనార్శికథ - ప్డితవర్యులు మెచ్చునట్టి వి
ద్యావిభవామృతంబు దొలు కాడగ వ్రాసితివార్యసమ్మతిన్.

చ. యతులును ప్రాసముల్గణము - లార్యనిబంధన గ్రంథరీతి సం
స్తుతివహియించుభావములు - జూపదుపూర్వప్రబంధవర్ణ నా
మృతరదగుంభనంబుల న - మేయ విరాజితమై జెలంగ స
మ్మతిరచియించితౌర గుణ - మాన్యులుమెచ్చఁజగద్ధితంబుగన్.

క. గోవింద కవివరేణ్యా
గావించెదవందనములు - కడుసంప్రీతిన్
నీవిర చితకావ్యంబీ
భూవలయంబందు వినుతి - బొంది వెలుగగన్.

ఇట్లు,
ఒద్ది ఓబయ్య, పుల్లంపేట

శ్రీగోవిందదాస కవివతంసమా! తాముప్రాసినకావ్యము,

మ. మృదుమాధుర్యరసంబులలొల్కు పల్కు - ల్నింపొందుశబ్దార్థము
ల్కదళీపాకముశైలిఁ జూచితిని నీ కావ్యంబునాద్యంతమున్
జదువన్గోరికబుట్టుగాని విసుకు - స్సంధిల్లదేనాటికిన్
గొదువేమున్నది నీకవిత్వమరయ - స్గోవింద దాసాహ్వయా.



ఉ. శ్రీరమణీ మనోహరుఁడు - శీతశిలోచ్చయజాత నాధుడం
భోరుహసంభవుండు నిను - బ్రోతురహర్నిశ మింపు మీరబ్బం
దారకులర్క చంద్రులును-దారలు సప్తకులాద్రులబ్ధులీ
ధారుణినుండునంతకును దప్పకనీకృతి శ్రేష్ఠమైతగున్.

ఇట్లు,
గుండ్లూరు పెద్దకదపయ్యాభిధానకవి,
ప్రొద్దుటూరు. (ముక్తి రామేశ్వరము.)

సూచిక: ఇట్లుపండితాభిప్రాయంబు లెందరెన్నోవిధంబుల నిచ్చి
యుండిరిగాని గ్రంథవిస్తరభీతిచే కొన్నిప్రకటింప మాన
కొనినందులకు ఆర్యులు క్షమింతురుగాక.

గ్రంథకర

# కృతజ్ఞత.

ఆర్యవర్యులారా !

చిత్తూరుజిల్లా చంద్రగిరితాలూకా పాడిపేటయను మాగ్రామమున
నెలకొల్పియుండు ఎం.ఎస్.ఎం.ఏ కంపెనీవారలగు,

శ్రీమాన్ గుఱ్ఱముమన్నారు శ్రేష్ఠిగారు
శ్రీమాన్ దేశు వేదయ్య శ్రేష్ఠిగారు
శ్రీమాన్ నీలి సుబ్రమణ్యముశ్రేష్ఠిగారు
(పాడిపేట పద్మశాలీయ సంఘమున కగ్రాసనాధిపతి.)
శ్రీమాన్ సుంకరి మునిఅబ్బాయి శ్రేష్ఠిగారు
శ్రీమాన్ కవుతరం చంగయ్యశ్రేష్ఠిగారు
శ్రీమాన్ తిరువీధుల అచ్చుయ్యశ్రేష్ఠిగారు
శ్రీమాన్ తిరువీధుల నారాయణస్వామి శ్రేష్ఠిగారు
శ్రీమాన్ సుంకరి వెంకటమునిశ్రేష్ఠిగారు
శ్రీమాన్ సుంకరి వెంకటమునిశ్రేష్ఠిగారు
శ్రీమాన్ సుంకరి మునికృష్ణయ్య శ్రేష్ఠిగారు

మొదలగు ఈ పరోపకారు లీగ్రంథ విరచనకాలంబున మదీయ
కుటుంబపోషణంబుగావించిన పుణ్యాత్ములగుటం జేసి వీరలకును,
గ్రంథముద్రణకాలంబున నాకు చేదోడు వాదోడుగానుండి అన్న పానాది
సౌకర్యంబుల గూర్చిన మదీయ వంశోద్భవులగు తాడిపత్రి


శ్రీమాన్ చన్నాగోవిందప్ప, వైస్ ఛేర్‌మెన్ గారికిని,
శ్రీమాన్ చన్నా రామగోవిందప్పగారికిని,



శ్రీ తిరుపతి వేంకటేశ్వర స్వాములవారు ఆయురారోగ్య పుత్ర పౌత్రాభి
వృద్ధి గలుగజేయునట్లు నేను నిరంతరము నమస్కరించి ప్రార్థించుచున్న
వాడను.

ఇట్లు గ్రంథకర్త,
కాకితము గోవిందదాసకవి,
పాడిపేట.

## పూర్వ గ్రంథపరిశీలకులు



కీ॥శే॥ శ్రీమాన్ అవధానం
కార్యంపూడి రాజమన్నారు కవిగారు,
శతావధాని



కీ॥శే॥ శ్రీమాన్ అవధానం
కార్యంపూడి వేంకటకృష్ణకవిగారు
శతావధాని



కీ॥శే॥ శ్రీమాన్ కార్యంపూడి
రమాకాంతకవిగారు.

శ్రీమాన్ పణితపు నాగభూషణ
కవిగారు

# విషయసూచిక.

## ప్రథమాశ్వాసము.


1. యిష్టదేవతా ప్రార్థన. ...
2. సంస్కృతాంధ్రకవుల ప్రార్థన. ...
3. కవివంశావలి. ...
4. షష్ఠ్యంతములు. ...
5. నైమిశారణ్య వర్ణనము. ...
6. కథాప్రారంభము ...
7. విశాలనగరాభి వర్ణనము. ...
8. కాళువాసురుని యక్రమపరిపాలనము. ...
9. యింద్రాదిదేవతలు బ్రహ్మలోకంబున కేగుట. ...
10. బ్రహ్మదేవుండు ఈశ్వరుని కడకేగుట. ...
11. బ్రహ్మదేవుఁడు మార్కండేయునిం బ్రార్థించుట. ...
12. శ్రీ భావనామహర్షి జననము. ...
13. వస్త్రముల సృష్టింపుమని భావనామునికి బ్రహ్మదేవుండు దెల్పుట.
14. వస్త్రమూలములకై భావనాముని హరినివేడుట. ...
15. వస్త్రవిద్యకై భావనాముని శివునియాశ్రయించుట. ...
16. భావనాముని సృష్టించిన వస్త్రంబులు శ్రీహరికి నర్పించుట.
17. భావనాముని వస్త్రంబులు శివుని కర్పించుట....


## ద్వితీయాశ్వాసము.


18. భద్రావతి నారదుని దర్శించుట. ...
19. పులులకై భావనాముని యరణ్యంబులన్ బ్రవేశించుట....
20. నారదుండు భావనామునికి పులులయునికి దెల్పుట. ...
21. భావనాముని యుదయాచలంబు చూడబోవుట ...






... 78
22. భావనామౌని భద్రావతినిజూచి వర్ణించుట. ... 82
23. భద్రావతి భావనామునిని తన్నువరింపమని కోరుట. ... 86
24. నారదుడు కాళువాసురుని కడకేగుట. ... 89
25. నారదుండు భావనామునినింజూచి సంభాషించుట. ... 94
26. భావనాముని పాకసేనుడను సేవకుని బుట్టించుట. ... 96
27. కాళువాసురుని మేనల్లురు భావనామునిని మార్కొనుట.... 98
28. పులులు రాక్షసులపై గవిసి యుద్ధంబుజేయుట. ... 102
29. భావనాముని కాళువాసురు మేనల్లురగు నందకామరాదుల జంపుట. 107
30. రాక్షససైన్యము పలాయనంబై జనుట. ... 110
31. భావనాముని కాళువాసురుని జంపుమార్గంబు నీశ్వరునివేడుట. 113
32. కాళువాసురుని మంత్రులు భావనామునిపై యుద్ధమునకువచ్చుట. 116
33. కాళువాసురుండు భావనామునిపై యుద్ధమునకు వెడలుట. 118
34. కాళువాసురుడు భావనామునిచే జచ్చుట. ...


## తృతీయాశ్వాసము.


35. సూర్యాస్తమాన వర్ణన. ... 123
36. చంద్రోదయ వర్ణన. ... 125
37. భద్రావతిని చెలికత్తె లూరడించి యుపచరించుట. ... 129
38. సూర్యోదయ వర్ణన. ... 130
39. భద్రావతిం మన్మథార్తి నివారణంబునకై ఈశ్వరాలయం బునకు బిల్చుకొనిపోవుట. 132
40. భావనాముని పులులదోలుకొని హరుని కడకేగుట. ... 134
41. భద్రావతీదేవి చెలికత్తెలు ఈశ్వరుని కడకేగుట. ... 139
42. సూర్యుండు తనపట్టణ మలంకరించుట. ... 144
43. దేవతలు భావనామునిని యుదయాచలంబునకు బిల్చుకొనిపోవుట. 146
44. భద్రావతీ వివాహము. ... 150
45. భావనాభద్రావతులు దేవతలతో కనకాద్రిపురంబున కేగుట. ... 155

46. భద్రావతి సంతానమునకై దుఃఖించుట. ... 1[illegible]
47. భావనామునికి విష్ణువు సంతానంబొసంగుట. ... 1[illegible]
48. భావనామునిపుత్రులకు హరిహరాదులు
వంశనియామకంబులునిర్ణయించుట ... 16
49. భావనామునిపుత్రులకు వివాహంబుజేయుట. ... 17
50. భావనాముని తనపుత్రులను దేశదేశములయందు నిల్పుట. ... 17



శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర నాట్యకళామండలి (1945)
పాడిపేట - తిరుపతి.

శ్రీమార్కండేయ ప్రసన్నః

# శ్రీభావనామహర్షి మాహాత్మ్యము

## ప్రథమాశ్వాసము.

శ్రీరామామణి దా నురస్థలిని భా - సిల్లన్ జగంబేలు స
త్కారుణ్యంబున శేషశాయి యగుచున్ - కల్పాంతముల్ జూచుచున్
నీరేజాసన ముఖ్యదేవతలకు - న్నిత్యాత్ముఁడైయెప్పు నా
పారావారగభీరుఁడైన హరినే - బ్రార్థింతు నశ్రాంతమున్. 1

ఉ. శ్రీసతిచెక్కుటద్దమును - జెల్వుగఁముద్దిడఁబోయి యందు స
ద్భాసితమూర్తి తన్నుఁగని - ఫక్కుననవ్వి తదీయసంపదు
ల్లాసముమీఱ గౌగిలిడి - యామెనుమెచ్చి నిజాంకపీఠ సిం
హాసనమిచ్చిమన్ను సుగు - ణాఢ్యుని విష్ణుఁభజింతునిత్యమున్. 2

చ. దురితములెల్లఁబాపి భవ - తోయధిదాటగఁ జేయునట్టి శ్రీ
కరుడనియెంచి భక్తజన - కల్పకుడంచు భజించిమ్రొక్కి నా
గురువికవేఱలేడనుచు - కోరి నిరంతరమాత్మయందు శ్రీ
తిరుపతి వేంకటేశ్వరుని - దివ్యపదాబ్జము లాశ్రయించెదన్. 3

మ. జలజాతేక్షణువక్షమందిర నివా-సంబూని యర్థ్యాళికిన్
గలుములుప్పూర్వభవాను పుణ్యమతియై - గల్పించు దున్నిత్యమున్
వెలలేకుండెడు భోగభాగ్యములచే - విశ్వంబులన్ బ్రోచు శ్రీ
యల మేల్మంగమనామలక్ష్మి యిడునా - కానంద సందోహమున్. 4

చ. పరమ దయామయాత్ములను - భాగ్యవిహీనులఁజేసి లోక దు
ష్కర కలుషాత్ములిండ్లు సుర - కల్ప మహీజములట్లమర్చి శ్రీ

హరియురమెక్కి వారుఁబడు - నైహికముల్గని నవ్వచుండ నా
సిరి కపటత్వమున్విడచి శ్రీయుతమియ్యభజింతు నామదిన్. 5

చ. తనయునివాహనంబుఁగని - తాధరియించిన పన్నగాళి భీ
తినినిడు శ్వాసవాయువునఁ - దేలిన ఫాలవిలోచనాగ్ని దా
కిన తలమీదచంద్రుఁడటఁ - గీద్పడనుల్కు సుధాకపాల పా
త్రనుబడనద్ది జీవమునుఁ - దాల్చినమెచ్చు గిరీశుఁగొల్చెదన్. 6

చ. తరణిశశుల్ రథాంగములుఁ - ధారుణిపీటనభంబుటెక్కెమున్
గిరివిలునారి పన్నగము - కేశవుఁడస్త్రము నబ్ధి ద్రోణియున్
జిరనిగమంబులశ్వములుఁ - జెల్వగుసారథి బ్రహ్మగాక నా
పురములగూల్చు శంభుఁడిడుఁ - భూరివివేకమహోన్నతాదులన్. 7

ఉ. గిత్తయుఁసింగమున్, ఫణియుఁ గేకియుఁమూషికభైరవాదులన్
మొత్తము నొక్క చోవిడచి - ముచ్చటలూరఁగ వాటివైరమున్
బొత్తిగఁబోవ సాధుగుణ - బోధయొనర్చిన పుణ్యమూర్తి యా
చిత్తజవైరి శాంతమును - సేగియులేనిపదంబు నాకిడున్. 8

ఉ. అర్ధశరీర సంపదల - నన్నియునిచ్చితి బేసికంటిలో
నర్ధమునిచ్చుటెట్లుఁ పర - మార్థముఁ దానికి నీకు నీడుగాఁ
వ్యర్థము జేయ కేనిదుదు - నార్యయటన్నపురారి సత్యమున్
వర్ధిలగోరు గౌరికృప - వాక్పటుశక్తి నొసంగ వేడెదన్. 9

ఉ. శ్రీహరినాభినాళ సర - సీరుహమందుఁజనించి వేద సం
దోహముల(గ్రహించి జగ - దుద్భవకారణమున్వహించి స
ద్గేహము సత్యలోకమని - కీర్తినిఁగాంచు విరించినాకు ను
త్సాహచిరాయురున్నతుల - సర్వశుభంబులొసంగ వేడెదన్. 10



చ. శ్రుతియును తాళమున్ ప్రణవ - శోభితనాదములెల్ల వీణలో
జతఁగొని వేదశబ్దములు - సన్నుతగీతములట్లు దేవతా
తతిముదమందిబ్రహ్మగదుఁ దన్మయుఁడై గొనియాడు బాడుభా
రతి గవితాధురీణ చతు - రత్వ మహత్వమొసంగవేడెదన్. 11

ఉ. విద్యకుమూలమై విమల - వేదపరంపర కాలవాలమై
వేద్యతకాదియై యమర - వీటికిఁ జీవమణిప్రభావమై
సద్యశవర్తియై వినుత - సారగిరీంద్ర ఝురీప్రవాహయా
రాద్యతనందు వాక్సతిచి - రంబుగనీకృతిగావవేడెదన్ 12

చ. శరధివిషంబుఁ మాజనకుఁ జంపఁ జనింపగ జేసెఁగాన నా
కరికరమూని దాని జల - గర్వమడంచెద నన్నగౌరి యో
పరసుతవజ్రిభీతుడయి - వార్నిధిమాతులుఁడున్న వాడు నా
మరుగునువెల్వడింపకను - మాటకునిల్చుగణేశుఁగొల్చెదన్. 13

క. రవి శశి కుజబుధగీష్పతి
కవిసూర్యజ రాహు కేతు - గ్రహముల నెపుడున్
ప్రవిమలమతి శుభరాసుల
నవిరళముగ నిలచిబ్రోవ - నభినుతిఁజేతున్. 14

క. కంజాప్తకులేశ్వరుసద
కంజములనయంబు నాత్మ - కంజంబున శ్రీ
రంజిల్లనిలపిగొలిచెడు
నంజనికొమరునిదలంచి - యంజలినిడెదన్. 15

క. పరమరహస్యార్థంబుల
మరుగువిమర్శించి యోగ - మార్గమునాకున్

ఉ. కూరిమి పద్మశాలురను - గూర్చి మహాసభఁజేర్చి వేద వి
ద్యారమణీయకౌశలము - నార్యులుమెచ్చఁగఁ బేర్చి పూర్వ ధ
చార నిబంధనంబులను - జాటిన కార్యముపూడి వంశ వి
స్తార యశప్రధాను నుతి - సల్పెద వేంకటకృష్ణసత్కవిన్.

క. కాకితము వంశవార్నిధి
రాకాశశిజోతిషాది - రంజితశాస్త్రా
నీకములనెఱుగు ఘనసుగు
ణాకరు యలమందకోట - యార్యుఁభజింతున్.

ఉ. నాకవితంబు పూర్వ కవి - నాథప్రణీత ప్రబంధమట్ల సు
శ్లోకులునెంచి లోకమున - శోభిలజేసినమేలె లేనిచో
ప్రాకట కాళిదాసకవి - భారతిబోలెవచించు కావ్యము
ల్జేకొని తప్పులున్నవని - జెప్పిరి గాని పఠింపకుండిరే.

క. లేగలు నావుల పాల్గొన
గా ఁగట్టిగఁ గ్రుమ్మురీతిఁ - గావ్యాదులలోఁ
గాఁగల సారముఁగైకొన
సాగియుఁ దప్పులును - జెప్పసాగుదు రవనిన్.

క. చెప్పగఁబూనితి నీకృతిఁ
దప్పులుఁగలిగున్నదిద్ది - తమ పుత్రునిగాఁ
గొప్పదయజూచి యార్యులు
నిప్పుడుఁ గరుణించి కావ - యేను నుతింతున్.

చ. సుమములఁగూడినారఁ గడు - శోభితమంది శిరంబునెక్కు నా
క్రమమున నాకవిత్వమునఁ - గల్గినదోషము లన్నిబోవ శ్రీ



రమణుని కర్తగావిడిన - రంజిలజేయదై - పండితాళి ని
న్నమలముదావహంబుఁగొని-యైహిక సౌఖ్యములందునట్లుగాన్. 28

వ. ఇట్లు యిష్టదేవతావందనంబును, యాచార్యనమస్కృతియును, సనాతన
ధునాతన కవి పండిత శిరోమణులసంస్కృతియునుం గావించి 29
యస్మద్వంశ క్రమంబభివర్ణించెద నెట్లనిన.

- కవివంశావళి -

క. హాటకవసనుని పురికిని
దీటగుతిరుపతికి వహ్ని - దిక్కునజనునా
బాటకులోనయి జ్ఞానుల
కూటంబన పాడిపేట - కుంభిని నమరున్. 30

తే.గీ. ఆపురంబున శుభగుణ - దీవులైన
పద్మశాలీయవంశ సం - భవులయందు
కాకితాన్వయ కలశాబ్ధి - కమలవైరి
యనెడు పాపయ శ్రీ లచ్చ - మాంబవలన. 31

సీ. దాసయ సుజ్ఞాన - భాసితవరదయఁ
గోవిందుఁ ముఖజిత - పావనేందుఁ
రంగయఁసుగుణ వి - రాజత నమ్మయ
యను వీరలను ప్రేమఁ - గనిన నందుఁ
రాజిల్లు గోవిందు - రమణి నాంచారుమాం
బకు చిన్నిమునిస్వామి - ప్రబలమందె
నతఁడు మునెమ్మ గ - ర్భాంబోధియందున
నెలఁబోలెననుఁగాంచి - లలివహించె

గరుడించిదెల్పు మద్గురు
వర వేంకటసామిఁగొల్చి - వందనమిడెదన్. 16

- సంస్కృతాంధ్రకవుల ప్రార్థనము -

క. శ్రీకర రామాయణకథ
లోకంబునఁగవులు నార్య - లును గొనియాడం
గా కల్పించిన శ్రీవా
ల్మీకినినుతియింతు నే న - మేయసభక్తిన్. 17

చ. క్షితినిగమాదిశాస్త్ర పరి - శీల పురాణ ప్రశస్తదివ్య సం
స్కృతు లితిహాసకావ్యముల - సృష్టియొనర్పఁమదిందలంచి శ్రీ
పతి నుతిగాంచఁ వ్యాసముని - భంగిని నుద్భవమందెగాన, నా
మతినుతియింతుఁజ్ఞాన గుణ-మానితుఁశ్రీయుతుఁమ్రొక్కినిత్యమున్. 18

సీ. నవరసాలంకార - నాటకవిరచనో
ల్లాసుఁడౌశ్రీకాళి - దాసుఁగొల్చి
సంస్కృతకావ్య వి - శారదాద్భుత భవ్య
సారనిర్మితుఁడౌ - యూరుఁదలఁచి
మానితానంద వి - జ్ఞాన ప్రాచీనాది
విరచిత దండి క - విన్నుతించి
ప్రశ్నోత్తరాది సం - భరిత చాతురిధుర్య
నీతి పూరితుఁభవ - భూతినెన్ని

తే.గీ. వారి పద పద్మసేవిత - భూరిమహిమ
సారమనయంబు నా శిర - సావహించి



కవితదారుఢ్యమునకేను - కదుభుజించి
యనయమంజలిఁగావించి - యభినుతింతు. 19

సీ. ఆదిభారత పంచ - మామ్నాయకర్త లౌ
తిక్కనాదులకు నే - మ్రొక్కువాడ
నాంధ్రకావ్యంబుల - నమరించి యశమంది
చెలగుభీమన నుతిఁ జేయువాడ
మనుచరిత్రము మున్ను నొనరించి నుతిఁగొన్న
యలసానిపెద్దనఁ - గొలుచువాడ
భాగవతంబు స - ద్భక్తిమైవ్రాసిన
పోతననతిప్రీతిఁ బొగడువాడ 20

తే.గీ. భట్టుకవి పాదపద్మముల్ - బట్టువాడ
ముక్కుతిమ్మన్న కంజలి - మోడ్చువాడ
రమ్యమైన తెనాలి శ్రీ - రామకృష్ణు
నంచితంబుగ మదిఁ - భజియించువాడ. 21

ఉ. పంకజసంభవాది సుర - భర్తల కావ్యములిచ్చి బ్రోచు తా
ర్క్ష్యాంక నృసింహమూర్తి వర - మంది పురాణ విలాస నాటకా
లంకృతకర్తయై భువిఁజె - లంగి యశంబునుగాంచినట్టి శ్రీ
కంకటయోబయాఖ్యుని య - ఖండయశోనిధి నాత్మనెంచెదన్.

ఉ. భూరి యశోవిశాల నృప - పుంగవ సభ్యులలోన పండితా
చార నిబంధకల్పనల - సన్నుతిగాంచి శతావధాని వి
ద్యారమణీయ కౌశలము - నందిన కార్యముపూడి రాజమ
న్నారు కవీంద్రుపాదముల - నామదినిల్పిభజింతు నిత్యమున్. 22

తే.గీ. నేను గోవిందదాసాఖ్యఁ - బూని మిగుల
కీర్తిఁగని శారదాదేవి - కృపనుగాంచి
పంచ దశవత్సరంబుల - ప్రాయమాది
కవితనొనరించి ప్రఖ్యాతిఁ - గని ముదమున. 32

ఉ. మాతులగర్భజన్య సుకు - మార విలాససురూపకన్య సం
ప్రీతిని లక్ష్మినామమునఁ - బేర్కొనగల్గిన పుణ్యగణ్యయా
నాతినిఁబెండ్లియాడి సుజ - నంబుల సత్కృపనంది నేను వి
ఖ్యాతివహించినాడఁఖగ - యాను పదాబ్జములన్భజింపుచున్. 33

సీ. పద్యకావ్యములను - ప్రాభవంబుగఁ కొన్ని
గావించి విఖ్యాతి - గాంచినాడఁ
భగవద్భజనయోగ్య - పద్ధతి చరితముల్
నొనరించి సత్కీర్తి - నొందినాడఁ
నవరసాలంకార నాటకంబులఁగొన్ని
నిర్మించి విఖ్యాతి - నెగడినాడ
నితిహాసచాతుర్య - శతకంబులనుగొన్ని
టమరించి యశమంది - యలరినాడఁ

తే.గీ. సకలరాజన్యకోవిద - నికరమందుఁ
బహుళసన్మాన పదవుల - ఁబడసినాడఁ
బుధజనాళుల హృదయమిం - పొదవునటుల
విదితపద్ధతి కవిత గా - వించినాడఁ. 34

క. కార్వేటినగర మేలిన,
సర్వోత్తమ తిరుమలేంద్రు - సఖుఁడనగుచునీ



యుర్వినిసద్గుణగణములుఁ
బర్వఁగఁవర్తించినాడఁ - బండితసభలన్. 35

క. రామునకుఁమందిరంబులుఁ
గాఁమహియాచించికొన్నిఁ - గట్టించితి మా
గ్రామసమీపపు జనులతి,
నీమంబునభజనజేసి - నిరతముగొలువన్. 36

తే.గీ. అట్టికవివర్యుఁడనగు నే - నస్మదీయ,
వంశసంజాతుఁడగుమౌని - వరు చరిత్ర
మునునొనర్పఁగ నాత్మయం - దునదలంచి,
పవ్వళింపఁగరాత్రి స్వ - ప్నంబునందు. 37

క. శ్రీలక్ష్మీప్రాణేశుఁడు
పాలితబ్రహ్మాదిదేవ - ప్రార్థనగుణ సం
శీలుఁడుసర్వజగజ్జన,
మూలుఁడునీలాంగ సౌష్ఠ - ముఁదు దయతోడన్. 38

క. ప్రత్యక్షంబుగముంగల
నత్యంతదయామయాత్ముఁ - డైనిలువఁగ పా
పత్యజుఁడ నైతిననిగని
భృత్యుఁడ నైమానసమున - బేర్కొనుచుండన్. 39

చ. ననుగనిమాధవుండు నిజ - నందనుమాడ్కిని ప్రేమఁజూపి నీ
వనుపమభక్తిఁజేయఁగల - యట్టిచరిత్రము నాకునంకితం
బుననిడునుంచుఁబల్కఁవిని - పూర్వభవంబులుఁడుల్లైనంచుఁబీ
తినికడుభక్తి మ్రొక్కి విను - తించుచునేనుమహాముదంబునన్. 40

క. దిగ్గనమేల్కని కరముల
నొగ్గి నమస్కృతులొనర్చి - యుత్సాహమునన్
యగ్గరుడగమను కరుణను
గ్రుగ్గెనుకల్మషములంచుc - మది దృఢభక్తిన్.

**- షష్ఠ్యంతములు -**

క. సారంగాధిప నుతునకు
సారంగధరాత్మపద్మ - సారంగునకున్
సారంగశయనునకు, సుర
సారంగమనోవినోద - సంభవశశికిన్. 42

క. వనజవిలోచనునకు శ్రీ
వనజాసనవందితునకు - వనజాపతికిన్
వనజమృదుపదద్వయునకు
వనజాప్తకులేశ్వరునకు - వనపాదునకున్. 43

క. ఆగమవేద్యునకును భవ
రోగారణ్యాగ్నికిని త్రి - లోచనునుత శ్రీ
భోగామల వేదికి నిజ
భాగవతాశ్రితున కమర - పరిపాలునకున్. 44

క. సీతాహృదయేశ్వరునకుc
వాతాత్మజపూజితునకుc - వనజాక్షునకున్
ధాతామరవందితునకుc
నీతివివేకునకుcయోగ - నియధామునకున్. 45



క. రామునకుcముఖవినిర్జిత
సోమునకుcవిశేషసుగుణ - శోభితునకుc శ్రీ
ధామునకుcరూపలాలిత
కామునకుcవిరాగిమోక్ష - కారణనిధికిన్. 46

వ. అర్పితంబుగ నేనొనర్పంబూనిన శ్రీభావనామహర్షి మహాత్మ్యం
బను ప్రబంధమునకు, కథాక్రమంబెట్టులనిన. 47

**- నైమిశారణ్య వర్ణనము. -**

సీ. ఖర్జూరకరవీర - ఘనసారమాలూర
తాలతమాల త - క్కోలసరళ
చందనపిచుమంద - మందారకురువింద
పున్నాగచాంపేయ - పూగనాగ
భల్లాతకామ్రాత - మల్లికార్జునచూత
కేతకీవట నారి - కేళ సాల
కుందకురంటక - కోవిదారకదంబ
మాతులుంగలవంగ - మధురసాల

తే.గీ. పనసకురువక కాంచన - బదరివకుళ
కందరాళవంజుళనీప - సిందువార
కదళికాదిమహీజము - ల్లలిగి వెలయు
పుణ్యయుతమైననైమి శా - రణ్యమునను. 48

క. రసభరితఫలసమూహము
లసదృశముగcమెక్కినిక్కి - యమితముదమునన్

మసలుచుశుకపిక శారిక
విసరములాదిగనుబలసి - విహరించుఁదగన్ 49

క. కమ్మనికుసుమరసమ్ముల
నిమ్ముగఁబలుమారుఁద్రావి - యేయెడఁగనిసన్
ఝుమ్మనితుమ్మెదకొదమలుఁ
గ్రమ్మి నినాదములుసలుపుఁ గడుముద మొహవన్. 50

వ. ఇదియునుంగాక సత్త పోవనమాహాత్మ్యంబున మృగంబులు నను
రాగహృదయపూరితంబులై, పరస్పర విరోధాస్పదంబులుఁమా
ని యొండొంటినింగలసి. 51

క. భోగిమయూరముతో నను
రాగంబుననేహవృత్తిఁ - రాజిలు నెపుడున్
యోగిరమునొక్కపంక్తి ని
బాగుగమార్జాలశాన - బలగము మెసవున్. 52

క. హరితోడఁసరసమాడుచుఁ
కరియుండెడు, కరినిగూడి - కదువడిపులియున్
మురిపంబుఁజూపు ఁపులిగని
హరిణముచెరలాటలాడు - నావనభూమిన్. 53

సీ. అత్రిభరద్వాజ - మైత్రేయుగాలవ
వాల్మీకిభార్గవ - వాలఖిల్య
జమదగ్ని కౌశిక - జాబాలినారద
కౌండిల్యమాండవ్య - క్రతుమరీచి



గౌతమాంగీరస - గార్గేయశుకశక్తి
కణ్వదధీచి య - కృపిలహరిత
పులహపరాశర - పుండరీకయగస్త్య
వామదేవవసిష్ఠ - పరమృకండ

తే.గీ. శౌనకాదిమహాయోగి - సంఘమెల్లఁ
నీతివిఖ్యాతమానుఁతుఁ - సూతుఁగాంచి
కరయుగంబులుఁముకుళించి - పరమభక్తిఁ
ప్రస్తుతింపుచునిట్టని - పల్కిరపుడు. 54

క. కంటిమిముల్లోకంబులు
గాంటిమిశ్రీవిష్ణుమూర్తి - కూరిమినెపుడున్
మంటిమి నియతాత్ములమై
వింటిమిమీచే ననేక - విధకథ లవనిన్. 55

క. మునునీవు సంగ్రహంబుగ
వినుపించినభావనార్షి - విభుచారిత్రం
బును మాకునిప్టసాంగము
గనుఁదెల్పుమటన్నపరమ - కౌతుకమతియై. 56

క. సూతుఁడునిగమపురాణ సు
నీతుఁడుతత్త్వార్థసార - నియఁతుడుశుభ వి
ఖ్యాతుఁడుజ్ఞానవిచారో
పేతుఁడు నమ్మునులగాంచి - ప్రియమునబలికెన్. 57

క. మీరడిగినకథ భవ నం
హారము గుణరత్నఖచిత - హారము భువనో

ద్వారము జ్ఞానవిచార సు
సారము నికవినుఁడుదీని - సర్వముదెలియన్.

– కథాప్రారంభము. –

తే.గీ. దైత్యసంహరు నాభి ప - ద్మంబునందు
నాచతుర్ముఖుఁడగుబ్రహ్మ - యవతరించె
నతనికాత్మఁజనించి రు - న్న తగుణాఢ్యు
లానవబ్రహ్మలందొక్కఁ - డైనభృగువు.

వ. దక్షప్రజాపతికి పుత్రియగు

క. ఖ్యాతియనందగు సతి నతి
ప్రీతినివరియించిమిగులఁ - బేర్మొనఁబడు నా
ధాతవిధాతల శ్రీల
క్ష్మీతరుణీమణినిగాంచెఁ క్షితిఁబొగడొందన్.

వ. ఇట్లుగనినవారలయందు ధాతవిధాతలత్యంత వేదవిద్యాధురం
ధరులై పరమోత్తమంబైన గార్హపత్యధర్మంబపేక్షించి.

క. మేరుమునిపుత్రికల శృం
గారోన్నతసుగుణవిభవ - కారుణ్యవ్రతా
చారులనాయతినీయతి
వేరుంగలవారిఁవారు - పెండ్లాడిరొగిన్.

తే.గీ. ధాతయాయతివలన - విఖ్యాతశీలుఁ
డైనయట్టిమృకండుఁ - దన్మొనిగాంచె
నాతఁడామనస్విని పేర - నలరుచుండు
నిందుముఖమరుద్వతిఁ వరి - యించినంత.



తే.గీ. పతికిసతియైన సంప్రీతి - యతిశయింపఁ
జేయుశైర్యోపచారము - ల్దేయుచుండు
సతిమనంబునంగోరిన - గతులెతింగి
పతిముహామోదమునుంగూర్పఁ - బడయుచుండు. 65

క. వారివిధమున బహుకా
లారంబులనధిక మైత్రి - సల్పుచులోకా
ధారుండగు సర్వేశ్వరు
డారికృపామహిమవృద్ధిఁ బొందుచునుండన్. 66

క. మునుచేయుకర్మవశమున
తనయులులేరంచుమౌని - దారనుగనియా
మునిసతులు బలుకుచుండుటఁ
వినిపతితోఁ దెలుపమౌని - విభుఁడతివేద్యన్. 67

వ. గోమతీనదీతీరంబునన్ జేరి యచ్చటనమ్మృకండ మౌనీంద్రుండు
తదేకనిష్ఠాగరిష్ఠుండై భార్యాసమేతంబుగా హృదయంబునం
దీశ్వర సన్నిధానంబునుం గల్పించుకొని. 68

ఉ. వారనపత్యతన్గిరిజ - వల్లభునాత్మఁభజింపఁమెచ్చి యా
మారహరుండొసంగెఁ సుకు - మారవిచార పరోపకార. వి
స్తారసుధీరసారగుణ - సాగరపూర శివావతార. శృం
గార కుమారుఁసూరినుతుఁ - గౌరవముప్పతిలంగవింపుగన్. 69

క. ఆమార్కండేయుండతి
కోమలముగశుక్లపక్ష - కుముదాప్త క్రియన్

శ్రీ మెరయ వృద్ధినందుచు
నీమంబునవేదశాస్త్ర - నిపుణతనుండన్

చ. అతనికిషోడశాబ్దములు - నాయువునీశ్వరుఁడిచ్చి యుంట నా
యతిసతితోడపూజిత గు - ణాఢ్యుఁడనందగు పుత్రవర్యునిన్
మృతికిసమీపమాయెనన - మీనవిలోచనఖేదమంద, నా
సుతుఁడతిభక్తియోగమున - శూలినిఁగూర్చితపంబొనర్పఁగన్. 71

క. కాయజసంహారుఁడు దీ
ర్ఘాయువునిడఁయోగనిష్ఠ - కల్పంబులు సు
శ్రేయతమార్కండేయుం
డాయెడఁగనుగొనుచుండె - నభవునికరుణన్. 72

చ. అతఁడుమహానుభావుఁడన - నద్భుతకీర్తివహించి జ్ఞాన సం
స్తుతిపరిపూర్ణశాస్త్రపరి - శీలవిచారణ దివ్యయోగ మా
నితనుతిఁగాంచిబ్రహ్మమన - నేర్పుఁద్రిలోకములందుఁబెంచి శా
శ్వతమగువల్యరూపమునఁ - సర్వమయుండననుండెనిమ్మహిన్. 73

వ. ఇట్లనేక హాయనంబులరిగిన యనంతరంబున విలయంబై యుండ
సమయంబున. 74

క. లోకాలోకానీకము
శ్రీకాంతుడుగర్భమందు - జేరుచుకొని మ
ఱ్ఱాకున క్షీరాంభోనిధి
పై కదలక యోగనియతి - పవళించుతరిన్. 75

క. యతియగుమార్కండేయుడు
సతతముఁబూజించుచుండె - సర్వేశ్వరు దు



న్నతమొప్ప నచట నేకా
కృతికొనిగ్రీడించు - కపటఖేలనగనుచున్. 76

వ. అంతకొంత కాలంబునకు 77

ఆ.వె. ఆవిరాట్స్వరూపుఁ - డగునాదివిష్ణు. నా
భీసరోజమందు - వేల్పుఁపెద్ద
నుద్భవింపఁజేసి - యోంకారనినదంబుఁ
గలుగఁజేయదానిఁ - దెలసిమించి. 78

ఉ. ఆసరసీరుహోద్భవుఁడు - నంబుజలోచను సత్కృపాప్రభన్
భాసుర తత్వమార్గమున - భవ్యస్వరూప విచారమంది, దే
వాసుర మానవావళుల - నద్భుతజీవ చరాచరాదులన్
దాఁసృజియించిమించి కడు - ధర్మపథంబున నిల్పినేర్పునన్. 79

ఆ.వె. జీవరాసికెల్ల - జీవనాధారము
ల్గలుగఁజేసి వస్త్ర - ములునులేమి
మానహానియగుట - మదిలోనయోచించి
తాఁమహా విచార - తనువహించి. 80

ఉ. ఇందుకునేమిసేయుదని - యీశ్వరుఁడౌ పరమేశువేడి తాఁ
డెందమునందుదానికి వ - డిన్బహువ్యాకులమూని దీనుఁడై
కొందలమందిచేలములఁ - గూర్చుటయిప్పుడు నూహయెందుచే
నందునటంచుపద్మభవుఁ - డాత్మవిచారముఁజేయుచుండగన్ 81

చ. సరసుఁడ మోఘధీవిభవ - సారుఁడునిర్మలమానసుఁడుఁ సుం
దరనవమారసన్నిభుఁడుఁ - ధర్మగుణాఢ్యుఁడుసృష్టికర్త ధీ

వరకరుణాసంపూరితుఁడుఁ - వైభవసాంద్రుఁడు దివ్యమూర్తి యు
త్తరిఁజనియించె ఁబ్రహ్మమది - తాపముఁదీఱుతలంపులూరగన్. 82

క. ఈవిధిఁ జనియించినశుభ
గావహుఁడగు దివ్యపురుషు - నరసిముదమున
న్నీ వెవ్వ ఁడనుచుఁబల్కిన
తావచియించెను మృదూక్తిఁ - దనగరగఁనిటులన్. 83

ఆ.వె. భువనములననీవుఁ - బుట్టించినాడవు
వరసురారిదైత్య - వరులతోడ
నీకుయేమిచింత - నెగడిమానసమున
నన్ను సృష్టిఁజేసి - నావుదేవ. 84

ఉ. ఎయ్యదియైననేను తమ - కేర్పడుకార్యము ఁదెల్పినంతలోఁ
నెయ్యమెలర్పఁజేతు మహా - నీయవచింపును దానవాదులున్
గయ్యములోన డీకొనిన - ఖండనజేయుదుమారుబల్కనీ
తియ్యనిపల్కునాకుఁ వినఁ - దెల్పఁగదేయని మ్రొక్కినిల్వగన్. 85

క. ఆపురుష వరేణ్యునిగని
శ్రీపంకజభవుఁడుఁహాస - స్నిగ్ధాననుడై
ప్రాపిత మోదాంబోనిధి
లోపలఁదేలుచునుబల్కె - లోలతమీఱన్. 86

ఉ. ఈవిటనుండి వేదముల - నిచ్చెదఁగైకొని నివేదశీర్ష దై
వావళిలోననీవు సుగు - ణాఢ్యుఁడవైనుతిఁబొంది యగ్రసం
భావనకీర్తి జెంది మహి - పాలనశీలనలంది మాయ వి
ద్యాధర దైత్య బృందముల - ధారుణిగూల్పఁగ భావనాఖ్యతన్. 87



క. శ్రేయుఁడుఁమార్కండేయుఁడుఁ
ధీయుతుఁడై క్రతువుఁజేయు - దివ్యాగ్ని ని సు
శ్రీయుతజన్మింపుము నీ
కాయెద నభిమతముఁ దెల్ల - మగుననిమతియున్. 88

చ. అరువదినాల్గువిద్యలును - యందునమర్మములార్య నీతులున్
మురిపెముమీఱ తత్వములుఁ - ముప్పదియారువిశేషరీతులన్
గఱపిసమస్తధర్మములఁ - గల్గినమూలమూలాగమాంత శ్రీ
కరములెఱుంగజేయుఁ - గతకల్మషమానసుఁడైనముదంబునన్. 89

ఉ. మానితభక్తిమీరగ న - మస్కరణంబొనరించియాత్మ పెం
పూనిభజించిమించి పర - మోన్నతయోగవిచారలోక స
మ్మానితభావనాఖ్యగుణ - మాన్యుఁడునీరజగర్భునాజ్ఞచే
నానవయజ్ఞసంభవము - నందఁదలంచుచు నుండెఁసమ్మతిన్. 90

## - విశాలనగరాభివర్ణనము. -

వ. అంతనక్కాలంబున నిరంతరసౌభాగ్యలాలితానంద లీలావిలా స
శోభాయమానంబునై భూపురంధ్రీవక్షోమధ్య విరాజమాన
మాలాఘటిత మణిసమానంబై విశాలా నగరాఖ్యత,నొప్పు న
ప్పురవరఁబున. 91

సీ. కోటలగడ్తలుఁ - గొత్తళంబులుఁబుర్జు
లంతఃపురము లాయు - ధాలయములుఁ
రచ్చలుఁగ్రంతలు - పచ్చనిపందిళ్లుఁ
సత్రముల్బహువిధ - చిత్రితములు

మేదలద్భుతమగు - వీదులవీదులు
నశ్వశాలలు దేవ - తాలయములు
గోపురంబులుఁగర్భ - గుళ్లమంటపములుఁ
చప్పరములుఁ ధ్వజ - స్తంభములును

తే.గీ. తేరులును వాహనంబులుఁ - వారణములుఁ
రమ్యతరమైన కమలాక - రములుఁవిమల
కనకకలశంబులొప్పెడు - ఘనధ జములు
గలుగునాపట్టణంబెన్న - నలవియగు నె. 92

ఉ. మేదలయగ్రభాగములుఁ - మిన్నుస్పృశింపయహర్నిశంబులన్
జూడఁగసూర్యచంద్ర పురు - షల్బరియించు టితింగిసిగ్గునన్
వేడెలుతన్మనోహరులఁ - చిత్తవినోద మనోజక్రీడలన్
గూడఁనెఱంగునంది యను-కూలతనుందురు మందిరంబులన్. 93

క. ఉప్పరిగలపైక్రీడిత
చప్పరముల కనకకలశ - సంఘముఁగను వా
రప్పద్మమిత్రుప్రతిఫల
మొప్పుటచే నర్కు లెంద - రోయందురొగిన్. 94

క. పురికోటకు గగనమునకు
జరిగెడు యౌన్నత్యకలహ - సవరణపరులై
నెఱినిల్చినారనందగి
మెఱసెడుఁఖగకులము కోట - మీద నిరతమున్. 95

తే.గీ. ఆపురంబెన్న శ్రీదేవి - కాపురంబు
ఘనతసంపదలకు నల - కాపురంబు



దివ్యభోగంబులరు సురా - ధిపుపురంబు
భూపురంధ్రీశిరోజ వి - భూషణంబు. 96
అగుమనొప్పు నప్పురవరంబున. 97

వ. - రాజువాసురుని యక్రమపరిపాలనము. -

ఉ. ఆరయశంబరాసురుని - యన్వయమందున రాజువాఖ్య చే
వారిజనించివృద్ధిఁగను - టాదిగదుష్కృత పూరితాత్ముఁడై
మీఱియవక్రవిక్రమము - మేదినిఁజూపుచు క్రూరరార్య వి
స్తారము నావిరించి వర - సంగ్రహగర్వముచే నొసర్చుచున్. 98

సీ. ఇంద్రాదులనుబట్ట - నెదిరించునొకనాడు
సురగులబెదరించు - నొక్కనాడుఁ
గరుడులపైజూపుఁ - గర్వంబునొకనాడుఁ
దిక్కులనెదిరించు - నొక్కనాడుఁ
మౌనిబృందంబును - మార్కొనునొకనాడు
నుడుపథంబునకేగు - నొక్కనాడుఁ
సిద్ధసాధ్యులఁబట్టి - జండాడునొకనాడుఁ
యోగులఁగలబించు - నొక్కనాడుఁ

తే.గీ. ఉర్విపతులనుబొలియించు - నొక్కనాడు
నుట్టిపడ మనుజులనుబట్టు - నొక్కనాడు
నుక్కుమిగిలిచరించు తా - నొక్కనాడు
నూర్జితానందమునుబొందు - నొక్కనాడు. 99

క. సాధ్వసముతోడఁమౌనుల
నధ్వరముఁల బాడొనర్చి - యమరనికరమున్

విధ్వంస మొనరఁజేయుచు
పృథ్విని విహరించుచుండుఁ పృథులార్భటితోన్. 100

క. మునులజట లపహరించియు
ననువగుద్రాళ్లగనమర్చి - నశ్వాంఘ్రుల బం
ధనముల కుపయోగింపఁగ
దనుజుల ఁబురిగొల్పువా ఁడు - దగ్రతఁబెలుచన్. 101

క. దేవవధూ సంఘములను
గావరమున ఁగలయనెంచి - కడుమోహము తాఁ
భావమున బూనిదైత్యుల
తోవడిఁజెలరేగి తిరుగుఁ - దుర్గుణయుతుఁడై. 102

మ. అతిగర్వంబునకన్నుగాన కెపుడ - త్యార్భాటమున్జూపుచున్
కుతలంబుల్భైకలించుమాడ్కిఁబెలుచన్ - గోపంబురూపంబుగన్
యతులన్మానవ నాయకావళుల తా - నత్యుగ్రతన్గూల్చుచున్
బ్రతిలేమిన్నసు రేశ్వరుండు కడిమిన్ - పాపంబులార్జించుచున్. 103

క. ఈవిధికాళువసైనిక
దేవాహితుఁడరయపాప - దీపితమతుఁడై
భూవలయము లగలించెడు
కావరమునకోర్వలేమి - కడుశీఘ్రమునన్. 104

**- ఇంద్రాదిదేవతలు ఁబ్రహ్మలోకంబున కేగుట. -**

వ. అప్పు డింద్రాదిమౌనీంద్ర సందోహంబులందరుం గుమిఁగూడి



డెందంబునం గొందలంబునంది యిందు కేమిసేయుదమని కాళువా
సైనికాసుర యకార్యనికరంబులకు వ్యాకులంబున ఁజీకాకునొం ది
ఢీకొనఁగలధాకలేమికి సత్యలోకంబునంబ్రవేశించి యరవింద సంభవు
పాదారవింద ద్వంద్వంబులకు వందనంబులాచరించి
యిట్లనిప్రార్థించిరి. 105

ఉ. పాలును నీరునేర్పఱచు - పక్షితురంగము వేదశాస్త్రముల్
గ్రాలగఁజేయువిద్యభువి - కల్పనకార్యము సత్యలోకమున్
పాలనశారదాంబసతి - పల్కుచతుర్ముఖ ద్వారపంక్తియై
మేలిమిగూర్చునట్టి పర - మేష్ఠిని నిన్నుఁభజింతుమిప్పుడున్. 106

క. అనిపలువిధములభక్తి ని
వినుతించి నమస్కరింప - వీక్షించి ప్రియం
బునగారవించి యపు డి
ట్లనియెను చతురాననుండు - నమరులతోడన్. 107

క. బృందారకాది మునివర
సందోహముతోడ సర్వ - సౌఖ్యమడఁచి యీ
చందమున నెందుకిటు మీ
రందఱుఁజనుదెంచి నార - లనవినివారున్. 108

తే.గీ. కాళువాసైనికాసుర - కలుషకార్య
ములకు నోరువలేమిని - యలుకుఁజెంది
వచ్చినారము బాధని - నారణంబుఁ
జేయుమనివారలభినుతిఁ - జేసినిలువ. 109

వ. అప్పుడాబృందారక సందోహంబులcగని యరవిందసంభవుం
డిట్లనియె.

చ. తెలిసితినేనునాదనుజు - దివ్యతపంబున కాత్మమెచ్చి ని
శ్చలమగు కామ్యరాసులను - శాశ్వతవృద్ధిగనిచ్చి భూమిలో 110
పలను శుభంబులంది జన - పాలనజేయుము లేక యున్న ని
న్నిలను యయోనిజన్మమొకc - డెత్తివధించు నటంచుcబల్కితిన్. 111

క. కావునవారికిమృత్యువు
నేవిధమునలేదు మీఱ - లెల్లరుcజని య
ద్దేవుcడగు విష్ణుపదరా
జీవములర్చింపcయుక్తిc - జెప్పునటంచున్.

క. విమలాబ్జభవుcడు వాణీ 112
రమణుండద్భుతదయాంత - రంగముతో నా
యమర సమూహములను వే
గమబనుపcగతద్విధాన - క్రమమరయుటకై.

వ. నిలింపసమూహంబులు భరింపరాని దానవబాధలకు న్వెఱచి 113
శ్వేతద్వీవంబునకుంజని శ్రీమన్నారాయణ మూర్తినిం గను
నుత్సాహంబున నిట్లనిస్తుతించిరి.

ఉ. శ్రీ, సతి, బ్రహ్మయాత్మజుcడు - శేషుcడుశయ్య, ఖగేంద్ర యానమున్ 114
గ్రాసముసత్యమున్ మరుcడుc - గన్న కుమారుcడుcగంగపుత్రియున్
వాసవకిన్నరోరగులు వందిగణంబులుc వేదమాత్మయున్
దాసుcడుమేశుcడైవెలయు - దైవమ(మ్రొక్కినుతింతుమీయెడన్. 115



ఉ. నీవుసమస్తలోకముల - నిండిచరించుచు సర్వవేద సం
భావితయోగమూర్తివయి - భాసిలుచుండుదు వెల్లకాలమో
దేవదయాసముద్రయిన - తేజమురాంతక వేదుచుండు మా
భావమెఱుంగ కుంటయిది - ప్రాప్తమటంచుcదలంతుమీశ్వరా. 116

వ. అనిపలువిధంబులం బ్రార్థించుచుండిన ప్రత్యక్షంబు గాకుండుటం
దలంచి యయ్యింద్రాది మౌనిగణంబు లత్యంతభక్తి వినయపూ
ర్వకంబుగా ననేకనమస్కారంబు లాచరించి కొనియాడు సమ
యంబున. 117

సీ. శాశ్వతయుక్త కం - జాతజాండంబుల
నాత్మభరించు మ - హానుహుండుc
భోగిరాట్తల్ప సు - యోగామలానంద
లక్ష్మివినోద వి - లాసయుతుcడుc
పాంచజన్యసుదర్శ - నాంచితాద్యాయుధ
హస్తలాఘవ దను - జాంతకుండుc
ఘనమణిహేమ సం - కలితమైయొప్పు భూ
షణకిరీట - ప్రభా - సంయుతుండుc.

తే.గీ. రవిసుధాకరనయన వి - రాజితుండుc
రమ్యగుణ పూర్ణుcడైన నా - రాయణుండు
నమరతతిమొరాలించి ప్ర - త్యక్షమగుచు
నిలువ నంజలి గావించి - నేర్పుమించి. 118

క. జయజయదేవవిచారా
జయజయలక్ష్మీవిహార - జయరణవీరా

ఉ. కూరిమి పద్మశాలురను - గూర్చి మహాసభఁజేర్చి వేద వి
ద్యారమణీయకౌశలము - నార్యులుమెచ్చఁగఁ బేర్చి పూర్వ ధు
చార నిబంధనంబులను - జాటిన కార్యముపూడి వంశ వి
స్తార యశప్రధాను నుతి - సల్పెద వేంకటకృష్ణసత్కవిన్.

క. కాకితము వంశవార్నిధి
రాకాశశిజోతిషాది - రంజితశాస్త్రా
నీకములనెఱుగు ఘనసుగు
ణాకరు యలమందకోట - యార్యుఁభజింతున్.

ఉ. నాకవితంబు పూర్వ కవి - నాథప్రణీత ప్రబంధమట్ల సు
శ్లోకులునెంచి లోకమున - శోభిలజేసినమేలె లేనిచో
ప్రాకట కాళిదాసకవి - భారతిబోలెవచించు కావ్యము
ల్జేకొని తప్పులున్నవని - జెప్పిరి గాని పఠింపకుండిరే.

క. లేగలు నావుల పాల్గొన
గా ఁగట్టిగఁ గ్రుమ్మురీతిఁ - గావ్యాదులలోఁ
గాఁగల సారముఁగైకొన
సాగియుఁ దప్పులును - జెప్పసాగుదు రవనిన్.

క. చెప్పఁగఁబూనితి నీకృతిఁ
దప్పులుఁగలిగున్నదిద్ది - తమ పుత్రునిగాఁ
గొప్పదయజూచి యార్యులు
నిప్పుడుఁ గరుణించి కావ - యేను నుతింతున్.

చ. సుమములఁగూడినారఁ గడు - శోభితమంది శిరంబునెక్కు నా
క్రమమున నాకవిత్వమునఁ - గల్గినదోషము లన్నిబోవ శ్రీ



రమణుని కర్తగావిడిన - రంజిలజేయదై - పండితాళి ని
న్నమలముదావహంబుఁగొని-యైహిక సౌఖ్యములందునట్లుగాన్. 28

వ. ఇట్లు యిష్టదేవతావందనంబును, యాచార్యనమస్కృతియును, సనాతన ధునాతన కవి పండిత శిరోమణులసంస్తుతియునుం గావించి యస్మద్వంశ క్రమంబభివర్ణించెద నెట్లనిన. 29

## - కవివంశావళి -

క. హాటకవసనుని పురికిని
దీటగుతిరుపతికి వప్పొ - దిక్కునజనునా
బాటకులోనయి జ్ఞానుల
కూటంబన పాడిపేట - కుంభిని నమరున్. 30

తే.గీ. ఆపురంబున శుభగుణ - దీవులైన
పద్మశాలీయవంశ సం - భవులయందు
కాకితాన్వయ కలశాబ్ధి - కమలవైరి
యనెడు పాపయ శ్రీ లచ్చ - మాంబవలన. 31

సీ. దాసయ సుజ్ఞాన - భాసితవరదయఁ
గోవిందుఁ ముఖజిత - పావనేందుఁ
రంగయఁసుగుణ వి - రాజత నమ్మయ
యను వీరలను ప్రేమఁ - గనిన నందుఁ
రాజిల్లు గోవిందు - రమణి నాంచారుమాం
బకు చిన్నిమునిస్వామి - ప్రబలమందె
నతఁడు మునెమ్మ గ - ర్భాంబోధియందున
నెలఁబోలెననుఁగాంచి - లలివహించె

క. అగణితయుగదర్శన పా
రగుడై సర్వేశుబోలి - రాజిలుజ్ఞానుం
డగుమార్కండేయునుఁ దగఁ
బొగడుచునమరాదులెల్లఁ - బోయిరివరునన్.

వ. ఇట్లాయమరబృందంబుజని మార్కండేయుండొనర్పంగల క్రతు 130
వునిరీక్షించుచుండ నంతనొక్కనాటిదినంబున బ్రహ్మదేవుండు
దేవగణసమేతుండగుచు ఁబయలువెడలి యత్యంతసమ్మదంబున. 131

- బ్రహ్మ దేవుఁడు యీశ్వరునికడకేగుట. -

క. వాసముసురగణములకుఁ వి
లాసమునిగమాదియోగ - లక్ష్మికి నిరతో
ల్లాసముభక్తులకగు కై
లాసమునకుఁ జనెచతుర్ల - లాటుండెలమిన్. 132

సీ. విఘ్నేశషణ్ముఖ - వీరభద్రాదులు
ముద్దుమీరఱఁగనొద్ద - మురియుచుండఁ
భక్తియుక్తులతోడఁ - ప్రమథగణంబులుఁ
శ్రేయవేదసుగోష్ఠిఁ - జేయుచుండ
తుంబురు నారదా - దులు వీణలనుబూని
యాడిసంగీతము ల్పాడుచుండఁ
వృషభమూషకహరి - విషధరవైరి వా
హనసముదాయము - ల్దనరుచుండఁ

తే.గీ. సరసతనుపార్వతినిగూడి - సురుచిరముగ
నురగహారాళిగళమున - మెఱయుచుండ



నమితముదమునరత్న సిం - హాసనమున
ఁజెలువుమీఱఁగ ఁగొలువున్న - శివునిగాంచి. 133

క. సరసిజభవుఁడును సురలును
కరకమలములను మొగిడ్చి - కైలాసవిభున్
పరిపరితెఱగుల చిరతర
పరిచయమగుశ్రుతుల నిట్లుఁ - బ్రార్థించిరొగిన్. 134

తరల. పురవిభేదనపుణ్యసాధన - భోగిరాజవిభూషణా
దురితఛేదన ధూర్తవాదన - దోర్బలాసురభీషణా
నిరుపమాన విలాసశోభన - నిత్యయోగమనోధనా
పరమపావన భక్తిలోక సు - పాలితామరజీవనా. 135

సీ. పృథివినవీనమౌ - పృథుశతాంగముఁగాక
కమలాప్తశశులు చ - క్రములుఁగాగ
తొలిచదువులునాల్గుఁ - బలుగుఱ్ఱములుఁగాగ
మేల్మిసారథి పర - మేష్ఠిఁగాగ
మేరుభూధరము పెం - పారుచాపముఁగాగ
నాగాధిపతివింటి - నారిగాగ
మురహరుఁడతితీవ్ర - కఱకుశరమునుగాగ
నుదధియస్త్రములుంచు - పొదియుఁగాగ

తే.గీ. యీవు త్రిపురాసురలమీది - కేగిమించి
యామహాపాపదైత్యులఁ - హతమొనర్చి
సలలితానందముగఁ జగములకు ఁమంచి
గూర్చినటువంటి నీకుఁమ్రొ - క్కుదుముమేశ. 136

వ. అని ప్రార్థించుచున్న బ్రహ్మాదేవాదులంగాంచి గౌరవాసనంబుల
గూర్చుండనియోగించి యంబికాహృదయారవింద బంభరుండగు
శంభుండిట్లనియె. 137

క. చతురాననమీరాకకు
నతులప్రమోదముఁజనించి - యలరెమనం బు
న్నతసౌఖ్యంబుల నెల్లరు
క్షితివర్ధిలుచుందురే వ - చింపుమటన్నన్. 138

క. త్రిపురాసురమర్దన మీ
యపరిమితకృపామృతంబు - నానందముతో
చపలత్వమడఁచి గ్రోలుచు
నెపుడనువర్ధిల్లువార - మింపుదలిర్పన్. 139

వ. అనియిట్లంబుజాసనుండు నపరిమితానంద హృదయపూరిత వికా
ససంజనిత ముఖారవిందుండునై పరిపరి తెఱంగుల స్మరియించు
చున్నంగనుంగొని యయ్యనంగ వైరియిట్లనియె. 140

క. నేనీసృష్టిప్రవీణత
కానందమునందినాడ - నబ్జజ యింకొం
డేనువచించెద ఁసదమల
మానసమున వినుము నాయ - మార్గముఁదెలియన్. 141

చ. భువినసమానరూపములఁ - బొందిసమస్త శుభావహాది శ్రీ
నవమణిహారపుంజము ల - నర్గళశోభితులైనదేవ మా
నవనివహంబుఁగన్గొనిన - నాణ్యవిహీనతమానహాని ప్రా
భవమునఁ గుందుచుందురని - బల్కినఁపద్మజుఁడేమిఁదోచకన్. 142



క. డోలాయమానసంబునఁ
జాలింబడిశివుఁడుబల్కు - చాద్పున నెలమిన్
చేలములుసృష్టిజేయఁగఁ
జాలమికినియాత్మఁగుంది - చయ్యనతడున్. 143

వ. తత్సన్నిధానంబునందున్న పూర్వపరిచయుండగు మార్కండే
యమహామునీంద్రునింగని. 144

## - బ్రహ్మదేవుఁడు మార్కండేయునిం బ్రార్థించుట. -

క. మముబోటిబ్రహ్మలను నీ
మముననేకులనుగాంచి - మనుచుండెదు నీ
సములిక నెవ్వరు జగములఁ
సుమహితపరిపూర్ణయోగ - శోభితవిభవా. 145

సీ. ఆత్మవిచారమం - దఖిలేశ్వరునిఁబోలె
మించిమృత్యువును జ - యించినావు
ప్రళయకాలముల నే - ర్పరితనంబుననీకుఁ
గలయోగబలిమిని - గాంచినావు
సర్వచరాచర - జంతుపూరితజగ
త్సృష్టులెన్నన్ని వీ - క్షించినావు
వైభవానంద కై - వల్యభవనమునందుఁ
కాపురంబునుజేయఁ - గల్గినావు

తే.గీ. హరిహరాదులుఁ గొనియాడు - నట్టిశక్తిఁ
గలిగిమహనీయుఁడననీవుఁ - వెలసినావు

పరమగోప్యంబులన్నియు - నెఱిఁగిబెరిగి
ప్రవిమలానందమూర్తివై - బరగినావు. 146

క. వసనముముఖ్యయలంకృత
మొసఁగెడునదిలేనికతన - నూహింపమదిన్
పసజెడెలోకంబులలోఁ
వ్యసనమునాకునుజనించె - నార్యవరేణ్యా. 147

క. అదిసృష్టిఁజేయువానిని
సడమలమతిఁవేదమంత్ర - సారక్రతువు నం
దుదయింపఁజేసికృప నా
మదిరంజిలఁజేయుమయ్య - మహితగుణాఢ్యా. 148

క. అదిఁగాక కాళువాఖ్యుం
డెదిరించియమర్త్యకోటి - కిడుములుఁగలుగన్
బెదరించునద్దురాత్ముని
విదళింపగనతఁడె నోవు - వినుమెటులనినన్. 149

క. వానితపంబునకేమది
లోనానందముననతని - లోపమెఱుఁగకన్
మానితవరములొసంగిఁఁ
గాన నయోనిజునిచేత - ఖండింపఁబడున్. 150

క. గనుకనిదివిహితకృత్యము
లనుకొనిక్రతువొనరఁజేయు - మనిమార్కండే
యుని వనజభవుఁడు వేడిన
మనముననానందవార్ధి - మగ్నుండగుచున్. 151



క. సమ్మతిక్రతువొనరింపగ
నమ్ముని రజతాచలేశు - నాజ్ఞను విధి వా
క్యమ్మనుసరించి యతి మో
దమ్మునవిలసిల్లిభువన - ధర్మనిరతుఁడై. 152

ఉ. జ్ఞానులువేదసమ్మతముఁ - గానటియించెడుబ్రహ్మచర్యమున్
బూనినగార్హ పత్యమును - బొందకయజ్ఞ మొనర్ప యోగ్యమున్
గానివిధంబుఁబల్కువిని - క్రన్నసతాను జితేంద్రియత్వ సం
ధానమనస్కుఁడయ్యువిధి - తంబగున్యాయమునాత్మనుంచియున్. 153

చ. కులగుణనాయశీలముల - కున్దగునార్యమతానుకూలమున్
గలకలకంఠి ధూమ్రవతిఁ - గాంచివరించె విరించివాక్యమున్
దలపుననుంచి దేవపరి - తాపపరిష్కృత పుణ్యలబ్ధ మి
మ్ములగ్రహియింపనెంచి-మునిముఖ్యుఁడు నధ్వరయోగ్య మేర్పడన్. 154

క. జాయాసహితముయజ్ఞముఁ
జేయుటవేదోక్త మను ప్ర - సిద్ధమతము సు
శ్రేయతధూమ్రవతీసతి
నాయెడఁజతఁగూడిప్రీతి - నార్యానుమతిన్. 155

క. క్రతువొనరింపగఁవేదో
చితవిజనస్థలమునందు - శిఖికుండము ని
ర్మితమొనరఁజేసి యతిస
మ్మతినమ్మునివరుఁడు జ్ఞాన - మానిత నియతిన్. 156

ఉ. భానుగణేశశంకరులఁ - భక్తిని వేదరహస్యమంత్ర సం
ధానవితానమొప్పు మదిఁ - ధ్యానముఁజేయుచునిర్మలుండునై

తానెలమిన్విరాగమును - దాలిచిదృష్టికి హేతుభూత మొం
దూనియుపక్రమించెతగు - హెూతలతో cశుభలగ్నమందొగిన్ 157

క. యాగహవిర్భాగములను
రాగంబునగొనcగదలచి - రమ్యమెలర్పన్
వేగమునవచ్చి రమరులు
యోగనిదానునిమహాత్ము - యోగ్యముcగనcగన్. 158

క. గిరిజేశ్వరుcడును లక్ష్మీ
వరుcడును భారతివిభుండుc - వాసవుcడును కి
న్నరులును సురలును యురగులుc
గరుడాది మునీశ సిద్ధ - గణములువరుసన్. 159

క. ఆసమయమందునాముని
జేసెదుయజ్ఞమునువినుతిc - జేయుచు మహితో
ల్లాసంబుcమీఅనచట ని
వాసంబుగనిలచిరమిత - వాత్సల్యమునన్. 160

వ. అప్పుడమ్మార్కండేయ మహామునీంద్రుండు. 161

ఉ. తానువిరించివంశ జని - తంబగు పుణ్యగుణానుగణ్య సు
జ్ఞానుcడుగానవేదములc - గల్గినరీతిcజపించి యజ్ఞ మం
దూనినదీక్ష చేత నత - దుండెడు తత్సమయంబునందు బ్ర
హ్మానతిచేచియున్న పర - మాత్ముcడు నుజ్జ్వలపావనాగ్నినిన్. 162

## - శ్రీభావనామహర్షిజననము. -

చ. సకలసురాధిపుల్మునులుc - సభ్యులుcగాంచుచునుండcలోక పా
లకజనవంద్య మాననిజ - లక్షణపూరితచక్రవర్తి శ్రీ



నికర రమావిలాసవర - నిర్జరశోభన దీప్రవర్తియౌ
ప్రకటితభావనాఖ్య ముని - వర్యుcడుయజ్ఞమునన్ జనింపగన్. 163

క. హరుకంటిమంటcగూలిన
మరుడురువడిc బ్రతికివచ్చె - మరలననుచు నం
దరుభ్రమసిజూచుచుండగc
పరిపూర్ణానందవిభవ - భాసితుcడగుచున్. 164

సీ. సకలరత్న విరాజ - మకరకుండలదీప్తి
గండభాగములందు - దాండవింప
మణిమయకాంచన - మకుటమండలిదీప్తి
కోటిభానులనైన - నోటుపఱుప
హస్తాబ్జములనుండు - నాయుధంబులదీప్తి
యరిసమూహములకు - వెఱపుదోప
నిరుపమానవిలాస సరససుందరత గీ
ర్వాణులహృదయ ప - ర్వమునుజూప

తే.గీ. కమటమునగాచియెత్తిన - కనకమనcగ
నామహామహుcదద్భుత - మందవెడలి
బ్రహ్మ దేవాదులందరు - భ్రమసిజూడc
సంయమికిమ్రొక్కినిలచిన - సమయమునను. 165

క. సుమవర్షములనుగురిసిరి
యమరులుcరంభాదు లపుడు - నాడిరి సంగీ
తముగంధర్వులుcబాడిరి
రమణతcదుందుభిరవంబుc - రాజిలెజదలన్. 166

క. వననిధులుప్పొంగెను శో
భనమొదవెనుదిక్కులందు - బహుశుభయుత సూ
చనములుఁగలిగెను గ్రహములు
ననువగుస్థానములనిలిచె - నాసమయమునన్. 167

క. ఆశీర్వదించి యామా
నీశుఁడుఁగ్రతుభవునిఁగాంచి - యింపుననట దే
వేశులుఁగనఁగను గీర్వా
ణీశునికడనిల్పిదెలియ - నిట్లనిబలికెన్. 168

క. నీవాంఛలితఁడుదీర్చెడు
దీవనలిడిజేయుపనులఁ - దెల్పుమటన రా
జీవభవుఁడాత్మనలరుచుఁ
పావనమతిన్స్వస్తిబల్కి - ప్రమదంబెసగన్. 169

చ. మునివరయజ్ఞమందు సుర - ముఖ్యులుఁజూడఁజనించినట్టి నీ
తనయుఁడు యోగపూరుషుఁడు - ధర్మవిచారుఁడుదైత్యవంశకా
ననదహనుండుఁవేదశిర - నాముఁడుఁలోకవిశేషపూజితా
వనమహనీయదేవగుణ - వర్ధితపావనుఁడౌటనీతఁడున్. 170

ఉ. ఆదినినాదుభావమున - నద్భుతలీలఁజనించియిప్పుడీ
వేదశిరుండునీకు ప్రభ - వించెనుయజ్ఞమునందు లోక స
మ్మోదమొనర్చువస్త్రములఁ - ముఖ్యముగాఁసృజియింపపుణ్య సం
పాదనభావనార్షియనఁ - భాసిలునీతఁడునార్యసమ్మతిన్. 171

క. నావంశజుండవగునీ
పావనయజ్ఞంబునందు - ప్రభవించిన నీ



శ్రీవిలసిత మునిసములీ
భూవలయమునందులేరు - బుధనుతయనుచున్. 172

క. వనజభవుఁడాత్మనలరుచు
మునివరుఁడొనరించుపుణ్య - మును తనహృదయం
బుననిల్పి భావనార్యునిఁ
గని వినయ మెలర్ప మృదువు - గానిట్లనియెన్. 173

-వస్త్రములసృష్టింపుమని భావనామునికి బ్రహ్మ దేవుండు దెల్పుట-

క. నావచనమాత్మలోనిడి
దేవేశులలోనపుణ్య - దీపకుఁడగుచున్
నీవునొనర్పుముయీపని
శ్రీవేదశిరాఖ్యదెలియఁ - జేయుదుననుచున్. 174

వ. బ్రహ్మదేవుఁడు పరమాహ్లాద హృదయపూరితుండగుచు. 175

చ. సురలునుమానవుల్లన వ - సుందరరూపవిలాససర్వ శ్రీ
కరయుతులయ్యు వస్త్రముల - కల్పనలేమికి వ్యాకులాబ్ధినిన్
బొరలుచున్న వారలది - పొందుగఁసృష్టియొనర్చినీవుఁ సు
స్థిరముగమానరక్షణముఁ - జేయుమునిల్పుముకీర్తిఁ ధాత్రిలోన్ 176

క. యజ్ఞోపవీతములు వి
ద్యాజ్ఞానులకిడియు నంబ - రావళి సర్వా
భిజ్ఞుల కందటికొసగుము
యాజ్ఞోలంఘనముఁజేయ - కదియునుఁగాకన్. 177

క. నీచేతఁగూర్పఁబడియెడు
నీచులు పెక్కండ్రుఁగలరు - నిర్మలగుణ మ

ద్వాచకము వినుము యిదె వే
దోచితదీవనలుఁగొని య - ధోచితరీతిన్.

క. లోకోపకారమగు నీ 178
శ్రీకరవస్త్రములఁసృష్టిఁ - జేసి యమర్త్యా
నీకములమానరక్షణఁ
జేకొనిగనుకీర్తిసుగుణ - శీలుఁడవగుచున్.

తే.గీ. వేదశీర్షుండవనుపేర - వెలయుచుండు 179
భావనాఋషియననీవు - ప్రబలుమయ్య
శూరులందున నసహాయ - శూరుఁడవయి
భువనములదిగ్విజయమును - బొందుమయ్య.

క. మునియజ్ఞమందు జననం 180
బునుబొందినయట్టిపుణ్య - పురుషుఁడవగు నీ
వునుభక్తి నీశ్వరుని పద
వనజంబులకిడుముప్రీతి - వందనమనగన్.

క. మస్తకముపోకతనమృదు 181
హస్తములొగిఁజాచిహరుని - కఠినందనమున్
బ్రస్తుతిఁజేయుచునిడ గని
స్వస్తినివచియించియపుడు - సన్ముకనియెన్.

క. వసనములులేమి కతమున 182
వ్యసనంబులుఁబూని దేవ - వర్యులువరునన్
పసచెడిరిగాన నీవది
యసదృశముగఁసృష్టిఁజేయు - మన మునిబలికెన్. 183



క. మీరువచించినపని మది
కోరిశిరంబున వహించు - కొనిసంప్రీతిన్
నేరుపుమీఱఁసృజించెద
మాఱాడకననిన హరుఁడుఁ - మఱియిట్లనియెన్. 184

క. అదిగాకదుష్టుఁడగు నా
మదకాళువదైత్యవరుని - మర్దింపుము నీ
కొదవెదుయశమని నతిస
మ్ముదమున వనజాసనాది - ముఖ్యులుఁజూడన్. 185

క. హరుఁడతిరయముననాతని
నిరవుగదీవించి నంది - నెక్కిముదమునన్
సురవరులుఁబొగడుచుండఁగ
నరిగెనురజతాద్రిఁజేర - నాసమయమునన్. 186

చ. జలనిధికన్యకాహృదయ - సారసషట్పదుఁడైన శ్యామలా
మలఘనదేహుఁడామని కు - మారునిఁగాంచిసమస్తలోక వాం
ఛలసమకూర్పఁయజ్ఞమున - సంభవమందితినీవు దేవతా
వళికినిమానరక్షణకు - వస్త్రములన్ సృజియింపఁగానిలన్. 187

క. దేవాసురమానవులకు
నీవావస్త్రములప్రీతి - నిర్మించిన యీ
భూవలయమందునీదు య
శోవిభవసమానులెవరుఁ - జూపడరెపుడున్. 188

క. ఇదిఁగాక దేవమానవ
సదనంబులఁగూల్చు రాక్ష -సప్రభువగు నా

మదకాళువాఖ్యుఁగూల్పగ
నుదయించితి విదినిజంబు - నుర్వీస్థలినిన్. 189

వ. అనివేదశీర్షుండగు భావనామునీంద్రునిం గొనియాడి శ్రీమహాల-
క్ష్మీవల్లభుండగు నారాయణుండు. 190

క. జలజాసనాది సురగణ
ములతోడఁవికుంఠనగర - మును జేరెను యా
నెలవునయాగముపూర్ణ స
ఫలమగుటన్మునివరుండు - బహుముదమొదవన్. 191

క. క్రతువువిరమించి యతి స
మ్మతిపుత్రునిగాంచిప్రీతి - మార్కండేయుం
డతులిత సుమహితగుణపూ
జితవృద్ధియుఁబొంద స్వస్తిఁ - జెప్పుచుఁబలికెన్. 192

క. శ్రుతిపూర్వకార్యసమ్మత
క్రతుజన్ముఁడవీవులోక - కాంక్షిత కార్యో
న్నతబుద్ధిఁబొసగగలనా
హితవాక్యములాలకింపు - మింపువహింపన్. 193

చ. హరిహర బ్రహ్మలాది భువ - నాధ్యులుసృష్టియొనర్పమన్న నం
బరములనీవుఁశీఘ్రమున - భక్తి నికల్పనఁజేసియిచ్చి యీ
ధరణినిదేవమానవులుఁ - దాల్పగనిల్పుముసర్వలోక శ్రీ
కరమగుకీర్తయంచు ముని - కాంతుఁడు మోదముతోడఁబల్కినన్. 194

తే.గీ. ఆమహామహు వచనంబు - లాలకించి
తంతువులు లేమికిని దాను - జింతనంది



దీనినెరవేర్ప గలిగిన - దేవుడెపడొ
యనుచుఁదనయాత్మయోచించి - మునివరుండు. 195

సీ. భువనసమూహము - ల్పుట్టించిరక్షించి
సమయింపఁజేసెదు - స్వామియెవఁడు
శిశువోద్భవముమున్నె - స్త్రీకుచంబులయందు
దుగ్ధోద్భవముఁజేయు - దొరయెవండు
బ్రహ్మహత్యాది సం - భవదోషములు మాన్పఁ
గలయట్టి నిర్మలా - కారుడెవఁడు
యష్టాంగయోగంబు - లభ్యసించిన
గానరాకుండెడు - ఘనుడెవండు

తే.గీ. యట్టి లక్ష్మీమనోహరు - నాశ్రయింతు
నామనోభీష్టములఁదీర్ప - నభినుతింతు
నిశ్చయంబుగఁ నీపని - నిర్వహింతు
నున్నతంబుగఁజగముల - నుద్ధరింతు. 196

క. అని సర్వలోక రక్షకుఁ
గొనియాడి నమస్కరించి - కూతూహలమున్
జెనియింప భక్తినాతడుఁ
జనివైకుంఠేశుఁగాంచి - నదమలనియతిన్. 197

- వస్త్రమూలములకై భావనాముని హరినివేడుట. -

క. భువనములను గల్గించుచుఁ
భువనంబుల నెల్లవృద్ధి - బొందించుచుఁ త

ద్భువనముల మాయ జేయుచుఁ
భువనంబుల నంటి నంట - బోలిననీకున్. 198

సీ. తలయందు గగన మ - క్షులయందు యినచంద్రు
లాననంబందు హు - తాశనుండుఁ
నాశికారంధ్రంబు - నను గంధవాహుండుఁ
పృష్ఠభాగమునందు - పృథివికాంత
నాభిపద్మమునందుఁ - నలువపార్శ్వంబుల
దిక్పతుల్కటినంబు - ధియుతదీయ
చరణాగ్రములయందు - జాహ్నవి పల్కులం
దున సర్వవేదముల్ - ననువుమీఱ
శోభాపటలమందు - సురమౌనులునురోమ
రాజియం దఖిలగీ - ర్వాణగణముఁ

తే.గీ. గాగవిలసిల్లునట్టి వి - రాగివంద్య
నీ ప్రభావంబు వర్ణింప - నిజముగాను
నలవిగాదనవెలయు మ - హానుభావ
నన్నురక్షింపుమని తాను - సన్నుతించి. 199

క. దేవానీయనుమతి వస
నావళులస్పృజింప నేర్తు - ననియంటిని నే
నేవిధిని వస్త్రసృష్టిని
గావింతును తంతువులును - గలుఁగకయుంటన్. 200

క. నీవంశజన్ముఁడగు నా
పావనముని యజ్ఞమందు - భవమందిన నీ



సేవకునికామ్యసిద్ధిల
గావించి యశంబుఁగూర్ప - గదె జ్ఞాననిధీ. 201

క. తంతువు లిడియంబర జని
తాంతరములుదెలిపి దేవ - తావళి కామ్యా
నంతర సంతోషిత శ్రీ
మంతునిగాఁజేయవే ర - మావరకరుణన్. 202

ఉ. ఆదిననీదునాభి చతు - రాననుఁదుద్భ మందినేర్పునన్
మేదినిసృష్టిఁజేసి యెల - మిన్దగకీర్తి వహించెదగాన సం
మ్మోదమెలర్పఁజేలముల - మూలవుతంతువులిచ్చి నూత్న మ
ర్యాదలుఁగూర్పవేయనఁగ - సంతటమౌనివరేణ్యుగాంచియున్. 203

క. హరికరుణామయ మానస
శరనిధియైమౌనికపుడు - సంతోషమునన్
సరగున తననాభినిగల
సరసిజతంతువులొసంగి - సరసతననియెన్. 204

క. ఈతంతువు లీచక్రము
చేతన్బురికొల్పి - నీవు జేయు వసనముల్
ప్రీతిని నాకునుదేవ
వ్రాతంబులకిచ్చి కీర్తి - వడయుట కొరకున్. 205

క. ఇదినిర్మించెదువిద్యా
మదనారినివేడిదెలసి - మామానములన్
పదయతఁ గాపాడుము నిం
పొగవగఁ సన్మాన - పదవిఁబొందుటకీవున్. 206

క. భువి కనకాద్రిపురంబున
ప్రవిమలమతి నిలచిసుగుణ - ప్రాభవమలరన్
దివిజుల కంబరములనిడి
సవినయముగమెలగు మనుచు - సరసతననుపన్. 207

క. అతఁడాశ్రీహరి యాజ్ఞో
న్నతుఁడై కనకాద్రి పట్ట - ణమునకుఁజనితాఁ
ప్రతిలేని త్రిజగదభినుత
చతురతఁగల దానివినుతి - సల్పుచుమునియున్. 208

ఉ. ఆపురసౌధరాజముల - యందుహిరణ్మయ కుంభపంక్తులున్
జూపడుఁదానికిన్వలయ - శోభితకోటలగడ్త లున్మహో
దీపితమౌ గృహంబులును - దివ్యవిమానములార్యగేహముల్
గోపుర బృందముల్ గని య - కుంఠితమానసుఁడై ముదంబునన్. 209

వ. తదీయ వైభవానందంబుల కాశ్చర్యంబునందుచు. 210

చ. ప్రవిమలబ్రహ్మకుం జదువు - పాఠములిచ్చెడు విప్రవర్యులున్
భువిజమదగ్నిసూనునకుఁ - బోరుననేర్పెడు రాజవర్యులున్
భవసఖుఁడౌ కుబేరునకు - భాగ్యములిచ్చెడు వైశ్యవర్యులున్
దివిజులఁబోలు వేదగుణ - దీపులఁగొల్చెడు శూద్రవర్యులున్. 211

క. గలయాపురమును మునికుల
తిలకుఁడుఁ దిలకించియందు - దివ్యవిభవమున్
గలగేహరాజమొక్కటి
నెలవున కనుకూలమంచు - నెమ్మదినెంచెన్. 212



ఉ. ధారుణిస్వర్గలోకనుతిఁ - దాల్చుసమస్త శుభావహంబు లో
స్ఫారువిరాజమాన కన - కాద్రిపురంబున నిల్చియప్పు డ
వ్వారిజనాభునాత్మనిడి - వందనమర్పణజేసి భావనా
ధీరుఁడు వస్త్రసృష్టి పర - విద్యయటంచుఁదలంచిసమ్మతిన్. 213

- వస్త్రవిద్యకై భావముని శివునియాశ్రయించుట. -

ఉ. ఘనరజతాద్రికేగి శివుఁ - గాంచిముదంబు మ్రొక్కివేడి శో
భనగుణమొప్పఁబల్కె నతి - భక్తిని నీరజ తంతుపుంజముల్
వనరుహనేత్రుడిచ్చె సుర - వందితవిద్య యొసంగినీవు దీ
వనలిడినన్ను బంపుమిక - వస్త్రములన్ సృజియింతునీశ్వరా. 214

పంచచామరము. పురారినీపదారవింద - పూజజేయుచున్న నా
మొరాలకించి బ్రోవువేద - ముఖ్యలోకజీవనా
పరోపకార మేనొనర్చు - భారమూనినాడనా.
తెఱంగెఱింగి వాంఛఁదీర్చు - దేవదీనపాలనా. 215

క. నీవఖిల చరాచరముల
జీవననిధి వగుచుసృష్టిఁ - జేయుదువని రా
జీవభవాదులుఁదెలుపఁగ
యేవింటిని వస్త్రసృష్టి - నెఱిగింపుదయన్. 216

క. అవిద్యలేమికతమున
దేవానీక దకుఁ వచ్చి - తినిగావున నో
భావజహరదయతో నిడి
భూవలయమునందుకీర్తిఁ - బొందింపమనన్. 217

తే.గీ. అంబికేశ్వరుఁడప్పు డా - హ్లాదమంది
వేదినిలుచున్న మౌనిని - వేగఁగాంచి
హృదయమందు కృపారసం - బొదవప్రీతిఁ
బలికెనిట్లనియమృత వా - క్పటిమమెఱయ.

చ. మునివరనీకువిద్య కదు - మోదముతోడ నొసంగువాడ నీ 218
వనుపమభక్తి నన్నుగొని - యాడిన మిక్కిలి యుత్సహించి ప్రే
మనుమదినిల్పినాడ నిజ - మానససంశయమేలనింక నీ
మనమునమానుచింత ముని - మండనకీర్తివహింపఁజేసెదన్. 219

క. ఆత్రేయకుండమున నుత
పాత్రుఁడవైస్నానమాడి - బలు తెంచుము నీ
స్తోత్రంబునపుడు నేనతి
మైత్రిని నొనగూర్తునని యు - మాపతిబలుకన్. 220

ఉ. స్నానమొనర్చిమార హరు - సంస్మరణంబొనరించియోగ సం
ధానమెలర్పఁవచ్చి నియ - తంబునవేడుచు నున్న నప్పు డా
మౌనినిగాంచి యీశ్వరుఁడు - మాననిప్రేమఁ వచించెనిట్లు నో
భానుసమానతేజ విను - బల్మెదఁవస్త్రవితాన సృష్టియున్. 221

చ. హరిహయపద్మసంభవ సు - రాదులెఱుంగగరానియట్టి శ్రీ
కరమగువిద్యనీకు నిజ - కాంక్షనొసంగెదఁగాననింక నీ
సరసునయేనువ్రాయుదును - సన్నుతలీలగ్రహించిభక్తి నం
బరములసృష్టిఁజేసి సుర - పాలురకిమ్మనిబల్కియిట్లనెన్. 222

క. ఇది పరమరహస్యంబని
మదినెన్ని గ్రహించి జ్ఞాన - మార్గముగని నీ



కుదయించువారికర్పణ
మొదవించుము యితరజనుల - కొప్పుదుదెలుపన్. 223

క. వేదాంతరహస్యార్థముఁ
గాఁదీనిదలంచి నేర్చి - కదురయమున స
మ్మోదంబుననొనగూర్పుము
మేదినిదివ్యాంబరముల - మృదుఫణితిననన్. 224

క. జలముస్పృశింపు మునికుల
తిలకుఁడు శంకరునికరుణ - స్థిరతరమగు నా
వలువలుసృజియించెడు పని
దెలిసి మహాభక్తితోడఁ - దెంపునఁజనియెన్. 225

చ. తనకనకాద్రిపట్టణ ము - దారతజేరి పురారిగోరి వం
దనమొనరించి తామరస - తంతువులన్వడిఁజేరఁజేర్చి శో
భనమగుచిత్రవస్త్రములు - పావనరీతిసృజింపఁవేగ కో
రినవనిదీరి నేను కృత - కృత్యుడనౌదునటంచు నాతడున్. 226

తే.గీ. పద్మనేత్రుఁడొసంగిన - పద్మతంతు
లన్నిటిని జేర్చి జ్ఞానసం - పన్నుఁడపుడు
శంభుఁడొసగినమంత్ర రా - జంబువలన
వలువలమరించి రెండవ - నలువఁబోలె. 227

క. హరిహరపంకజభవ శ్రీ
గిరిజోద్భవవాణులాది - గీర్వాణుల కం
దఱికింపుసొంపునగు నం
బరములనేర్పఱచి వారి - భావములలరన్. 228

ఉ. సన్నపువల్వలున్ మడులుఁ - శాల్వలునంబరముల్ దుకూలముల్
నున్నతమైనవస్త్రములు - నుత్తమచేలలుఁపట్టుపుట్టముల్
వన్నెజరీపుటాలపని - వర్ధితమైదగు పేటుచీరెలున్
పన్నుగకట్టువర్గములుఁ - భక్తినిగైకొని భావనార్యుడున్. 229

**-భావనాముని సృష్టించిన వస్త్రములు శ్రీహరికినర్పించుట.-**

క. శ్రీ విష్ణుమూర్తి సన్నిధి
వేవేగమెజేరిమ్రొక్కి - వినుతించిదగన్
భావించిసృష్టిపఱచిన
యావలువలుముందునుంచి - యపుడిట్లనియెన్. 230

చ. మురహరనీదునాజ్ఞఁగడు - ముఖ్యముగాఁగొని పద్మతంతు లా
దరమున గొంచునేగి శివు - దాస్యమొనర్చి తదీయవిద్య నా
పురుహరుప్రేమనంది ఘన - పూజితమైన దుకూలసంఘముల్
పరువడిదెచ్చియుంచితిని - పాలనఁజేయుమటంచు వేడుచున్. 231

క. గాయత్రీసూత్రంబులు
నాయంబరములనుజేర్చి - యతిసంప్రీతిన్
శ్రీయుతమొదవగనాముని
శ్రేయంబగువేదపనస - జెప్పుచునపుడున్. 232

సీ. హరికిని కాంచనాం - బరముసమర్పించి
రమకు లక్ష్మీవిలా - సమునొసంగి
భూనీళలకుమంచి - పుట్టంబులర్పించి
వైనతేయునకొక్క - వస్త్రమొసగి



జయవిజయులకు పూ - జనచేలములిచ్చి
తగువలువలు దేవ - తలకొసంగి
వైష్ణవావళికెల్ల - వసనంబులర్పించి
మౌనులకును నార - మడులొసంగి

తే.గీ. గరుడగంధర్వయక్ష కి - న్నరభుజంగ
సిద్ధసాధ్యాదులకుఁ బట్టు - చీరలిచ్చి
సకలవిబుధులుఁగట్ట వ - స్త్రములొసంగి
వినుతిఁజేసెదు ముని ముద్దు - తనయుఁగాంచి 233

వ. హరి పరమానందభరితుండై యిట్లనియె. 234

క. నావలనబ్రహ్మ గలిగియు
భూవలయంబులఁసృజించె - పుట్టములవనిన్
నీవునుమార్కండేయుని
కావిర్భవమందిసృష్టి - యమరించితిగా. 235

క. నీవువిరించి సమానుఁడ
వై వర్ధిలికీర్తిఁగాంచి - యలరారుమికన్
యీవలువలఁబసి నానిజ
భావమురంజిల్లెననుచుఁ - బలుకుచుహరియున్. 236

వ. బ్రహ్మానంద పరవశత్వంబునంది. 237

క. ఆభావనామునీంద్రుఁడు
శోభనమొదవంగనొసగు - శుభచేలములన్
ప్రాభవమలరఁగ దాలిచి
యాభువనానందమయుఁడు - నమరులతోడన్. 238

క. మీకునొసంగినవలువలు
శ్రీకరమనిదాల్చుఁడనుచుఁ - జెప్పినవిని వా
రాకమలనాభువచనము
గైకొనిధరియింపనెంచి - కడుమోదముననన్.

వ. ఆచమనంబులాచరించి పరమపవిత్రంబులైన యజ్ఞోపవీతంబు 239
లాదిగనతండొసంగిన వసనంబులన్ధరించి దివ్యతేజోవిరాజమానులై
విలసిల్లుచున్న.

ఉ. అంతటముఖ్యభూషణము - లైజెలువందెడు నంబరంబు ల 240
త్యంతముదంబుమీఁఅగను - దాల్చినసభ్యులఁగాంచి శ్రీరమా
కాంతుఁడు కౌతుకంబున న - ఖండవిరాజితదేవకోటి శ్రీ
మంతులు నైరటంచు ముని - మండనుతోడవచించెనిట్టులన్. 241

క. కులపావనుఁడవు మాకుం
గలకోర్కులుఁదీర్చితీవు - గావునభువనం
బులపూజనీయతను మని
కలకాలముఁవస్త్రసృష్టిఁ - గావింపగున్. 242

క. ఒకవస్త్రమిపుడు కేతన
మకుటముగా నిడుముగరుడ - మయమగు రూపం
బికదానఁగల్గు నీవది
ప్రకటితముగఁదాల్చిజయముఁ - బడయుమటనఁగన్. 243

చ. హరివచియించురీతి నొక - యంబరమర్పణజేయనందు నా
గరుడుఁడుఁచిత్రరూపగతిఁ - గా నలరారగ నుత్సహించి శ్రీ



వరుఁడుఁపరోపకార ముని - వర్యునకా ధ్వజమిచ్చెనంత తా
శరమునదాల్చియాత్మ నుతిఁ - జేయఁగ శ్రీరమయప్పుడిట్లనన్. 244

క. ఎన్నియలంకృతములుజగ
దున్నతమైవెలయుచున్న - నూహింపగ సం
పన్నులకన్నిటముఖ్యము
నెన్నగవస్త్రంబెయని ము - నీశునికనియెన్. 245

క. భృగువంశజన్మమై యీ
నగధరువరియించితేను - నావంశమునన్
సుగుణాత్మజన్మమం దీ
జగతిని వస్త్రములుఁసృష్టి - సల్పిముదముననన్. 246

క. నానామర మానవులకుఁ
మానముఁగాపాడినట్టి - మహనీయుఁడ వీ
వేనాకు ఁదోడబుట్టువు
గానాత్మదలంతు వంశ - కల్పకనిన్నున్. 247

ఉ. నీదుపరోపకార మభి - నీయయశంబునుబొంది లోకమం
దాదరమంది సర్వవిభు - దాదులయందున పూజనీయ సం
పాదనలందుమంచు సిరి - బల్కిముదంబున గౌరవించి యా
మీదసుధారసంబునిడి - మేల్మినిపానమొనర్పఁజేయఁగన్. 248

క. అంతటశ్రీహరిమనమున
సంతోషమునందిమౌని - చంద్రునిగని శ్రీ
మంతుండవైననీదగు
సంతతివర్ధిల్లుభాను - శశితారకమై. 249

క. ఇదిమొదలా యన్వయమిల
సదయతశ్రీపద్మశాలి - సంభవులన నిం
పొదవెడు పూజ్యతనందుచు
ముదమునవరయనిమిషత్వ - మునముండదగున్. 250

వ. అనిభావనామునీంద్రునికి గదాఖడ్గ శంఖచక్రా ద్యాయుధంబు నొసంగి. 251

క. వేగమె గిరిజేశ్వరు కడ
కేగిసురేంద్రాదిమునుల - కెల్లను నీచే
గాగలనంబరముల నను
రాగంబుననొసగిదిశల - రాజిలుమనుచున్. 252

**- భావనాముని వస్త్రంబులు శివుని కర్పించుట -**

క. ఇందీవరాక్షుఁ డనుపగ
వందనమిడి బయలువెడలి - వైభవమున నా
నందాత్ముడగుచు నీశ్వరు
మందిరమునకరిగి యాయు - మాపతినిగనెన్. 253

ఉ. జింకనునాగచర్మమును - శీతమయూఖుని పన్నగేంద్రునిన్
బంకజగర్భుపున్కయును - పావనమైన నభోజలంబునున్
బొంకముమీఱదాల్చి గిరి - పుత్రినినంకమునందుఁజేర్చి యా
శంకరుఁడుండువైభవముఁ - సన్నుతిఁజేసి మహాముదంబునన్. 254

క. మునిబ్రహ్మామరవిభులునుఁ
గొనియాడఁగ గౌరిఁగూడు - కొనియుండెడునా



మనసిజవైరికిఁ వందన
మునుజేసితదీయ వస్త్ర - ములనిడి యెదుటన్. 255

మ. పురహర! నీయనుగ్రహముఁ బొంది సువిద్యఁగ్రహించినేను నం
బరములఁసృష్టి జేసి బహు - భక్తినశ్రీహరి కప్పగించి శ్రీ
కరమతిఁతార్క్ష్యకేతనముఁ - గైకొనిసంతసమంది నీదు మం
దిరమునుఁజొచ్చినాడఁగొను - దివ్యదుకూలములన్న నావుడున్. 256

క. ఆయంబరములప్రౌఢిని
కాయజసంహారుఁడపుడుఁ - గనుగొని విద్యా
శ్రేయుండగుమునివరునుతిఁ
జేయుచు కమలజునకిట్టుఁ - జెప్పన్దొడగెన్. 257

క. విద్యయె నిహపరములకును
వేద్యధనంబగుచుసకల - విభవాదిక సం
పాద్యము వినయవివేక సు
హృద్యమములు గూర్చుఁకీర్తిఁ - కిరవుగ గనుకన్. 258

క. భువనముల నెల్లనీవును
యవిరళముగసృష్టిఁజేసి - యలరితి వితడున్
దివిజులకంబరముల సం
భవమందగఁజేసికీర్తిఁ - బడసెఁముదమునన్. 259

ఉ. నీకుఁసమాన బ్రహ్మయన - నేర్చినవాడితఁడౌనుగాన నీ
లోకములందు లేరు మది - లోపరయోచనజేయు వేరుగా
నో కమలోద్భవా గనుమ - నోత్సవచేలములెల్ల దేవతా
నీకముకర్హరీతిగను - నిర్మితమందగఁజేసెమౌనియున్. 260

వ. ఇదియునుంగాక మనకుముఖ్యకారణ భూతంబైన. 261

క. ఈగాయత్రీసూత్రము
లాగమపద్ధతినిసృష్టి - నమరించిన యీ
యోగికుమారుని మహిమము
భోగీంద్రునికలవియగునె - పొగడుటకవనిన్. 262

క. వనజోద్భవ! గైకఁని నీ
వునుదాల్పుమటంచు నొసగి - యుచితాంబరముల్
తనరాణియైన కాత్యా
యనికొకవస్త్రంబునిచ్చి - హరుఁడతిప్రీతిన్. 263

వ. దేవసమూహంబులం గనుంగొని. 264

క. ఇతఁడుఁమహోమహుఁడజునకు
ప్రతిసృష్టియొనర్చెఁదీని - పరికింపఁగ న
ద్భుతమొదవె మానరక్షణ
మతులితముగఁగలిగె మీర - లందరువరుసన్. 265

క. మీమీమనములఁగోరిన
కోమలచేలములు ఁదాల్చు - కొనుడికనని స
త్ప్రేమను బల్కినవిని వా
రామోదముతోఁదగాంచి - యతిసంప్రీతిన్. 266

క. సరసిజభవ జంభాంతక
సురనికరముఁదాల్చె నమిత - శోభనయుత శ్రీ
కరముఖ్య యలంకృతయం
బరములు త్రైలోక్య మాన - భరములువరుసన్. 267



వ. అనంతరంబున పరమపావనంబులైన యజ్ఞోపవీతంబు లందరాచ
మనంబులాచరించి స్వీకరించిన నీశ్వరుండొక్కగాయత్రీసూత్రం
బునుధరించి. 268

తే.గీ. మునుగజాసుర సంహార - మునువహించి
యతనిచర్మంబు వస్త్రంబు - గతిధరించి
యీశ్వరుండుంట - మౌనీశుఁ - డిచ్చు వసన
మతఁడుగైకొని ధరియింప - కతిముదమున. 269

క. తనకేతనమున కవుదా
ఘనవస్త్రంబునుధరించి - కౌతుకమతియై
యనుపమవృషభేశ్వరు రూ
పునుగల ధ్వజమిచ్చిమౌని - పుత్రునికనియున్. 270

క. నీవునుబ్రహ్మసమానుఁడ
వైవసుమతి సర్వజనము - లర్పించెడు సం
భావనములఁగొని శుభగుణ
జీవననిధివగుచు కీర్తిఁ - జెందుదువరయన్. 271

క. పావనమూర్తి వి నీసరి
నీవసుమతిలోనబుట్టఁ - డెవ్వరిలోనన్
గావుననీకుసమానులు
దేవాదులలోనలేరు - దివ్యగుణాఢ్యా. 272

మ. వినుమోమౌనివరేణ్య! సాంగమగు నీ విద్యన్మహాప్రీతి చే
కొనివస్త్రాదు లమర్చి దేవతల కా - కోకల్పమర్పించి పూ

జనమున్పొందితివౌర లోకతతులన్ - సంపూర్ణపూజ్యుండవై
మనివిఖ్యాతి వహించుమింకనని స - న్మానంబుతో నిట్లనన్. 273

చ. నినుఁగొనియాడి దాస్యమున - నీపదపద్మములన్భజించి వం
దనమొనరించి నిన్నుమది - దైవసమానముగాఁదలంచి ప్రా
ర్థనలమరించివస్త్రముల - తద్విధము గ్రహియించిసృష్టి ఁజే
సినతమవంశజన్ములకుఁ - జేకురుసర్వ శుభావహంబులున్. 274

క. మిత్రత్వంబునగైకొని
శత్రువులైనిన్ను నెదురు - చండాలురు నీ
ధాత్రినిదుర్గతిలోఁబడఁ
బాత్రులునై జెడుదురనుచు - బహుసంతృప్తిన్. 275

చ. హరుడువరంబులిచ్చి సుజ - నావనుఁడౌమునిమెచ్చితా మనో
హరమగుశ్వేతశంఖమును - యందలమున్వరఛత్ర చామరా
భరణములాదినియ్యగొన - పార్వతిభర్గునియాజ్ఞఁబూని యా
దరమతినిత్యమైనెలయు - తత్వవివేచనజేసి మౌనికిన్. 276

క. మృత్యుంజయునర్థాంగన
సత్యపరంజ్యోతి దివిజ - సన్నుతభవ రా
హిత్యహిమశైలరాట్సుత
కాత్యాయనిహరిధ్వజంబు - కరుణన్నిడియున్. 277

క. సంజీవికరణి యాముని
కుంజరున కనుగ్రహించి - కోర్కెలలర దే
వాంజనమాదిమహా బుధ
రంజనమగువిద్యలెల్ల - రయముననిడఁగన్. 278



చ. పురహరుఁడామునీశ్వరుని - పూజితదేవకళావతుంసుగా
నెఱిగొకవ్యాఘ్రచర్మ మిపు - డీతనిఁగోరినఁగూర్చు నంచుతాఁ
గుఱిగనిజేరఁబిల్చి యను - కూలతఁలాలనమొప్ప సభ్యులం
దరుఁవినఁబల్కెనిట్లు పర - తత్వవివేచనుతోడనప్పుడున్. 279

క. నీవునాసంగినవసనము
పావనమనిదాల్పకుంటఁ - బల్కెదవినుమో
దేవాశ్రిత మునికుల సం
భావన యప్రీతిగాదు - బహుసంప్రీతిన్. 280

చ. అనవరతంబుతారకము - నాత్మజపించెదునాకునీవు శో
భనమగువ్యాఘ్రచర్మ మిక - భార్గవవంశపయోధిచంద్ర ప్రీ
తినిగొనిదెచ్చియిచ్చు నెడ - దివ్యదుకూలముగాఁధరింతు నీ
పనిసమకూర్చిలోకమున - పావనకీర్తి వహింపుమింపుగన్. 281

క. నినుఁబోలుబలపరాక్రమ
ఘనవిక్రమశాలు రెందు - గానరు నాకీ
వునుదానిదెచ్చియిడుమని
మనసిజరిపుడనిన మౌని - మండనుఁడవుడున్. 282

క. కరయుగములు మోడిచి తా
శిరమునగీలించిమ్రొక్కి - శివునామము వే
డెఱగులఁస్మరియించుచు నం
దఱుఁవినమునిబల్కెనిట్లుఁ - దర్పకరిపుతోన్. 283

క. నీకరుణగలిగియుండఁగఁ
నాకదియొకపనియె లోక - నాయక యిక నీ

కాకాంక్షదీర్పఁజనుదని
ప్రాకటముగఁబల్కి మౌని - పతిసంప్రీతిన్.

క. దేవాయాశీర్వాదముఁ 284
గావింపుముజయముఁగలుగ - కడువేగమునన్
బోవలయుననినవినియా
పావనగిరిజేశుఁడాత్మ - పరవశుఁడగుచున్.

ఉ. ఈవుజయంబులోకముల - నెల్లవహించి మదీయనామమున్ 285
భావమునందునుంచి కడు - భక్తినినన్నుభజించియింకనో
భావజరూపబోవలయు - భావముగల్గినవేగిరంబునన్
నావచనంబుఁగూర్పఁజన - నాకుఁబ్రియంబగుఁగా దెమిక్కిలిన్. 286

క. నీవెందుబోయినను యల
దేవారులుఁగారు నిఖిల - దేవతలైనన్
భావింపనీకు నిక నెదు
రీవసుమతిలేరటంచు - నీశ్వరఁడనగన్. 287

క. పరమానందమయాత్మత
వరమౌనీంద్రుండు గిరిజ - వల్లభుమృదు శ్రీ
చరణంబులానిమ్రొక్కి డి
యతిగెడుసమయమున దేవ - తాళులుబొగడన్. 288

క. ఈశుండవుడు ఁద్రిశూలము
పాశుపతాస్త్రంబు కనక - పల్లకి యామౌ
నీశునకొనంగ గనువా
ణీశుఁడు నానందమంది - యింపువహింపన్. 289



క. మునివర్య మెచ్చితిని నీ
పనిభువనానంద సుజన - వందితమగుటన్
వినుతింపనాకుఁగల లాం 290
ఛనములుగొనుమనుచు బలుక - సంతోషమునన్.

వ. నమస్కరించి నిలుచున్నంగనుంగొని బ్రహ్మదేవుండు కలహం
సధ్వజంబును బ్రహ్మాస్త్రంబునుం బ్రసాదించెనంత దేవవల్లభుం
డగుయింద్రుండు వజ్రాయుధంబును యైరావతయుచ్చైశ్రవా
దిధ్వజంబులొసంగె తదుపరిదిక్పాలురు వారివారికింగల యా 291
యుధధ్వజపతాకంబు లిచ్చుటయేగాక.

తే.గీ. పగటిదివటి నగారయు - పణవమాది
భవ్యతరమైన బిరుదులు - బహుకరింప
వాటిఁగైకొని సంతోష - వార్ధిదేలి
మునికుమారుఁ డానంద - మునువహించి. 292

క. వారలపదపద్మంబులుఁ
పారెకువినుతించి నిఖిల - సాధనముల నిం
పారగఁగైకొని యాబ్బం
దారకులకుమ్రొక్కి యత్యు - దారతఁవెడలెన్. 293

క. అనిసూతమౌనిమునులకు
వినుపించిన నాలకించి - విస్మయమతులై
మనమున నానందంబును
బెనఁగొనగొనియాడి రపుడుఁ - బ్రియముదలిర్పన్. 294

క. సాగరనీలశరీరా
సాగరగంభీర సుగుణ - సాగరసారా
సాగరగర్వవిదారా
సాగరసంచార క్షీర - సాగరజవరా.

కలహంసో నాగరాజతల్ప దేవ - నాధనిత్య పూజితా
త్సాహవృత్తము. నాగరాజవందితాయ - నాధలోకసేవితా
నాగరాజవైరి వాహ - నాయనాధ నాయకా
నాగరాజ గర్వభంజ - నాముముక్షుదాయకా 295

## గద్య.

ఇది శ్రీ సీతారామపరబ్రహ్మ చరణారవిందమరంద పానానంద
మార్కండేయ యనగోత్రావస్తంబసూత్ర భృగుకులపవిత్ర పద్మ
శాలీయవంశ పయఃపారావార రాకాసుధాకర కాకితా
లన్వయోత్పన్న చిన్నిమునిస్వామి సుపుత్రగతిక వేం
కటస్వామి ప్రియశిష్యశారదా వర ప్రసాదలబ్ధకవితా
ధురంధర సుగుణగణమందిర సహజపాండిత్య
సజ్జనానంద సాహిత్య యార్యజనవినయ
ధుర్యగోవిందదాస కవివర్యప్రణీతంబగు
ప్రబంధంబున ప్రథమాశ్వాసము.

సంపూర్ణము

# శ్రీభావనామహర్షి మాహాత్మ్యము

## ద్వితీయాశ్వాసము.

శ్రీజనకజాత్మపంజర
రాజితశృంగార కీర - రాజసుగుణ వి
భ్రాజితమునియాశ్రిత పద
పూజితసౌందర్యకామ - బుధనుతరామా. 1

వ. తదనంతరంబున సకలత్వార్థసారాను భూతుండగు సూతునిం గాంచి
శౌనకాదిముహామును లత్యంత కౌతూహలాయత్త చిత్తులగుచు. 2

చ. హరిచరణారవింద మధు - రామృతపానవిశేష మత్తబం
భరహృదయుండనంగ భువి - భాసిలుచుండు మహాత్మసూత భూ
సురవరభావనార్యుని వి - శుద్ధచరిత్రము విన్నమాకు శ్రీ
కరమొనఁగూడుఁదెల్పు మికఁ - గల్గిన నావలివర్తమానమున్. 3

క. వినవిన శ్రవణానందము
ఘనమయ్యెడు నాచరిత్ర - గావున శివునా
జ్ఞనుబూని తానుఁజేసిన
పనులనువివరించు మంచుఁ - బ్రార్థనజేయన్. 4

క. శౌనకమునిముఖ్యులఁ గని
పూనినసంప్రీతిఁ సూత - భూసురుఁడతి వి
జ్ఞానచరిత్రుఁడుఁగావున
తానావలికథను దెల్పఁ - దలచిట్లనియెన్. 5

ఉ. ఆసమయంబునందు కమ - లాపునికూరిమిపుత్రి రూపవి
ద్యాసరసత్వ ప్రౌఢగుణ - ధన్యతమించి నిజాత్మయందునన్
వాసవకిన్నరాది ముని - వర్యులనైనను మెచ్చకుండెఁ దా
నాసనుబెండ్లియాడఁదగు - నంతటివారలు తేరటంచొగన్. 6

క. పీవరియను భద్రావతి
దేవి యనందగిననామెఁ దివిజులనైనన్
భావంబునందు మెచ్చక
జీవించుచునుండె నుదయ - శిఖరమునందున్. 7

చ. తనదువిలాస వైఖరికు - దారసురూప రమాకుమార శో
భననిభ పూరుషోత్తములఁ - భావనఁజేసిన గానరామి గా
మనమున వ్యాకులాంబునిధి - మగ్నతనంది కృశించుచున్న వా
వనరుహనేత్రియాత్మఁగల - వాంఛనుదీర్చెదుదైవమోయనన్. 8

క. హరినామామృత జీవన
పరుఁడగు నాదేవమౌని - భద్రావతికిన్
సరిభావనార్యుఁడనుకొని
తరుణీమణికడకుఁదా ను - దారతతోడన్. 9

సీ. జడలుకిరీటంబు - చాద్పునసవరించి
తులసిపూసలు దుదఁ - దూగఁగట్టి
మృగవరచర్మంబు - తగయోగదండంబు
లలితకమండ లం - బులును దాల్చి
ద్వాదశనామముల్ - ధరియించిమెదనిండ
వైష్ణవమాలలు - వైచిమంచి



రామనామము సదా - రంజిల్లఁగీతంబు
మహతిలోఁదలుక ప్ర - మాణమూని
తే.గీ. చరణములయందు గజ్జియల్ - సంతరించి
స్ఫటికమాలకరంబునఁ - బరిఢవిల్ల
సమవమానంద మాత్మలోఁ - బెనఁగొనంగ 10
వచ్చినిలచిన మునిఁగాంచి - వనరుహాక్షి.

వ. ఉచితాసనంబునం గూర్చుండనియోగించి యర్ఘ్యపాద్యాది వి
ధులంబూజించి కరకమలంబులన్మకుళించి యత్యంతానందంబున 11
నమ్మత్రకాశిని యిట్లనియె.

– భద్రావతి నారదునిఁదర్శించుట. –

ఉ. దేవమహానుభావయిన - తేజపురాసురహారి విష్ణురా
జీవభవామరాది చిరఁ - జీవులుమిమ్ముఁగనంగ నెంచి యా
రేవెలుగారయంగఁ జెల - రేగు చకోరములట్లు నిత్యమున్
త్రోవలుఁగాచియుండఁదయ - తోనిటరాగ సుపుణ్యమబ్బెడిన్. 12

ఉ. భానుసమానినైనెదు - భాగ్యముపూర్వభవానురాగ సం
ధానవిశేషతన్ గలిగె - ధన్యతనందితి పుణ్యమబ్బెనో
మౌనికులాగ్రగణ్య సుర - మాన్యుఁడ వీవిటరాకఁజేసి నా
మానసమందుఁగల్గు యను - మానముఁదీఱునటంచు నెంచెదన్. 13

ఉ. భూతభవిష్యదర్థములఁ - బూర్వభవంబుల నెల్లఁదెల్పు మీ
ఖ్యాతిని నే నెఱుంగుదును - గావునమీరలెఱుంగనట్టి దీ
భూతలమందులే దొకటి - పుణ్యచరిత్ర మదీయవాంఛ నే
రీతినిదీఱునో దెలుప - రే కరుణారస దృష్టిచేఁదగన్. 14

వ. అనియిట్లుప్రార్థించుచున్న నవ్వనితామణినింగాంచి నారదముని
బ్రుండిట్లనియె.

క. నీవాంఛితార్థసిద్ధిల 15
దేవుండొనఁగూర్చు నింక - దీనానన వై
భావంబునందుఁ - గుందక
నావచనమువినుముసుదతి - నయగుణయుక్తిన్.

ఉ. నీకుసమానపూరుషుఁడుఁ - నిర్జితవైరి పరోపకార సు 16
శ్లోకు ఁడుదారమానసుఁడు - శోభితదేవ కులోద్భవుండుఁభూ
లోకనరేంద్రవంద్యగుణ - లోలవిశాలునిఁ దెల్పువాడనే
నోకమలాక్షివాని నను - వొందగఁబొందిన పుణ్యమబ్బెడున్. 17

క. ఇక యోచింపగనేటికి
శుకవాణి సురూపభోగ - సురనికరములో
నొకరైనవానిఁబోలెడు
ప్రకటగుణుఁలేదటంచు - ఁబల్కఁగవినియున్.

వ. అమందగమన యమందానంద సింధువునందోలలాడి యాయర 18
వింద సంభవ నందనునకిట్లనియె.

ఉ. తాముపచించుపల్కులు య - థార్థముఁగాక మతేమియంక నా 19
నోముఫలించె మామక మ - నోహరుఁదెల్పఁగ మౌనిచంద్ర నా
కామితమబ్బె నాసుగుణ - గణ్యునివంశ పరంపరాదిగా
నామముఁదెల్పు మింకతడు - నాకెటులబ్బు నటన్న మౌనియున్. 20

శా. అమౌనీశ్వరుఁడౌ మృకండతనయుం - డార్యాళివాంఛింప నెం
తోమోదంబునఁ జేయుయజ్ఞశిఖలోఁ - దోరంపుసౌందర్య సా



రామోదంబుఁజనింపఁబుల్గి సుర ల - క్ష్యానందమున్ బొందఁగన్
సామాన్యోత్తముఁ డుత్త మోత్తముఁడు వం - ద్రాన్యోదగున్
సాగన్. 21

క. మొదలువిరించి మనంబున
సుదయించినమస్త దేవ - యూథముఁబొగడన్
సదయాత్ముఁడవలనాముని
బొదలించినయజ్ఞమందుఁ - బుట్టియుజగతిన్. 22

క. సురనరమానవులకు నం
బరములఁగల్పించియిచ్చి - బ్రహ్మాదులచే
వరములగణ్యతగైకొని
మెఱసెను త్రైలోక్య జయ - మమేయముఁగాగన్. 23

ఉ. పావనభావనార్షియుల - బ్రహ్మసమాన యశంబుఁగాంచి యీ
భూవలయంబునందు బుధ - పూజిత పుణ్యచరిత్రుడంచు సం
భావనఁజేయనొప్పు నరి - భంజన విక్రమధైర్యధుర్యుఁడౌ
దేవకులావతంసునకుఁ - దీటుత్రిలోకములందులేరికన్. 24

సీ. కరితుండములఁబోల - గలకరంబులవాఁడుఁ
సరససుందరమార - సన్నిభుండుఁ
మందరగిరిరాజ - నిందితధైర్యుండుఁ
శరనిధిగంభీర - సమయుతుండుఁ
వేదేతిహాస సం - పాదితవిమలుండుఁ
సత్యవాగ్రక్షణ - సన్నుతుండుఁ

శరణాగతత్రాణ - కరుణాకటాక్షుండుఁ
హరివీరవిక్రమ - వరబలుండుఁ

తే.గీ. ఆమహాత్మునిఁబోలు వా - డఖిలలోక
సముదయంబుల లేడని - జాటిచెప్పఁ
గలను ముమ్మాటికాతని - వలసితేని
పసిడికబ్బినగంధంబు - పగిదిగాదె. 25

క. ఆపుణ్యమూర్తి నినుదయఁ
జేపట్టిన సర్వభోగ - సిరులొనగూడున్
వోపద్మనయననీసరిఁ
జూపునకొకరైనరారు - సురమానవులన్. 26

ఉ. ఏనుసమస్తలోకముల - నెల్ల నెఱుంగుదు నందుదేవతా
మానవసిద్ధసాధ్య ముని - మాన్యులయందొకడైనలేడు నీ
కా నవమోహనాంగుఁడుఁ గు - ణాఢ్యుఁడుఁవిక్రమధైర్య ధుర్యుఁడో
మానిని యబ్బె నేనిసుకు - మారతవర్ధిలు దెల్లకాలమున్. 27

చ. అనిమునిబల్కఁగావిని ము - దాప్తిని నామహనీయమూర్తినే
బనిగొనిజూడనేర్తు తదు - పాయముఁదెల్పుము వానినింక నా
కని వినయంబుఁదోప సుగుణాలయబల్కిన నాలకించి యా
వనజభవాత్మజుండు సుర - నందితుఁడిట్లనె నంతనింతికిన్. 28

క. పులిచర్మమునీశ్వరునకు
వలసినగొని రాందలంచె - వనములఁబులులన్
బలయుతున కెందులేమిని
గలిగించుముదానికొఱకు - గానిటవచ్చున్. 29



క. అప్పుడునీవాంఛితములఁ
జెప్పుయు బెబ్బులినొసంగఁ - జేపట్టుక్రియన్
జొప్పుదునయవాక్యంబులఁ
దప్పకవరియింపవమ్మ - తరుణముఁగనియున్. 30

క. అణిమాదినఖిలవిద్యల
ప్రణవంబుల నెఱుఁగువిమల - భావముఁగల స
ద్గుణగణములగని వగు శ్రీ
మణిభూషణి తెల్పుదొక్క - మార్గమువినుమా. 31

క. ఆకర్షణమొనరింపుము
లోకంబున బులులు వనుల - లోలేనియెడన్
రాకెటులనిల్పునీశ్వరు
డీకార్యముఁగూర్చియుంట - నేయెడకైనన్. 32

క. అనిదెలియఁబలికిముని యా
వనజాక్షిని మరులుకొల్పి - వానిసరసకున్
జనియెటులనైన నిచటికిఁ
బనివడిరాగూర్పఁబోదు - పరువడిననుచున్. 33

క. అంతర్ధానుండగుటయు
నంతటనాసూర్యసూతి - యారసిమదిలో
చింతించుచుండె నాముని
కాంతుండగుమార్గమెట్లుఁ - గల్గునొయనుచున్. 34

క. ఇచ్చటనీవిధినుండగ
నచ్చటనీశ్వరునియాజ్ఞ - కనువర్తనుఁడై

సచ్చరితుఁడా మహాముని
విచ్చలవిడినపుడు వెడలె - విపినములరయన్. 35

**- పులులకై భావనాముని యరణ్యంబులం బ్రవేశించుట. -**

వ. ఆమహారణ్యంబుల మధ్యంబున 36

ఉ. గొప్పగువింత శృంగములఁ - గ్రుచ్చుచుఁమృత్తికలేపిపెంఠి పైఁ
దప్పకమోహదృష్టిఁగొని - దాటగఁబైకొన పట్టుదప్పియున్
దెప్పునక్రిందఁజాఱిపడి - దీనదశన్బడిలేచి రోజుచున్
దుప్పులుఁగుంపుగుంపులుగ - త్రోవలఁబోవుటఁజూచెవింతగన్. 37

క. నును పెక్కి యొడలుబలుపున
కనుగానక నఱ్ఱులెత్తి - గర్వోన్నతి మ
న్ననుమిన్ను ఁగనకఁదిరిగెడు
మనుబోతుల గుంపులరసి - మౌనీశ్వరుఁడున్. 38

క. చమరీమృగములుఁ భల్లూ
కములును గండకములాదిఁ - గాగలమెకముల్
గుమిఁగూడిపోవుచుండెడు
రమణతఁగ నెమౌనికుల వి - రాజయశుండున్. 39

క. సింగములయార్పులకు సా
రంగంబులుఁమత్తకరు ల - రణ్యమృగంబుల్
గింగురు మనప్రాణములకుఁ
భంగంబనియొదిగి డాగు - పద్ధతిఁగనుచున్. 40

వ. ఇట్లనేకమృగంబులం గనుంగొని. 41



క. ఆ వరముని శార్దూలము
లేవనములయందులేమి - నీవిధివరునన్
భూవలయమందుఁగలగిరి
త్రోవల విహరించుచుండెఁ - దోరపుబలిమిన్. 42

ఉ. అప్పుడువీణఁబూని మన - మందుసదాభజియించు రామునిన్
దప్పకఁగీతరూపమున - దత్త్వవిచార మొనర్చి పాడుచు
న్నొప్పుగ నారదుండుఁ బర - మోత్సవమొప్పఁగ మేఘపంక్తివే
గప్పియువీడుభాస్కరుని - క్రైవడిచెంగట వచ్చినిల్వగన్. 43

ఉ. నారదుగాంచి వేదశిర - నాముఁడుఁమ్రొక్కినుతించి జ్ఞాన మిం
పారకరాంబుజంబులను - వందగమోడ్చి మదీయవాంఛ చే
కూరెను బూర్వపుణ్యమునఁ - గూలెను సర్వభవంబులెల్లనో
వారిజగర్భపుత్ర సుర - వందిత మీపదదర్శనంబునన్. 44

క. అనియిటుఁబల్కిన నపుడా
మునిఁగనికలహాశనుండుఁ - మోదంబున నీ
వనికేలవచ్చితీవని
మనమునఁ గలకాంక్షఁదెల్పు - మా యనియనగన్. 45

క. మదనారిహృదయవాంఛిత
మిదియని మీ రెఱుఁగరాని - దేమున్నదికన్
సదయాత్మనీకుఁదెల్పెద
పదఁపడియాలించినన్నుఁ - బాలింపఁదగున్. 46

క. సార్థకమగు వ్యాఘ్రాంబర
మర్థించినఁగూర్తునంచు - హరునతిభక్తిన్

బ్రార్థించి వెడలివచ్చితి
వ్యర్థంబైదోచె నాప్ర - యత్నంబిచటన్.

క. భువిఁగల గిరి వనభూముల 47
నవిరళముగఁదిరిగి తిరిగి - యాయాసమునన్
దివిజేంద్రమౌనిబడలితి
భవుకార్యంబెట్లుదీఱఁబడుఁ - దెల్పుమికన్.

ఉ. ఆరయనౌషధంబునకు - నైన వనాంతర శైలసీమలన్ 48
ఘోరమహోగ్రశౌర్యమునఁ - గ్రుమ్మరుచుండెడు వ్యాఘ్ర సంఘసం
చారములేమిచేమది వి - చారముఁగల్గినటించుచుండఁగాఁ
మీరరుదేఱగాంచియిక - మీదలభించు నటంచునెంచితిన్. 49

క. ఈరేడుజగములందునఁ
మీరెఱుగనిదెద్దిలేద - మేయగుణాఢ్యా
కోరితినాయందుండెడు
కారుణ్యతఁదెలుపు పులులుఁ - గలవనమనగన్. 50

-నారదుండు భావమునికి పులులయునికి దెల్పుట.-

చ. అదివినినారదుండు ముని - యాడినబల్కుల నాలకించి నీ
హృదయమునందు ధీరగుణ - మెంచిగ్రహింపఁదలంచియున్న సిం
హోదవఁగ నెందులేవు సుగు - ణోత్తమ ఘోరవనీసమేతమౌ
యుదయగిరీంద్రమందొదిగి - యున్నవిబెబ్బులు లెల్లమెండుగన్. 51

క. కారణమేమని యడిగిన
వారిజనిభగాత్రిసూర్య - వరపుత్రిమది



స్త్రీరూపవిభవములఁవిని
గోరిక పడి పులుల జేర్చు - కొని తనయదవిన్. 52

ఉ. అకలహంసయాన మక - రాంకునికూరిమి నారి మీఱుసు
శ్లోక విలాసదేవగణ - సుందరులందున నెందునైన నా
కోకిలవాణిబోలఁగల - కోమలగాత్రులు లేరుగాన నీ
కాకమలాయతాక్షిదగు - నయ్యవరించినఁగోర్కెదీఱెడున్. 53

క. జక్కవ క స్తనయుగ్మము
చక్కలదొరఁబోలుమోము - సుడినాభిఁగనన్
పిక్కలు వరిపొట్టలు చెలి
చెక్కిళులద్దములు వినుతిఁ - జేయఁగఁదరమే. 54

క. కుందంబులురదనము లర
విందంబులు కన్నుఁ - గవల వీక్షించిన నా
నందంబులునామెకుగల
చందంబులుఁబొగడ పద్మ - సంభవువశమే. 55

క. కనకము దేహముకాంతికి
వెనుకంబడు నబలనవ్వు - వెన్నెలబోలున్
గనకన్నుగవలసొంపును
వనజంబులఁమీఱు ఁగళము - వనజముఁదూఱున్. 56

క. గురుకుచముల భరమునకును
పిఱుఁదల పరువునకునోడి - బీదతనమునన్
హరిణాక్షి నడుముఁజూచెడు
నరులకగోచరముఁగాగ - నటియించుఁదగన్. 57

క. సారంగయానకురులకుఁ
సారంగములోడితిరుగ - సాగెఁగొలకులన్
సారంగనయనబోలెడు
నారీమణిలేదు త్రిభువ - నంబులలోనన్. 58

క. చిలుకలుపలుకుల కోడెదు
కలవాణికి పికములోడుఁ కాంతోష్ఠమునం
గలకాంతి కోడుఁపవడము
జలజము మృదుపదముకోడుఁ - సఖియనుగనినన్. 59

సీ. పద్మంబుపై వ్రాలు - బంభరంబులఁవోలె
ముఖమునఁముంగురు - ల్ముద్దుఁజూపుఁ
నలినారిలోనుండు - నల్పుఁదెల్పెడుభాతి
నుదుటతిల్కంబు నిం - పొదవుచుండుఁ
యేణిబిత్తరిచూపు - లిట్లనగలరీతి
కన్నులచంచల - గరిమఁదనరుఁ
పన్నగశీర్షంబు - పైనుండుమణియట్ల
వేనలిపైబిళ్ల - గానుపించుఁ
తే.గీ. చెలగిశ్రీకారమునువ్రాయఁ - జెప్పనట్లు
కర్ణయుగ్మంబులతిసొంపుఁ - గలుగ జేయు
నామె నాయంబుజభవుండుఁ - ప్రేమమీఱ
భువినినిర్మించెఁ దా మహా - ద్భుతముఁగాఁగ. 60

క. గరుడోరగ కిన్నరకిం
పురుషామరసిద్ధసాధ్య - పుణ్యాంగనలన్



నరులందుఁగాననామెకుఁ
సరియగుశృంగారసుగుణ - సన్నుతయువతిన్. 61

క. ఆమగువకుఁభద్రావతి
నామంబిడి భాస్కరుండు - నయమున బెనుపన్
నీమహిమనెఱిఁగి తాఁమది
కామించెను నిన్ను ప్రాణ - కాంతునిగాగన్. 62

క. ఏడేడుభువనముల నే
జూడనివారొకరులేరు - సుందరియగు నా
చేడియకీడగు పువ్వుల
జోడినిగననయ్య మౌని - పుంగవయెచటన్. 63

క. పొమ్మాయుదయాద్రికి చే
కొమ్మాయామానవతిని - గోరినపులులన్
దెమ్మాయీశ్వరునకు నిక
నిమ్మా చర్మంబులెన్ని - యేనియుప్రీతిన్. 64

క. అనినారదుండు జనగను
మునివనగిరిఘోర విపిన - ములవీడివడన్
యనఘాత్ముఁడెఱుఁగబల్కి న
కనదుదయాచలము శీఘ్ర - గతిఁజనుదనుచున్. 65

క. ఈవసుధనదియెగాదిక
భావజరిపుకొఱకు నెన్ని - పట్టులనైనన్
బోవలసియున్నబోయెద
నావరశార్దూలచర్మ - మార్జించుటకున్. 66

క. అనినిశ్చయించిబోవఁగ
మనమునధైర్యముఁవహించి - మౌనీశ్వరుఁడున్
మనసిజవై రినిమదినిడి
పనివడిభువనములఁదాటి - పరువునఁజనియెన్. 67

చ. ఇనకులపూజ్యుఁడున్ రఘుకు - లేశుఁడుఁ రావణుజంపలంకకున్
బనివడిఁటోవవానరులుఁ - బర్వతరాజ శిలాసమూహముల్
గొనివడిఁదెచ్చివైచి గుమిఁ - గూడియుసేతువుఁగట్టినట్టి యా
ఘనలవణాబ్ధిఁదాటె ముని - కాంతుఁడుఁ వింతబలంబదేర్పడన్. 68

తే.గీ. అనఘుఁడైనమార్కండేయ - తనయుఁడయ్యు
దేవతలవాంఛలనుప్రేమ - దీర్పుపుణ్య
ఫలితమునసీశ్వరాజ్ఞను - తలధరించి
యిక్షుసురఘృత దధివార్ధు - లెల్లఁదాటి. 69

చ. గరళముఁవేల్పుబువ్వ రమ - కల్పమహీజముఁకౌస్తుభంబుఁసుం
దరులగుదేవ వేశ్యలును - తమ్ములవైరియుఁశ్వేతదంతి భా
సురతురగంబు నోషధుల - స్తోమమునెందుజనించె నాపయ
శ్శరనిధిఁదాటె మౌని సుర-సంఘముసన్నుతిఁ జేయనప్పుడున్. 70

తే.గీ. తిమితిమింగల కచ్ఛప - ధీరనక్ర
జలచరాదికుళీర ము - ల్లలిగియుండు
నట్టిశుద్ధోదకాంబుధి - నాక్రమించి
గిరులఁదీవులవనముల - కరిగియంత. 71



-భావనాముని యుదయాచలంబు చూడఁబోవుట.-

తాలతమాలబిల్వ వట - దాడిమలుంగ లవంగ నాగహిం
తాల రసాలచందన క - దంబ కపిత్థ యశోకచూత త
క్కోల ప్రియాళు నీపనవ - కుందకురంటక కోవిదారముల్
చాలవెలుంగు నాయుదయ - శైలవనాంతర సీమఁజొచ్చియున్. 72

తదీయఘోరారణ్యంబున విహారంబుఁజేయుచు. 73

కరులును చమరీమృగములుఁ
శరభంబులుఁగండకములుఁ - సారంగములున్
హరిభల్లూకలులాయక
తరుచరకిటిగవయ మృగవి - తానముఁగనియెన్. 74

పులుగులరొప్పులకుఁ గిరి
బిలములలో ధ్వనులుబుట్టు - భీతికినచటన్
గల యితర మృగసమూహము
పొలములబరువెత్తుచుండు - పోడిమిఁగనుచున్. 75

కడువులఁబిడ్డల నిడుకొని
పొడవగుభూజములమీది - పోతులఁగని బ
ల్విడిచెట్ల మఱుగుననుబో
బడువానరగుములనెల్లఁ - బలుమఱుగనియెన్. 76

పచ్చికమేసిపెంటిగని - పైకొనశృంగము చేతనంగమున్
గ్రుచ్చుచు నఱ్ఱునాకుచును - గూరిమిజూపుచు గంతులేయుచున్
వచ్చితనంగసౌష్ఠవము - వర్ధితవైభవ మొప్పనాడుచున్
మెచ్చగనొప్పు జింక గుమి - మెట్టలఁద్రిమ్మఱుచుంటఁగాంచియున్. 77

వ. ఈవిధంబున నానావిధ మృగసమూహంబులం గనుంగొనుచు
బోవుచుండ నావనమధ్యంబున.

క. కలకలమని శుకపికములుఁ 78
బలుకుచు పరిపక్వమైన - ఫలములదినుచున్
బలిసి మహీరుహములపైఁ
జెలువుగ విహరించు వాని - చేష్టలుఁగనియెన్. 79

క. వారిజమిత్రుని గనుగొని
కూరిమిపింఛముల విప్పు - కొనిబహుగతులన్
కేరుచునాట్యములాడు మ
యూరంబులసొంపుఁగాంచి - యుబ్బుచుమునియున్. 80

క. నానావిధ సుమములలోఁ
దేనెలుఁబలుద్రావిసొక్కి - తేటులుఁమతి యెం
తోనానందముఁగను బహు
గానముగావించుసొంపుఁ - గనుగొనియతఁడున్. 81

క. వింతగపద్మసరోవర
మంతయుకలహంసగములుఁ - నళులాదిగ ని
శ్చింతశకుంతసమూహము
లంతటవిహరించుచుండు - టామునిగనియున్. 82

చ. కొలకులనీరుద్రావి మద - కుంజరయూధము లార్భటించుచున్
బలిసినగర్వసంపదల - పద్మసరోవరమందుఁబొచ్చి లో
పల గలయంగ నీదుచును - బారుచుఁ గేరుచుఁమీఱిశీతమున్
గలుగగహాయిఁజెంది జల - కంబులనాడెడివానిఁజూచుచున్. 83



క. కిన్నర కింపురుషాదులు
సన్నుతసంగీతనిపుణ - సాహిత్య రసో
త్పన్నులు గంధర్వులు న
త్యున్నతముగ నచటఁదిరుగు - చుండుటఁగనియెన్. 84

చ. సురవరులభ్రవీధి కడు సొంపగుదేవవిమాన యానులై
సరసవిలాసవైఖరులఁ - చారుతరంబుగ నుండునట్టి మం
దిరములనెల్లఁగాంచి తగు - దివ్యప్రదేశములందుఁడిగ్గి సుం
దరముగసంచరింపఁగల - ధన్యులపుణ్యములాత్మనెన్నుచున్. 85

క. ఆవనమందున దిరుగుచు
పావనుఁడామౌనిగాంచె - బల్వింతగ నా
దేవేశు నిలయమనఁదగు
దీవియునందొక్క కనక - దీపితగృహమున్. 86

సీ. కాంచనసౌధ మం - దుంచినచిత్రము
లేప్రక్కగాంచిన - నింపుమీఱఁ
పలుద్వారములయందు భాసిల్లు బంగారు
గడియారములుగంట - గానుపింప
నందందుఁగన నిల్వు - టద్దముల్బహువేడ్కఁ
బరికించువారికి - భ్రమలుగొలుపఁ
జంత్రపుపంకాల - జనియింపఁగలగాలి
పరిమళంబులఁబైట - బడఁగఁజేయ
తే.గీ. స్వర్గభోగంబుదీనికి - సిరియెయనఁగ
లలితసంపద లా రమా - నిలయమట్లు

వ. ఈవిధంబున నానావిధ మృగసమూహంబులం గనుంగొనుచు
బోవుచుండ నావనమధ్యంబున. 78

క. కలకలమని శుకపికములుc
బలుకుచు పరిపక్వమైన - ఫలములదినుచున్
బలిసి మహీరుహములపైc
జెలువుగ విహరించు వాని - చేష్టలుcగనియెన్. 79

క. వారిజమిత్రుని గనుగొని
కూరిమిపింఛముల విప్పు - కొనిబహుగతులన్
కేరుచునాట్యములాడు మ
యూరంబులసొంపుcగాంచి - యుబ్బుచుమునియున్. 80

క. నానావిధ సుమములలోc
దేనెలుcబలుద్రావిసొక్కి - తేటులుcమఱి యెం
తోనానందముcగను బహు
గానముగావించుసొంపుc - గనుగొనియతcడున్. 81

క. వింతగపద్మసరోవర
మంతయుకలహంసగములుc - నళులాదిగ ని
శ్చింతశకుంతసమూహము
లంతటవిహరించుచుండు - టామునిగనియున్. 82

చ. కొలకులనీరుద్రావి మద - కుంజరయూథము లార్భటించుచున్
బలిసినగర్వసంపదల - పద్మసరోవరమందుcబొచ్చి లో
పల గలయంగ నీదుచును - బారుచుc గేరుచుcమీఱిశీతమున్
గలుగగహాయిcజెంది జల - కంబులనాడెడివానిcజూచుచున్. 83



క. కిన్నర కింపురుషాదులు
సన్నుతసంగీతనిపుణ - సాహిత్య రసో
త్పన్నులు గంధర్వులు న
త్యున్నతముగ నచటcదిరుగు - చుండుటcగనియెన్. 84

చ. సురవరులభ్రవీధి కడు సొంపగుదేవవిమాన యానులై
సరసవిలాసవైఖరులc - చారుతరంబుగ నుండునట్టి మం
దిరములనెల్లcగాంచి తగు - దివ్యప్రదేశములందుcడిగ్గి సుం
దరముగసంచరింపcగల - ధన్యులపుణ్యములాత్మనెన్నుచున్. 85

క. ఆవనమందున దిరుగుచు
పావనుcడామౌనిగాంచె - బల్వింతగ నా
దేవేశు నిలయమనcదగు
దీవియునందొక్క కనక - దీపితగృహమున్. 86

సీ. కాంచనసౌధ మం - దుంచినచిత్రము
లేప్రక్కగాంచిన - నింపుమీఱc
పలుద్వారములయందు భాసిల్లు బంగారు
గడియారములుగంట - గానుపింప
నందందుcగన నిల్వు - టద్దముల్బహువేడ్కc
బరికించువారికి - భ్రమలుగొలుపc
జంత్రపుపంకాల - జనియింపcగలగాలి
పరిమళంబులcబైట - బడcగcజేయ
తే.గీ. స్వర్గభోగంబుదీనికి - సిరియెయనcగ
లలితసంపద లా రమా - నిలయమట్లు

కొఱతలేమియొకలేమ - గూరుచుండఁ
జూచెనాభావనామౌని - సొంపుమీఱ.

- భావనాముని భద్రావతినిజూచి వర్ణించుట.- 87

ఉ. అందుననుండువేడుకలు - నబ్జభవామర శేషులైన నిం
పొందనుతింపఁజాలరని - యుబ్బుచు తానట కేగినంత బల్
సుందరతారలందుఁగడు - శోభిలుచంద్రునిమాడ్కిఁ జేడెలం
దందము మీఱనుండ గల - యంగనగన్గొని మౌనివర్యుడున్. 88

క. ఔరాయీవయ్యారము
నౌరాయీసొంపుఁబెంపు - నందముఁగన నీ
ధారుణి యందునవేరొక
నారీమణిసాటిలే ద - నందగు నెపుడున్. 89

క. ఈతన్వియెవనిమదినిడి
ప్రీతినివరియించికేళిఁ బెనఁగొనఁగనునో
యాతండు స్వర్గభోగము
లేతతినైనన్నిజాత్మ - నెంచునెజగతిన్. 90

సీ. కురులుషట్పదముల - గుంపుల నెదిరించు
నాననంబమృతాంశు - నూనమెంచుఁ
నాసికసంపంగి - నాణ్యంబడంగించు
చెక్కులద్దంబులఁ - జెల్వుడించుఁ
పలుకులుఁజిలుకల - జిలుగులఁదొలగించు
వాణికోకిలవాణి - వడినడంచుఁ



కనుబొమల్మరుని వి - ల్లంటులనుజయించు
కర్ణముల్ శ్రీకార - గరిమఁద్రుంచుఁ
తే.గీ. గళముశంఖంబునకు నున్న - వళులనెంచుఁ
స్తనయుగంబులుఁగిరి గర్వ - మునుహసించుఁ
నడుముమృగరాజుకున్న ను - న్నతముమించు
నౌరయీలేమవర్ణింప - నజునివశమె. 91

ఉ. దీనివయారపున్నడలుఁ - దీనివిలాసముఁదీనికీవి యే
చానలకైనలేదనుచుఁ - జూట ఁద్రిలోకములందుఁవాద మిం
తేనియుఁరాదటంచుఁ మది - కేర్పడి తాఁగనుచుండమారుఁడున్
సూనశరంబులేయఁ బలు - సొక్కియుఁదెల్పివహించియంతటన్.

92

ఉ. ఏమివివేక హీనమిది - యీతరుణీమణి యేమహాత్మునిన్
బ్రేమవరించికూడు నాకొ - పెక్కువిధంబుల నేనునిట్లు నీ
కోమలి నన్యభావమున - గోరిన ధర్మవిరుద్ధమంచు ని
ట్లామహనీయమూర్తి బదు - లాడకయుండగ నామెగాంచియున్.

93

క. ఉడుగణముల మధ్యంబున
నడిచెడుశశిఁబోలెచెలులు - నడచుచుఁగొలువన్
వెడలియుపడఁతుక హొయలున
జడదారుని ముందునిల్చి - సంభ్రమమొదవన్. 94

ఉ. కంతువసంతరూపములఁ - గన్గొనిగాదనఁగల్గునట్టి శ్రీ
కాంతుఁడుబోలెనాయెదుటఁ - గన్పడునీమహనీయమూర్తి నే

నెంతనుతింతు నారదము - నీంద్రుండు జెప్పిన నాటనుండి నా
మంతనమందు నీసుగుణ - మాన్యనిరాకకు వేచియుంటిగదా

చ. ఇతనిసమానపురుషుల - నెందునుగానఁ ద్రిలోక వందితో
న్నత సుకుమారమారనిభ - నాగరికంబునఁదేజరిల్లు నూ
ర్జితశుభలక్షణాంగుఁడును - జెల్వగునింద్రునిఁబోలువైభవాం
చిత జితవైరిసూరిజన - సేవితునేఁగనులారఁగాంచితిన్. 95

క. నాపూర్వపుణ్య ఫలమున
నీపురుషవరేణ్యు సంయ - మీంద్రునికరుణన్
జేపట్టి గూడఁగలిగిన
నేపంకజనయననాకు - నీడగుజగతిన్. 96

క. ఈలావణ్యునిఁగనుగొన
నేలీలావతులునైన - నెక్కుడుప్రీతిన్
లాలించికవయఁగోరరె
చాలినమదిమీనకేతు - శరపీడితులై. 97

క. అనిముదమున వనితామణి
ఘనుఁడగుశ్రీభావనార్షిఁ - గనుగొని కలహో
శనుఁదుగ్గడించి నటులా
తని రూపవిలాసమరసి - తానతివేడ్కన్. 98

ఉ. ఆననచంద్రురోషమున నాతురతం దినురాహునట్లు నా
వేనలివెన్కనొప్పు నరవింద - దళేక్షణమౌనిఁజేరగన్
మానసమున్ జలించు నటు - మార్గణముల్మదనుండు వేయగా
తానతిప్రీతిఁబల్కెసుధ - ధారలవీనుల పర్వమూనఁగన్. 99



క. వినుమానీయుందపునా
గానునివదియించు లక్ష్మ -ణాదులతోడన్
నానుడిఁగనిగించితిని
కోమలగుణధన్యయనుచు - కుతుకముమీఱన్. 100

క. జక్కవయుగ్మమువలెఁ
జక్కనగుఁబైటలోనఁ - జిడిముడిపడు నా
చక్కరబొమ్మ కుచంబులు
త్రిక్కిరియఁగనిల్చినౌని - కేసరునప్పుడున్. 101

ఉ. రమ్మనిచేరఁజేరి నవ - రత్న సుపీఠమునందుఁజేర్చి ప్రే
మమ్మునగౌరవించి ముని - మందసుఁబూజలొనర్చి యేమికా
ర్యమ్మునటగ్గివచ్చితిరి - యార్యవరేణ్యయెఱుంగ దెల్పి చేఁ
కొమ్మయటెట్టిదైన నమ - కూర్చెదమీకనుగుణ్యలీలగన్. 102

చ. తనకులనామధేయమును - తల్లియుఁదండ్రియుఁవాసభూమియున్
గ్రమమున రాగతంబు సరి - గానిక నాకు నెఱుంగఁజేయుమో
విమలగుణాఢ్యయన్న ముని - వీరుఁడునామెనుగాంచి ప్రేమతో
సుమహిత మాధురీమహిమఁ - సొక్కగనిట్లనిపల్కెనప్పుడున్. 103

చ. అందజయాన మన్ననన - మంతయుఁదెల్పెదనామ్మకంద పు
త్రుండొనరించుయజ్ఞమున - దోయజగర్భునియాజ్ఞ మీద బ్ర
హ్మోందములోనఁగల్గు నమ - రాదులకున్ దగుమానరక్షణా
ర్థుందనఁబుట్టి వస్త్రముల - నుద్భవమందగఁజేసితిన్ మహిన్. 104

క. మునుబ్రహ్మమానసంబున
జననంబైయవల మౌని - జన్మంబున నే

ననుసమమూర్తి వహించియు
ఘనతన్ శ్రీభావనాఖ్యఁ - గాంచితినెలమిన్.

క. గిరిపతికి వ్యాఘ్రచర్మాం
బరమున్గావలసి నేను - బహువనగిరులన్
దిరిగిపులులెచటఁగానమి
పరువడినిటువచ్చినాఁడ - బనియిదియనఁగన్. 106

చ. వినిముదమంది మౌనికుల - వీరునిరూపవిలాసవంశ శో
భనగుణ లక్షణాదులను - బల్మరునాత్మఁదలంచిమెచ్చి యా
వనితయితండుఁగాక పెర - వారలుతన్ను వివాహమాడ రే
రవిదలపోసిప్రేమ దొలు - కాడఁగనాతనిఁగాంచి యిట్లనెన్. 108

చ. తమకొఱకేను బెబ్బులుల - దండిటఁజేర్చితి నెందులేమి నీ
సమయమునందు నీయుదయ - శైలవనంబును జూడవచ్చు నో
విమల శరీరయన్న నర - వింధభవాత్మజుఁబల్కు నమ్మి నే
భ్రమగొనియున్నదాననుఁ - బాలనజేసి వరింపుమిప్పుడున్. 109

క. మాతండ్రి సూర్యుఁడొకదిన
మోతనయా నీకుపెండ్లి - యొనఁగూర్తునికన్
బ్రీతినిదెల్పామదేవ
వ్రాతంబులయందు నెవని - వరియింతువనన్. 110

ఉ. నామదిఁగోరుపూరుషుఁడు - నాకులభించెదునంత కీమహా
రామమునందు నుందునిట - రాగలదేవ సమూహమందులో
నేమహనీయమూర్తి మది - కేర్పడునాతనిఁ గాకవేరుగా
కామునినైనఁగోర నన - గావిని సమ్మతినుంచె నన్నిటన్. 111



- భద్రావతి భావనామునిని తన్నువరింపమనికోరుట. -

అదిమొదలు సదనముగ నీ
యుదయగిరీంద్రమున నుందు - నుత్తములగు నీ
సుదతులతోడనుజెలువుగ
హృదయమునీయందునుంచి - యింపెసలారన్. 112

నినుఁగనఁగోరినామనము - నిల్పివరింప మరెవ్వరైన గా
దనుకొనియున్న దాన శివు - నానదయామతినుంచి పెండ్లి నీ
వనుపమప్రీతిఁజేసు కొను - మయ్యమదీయ తలంపుదైన మీ
దినమునఁదీర్చెనయ్య వెను - దీయకుమయ్య ప్రమాణరీతిగన్. 113

ఈయెడఁబల్కు దేను పర - మేశ్వరుసాక్షిగఁబెండ్లియాడి యా
కాయజుకేళిఁగూడనిటఁ - గల్గినకాంచన సౌధసీమలన్
ధీయుతసార సౌఖ్యములఁ - దేలుచు శీతసమీరవీచికా
తోయములందుపొందుగను- దోగిముదంబుఁవహించుమెప్పుడున్. 114

క. ధీరతశార్దూలము లీ
ఘోరారణ్యముననెన్ని - గోరినఁగల వా
క్రూరమృగంబులఁగొని చని
మారవిరోధికి నొసంగు - మా కదుప్రేమన్. 115

క. నాకలిమి ప్రాణమాదిగ
శ్రీకరమగుభోగభాగ్య - సేవితచెలువం
బో కరుణాకర తమకును
నాకెవ్వరికింకనియ్య - గానర్హమగున్. 116

ననుసమమూర్తి వహించియు
ఘనతన్ శ్రీభావనాఖ్యc - గాంచితినెలమిన్. 106

క. గిరిపతికి వ్యాఘ్రచర్మాం
బరమున్గావలసి నేను - బహువనగిరులన్
దిరిగిపులులెచటcగానమి
పరువడినిటువచ్చినాడc - బనియిదియనcగన్. 107

చ. వినిముదమంది మౌనికుల - వీరునిరూపవిలాసవంశ శో
భనగుణ లక్షణాదులను - బల్మరునాత్మcదలంచిమెచ్చి యా
వనితయుతండుcగాక పెర - వారలుతన్ను వివాహమాడ లే
రనిదలపోసిప్రేమ దొలు - కాడcగనాతనిcగాంచి యిట్లనెన్. 108

చ. తమకొఱకేను బెబ్బులుల - దండిటcజేర్చితి నెందులేమి నీ
సమయమునందు నీయుదయ - శైలవనంబును జూడవచ్చు నో
విమల శరీరయన్న నర - విందభవాత్మజుcబల్కు నమ్మి నే
భ్రమగొనియున్నదాననను c - బాలనజేసి వరింపుమిప్పుడున్. 109

క. మాతండ్రి సూర్యుcడొకదిన
మోతనయా నీకుపెండ్లి - యొనcగూర్తునికన్
బ్రీతినిదెల్పుముదేవ
వ్రాతంబులయందు నెవని - వరియింతువనన్. 110

ఉ. నామదిcగోరుపూరుషుcడు - నాకులభించెదునంత కీమహో
రామమునందు నుందునిట - రాగలదేవ సమూహమందులో
నేమహనీయమూర్తి మది - కేర్పడునాతనిc గాకవేరుగా
కామునినైనcగోర నన - గావిని సమ్మతినుంచె నన్నిటన్. 111



- భద్రావతి భావనామునిని తన్నువరింపమనికోరుట. -

క. అదిమొదలు సదనముగ నీ
యుదయగిరీంద్రమున నుందు - నుత్తములగు నీ
సుదతులతోడనుజెలువుగ
హృదయమునీయందునుంచి - యింపెసలారన్. 112

చ. నినుcగనcగోరినామనము - నిల్పివరింప మరెవ్వరైన గా
దనుకొనియున్న దాన శివు - నానదయామతినుంచి పెండ్లి నీ
వనుపమప్రీతిcజేసు కొను - మయ్యమదీయ తలంపుదైన మీ
దినమునcదీర్చెనయ్య వెను - దీయకుమయ్య ప్రమాణరీతిగన్. 113

ఉ. ఈయెడcబల్కు దేను పర - మేశ్వరుసాక్షిగcబెండ్లియాడి యా
కాయజుకేళిcగూడనిటc - గల్గినకాంచన సౌధసీమలన్
ధీయుతసార సౌఖ్యములc - దేలుచు శీతసమీరవీచికా
తోయములందుపొందుగను- దోగిముదంబుcవహించుమెప్పుడున్. 114

క. ధీరతశార్దూలము లీ
ఘోరారణ్యముననెన్ని - గోరినcగల వా
క్రూరమృగంబులcగొని చని
మారవిరోధికి నొసంగు - మా కడుప్రేమన్. 115

క. నాకలిమి ప్రాణమాదిగ
శ్రీకరమగుభోగభాగ్య - సేవితచెలువం
బో కరుణాకర తమకును
నాకెవ్వరికింకనియ్య - గానర్హమగున్. 116

చ. చనుఁగవలంటికౌగిలిడి - చక్కెరమోవినిఁ గ్రోలిఠీవిగాఁ
బెనుగుము బంధశాస్త్ర రతి - పెక్కువిధంబుల నాత్మకింపు పెం
పునుగలయట్లుమౌని కుల - భూషణ స్వర్గమనంగఁజెల్లు మా
కనకపు మేడలందు సుమ - కల్పితశయ్యలయందుఁబొందుగన్. 117

చ. అనిసుమబాణజాలముల - కంగనతత్తరమందిలేచి యా
మునికరమూని మోహమున - ముద్దిడఁబోవఁబరాఙ్ముఖుండు నై
వనజవిలోచనావినుము - వచ్చిననాపని దీక్షకున్న నే
మనివరియింతునింకఁ బర-మాత్ముని వాంఛిత సిద్ధిఁజేయకన్. 118

క. తొందరదేటికినిక నీ
యందున నామనసుఁగలిగె - నాలోచన నీ
కెందుకు పరిణయమాడెద
ముందుగనీశ్వరునికార్య - మునుదీర్చివడిన్. 119

క. పూర్వాచార్యులు నార్యులు
గీర్వాణులుఁ యతులుఁమునులుఁ - గృహమేధివిధిన్
సర్వోత్తమమని బల్కిరి
యుర్వినియది నీకునాకు - నొనకూడనగున్. 120

క. ఎటులైన నినువివాహము
నిటలాక్షునియానవాడి - నిశ్చయముగ నా
పటుకీర్తికి నాలయమగు
నటుసంతతి వడయనేర్తు - ననిమునియనఁగన్. 121

క. నవనీరేరుహలోచన
భవునిసదామదిఁభజించి - ప్రార్థించెడు నా



దివిజేంద్రవందితునిగని
ప్రవిమలమతి నిట్టులనుచుఁ - బల్కెనుమతియున్. 122

ఉ. పురుషులు స్త్రీలపై మరులుఁ - బొందియు తామెవరింపగోరు టీ
ధరణినిన్యాయమైనపరగుఁ - దావకరూపవిలాసభోగ సుం
దరము నెఱింగినన్న తమ - దారగఁగైకొను మంచుఁబ్రీతి నీ
చరణముఁవేడుదాన ముని - చంద్ర కృపామతినేలుమిప్పుడున్. 123

ఉ. నమ్మినవారికోర్కె ముని - నాథక్రమంబుగఁదీర్చకున్న జ
న్మమ్ములుయెన్నియెత్తినను - మానదుతత్కలుషంబటంచున్యా
యమ్ముగఁ వేదశాస్త్రములు - నారసియార్యులుఁబల్కు చుండగా
నిమ్మహియందు వింద నది - యెల్లను తామునెఱుంగకుందురే. 124

ఉ. మీరువివాహమాడ యిక - మీద శివాజ్ఞయుఁగాక యున్న నా
మారుని బారికోర్వఁ సుకు - మార రమారమి కొన్ని నాళ్ళలో
నారయజత్తునింక విష - మైనను గ్రోలి ప్రమాణరీతి నీ
పేరుదలంచి యీశ్వరుని - బేర్కొనినిశ్చయమంచువెండియున్. 125

క. స్నానముఁసంధ్యయుఁజపమును
దానముఁధర్మంబుఁవ్రతముఁ - దైవార్చనలున్
బూనినసత్యముతో సరి
గానేరదుగాననడుపఁ - గాఁదగుననుడున్. 126

క. అమ్మునియపుడిట్లనె నే
నమ్మక ద్రోహమ్మొనర్తు - నా నీవిటులన్
కొమ్మరొపల్కగనేటికి
సమ్మతివరియింతునిన్ను - సత్యమటన్నన్. 127

చ. అదివినియామె వ్యాఘ్రములు - నన్నిటనాత్మఁదలంచినంత నా
యదయగిరీంద్ర మందొదిగి - యున్న సమూహము లెల్లవచ్చి నా
మదనవిరోధిసన్నిధికి - మందలుఁదోలుమటన్నమౌని యా
ముదితనుగాంచినవ్వి - కదుమోదముతోనిటుఁబల్కెనామెకున్. 128

క. లోకంబున గల పులులను
యాకర్షణఁజేసియుంచి - యన్నిటినాకచ్చో
యోకమలనయన యొసగిన
నాకష్టముఁదీరెగావు - నన్ నినుమరువన్. 129

క. ఇకఁబోయివత్తు నంచా
శుకవాణి యనుజ్ఞఁబులుల - స్తోమముఁగొని వే
మకరాంకువైరి నిలయము
నకుఁదోడ్కొనిపోవుమౌని - నాధునిఁగనియున్. 130

## -నారదుఁడు కాళువాసురునికడ కేగుట-

క. నారదుఁడు కాళువాసురుఁ
బోరున వధియించు మౌని - పుంగవుడని తా
నారసిసంతోషంబున
శ్రీరమణీవిభుని భజనఁజేయుచుఁజనియున్. 131

క. నేనీసమయంబున నా
దానవభర్తకును ముని వి - ధంబును ద్రైలో
క్యానందముగను దెల్పిన
మానసమున వెగటుగల్గి - మార్కొను ననుచున్. 132



[illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible] - [illegible] 133

క. కని సింహాసనమును డిగి
దనుజుండు సమ్రంభముగను - దగుపీఠమునం
దనమంచి పూజలిడి సం
దనము సమర్పించి నంతఁ - దయనాతఁడిట్లన్. 134

క. క్షేమమె దానవనాయక
నామాసురవర్య నీకు - నారదమునియు సు
శ్రీమతియనియును మునివరుఁ
డామోదముతోడ నడుగ - నాతండనియెన్. 135

క. దేవా మీయాశీర్వచ
నావహమున సర్వశుభము - లందితిని సం
భావితసౌఖ్యములనుగాని
జీవింపుదు నాకునెదురు - క్షితిలోలేదిన్. 136

వ. అనినదానవనాయకునకు మౌనినాయకుండిట్లనియె. 137

క. సంతోషమాయె నీవిధి
కెంతయునిను నాజిగెలువ - నెవ్వండుమదిలోఁ
జింతింపఁగలఁడు దేవకు
లాంతక యొకవిధముఁదెల్పు - దాలించుమికన్. 138

సీ. కమలజుపంపు మా - ర్కండేయుఁడొనరించు
యజ్ఞంబునందున - నవతరించి
సురమానవులకు నం - బరములఁగల్పించి
మానసంరక్షణ - మూనిమించి
దేవాధిపులచేతఁ - దివ్యాస్త్రములనంది
మునులయాశీర్వాద - మునువహించి
ధూర్జటిఁగోరు శా - ర్దూలచర్మంబున
కనువొందయడవులం - దునఁజరించి
తే.గీ. కడకునుదయాచలంబున - గలిగినట్టి
పులులగుమిఁదోలుకొనివచ్చు - పుణ్యమూర్తి
ధీరతనుగాంచ ననహాయ - శూరమహిమ
వనజజునకైన వర్ణింపఁ -వశమెజగతి. 139

క. అనిమునిబల్కినపల్కులు
వినియనలమునందు ఘృతము - విడచినగతి యా
దనుజుండుమండిపడి యి
ట్లనియెను దిశలెల్లఁబగులు - నార్భటితోడన్. 140

క. ఏమీయేమని యంటివి
యామార్కండేయు యజ్ఞ - మందుద్భవమౌ
నామౌనిబోలు విక్రము
లీమహిలోవేరెఁదెలియు - దిప్పుడటంచున్. 141

పటపటపండ్లనుగీటుచు
చటచటయని వహ్నికనులఁ - జారుచునుండన్



గుటగుటవారుణి ద్రావియు
తటతటమని భుజముఁదట్టి - ధైర్యతననియెన్. 142

ఉ. నాదగుశౌర్యమున్గనిన - నాశమునొందును లోకమెల్ల దే
వాదులుబెగ్గడిల్లుదురు - నాహవమందెదిరించివచ్చి నా
మీదశరంబులేయఁగల - మేటిమగండొకఁడెవ్వఁడింక నా
వాదముఁబూనగాఁ ద్రిపుర - వైరికినైన న జేయ మేర్పడున్. 143

వ. అనిదానవనాయకుండు ప్రళయకాలరుద్రునివలె రౌద్రాకారం బు
ధరించి మంత్రులంజూచి యిట్లనియె. 144

ఉ. వాడొకఁడెంతనాకు ముని - వర్యుఁడెరుంగమిఁ బల్కెఁగాక నీ
మూడుజగంబులందుఁగల - మూర్తులునొక్కట వచ్చినిల్చి నా
తోడ రణంబుఁజేసి శర - తోమరఖడ్గ గదాసిరాసులన్
గూడిజయింపలేరు ముని - కోవిదమాత్రుఁడొకండునిల్చునే. 145

క. మీమీపరివారంబుల
సామజరథఘోటకాది - సంఘవిజయ వి
ద్యామహిమంబుల వెడలుఁడు
నామునినీమార్గమధ్య - నణచుటఁకనుచున్. 146

క. తనమేనల్లుర నేవురిఁ
బనుపఁగవారమితశౌర్య - బలయుతులగుచున్
దనుజుల వెంబడినిడికొని
మునివచ్చెడుమార్గమునను - ముట్టడినిడఁగన్. 147

- నారదుండు భావనామునినింజూచి సంభాషించుట. -

క. అదిగనినారదమునివరుఁ
డిదియా మునివరునకేను - నెఱిఁగించిన దాఁ
గద నాసన్నతనౌ నని
మదిలోపల నెంచివచ్చు - మార్గములోనన్. 148

ఉ. వేదశిరిండు వ్యాఘ్రములు - వేలకొలందిని వెంటరాగ స
మ్మోదమెసంగసర్వ జగ - ముల్ గనిమెచ్చనుమేశుకామ్య సం
పాదనగల్గెనంచు నతి - భక్తినివచ్చు చునున్న నారదుం
డాదటనిల్చి సంతసము - నందుచుఁబల్కె మహాముదంబునన్. 149

క. ఓముని వంశపయోనిధి
సోమానీమహిమఁదెలియ - సురలకువశమా
కామారిగోరుటొక్కటి
కీమహిగల పులులనెల్ల - నిటుఁదెచ్చితివా. 150

వ. అనిననారదమునీంద్రునకు దండ ప్రణామంబులాచరించివినుతించు భావనామునీంద్రుగాంచి. 151

క. భువిఁగలగిరిగుహ వనముల
నవిరళముగఁ దిరిగితిరిగి - యాయుదయాద్రిన్
రవిసుతపీవరి నామో
ధ్భవభ ద్రావతినిఁజూచి - వచ్చితివితగన్. 152

క. నీవంటివీరవర్యుఁడు
భూవలయమునందుఁబుట్ట - బోడిఁకమీదన్
పావనసద్గుణగణ సం
భావన యనినంతమౌని - పతి యిట్లనియెన్. 153



ఉ. నీకరుణాకటాక్షమున - నేనటవ్యాఘ్రములన్ గ్రహించి ము
ల్లోకవిహారసర్వము వి - లోకన జేసియుఁదాముఁబల్కి న
ట్లాకమలాప్తఁబుత్రి నరు - ణాంబుజలోచన గాంచివచ్చితిన్
శ్రీకరమున్‌లభించె నుతిఁ - జేసెదమిమ్మనయంబునామదిన్. 154

క. తమయాశీర్వాదంబున
సమకూరెను నాదుకోర్కె - సజ్జనసుత నే
విమలాత్ముఁడైతి నీదయ
నమరమునీశ్వరయటన్న - నతఁడిట్లనియెన్. 155

ఉ. అన్నిటమేలునందితివి - యన్యులకబ్బని వ్యాఘ్రసంఘ మ
త్యున్నత మొప్పఁదెచ్చితివి - యుర్విని నీసరిపుణ్యమూర్తి లే
డెన్నగ నిట్టిమార్గమున - నేటికివచ్చితివయ్య ధైర్య సం
పన్నుఁడురాక్షసుండొకఁడుఁ - బైకొననుగ్రతనున్నవాడిటన్. 156

క. ఆతఁడు పరసిజసంభవు
చేతన్‌వరమంది గర్వశీలతఁగొని యీ
భూతలమగలించెడు దు
ర్జాతుఁడువాడెవ్వఁడనిన - సమ్మతివినుమా. 157

ఉ. కాళువసైనికాసురుఁడు - కంజభవాండము నందునుండు నా
భీలపరాక్ర మోన్నతులఁ - బిట్టదలించిన క్రూరచిత్తుఁడీ
ప్రోలుననున్న వా డెటులఁ - బోయెదనాతని బారిఁదప్పి యిం
దాలముఁగల్గవాని దును - మాడఁగ శక్యముఁగాదుయేరికిన్. 158

క. అనియీవిధమున కమలా
సనపుత్రుఁడుఁబల్క సవన - సంభవుఁడంతన్

ఘనుఁడగుకాళున సైనికుఁ
దునిమెడువిధమెఱుఁగ నతని - తోనిట్లనియెన్.

క. వందన మంబుజసంభవ 159
నందన తమకరుణఁగలుగ - నా కాతనితో
పొందినరణమున నేజయ
మందక నెటుఁబోదుఁ జూత - మనియిట్లనియెన్.

ఉ. దీనికియుక్తిఁ దెల్పు మికఁ - దేవమునీశ్వర బల్బలాఢ్యుడా 160
దానవుఁజంపనెట్లగునొ - దానివిధంబు సవిస్తరంబుగా
జ్ఞాననిధాన నీవలన - గాక మరెవ్వరిచే నెఱుంగనౌ
పూని తదీయ గోప్యమును - బోధనజేయుమటన్న నిట్లనెన్. 161

క. ఆననపంచకమును గల
వానిగనైష్ఠికముఁజేయ - వారిజభవుఁడున్
బూనించె నాటనుండియు
దానవకులజాతుఁ డమిత - దర్పోజ్జ్వలుఁడై. 162

ఉ. వాడుసమస్త దేవకుల - వైరముఁబూని మురారిముఖ్యులన్
గూడఁజయించినాడు కడు - క్రూరుఁడు వానికిఁదోడునగ్నితోఁ
గూడినవాయువట్లుఁ బలు - కుత్సితులేవురు నల్లురెప్పుడున్
వీడకయుండువారు సుర - వీరుల కెల్లను మృత్యురూపులై. 163

క. ఆయేవురల్లురనయముఁ
బాయకఁదనలోన బంచ - ప్రాణములగతిన్
న్యాయవిరుద్ధపుమాయలుఁ
జేయింపుచునుండు రతని - చేననయంబున్. 164



క. ఆరాక్షసవరురక్తము
ధారుణిఁబడవానిబోలి - దైత్యాధములున్
ధీరతఁజనియింతురు సం
హారముఁగావింపనిట్లు - నమరింపఁదగున్. 165

క. పులిగుములఁదోలిరక్తము
నిలపైఁబడకుండ నిర్ణ - యించిన నవిజి
హ్వల సంగ్రహించునంతటఁ
గలుషాత్మునిద్రుంపఁగూలుఁ - గావుననిచటన్. 166

క. ఇక వేయు మాటలేమిటి
సకలశిలీముఖవిశేష - సాహసమవనిన్
బ్రకటించి దనుజపరిచర
నికరంబులఁజంపికీర్తి - నిలుపుమునీవున్. 167

క. ఈపుండరీకవాహన
మేపునఁగొనివానిఁద్రుంచి - యీలోకములన్
గాపాడుమయ్య నిర్జర
తాపంబులమాపి పరమ - ధర్మస్థితులన్. 168

ఉ. నీశరపంక్తి నీల్గ నటు - నీరజగర్భుఁడు నిర్ణయించి దై
త్యేశుఁసృజించెనంచు నమ - రేశ్వరముఖ్యులుఁబల్కుచుండఁస
ర్వేశునియానవింటి మును - వీనులఁబర్వముఁగాగ సర్వలో
కేశులు నీకుదిగ్విజయ - మేర్పడఁగూర్చుదు రార్యసమ్మతిన్. 169

క. వానివధించిన ననిమిష
మానవబృందంబు సౌఖ్య - మార్గముఁగ నెడున్

దాననికనీకు నీయిల
మానముఁబ్రాణమునుగాచు - మాన్యతఁగల్గన్. 170

క. అసహాయశూర మహిమము
బొసగింపుము సర్వలోక - పూజ్యతఁగను నీ
వసుమతి నిర్జరనివహము
బిసరుహగర్భుఁడునుమునులుఁ - బేర్కొనునటులన్. 171

క. అనియిట్లుఁదెల్పియపుఁడా
మునివరుఁదీవించి దేవ - మునివర్యుఁడొగిన్
జనినంతభావనార్యుఁడుఁ
దనమదియోచించి దేవతలుఁ - గొనియాడన్. 172

**- భావనాముని పాకసేనుఁడను సేవకునిఁ బుట్టించుట. -**

క. పురహరునకు నర్పింపగఁ
దిరిగియు నుదయాద్రియందుఁ - దెచ్చినగడు భీ
కరములగు పులుల గావను
బరిచారకుఁడొకఁడునుంటఁ - భావ్యంబనుచున్. 173

క. వనజభవునాత్మ జననం
బునుబొందినయట్టిపుణ్య - పురుషుండగు నా
మునిసృష్టిఁజేయు మహిమం
బును గలవాడగుటఁజేసి - పూజితనియతిన్. 174

క. వినయ వివేకసునీతుల
నణఁకువయును భయముఁభక్తి - నతిశాంతమనం



బును రూపసుగుణగణముల
మనుసేవకుపాకసేను - మహిసృజియింపన్. 175

చ. అతఁడతిభక్తి మ్రొక్కి విన - యంబున సృష్టియొనర్చినట్టి శ్రీ
యుతగుణుఁగాంచి హస్తముల - నున్నతమొప్పమొగిడ్చిజ్ఞాన సం
హితమతి సంస్తుతించి యపు - డింపున నిట్లనిబల్కెఁదేవ నీ
నుతుఁడను నీదు నాజ్ఞఁ బనిఁ
-జూచెదఁదెల్పుమటన్నమౌనియున్. 176

క. సేవకునై నినుసృష్టిని
గావించితినిచటఁబులులఁ - గాపరివగుచున్
నీవుండి యసురయుద్ధము
లోవాంఛిత కార్యములు వి - లోకింపుమనన్. 177

ఉ. నీకృపనేమికార్యమున - నిల్పిననీదగుపాదపద్మముల్
జేకొనిగొల్చి సేవలను - జేయుచుఁదేవరయాజ్ఞఁబూని యీ
మూకల కాధిపత్యమును - ముఖ్యముగాగొని యేనురాక్షసా
నీకముఁజేయుమాయలకు - నిర్భయమున్వహియింతుఁధైర్యతన్.
178

క. పులులే సైన్యముఁగాఁగొని
ఖలుఁడగు రాక్షసుఁడుఁ - జేయఁగలయుద్ధమునన్
తొలఁగక నీకు సహాయముఁ
గలిగించెద నాకుశక్తి - కలిగినవరకున్. 179

క. తమయాజ్ఞనింక నేపనిఁ
గ్రమముగ మీరిడినజేయఁ - గాదగియెపుడున్

యమితానందంబనుగొని
రమణతనేనుందు దేవ - రా యనియనుచున్. 180

చ. కరయుగముల్ మొగిడ్చి నత - కల్పమహీజయటంచుమ్రొక్కియా
వరముని వద్దనున్న ధ్వజ - వర్గములాదిగ్రహించి దేవభూ
సురవర సిద్ధసాధ్యులును - జూచినుతింపగ వ్యాఘ్రసంఘమున్
బరువడివెంటనుంచుకొని - భవ్యమునీంద్రుని గొల్చుచుండగన్. 181

**- కాళువాసురునిమేనల్లురు భావనామునిని మార్కొనుట. -**

క. దనుజునిమేనల్లుంద్రును
ఘనులగునంధకుడు తార - క ప్రముఖులొగిన్
గనుఁగవల నిప్పులొలుకఁగ
జనిరామునివర్యునెదిరి - జంపెదమనుచున్. 182

ఉ. వెంట ననేకకోటి రణ - వీరులు మత్తగజాశ్వవాహులై
జంటగనంటిరాగఁ బహు - శౌర్యపరాక్రమ ధుర్యులైన నా
తుంటరిదైత్యమూక రణ - తూర్యరవంబులు నుప్పతిల్లఁబె
న్నంటలు మండువహ్నివలె - మార్కొనిలామునివర్యునుద్ధతిన్. 183

క. అదిగనిమునివరుఁడప్పుడు
మదనారిఁదలంచిమ్రొక్కి - మానసమున నీ
కదనంబుఁగల్గె నీకృప
కిదిసమయమునన్నుఁగరుణ - నేలుమటంచున్. 184

క. పులివాహనమే రథముగఁ
దలపోసిమునీశ్వరుండుఁ - దైత్యేశ్వరులన్



యిలగూల్చు ధైర్యసాహస
బలయుతుఁడై విల్లునంది - బహుశౌర్యమునన్. 185

వ. యుద్ధసన్నద్ధుండైయుండు సమయంబున. 186

ఆ.వె. పాకసేనుఁడతుల - ప్రస్తుతిఁగావించి
మ్రొక్కిభక్తితోడ - మ్రోలనిలిచి
దేవరాజ్ఞనాకు - జీవితంబైయుంట
కలహమందునేను - దొలఁగననగ. 187

వ. భావనామునీంద్రుఁ డాతనింగాంచి. 188

క. అసురులపై యుద్ధంబిటఁ
బొసగెనుశార్దూలబృంద - పోషణఁగనుచున్
రసికత్వమలర నీబల
మసదృశముగఁజూపుసమయ - మబ్బెనటన్నన్. 189

క. ఆపాకసేనుఁ డదివిని
యోపికతో పులులగుముల - నొక్కటిగాగన్
గాపాడుకొంచు మునికుల
దీపకుఁగనుసన్న మెలగెఁ - ధీరతమెఱయన్. 190

వ. అట్టిసమయంబున 191

క. అరిబలములపదఘట్టన
ధరణిపరాగంబునెగసి - దట్టముగను నా
సరసిజహితుకిరణములకు
ఁదెరఁబట్టినయట్లుఁగ్రమ్మెఁ దెరు వేర్పడఁకన్. 192

ఉ. అప్పుడనేక రాక్షసులు - నామునివర్యుని దాకినంతలోఁ
ఱొప్పుచుఁబెబ్బులుల్ గదసి - ఱొమ్ములుజీల్చుచుఁగంతులేయుచు
న్నుప్పురిఁగొన్నరోషమున - ముష్టికలంచుచు నార్భటించుచున్
గప్పి గదాసి సాధకుల - ఖండనజేయఁగఁదైత్యులంతటన్. 193

చ. పరశుత్రిశూలప్రాసగద - పట్టిసముద్గద ఖడ్గచక్ర తో
మరశరచాపయుక్తముగఁ - మార్కొనివాటిఁగలంపఁగాంచి యా
వరమునిధైర్యమొప్పగను - వాహినిబొర్లిన యట్లుఁబెబ్బులిన్
దురగముగానునెక్కిజయ - తూర్యరవంబులు మ్రోయనిల్వగన్. 194

చ. హరులుఁగజంబులున్ రథము - లాయుధధారులుఁవీరసైనికుల్
శరముసలాదిసాధకులుఁ - చక్రగదాయుధ ఖడ్గధారులున్
శరనిధిపొర్లిపారఁగల - శబ్దముభూతలమెల్లనిండ నీ
ధరణియునీనినట్లు నల - దైత్యులుమౌనిని ముట్టడింపఁగన్. 195

వ. అప్పుడమ్మహాముసీంద్రుండుఁ బ్రళయకాలరుద్రునివలె రౌద్రా
కారంబునుంధరించి. 196

క. శరవర్ష ముఁగురిపించిన
భరియింపఁగలేక నసుర - పరివారంబున్
బరువెత్తుచుండఁ గనుఁగొని
తెరువునకడ్డంబువచ్చి - తేకువఁబులులున్. 197

**- పులులు రాక్షసులపైఁగవిసి యుద్ధంబుఁజేయుట. -**

ఉ. వాలములన్విదల్చుచును - వాడిమికోఱలఁగ్రుచ్చియెత్తి యా
భీలతనార్చిరక్తమును - బీల్చుచుఁగోళ్ళను మాంసఖండముల్



ధరిచిమస్తకంబులను - జెక్కులువారఁగజేసియుగ్రతన్
గూలఁగ్రద్రోయుచు న్నెదురు-గుంపులపైఁబడి యార్భటించుచున్. 198

క. మల్లులవలెఁరిపులగు నా
ఖల్లిదులనుబోరిపోరి - బాహుబలమునన్
దుల్లించి వ్యాఘ్రసంఘముఁ
గుల్లలుగానెమ్ములించి - కూతలువైనన్. 199

వ. ఆసమయంబున దైత్యసమూహంబు వ్యాఘ్రసమూహంబుల నెదొర్కొని
బాణవరంపరలు గురియింపం గనుఁగొని యుక్కు మిగిలి
యొక్కటొక్కొక్కరింగదిసి. 200

క. కరికరి గిరిగిరి హరిహరి
సరిసమముగబోరురీతి - సాహసమున న
త్తరిదైత్యవరులుఁ బులులును
పరిపరితెఱగులనుబోరి - పదఁపడినసురల్. 201

క. తెగిపడినవారుఁగొందఱుఁ
బగిలినశిరములును గలిగి - పరితాపమునన్
వగనందువారుఁగొందఱు
జగతింబడికొంద రఱచి - చచ్చెదువారున్. 202

క. కరచరణంబులుఁదెగి త
త్పరితాపముతోడ నొఱగి - భండనభూమిన్
పరిపూర్ణరుధిరవార్నిధి
బొరలుటఁగను వారిభీతి - బొండనభూమిన్. 203

ఉ. కూలుతురంగసంఘములుఁ - గుల్లలుఁబాఱు రథంబులున్వేసన్
వ్రాలుమదేభ బృందములుఁ - వ్రయ్యలుఁజీలిన కేతనంబులున్
దేలెడుపీన్గు గుంపులును - దేజవిహీనఁపు నాలవట్టముల్
గాలువబాఱు రక్తమున - గన్పడసాగె విచిత్రరీతిగన్. 204

చ. విఱిగిన చామరంబులును - వ్రీలిన ముక్తఁపుటాత పత్రముల్
నొఱగిన కేతనంబులును - నున్నతముల్ జెడునస్త్రశస్త్రముల్
బెఱిగినరత్నహారములుఁ - బెట్లినదివ్యకిరీట పంక్తులున్
ముఱిగిన మాంసఖండములుఁ - మున్గుచునుండెను రక్తవార్నిధిన్. 205

వ. ఆసమయంబున. 206

చ. అరిగుమిఁ గూల్చుచుండ పులు - లార్పులుమత్త మదేభఘీంకృతుల్
తురఁగపు హేషముల్శరముఁ - దూఱిననోర్వకనేడ్పులున్ నేడ్చు
కరచరణంబులున్ దెగిన - గాయపు బాధకుఁమూల్గుమూల్గులున్
ధరణినభోతలంబు లొక - ధానముఁబుట్టెఁ దదీయభూమినిన్. 207

క. కరిగుములమీద నురికెడు
హరితండములట్లవచ్చు - నాదైత్యులపై
గురిబాఱిపులులుఁగనుగొని
శరభంబులరీతి నసుర - సంఘముఁగూల్చన్. 208

క. హరిహయు వజ్రాయుధమున
గిరులొఱగిన యట్లునొఱగి - క్రిందంబడి కొం
దఱు ప్రాణములను విడచిరి
యఱచుచునాదైత్యవరులు - నాలములోనన్. 209



అట్టిసమయంబున దైత్యాపజయంబున కత్యంత కౌతూహలా
యత్తచిత్తులగుచు. 210

అలరులసోనలుంగురిసి - రయ్యమరాదులుఁగీతనృత్యముల్
సలిపిరియప్సరాంగనలుఁ - జల్లనివాయువువీచెఁ దిక్కులున్
దెలివివహించెఁయజ్ఞములఁ - దేజముమిక్కిలి ప్రజ్వరిల్లెమా
కలుషములెల్లఁ - దీఱెనని - గన్గానిమ్రొక్కిరి మౌనులందఱున్. 211

మిగిలినసైన్యములంతట
వగనందుచుఁ - బెద్దపులుల వాతంబడి యీ
జగతిన్ జచ్చుటకన్నను
మగటిమివిడనాడి పోద - మా యనుచుండన్. 212

తే.గీ. కాళువాసురుఁజెల్లెల - గర్భమందుఁ
గలిగిలోకంబులన్నిటిఁ - గలకఁబెట్టి
దేవమానవమౌనుల - జీవనంబు
హానిగావించు దుర్మార్గులైనయట్టి. 213

అంధకుడుఁతారకుండను - సింధురుండుఁ
భాస్కరుఁడుజిహ్వ - ఁడనునట్టి బావమరదు
లైదుగురునొక్క పెట్టున - నసుర సైన్య
ములనుబురికొల్పుకొనివచ్చి - నిలిచినంత 214

తే.గీ. ధైర్యమునుగల్గివారి యు - దారశౌర్య
మరసియాసైన్యమంతయు - మరలివచ్చె
నంతనాపంచరథికులు - నాహవమున
నెదిరియార్భాట మొనరించి - మదముమించి. 215

చ. సునిశిత బాణపంక్తులను - స్రుక్కగఁజేసిన దైత్యవర్యులన్
గనుగొని రౌద్రముప్పతిలఁ - గానట డీకొని మౌనివర్యుఁడున్
మొనసి శిలీముఖంబులను - ముంచిన వారతివిక్రమంబునన్
వెనుకొన కస్త్రరాజముల - వేయుచునిల్చిరి నిర్విచారతన్. 216

చ. అదిగనిమౌనివర్యుఁడు శ - రావళినారిపు బృందమోడగన్
బొదివిననోర్వలేమికిని - బొక్కుచురక్తముఁగ్రక్కిసైన్యముల్
చెదరుటగాకయుద్ధమును - జేసెడివీరులు నాప్రయోగ సం
పదగని మెచ్చివాని సరి - బాహుబలంబును జూపనెంచియున్.

217

సీ. వీతిహోత్రుశరంబు - విడచిననుగ్రుఁడై
వరుణాస్త్రమునదాని - బరిహరించెఁ
వరుణాస్త్రమునువింటఁ - గురిఁజూచివైచిన
ననిలాస్త్రమునదాని - దునిమివైచె
ననిలాస్త్రమునునారిఁ - జొనిపివైచినజూచి
యురగాస్త్రమునదాని - నణికివై చెఁ
యురగాస్త్ర మతిభయం - కరమొప్పవైచిన
గరుడాస్త్రమునదాని - గర్వమడఁచెఁ

తే.గీ. యిట్లనన్నిటికన్నియు - నెదిరివైన
వారునెటుఁదోచకనుమౌని - వరునిగాంచి
జయముఁగల్గుటమదిని సం - శయముఁజెంది
నొకరి కొకరిట్లుఁ - దలపోయు చుండిరపుడు. 218

క. మునిగాడు వీడుమనకై
జననంబైనాడుయముని - నదనముకనుపన్



యని యేమిఁదోచకుండుటఁ 219
గనిమౌని మహోగ్రవిలయ - కాలునిరీతిన్.

**భావనాముని కాటువాసురు మేనల్లురగు నందకాసురాదుల జంపుట-**

అంధకునిగూల్చె బ్రహ్మాస్త్ర - మపుడువైచి
తారకునింజంపె వజ్రాయు - ధంబువలన
చక్రమున భాస్కరాసురు - సంహరించె 220
సింధురుని త్రిశూలంబున - జించివైచె.

శదుపరిజిహ్వాసురుతన
గదవైచిహరించె విబుధ - గణములుఁబొగడన్
యదిగాంచి దైత్యులందఱు 221
కదనంబును వీడిపారఁ - గలిగిరిదిశలన్.

బండమీద కుండ - బడిగూలునయ్యెడ
పలుకులెగిరి చెదర - బాఱినట్లు
దైత్యులెల్ల మౌని - ధైర్యంబునకు నోడి 222
పోర వెఱచి పాఱి - పోయిరంత.

తోడేళ్లునక్కలును గుమిఁ
గూడియు దుర్గంధమైన - కుళ్లినశవముల్
దోడుగఁదమ కులబలగము
లాడఁగఁదిని తిరుగుచుండె - నాసమయమునన్. 223

తే.గీ. కాకకంక గృధ్రంబులు - జీకునందు
శవములను దినికలహించు - రవము మీఱెఁ

సారమేయములెల్లను - మొరలెత్తి
మొఱఁగుమొఱుఁగులు వినునంత - వెఱపుఁదోఁచెc. 224

క. శాకినిఢాకిని భూతము
లేకీభవమంది శవము - లెల్లను దినుచున్
వ్యాకులముమాని యన్నియు
నాకలహస్థలిని యాట - లాడఁగ దొడఁగెన్. 225

క. అంతటహతశేషులు జని
యంతయు నెఱిఁగింప కాళు - వాసురుఁడపుడున్
చింతించి మౌనినప్పుడు
నంతకుపురిఁజేర్తునంచు - నధికార్భటితోన్. 226

తే.గీ. అట్టహాసంబుతోఁధైర్య - మావహిల్లఁ
దంతిరథఘోట కాసుర - దళమునిండఁ
సకల శస్త్రాస్త్రములఁదాల్చి - సమరమునకుc
వెడలరణభేరిఁగడు వేడ్క - వేసిరంత. 227

క. ఇదియేమో ప్రళయంబని
సదయాత్ముండైన మౌని - చంద్రుండలుకన్
యెదిరించి పోరిదైత్యుని
మదమణఁచెదనంచు మార్గ - మధ్యనుగనియున్. 228

క. తనశార్దూలం బపుడా
ముని యటుఁబోదలఁచినంత - మూడడుఁగులలోఁc
జనిదూకి కాళువాసురు
మునుముందుగనిలచి ధైర్య - మునదీకొనినన్. 229



అదిగని కాళువాసురుఁడు - నంతకుఁబోలె రథంబులోపలన్
బెదవులుఁగిట్టుచుం గనులఁ - బెక్కగు నగ్నికణంబులొల్క నా
సదనమునందు సైన్యముల - సందడి భూతలమెల్లనిండ నా
యుదధులఘోషముల్పొడమ-నుక్కునదాకెఁ మహోగ్ర మూర్తియై. 230

అంతఁ భావనామౌనీంద్రుఁడుఁ కోపోద్దీపిత మానసుండగుచు. 231

ఉత్సాహ దనుజవరునిదాకి మునివతంసుఁ - డంతఁబాణముల్
వృత్తము. గొనియుఁగని యుదారసరణిఁ - కోయటంచునార్చుచున్
మొనలననల ముప్పతిలఁగ - ముందునిల్చివేయఁగన్
దనువుఁదునియఁ దానుగని య - ధైర్యమందకప్పుడున్. 232

క. వేరొక్కవిల్లుఁగైకొని
ధీరత నాదైత్యవిభుఁడుఁ - ధిక్కృతి సింహో
కారంబు మెఱయరణ వి
ద్యారూఢత మౌనివరుని - యాహవభూమిన్. 233

నిలునిలు మంచువాడుఁగడు - నేర్పున కోపదవానలుండు నై
దళముల వెన్కనీగి యొక - తట్టుననుండియు కేకవేయుచున్
గొలనుగలంచుచుండు మద - కుంజరమట్టుల మౌనివర్యునిన్
దలమొలయంచునెంచక ను - దగ్రతవేయుచుఁబల్కెనిట్టులన్. 234

క. తలలైదునూచి దనుజుఁడు
కిలకిలనార్చుచును బండ్లు - గీటుచు మీసం
బులఁ దువ్విధైర్యమొప్పఁగ
నలుకను నామౌనిఁగాంచి - యధికార్భటితోన్. 235

చ. వినుమనుకాలమేన సర - విన్విధిఁగూర్చి మహోగ్రనిష్ఠఁజే
సిన ననునాత్మమెచ్చి సర - సీరుహసంభవుఁ డేగుదెంచి నా
కునుమునుయున్న శీర్షమున - కుం సరినాల్గుశిరంబులిచ్చి కో
రిన వరముల్నొసంగఁ జెల - రేగిజగంబులనెల్లఁగెల్చితిన్. 236

ఉ. నీవునుఁగాదు నిన్నును జ - నింపఁగఁజేసిన వాడుఁగాని రా
జీవభవుండుఁగాని సుర - సిద్ధులుఁగాని మురారిగాని నా
జేవ నెఱింగి యుద్ధమును - జేసెడి వారలులేరు యెందుకీ
లావునుఁజూపెదీవు విర-కంబుగ నాముసుముందు నిక్కుచున్. 237

వ. అనిన నమ్మునీంద్రుం డిట్లనియె. 238

ఉ. ఆదివిరాట్స్వరూపుఁడగు - నాహరినాభిసరోజమందు ను
త్పాదనమందుఁ - బ్రహ్మనను - భావనజేయఁజనించి జ్ఞాన మా
మీరఁగ్రహించి నేను మది - మిక్కిలినైష్ఠికమూని సర్వదే
వారులుఁగాంచఁజాలని ని-జాలయమందుననుండి వెండియున్. 239

ఉ. వేయిసహస్రకల్పముల - వీక్షణఁజేసిన బ్రహ్మ యామృకం
డేయుఁకుమారు యజ్ఞమున - యింపుజనింపజనించి నేను నా
మ్నాయ శిరాఖ్యదేవతలు - నన్గొనియాడఁగ వస్త్రసృష్టి నా
కాయజువైరిచేతఁ గాని - గ్రాలెను నన్నుఁజయింప శక్యమే. 240

క. వాకంబుగాదు నీవుఁ ద్రి
లోకంబుల కేగినను వి - లోకించియు నా
భీకరశక్తిహరించెదఁ
గాకప్పిదపింప నిన్ను - ఖండింతుననన్. 241



...నవేంద్రుండు మండిపడి కోపానలదందహ్యా మానమాన
...సుచు ప్రళయకాల రుద్రాకారంబునుం ధరించి. 242

...శతవానితేరు శత - సూర్యులభంగి వెలుంగఁధన్వునన్
...వానిజక్కఁజేసి ముని - నాథునిపై శరమొక్కటేయ నా
...సుదుదాను మూడుగను - దెంపునమధ్య హరించినంత వా
...రోమవరానికోపమున - నుగ్రత వేరొకటంది యిట్లనెన్. 243

...మునివరయస్త్రమేయ నిటు - ముక్కలుఁజేసితివౌర వేరుగాఁ
...గొనిఁడివించు వాడనిదిఁ - గూల్పుము చూతమటంచువేయగన్
...దనియలుగాను ధృంచి కడుఁ దోర్బలశక్తినిజూపుచున్న నా
...దనుజుఁడు మండిధైర్యమున - దప్పకవేఱొకటంది యిట్లనెన్. 244

...భువనములెన్నియైన నొక - పోటునఁగూల్చెడి వానినన్ను నా
...భుఁ దెదిరింపలేదు నొక - పాటిగఁజూడకు మీశరంబునన్
...దలివధింతు నిన్ను నికఁ దప్పదుమృత్యు వటంచువేయ నా
...టపునిదలంచి రెండుగ్గను - జేసిన వాడవు దుగ్రమూర్తియై. 245

...పంచశిలీముఖంబులను భవ్యమునీంద్రునివైన క్రోధమున్
...పించిసహస్రబాణముల - మేయ గుణాఢ్యుఁడుజొన్పిసైన్యమున్
...మించినవాడు నుగ్రతను - మూడుజగంబులుమ్రింగునట్లు గ
...ర్జించుచుమీసముల్ నులిమి - సింహపరాక్రమమొప్పుశౌర్యతన్. 246

...దళములఁగూర్చెఁబెల్పులుల - తండముమీదికిఁబోరుసేయ నా
...బలగముఁజుట్టిముట్టి శర - పంక్తులముద్గరభిండివాలముల్
...తళతళలాడఁగేకలిడి - తట్టుచుఁబట్టుచుఁగొట్టుచుండ నా
...బలసమూహమార్చుచును-బొబ్బలుఁబెట్టుచుఁదైత్య సేవలన్. 247

చ. కరచరణానుజంఘలను - కంఠశతంబులనొంచిమించి యా
కరిరథఘోటకావళులఁ - గండడఁగండగ నొంపిజంపి ము
ద్గరశరచాపశూల పరి - ఘంబులఁదుత్తమురాచరించి భీ
కరముగఁ వారిజాలయముఁ - గన్గొనిదూకు గజంబులోయనన్. 248

క. నెనుకొనిబరువెత్తుచు నా
దనుజుల నెదిరించిమించి - ధైర్యంబున సా
దనములఁ శరములఁబరిఘలఁ
దునుమాడె రక్తమందుఁ - దొర్లెడుగతిగన్.

వ. అట్టిసమయంబున. 249

250

– రాక్షససైన్యము పలాయనంబై జనుట. –

ఉ. కూలినవారుఁగాకఁబ్రతు - కుంజెడువారలుఁజాలిఁజెందుచున్
మూలలఁదూఱువారుఁగడు - మూల్గులుమూల్గెడివారునేమియీ
కాలమహత్వమంచుఁ దమ - కంబునబాఱెడువారు గావ నే
యేలికయైనలేడెయని - యేడ్చుచునేగుచు నుండునప్పుడున్. 251

ఉ. వారిపలాయనంబుఁగని - వాఁడతికోప దవానలుఁడు నై
ధారుణిఘూర్ణిలంగఁ బెడి - దంబుగనార్చుచుఁసైన్యకోటులన్
బాఱుట కేమిచిత్రమని - భాను నిభంబగు తేరుఁద్రిప్పి బ
ల్లీరత నందటిన్మరలఁ - ద్రిప్పినమౌని వరేణ్యుఁడుక్కునన్. 252

చ. ఎదిరిమహోగ్రుఁడైశరము - లేయుచుఁదైత్యునివిల్లుఁద్రుంచి వే
కదిసినవాఁడుఁగోపమునఁ - గగ్గొనివేఱొక విల్లునంది తాఁ
బొదిగలతీవ్రబాణములఁ - బ్రోదిగఁగూర్చియు వేయవాటినిన్
జెదరఁగఁజెసెనొక్క మొనఁ - జెల్వగునస్త్రమువల్లఁధూళిగన్. 253



చ. అదిఁగనిసర్పబాణమిడ - నాతఁడుఁగారుడమేసి ద్రుంచెఁ దా
బదునగు మేఘబాణమిడఁ - వాయుశరంబును వేసిద్రుంచెఁబె
న్మదమున నగ్నిబాణమిడఁ - మార్కొనివారుణమేసి ద్రుంచెఁజే
నొదవిన నింద్రబాణమిడ - నుగ్రతనాసురమేసిద్రుంపఁగన్. 254

క. ప్రళయోగ్రదృష్టిఁజూచుచు
నలినజుశరమేయ భావ - నామునిగని తాఁ
బలమగు పాశుపతంబున
నలినలిగాఁజేయుదైత్య - నాథుండంతన్. 255

క. విధియిచ్చియుండుగదగొని
యధికోగ్రతఁబూని - వేయనామునివరుడున్
పృథివితలంబున మూర్ఛి లె
నధమాధముఁడైన రాక్ష - సాధమువలనన్. 256

ఉ. అప్పుడెలక్ష్మిచే నమృత - మాతఁడుఁగైకొని యుంటఁలేచి తాఁ
దప్పక నీశ్వరుండిడిన - దైవశిరోముఖ బాణమేయగా
నొప్పుగఁగోటి సూర్యరుచు - లూరగనబ్దులు ఘూర్ణిలంగ వే
నిప్పులుద్రాలఁదాకె రజ - నీచరునాల్గు శరంబులూడఁగన్. 257

క. రక్కసుఁడొక్కశిరంబున
జక్కగనిలుచున్ననంతఁ - జయ్యనశిరముల్
యొక్కొకటి వరుసమొలచెను
యక్కమలజు వరమువలన - నాతక్షణమున్. 258

క. దురమునఁదైత్యవరేణ్యుని
శిరములుహరియింపఁబ్రహ్మ - చేఁగొనువర మా

క. అదిగనినారదమునివరుఁ
డిదియా మునివరునకేను - నెఱిఁగించిన దాఁ
గద నాసన్నతనౌ నని
మదిలోపల నెంచివచ్చు - మార్గములోనన్. 148

ఉ. వేదశిరిందు వ్యాఘ్రములు - వేలకొలందిని వెంటరాగ స
మ్మోదమెసంగసర్వ జగ - ముల్ గనిమెచ్చనుమేశుకామ్య సం
పాదనగల్గెనంచు నతి - భక్తినివచ్చు చునున్న నారదుం
డాదటనిల్చి సంతసము - నందుచుఁబల్కె మహాముదంబునన్. 149

క. ఓముని వంశపయోనిధి
సోమానీమహిమఁదెలియ - సురలకువశమా
కామారిగోరుటొక్కటి
కీమహిగల పులులనెల్ల - నిటుఁదెచ్చితివౌ. 150

వ. అనిననారదమునీంద్రునకు దండ ప్రణామంబులాచరించివినుతించు భావనామునీంద్రుగాంచి. 151

క. భువిఁగలగిరిగుహ వనముల
నవిరళముగఁ దిరిగితిరిగి - యాయుదయాద్రిన్
రవిసుతపీవరి నామో
ద్భవభ ద్రావతినిఁజూచి - వచ్చితివితగన్. 152

క. నీవంటివీరవర్యుఁడు
భూవలయమునందుఁబుట్ట - బోఁడికమీఁదన్
పావనసద్గుణగణ సం
భావన యనినంతమౌని - పతి యిట్లనియెన్. 153



ఉ. నీకరుణాకటాక్షమున - నేనటవ్యాఘ్రములన్ గ్రహించి ము
ల్లోకవిహారసర్వము వి - లోకన జేసియుఁదాముఁబల్కి న
ట్లాకమలాప్తఁబుత్రి నరు - ణాంబుజలోచన గాంచివచ్చితిన్
శ్రీకరమున్‌లభించె నుతిఁ - జేసెదమిమ్మనయంబునామదిన్. 154

క. తమయాశీర్వాదంబున
సమకూరెను నాదుకోర్కె - సజ్జనుత నే
విమలాత్ముడైతి నీదయ
నమరమునీశ్వరయటన్న - నతఁడిట్లనియెన్. 155

ఉ. అన్నిటమేలునందితివి - యన్యులకబ్బని వ్యాఘ్రసంఘ మ
త్యున్నత మొప్పఁదెచ్చితివి - యుర్విననీసరిపుణ్యమూర్తి లే
డెన్నగ నిట్టిమార్గమున - నేటికివచ్చితివయ్య ధైర్య సం
పన్నుఁడురాక్షసుండొకఁడుఁ - బైకొననుగ్రతనున్నవాడిటన్. 156

క. ఆతఁడు పరసిజసంభవు
చేతన్‌వరమంది గర్వశీలతఁగొని యీ
భూతలమగలించెడు దు
ర్జాతుఁడువాడెవ్వఁడనిన - సమ్మతివినుమా. 157

ఉ. కాళువసైనికాసురుఁడు - కంజభవాండము నందునుండు నా
భీలపరాక్ర మోన్నతులఁ - బిట్టదలించిన క్రూరచిత్తుఁడీ
ట్రోలుననున్న వా డెటులఁ - బోయెదనాతని బారిఁదప్పి యిం
దాలముఁగల్గవాని దును - మాడఁగ శక్యముఁగాదుయేరికిన్. 158

క. అనియీవిధమున కమలా
సనపుత్రుఁడుఁబల్కె సవన - సంభవుఁడంతన్

[illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible] నీ - [illegible]
[illegible] - [illegible]
తే.గీ. [illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible] - [illegible]
[illegible]

ఉ. [illegible] - [illegible] నా 270
మీదికిఁదూకి బాణములు - [illegible] లోకా
[illegible] - [illegible] నా
[illegible] - [illegible] మెల్లనన్. 271

క. ఘనమోచనుండా మునివరు
నవలోకనజేసి దైత్యుఁ - దావహమున నీ
ఘనిఁగూలు మార్గమిదియని
ప్రవిమలమతితోఁదఁదెలియఁ - బల్కెన్‌ప్రీతిన్. 272

ఉ. ఓపికనైష్ఠికంబుఁగొని - యుగ్రతపంబొనరింపఁగాంచి యా
తాపసవర్య బ్రహ్మమును - దైత్యునిమెచ్చి వరంబులిచ్చి నా
పాపియయోనిసంభవుని - బాణపరంపర చేతఁగాకగ నే
రూపునఁజావదంచు నమ - రుల్గనిబెగ్గడిలంగ - పూర్వమున్. 273

ఉ. నీవునయోనిజాతుఁడవు - నీదగుఁబోరునగాక వాడునే
దేవవరేణ్యమౌనికుల - దీపులచేతనుజావడింక నీ



[illegible] - శ్రీప్రసుమ యుద్ధసుధాంశుబాణమున్
[illegible] - ధీరతఁజంపుము వానినిత్తఱిన్. 274

[illegible] - నీదిశఁగాపున దీనికేలు మా
[illegible] - ధీరత వీరవరాగ్రముంటన్నై
[illegible] - దైత్యముతో రణరంగమందునన్
[illegible] - చంద్రమయుంచు నొసంగిబంపగన్. 275

[illegible] - [illegible]
[illegible] - [illegible] నా
[illegible] - ముందొనరింపఁదలంచినన్నని
[illegible] - [illegible]. 276

[illegible]
[illegible] - [illegible]
[illegible] బలులన్
[illegible] - గని యిట్లనియెన్. 277

[illegible] బలుల - నేర్పునసైన్యము లబ్బఁద్రిప్పి నీ
[illegible] - తెంపును పెంపును యుద్ధభూమిలో
[illegible] మేనునుర - [illegible] నీదినంబునన్
దేవవిరోధినంతకుని - దిక్కునకంపెద నన్నునంతలోన్. 278

-బాణాసురుని మంత్రులు ఖావనామునిపై యుద్ధమునకు వచ్చుట-

క. దానవునిరాష్ట్రమంత్రులు
సేనలతోవచ్చి రదన - సీమనిలువగన్

దా నెఱిగి నొక్కబెబ్బులుc
బూనికతోనెక్కి శౌర్య - మునడీకొనగన్. 279

క. వారెఱిగి బాణవర్షము
తోరంబుగc గురిపి పులులc - దోలుచు దిశలన్
బాఱంగజేయcగనుcగొని
ధీరుండైమౌని మరలc - ద్రిప్పుచునలుకన్. 280

క. డీకొనిదానవసైన్యముc
జీకాకునుబొంద విల్లుc - జేకొని బాణా
నీకంబులేసియరిబల
మాకదనమునందుc గూలు - నట్లొనరింపన్. 281

చ. అదిగనిదానవాళిముని - నాహవసీమనునడ్డగించి పెం
పొదవగ నస్త్రకాంతిదళు - కొత్తcజవంబునవైచి బెబ్బులు
ల్గదసిన శీర్షముల్బగులc - గా నడిదంబులనొంచి దిక్కులన్
జెదరcగc జేయుచుండ ముని-సింహుcడునుగ్రతనార్చి పేర్చుచున్. 282

క. సురలిచ్చు దివ్యశరముల
నరిబలములపైన వైవ - నదిగనుcగొనియున్
వెఱగంది నసురవర్యులు
దరిగానకనిలువలేక - తహతహపడుచున్. 283

క. వీడసురవంశమెల్లను
మాడించుట కవతరించె - మౌనులలోనన్
వాడిమిగల శరలాఘవ
పోడిమి యితరాదులందుc - బుట్టనెదలపన్. 284



ఒక్కరుcడు వీడునుగ్రతc
జెక్కుగురణ విజయమహిమc - బేర్కొనునటులన్
స్రుక్కించుసాహసముగన
మెక్కడనని యసురబలగ - మెల్లనుజెదరన్ 285

అడిదమున మోదికొందఱ
బడc గూల్పగగదలపరశు - పట్టిసముల నీ
ల్గడమినిదిగ విడనాడుచుc
బడిరప్పుడు ప్రాణములను - బాసివరుసగన్. 286

వారలుగూలcగామిగులు - వారలcబీచమడించి మౌనియో
ధారుcడునై పరాక్రమము - దాల్చి జగంబులుcదల్లడిల్ల వి
స్తారశరాదిసాధకులc - జంపితదీయ ప్రవాహరక్తమున్
బాఱcగజేసె నంబునిధి - పాటివిలోకనజేయ నప్పుడున్. 287

దనుజనిమంత్రులుc రథికులుc
ఘనరథగజతురcగ సైన్య - గణములు కదనం
బున మౌనివలనగూలిరి
యనిలునిచేcగూలు భూరు - హావళిలీలన్. 288

ఆరణరంగరక్తమల - యంబుధిc బోలెగనంగcదోచి వి
స్తారముcగాగc బాఱహత - దంతి రథశ్వపదాతిసైన్య మం
దూరియు నుబ్బిజీకుcబడి - యున్నతముల్న సియించి రాసులై
దూరనిరీక్షణంబులకుc - దోచెను భీకరముప్పతిల్లగన్. 289

ఆపోరునcబడిజచ్చియు
నూపిరితిత్తులును బోలి - నుబ్బిశవము లు

న్నేపట్లబాణజూచినఁ
జావుల కాశ్చర్యభయముఁ - జూపఁగదొడఁగెన్.

వ. అట్టిసమయంబున 290

క. హతశేషులందఱును శ్రీ 291
యుతుఁడగు దనుజునకుఁదెలుప - నుల్లములోనన్
వెతనందికుంది శౌర్యో
న్నతుఁడై రణమునకు దైత్య - నాథుఁడు జనియున్. 292

క. తనమిత్రులుఁ దనమంత్రులుఁ
దనసైన్యములెల్లఁ గూలఁ - దాగునుఁగొనియున్
మనముననాశ్చర్యంబును
గొని కాళువ సైనికుండు - కుతలములదరన్. 293

## కాళు వాసురుండు భావనాముని పై యుద్ధమునకు వెడలుట

వ. ఆర్బియట్టహాసంబునుంజేయుచు కోపోద్దీపితమానసుండై. 294

ఉ. దిక్కులు బెగ్గడిల్లఁ దన - తేరటునెక్కి మునీంద్రుఁగాంచి వా
డుక్కున సైన్యరాజములు - నొక్కటవెన్నాజేసి బాణముల్
మిక్కిలివైచి బెబ్బులుల - మీద పరాక్రముఁజూపనిప్పుల్
గ్రక్కుచు దానవేశ్వరునిఁ-గన్గొనియార్చుచు నుగ్రమూర్తియై. 295

క. ఆవేదశిరుఁడు ప్రళయముఁ
గావించెడు దైత్యుమీద - కడుధైర్యమునన్
వేవేగమెశార్దూలము
ఁబోవిడచినవానిఁగదియ - భువిబెగ్గడిలెన్. 296



క. అప్పుడు వాడదిగనుఁగొని
నొప్పకతనతేరు మౌని - దండకునడుపన్
గప్పుచు రౌద్రాకృతి గను
నిప్పులు రాలంగఁగదిసి - నిలువగమునియున్. 297

క. సారథినైదింటను యా
తేరునునారింట దాని - తేజీలనుబల్
వీరతపదియారింటను
హరునివేయింటనేసి - సోలింపవడిన్. 298

క. కాళువసైనికుఁ బైకొని
శూలంబున బొడువదొరగు - శోణితమెల్లన్
నాలుకలుఁజాచి యాశా
ర్దూలంబులుఁద్రావుచుండెఁ - దోరపుబలిమిన్. 299

క. దనుజుండదిగనిశరముల
మునిపైఁగురిపింప కోప - మునవియెల్లన్
దునియలుగఁజేసి సాహస
మున తనకౌశలము దేవ - ముఖ్యులువొగడన్. 300

క. ఏడుదినంబులు నీగతి
వీడనిరోషమున మౌని - వీరుఁడు పులులన్
గూడిరణంబొనరింపుచు
వాడిమిఁజెడకుండెఁ దైత్య - వల్లభునెదుటన్. 301

దనుజనిరక్త మందు జని - తంబగు రాక్షస వీరవర్యులున్
బెనఁగొన మౌనివర్యుఁడొక - పెట్టునగూల్చి తదీయ సైన్యమున్

యని మొనలేని రీతిరణ - మందు నెదుర్కొని బాఅcదోలి సా
ధనముల తోమరాదిశర - ధన్వులదున్మగ వ్యాఘ్రసంఘమున్. 302

చ. ఎనయొక యింతలేక మద - మెత్తిన నేనుగుగున్న లెల్ల యే
పునవనజాకరంబునకుc - బోయికలంచినయట్లువేగ నా
దనుజులcబోరునందు బెడి - దంబుగ గూలcగcజేసి తప్పకన్
వనములనగ్నిగాల్చు గతి-వైరిసమూహముcగూల్చుచుండcగన్. 303

ఉ. కాళువ సైనికాసురుcడుc - గాక మరెవ్వరులేమి జేసి యా
యాలమునందుc బోరనమ - రాదులు దివ్యవిమానయానులై
మేలనిభావనార్షిcగని - మెచ్చి సుమంబులుcజల్లుచుండc దా
కాలుడనంగcజెల్లి ముని - కాంతుడు కోపదవానలుండు నై. 304

క. ఇదిసమయమంచు దైత్యుని
కదనంబుననడ్డగించి - కడుతీ వ్రమునన్
పొదియందుపదిలపరచిన
పదునగునా యర్ధచంద్రు - బాణముcగొనియున్. 305

ఉ. వాసవవంద్య యీశబుధ - వర్ణిత నీదుపదాంబుజంబు లు
ల్లాసముతోభజించి విమ - లంబుగనుండుట నిక్కమైన నీ
యాసురముఖ్యుజంపతమ - రప్పుసంగిన యర్ధచంద్రమున్
వేసెదనంచునెత్తి తన - వింటనుజొన్పిన తక్షణంబునన్. 306

క. శరనిధులుశబ్దమూనెను
ధరణియుగంపంబునొందె - తారలురాలెన్
సరసిజమిత్రశశాంకులు
తెరువుల్విడిరపుడు నాల్గు - దిక్కులుcబెదరెన్. 307



ఉ. ఆశర రాజమగ్నులొలు - కాడ నభోమణిబెగ్గడిల్ల స
ర్వేశునివేడివీడనది - యేగెమహాంబుధిబొర్లినట్లు మౌ
నీశునిహస్తలాఘవము - నేర్పడ కాళువసైని కాఖ్యదై
త్యేశునిదాకిగూల్చె నమ - రేశ్వరులెల్లరుcగూడి మెచ్చగన్. 308

## కాళువాసురుcడు భావనామునిచేc జచ్చుట.

క. పెనుగాలిcగూలు భూరుహ
మునుబోలె సురేంద్రువజ్ర - మునుదాకిన నా
ఘనపర్వతంబు క్రియనా
దనుజుcడు భువిదొర్ల దేవ - తలు ముద మందన్. 309

క. సురవరులు విరులు గురిసిరి
సరసతరంభాదిస్త్రీలు - సంగీతముతో
భరతంబుజూపిపాడిరి
మొఱసెను దివి దేవవాద్య - ములు బహుళముగన్. 310

ఉ. దిక్కులుcదెల్వినందె వర - దేవ సమూహముసంతసించె మా
చిక్కులుcబాసెనంచు ముని - సింహులు సన్నుతిజేసిరంత నా
రక్కసుc డంతమొందcగడు - రంజిలెలోకములెల్ల మానవుల్
మ్రొక్కిరి యామహామునికి-మూడుజగంబులు నిండెcగీర్తి యున్. 311

క. దేవద్రోహినిగూల్చిన
పావనమునివరునిగాంచి - పరమాహ్లాదం
బావహిలcబొగడి రిట్టుల
దేవతు లానందవార్ధిc - దేలుచుcబ్రీతిన్.  312

పంచచా త్రిమూర్తులంశమందు సర్వ - దేవతల్ నుతింపగా
మరము. క్రమంబుగాను యజ్ఞమందుc - గల్గి కాళువాఖ్యునిన్

యమోఘబాణవహ్నిగూల్చి - యాజిలోజయించి మా
శ్రమల్ మరల్పఁజేయ మౌని - చంద్ర భాగ్యమబ్బెడిన్. 313

తరల. హరిహరాబ్జ భవామరాదుల - నందరిన్వేధించి యీ
దురితమానసుఁ డాగ్రహంబున - దోర్బలంబునుజూపఁగన్
నిరతమున్ గృశియింపుచుంటిమి - నీపరాక్రమయుద్ధతిన్
ధరణిగూలఁగఁజేయ నందఱు - ధన్యులైరి జగంబునన్. 314

ఉత్సాహవృత్తము. జ్ఞానమాననీయ నీకుఁ - గల్గుభోగభాగ్య సం
తానవృద్ధి యాత్మవిద్య - దైవపూజితంబులున్
భానుసోమతార కాళి - పంచభూతముల్ దగన్
బూనియుండు నంతకీవు - భూమిఁదేజరిల్లెడున్. 315

మత్తకోకిల. మానప్రాణము లార్యకోటికి - మన్పిదన్పిన నీమహా
నూనవిక్రమశౌర్య ధైర్యఘ - నున్గనంగనశక్యమా
మానియామకయోగముల్ నిల - మంటఁగల్పినక్రూరుఁడీ
దానవాధముఁగూల్ప సౌఖ్యవి-తానమూనె యధా విధిన్. 316

ఉత్సాహవృత్తము. భావనార్యధైర్యధుర్య - పాలితామరేంద్ర నీ
వీవిధంబు జేయలోక - మెల్లసంతసించెడున్
పావనాత్మ నీప్రసాద - భాగ్యమందువారలున్
దేవభోగభాగ్యరాశి - దేలుచుందు రెప్పుడున్. 317

వ. అని దేవతలు గొనియాడి జనినయనంతరంబున భావనామౌని కాళు
వాసురుని పట్టణంబగు విశాలానగరంబునకు తనస్వాధీనంబుఁ
జేసుకొని యత్యంతకుతూహలాయత్త చిత్తుం డగుచు పాక నేనునిం
గనుంగొని శార్దూలసమూహంబు లీశ్వర
సన్నిధానంబునకున్ మరలింపుమన్ననతండు. 318



క. ఆమాటఁబల్కు తక్షణ
మేమరలింపుచును వినయ - మేర్పడఁబులులన్
ధీమంతుఁడన్ని యొకటిగ
నామునివెను వెంటదోలె - నాసమయమునన్. 319

క. శ్రీమనసాంబుజ భృంగా
కామితవరదాంత రంగ - ఖగపతురంగా
సామజనుతసురసంగా
కోమలపరిపూరణాంగ - కుజనవిభంగా. 320

మాలిని. నిరుపమగుణ శీలా - నిత్యసత్యాను కూలా
పరమనిగమ మూలా - భవ్యకారుణ్య జాలా
సిరి హృదయవిశాలా - సేవితానంధ మాలా
దురితదనుజ కాలా - దుర్జనారణ్య కీలా. 321

ఇది శ్రీ సీతారామపరబ్రహ్మ చరణారవిందమరంద పానానంద
మార్కండేయసగోత్రాపస్తంబసూత్ర భృగుకులపవిత్ర పద్మ
శాలీయవంశ పయఃపారావార రాకాసుధాకర కాకితా
లన్వయోత్పన్న చిన్నిమునిస్వామి సుపుత్రగతిక వేం
కటస్వామి ప్రియశిష్యశారదా వర ప్రసాదలబ్ధకవితా
ధురంధర సుగుణగణమందిర సహజపాండిత్య
సజ్జనానంద సాహిత్య యార్యజనవినయ
ధుర్యగోవిందదాస కవివర్యప్రణీతంబగు
శ్రీభావనామహర్షి మహాత్మ్యంబను
ప్రబంధంబున ద్వితీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ మార్కండేయ ప్రసన్నః

# శ్రీ భావనామహర్షి మాహాత్మ్యము.

## తృతీయాశ్వాసము.

శ్రీలక్ష్మీహృదయాంబుజ
రోలంబా మదనవిజిత - రూపోన్నత వా
గ్జాలాగమ వందితగుణ
శీలాకరుణాలవాల - శివనుతమూలా. 1

వ. అవధరింపుము నిఖిలతత్వార్థ సారానుభూతుండగు సూతునిం
గాంచి శౌనకాదిమహామును లత్యంతకౌతూహలాయ త్తచిత్తులై. 2

ఉ. కాళువసేనుజంపి ముని - కాంతుఁడు వ్యాఘ్రసమూహమప్పుడా
ఫాలవిలోచనుండు గల - పర్వతసీమకు పాకసేనుచేఁ
దోలగనిర్దయించి తన - దోర్బలమెల్లను మెచ్చునట్లుగా
నాలము వీడిపోయెనని - యంటిరి యావలదెల్పుడింపుగన్. 3

క. అనిశౌనకాదులడిగిన
వినయంబున సూతమౌని - విభుఁడిట్లనె నా
మునిరాక వేచియుండిన
యినసుతయుదయాద్రియందు - నిట్లనితలచెన్. 4

ఉ. కన్నులకింపెసంగు ముని - కాంతుఁడు రామికి బీదలిబ్బి బో
గన్నవిధంబుఁదోచి యల - కాముని బారికిఁజిక్కి యింక నా
యున్నతమూర్తిఁజూడ కెటు - లుందునటంచుఁదపించుచున్న యా
కన్నియగాంచి యామెచెలి-కత్తెలు చింతవహింపుచుండఁగన్ 5



### సూర్యాస్తమాన వర్ణన.

చ. మునిగని మోహవారినిధి - మున్గినపుత్రినిజూడలేమి నా
వనరుహమిత్రుఁడా సుకుల - వర్ధను నెవ్విధినైనగాని తా
ననువుగగూర్ప యుక్త మని - యాత్మఁదలంచి ప్రయాణమూనివేఁ
బనిగానిపోయెనో యనగ-భానుఁడుఁగ్రుంకెను పశ్చిమాంబుధిన్. 6

క. రక్కసమూకలనెల్లను
యుక్కడఁగింపంగ నెంచి - యుగ్రతనినుడున్
యొక్క మొగిగనుల నిప్పులు
గ్రక్కించెనొ యనఁగనరుణ - కాంతులు బొడమెన్. 7

చ. జలమునభానుబింబ ప్రతి - ఛాయ నెఱుంగమి చక్రవాకముల్
దలమొనలెత్తలేమి వగఁ - దల్లడమందుచు మూర్ఛనందు వ్యా
కులమునెఱింగి గంగయను - కోమలి యోరువరానిచింతయున్
గలిగియుకన్ను మోడ్చె నన - కంజములు న్ముకుళించెనంతటన్. 8

చ. దినమణియన్విభుండు పర - దేశముఁజేరినమీద నీతిచే
కొనిపరునాననంబుగనఁ - గూడనివైరము నాత్మఁబూని శో
భవవిభవంబుమాని యల - పద్మిని యున్నదటన్న రీతిగా
మొనలను మోడ్చి యొక్కగతి - ముద్దగనేర్పడె వారిజంబులున్. 9

క. మధుపానంబొనరించెడు
నధములు కారాగృహంబు - లం దనయం బీ
విధిఁజిక్కు వడుదురను నా
విదమున భృంగములు పద్మ - వీధులఁజిక్కెన్. 10

చ. ముదమున యామినీరమణి - ముద్దులుఁగుల్కెడు ప్రాణనాధునిన్
గదియగ నెంచి శీఘ్రమున - కమ్మనిగొజ్జఁగి నీటస్నాన మిం
పొదవగనాడి యార్చుకొను - చుండెడు కేశములోయనంగ రా
గది సెనుదిక్కు లెల్ల కను - గాననియట్టుల నంధకారముల్. 11

ఉ. చేరెనుపక్షులెల్ల వన - సీమలజారుల వైభవంబులున్
మీఱెనుచోర బృందములు - మిక్కిలివిత్తపుటిండ్ల కేఁగఁగాఁ
గోరెను యాచకోరములు - కోమలపూర్ణశశాంకు నెమ్మదిన్
జీరెనుసర్పరాజములు - స్వేచ్ఛగపుట్టల వీడెఁబాఱఁగన్. 12

చ. మనసిజుఁ దుర్వికాముకుల - మార్కొనగా తనకీరవాహనం
బనుపుగనెక్కి తుంటదను - వందున పుష్పశరంబులుంచి యే
పునజనబట్టు ఛత్రమున - బూన్చిన ముక్తపుజాలరోయనం
గను గగనంబునందుడులుఁ - గన్పడెలెక్కకు మిక్కుటంబుగన్. 13

క. కమ్మవిలుకాని మామ ర
యమ్మున జనుదేరముందు - నాకాశమునన్
కమ్మరిరజతమునీడ్చెడి
కమ్మచ్చున రంధ్రములుగఁ - గనుపడెతారల్. 14

చ. కలువలఱేడుఁ దేవతల - గ్రాసమునించెడివాడుఁ చక్రవా
కులకును వేటకాడుఁ రతి - కోర్కెకు వేగులవాడుఁ శీతమున్
గలుగగఁజేయువాడుఁ మరు - గన్నరమామణితో డువాడు త
మ్ములపగవాడుఁచంద్రుఁడట - పొల్పువహించెనుదూర్పుకొండపై15

చ. అమరులుఁగాఱుకుంభమిడి - యబ్ధిసుధా ద్రవ మాసఁజేసి ప్రే
మముఁదొలుకాడఁజేదిరను - మాడ్కినిసోముఁడుఁబూర్వదిక్కునన్



గ్రమముగఁబైకిఁబ్రాకెఁదన - కాంతులుదిక్కులుఁబిక్కటిల్ల యా
తమముససింప నభ్రమున - దారల తేజములున్ కృశింపఁగన్.16

## చంద్రోదయ వర్ణన

ఉ. సిరియునులేములున్గలిగి - జెప్పక నట్టిటుమారునన్న మీ
కరమరలేల భానుడప - రాంబుధిఁగ్రుంకకమున్న నీడ యే
కరణిఁజరించెనిప్పుడెటుఁ - గన్పడు నవ్విధమంచు నీతి భూ
చరనరకోటికిందెలుపు - చాడ్పునఁగన్పడ సొగెచాయలున్ 18

క. మేనీడ వెల్లజేయం
గానైతినటంచునాత్మఁ - గనలుచు శశితాఁ
బూనిస దుఃఖజలంబన
సోనగ నట మంచుగురియఁ - జొచ్చెనుమిగులన్. 19

చ. రొదలిడితుమ్మెదల్నడుప - రోయుచుకోకిలగుంపుఁగూయ బ
ల్మదమునఁజిల్కలున్బలుక - ముందుగమారుతమున్జరింప నె
మ్మదిశశిమంత్రిఁబోలగను - మైత్రినిఁజైత్రుఁడు సైన్యనాథుఁడై
గుదిఁగొనిగొల్వ వింట విరి-కోలలుఁగ్రై కొనివచ్చెఁ మారుఁడున్. 20

వ. అప్పుడా భద్రావతీదేవి. 21

క. ఘనమోహ పరవశంబున
వనితామణితోడనుండు - వారలఁగని నే
మనఁజాల నింకనామునిఁ
గనకున్న నటంచు నాత్మఁ - గనలుచుఁబల్కెన్. 22

ఉ. చెక్కిలినొక్కిపక్కకును - జేర్చినసిగ్గున మోముఁ ద్రిప్ప తా
నక్కఱతోడఁగౌగిలిడి - యంటినప్రేమ సుధాధరంబులోఁ

జిక్కనిపానకంబు వడిఁ - జిందకఁ గ్రోలుచుఁజన్నులంటి యా
చక్కెరవింటికేళి సర - సంబున నన్నతఁడెప్పుడేలునో. 23

క. మదనుఁడు నదనిదియనుకొని
పదునగువిరిశరము లేయఁ - బరువడినిక నా
మదిఁ జెదరి యదరు విధమున
గదలెను బలగములుఁగొలువఁ - గనుమిదెయనుచున్. 24

క. చక్కెరవిల్లెక్కిడి పొగ
రెక్కిన కీరంబునెక్కి - యేపునశరముల్
నిక్కియనంగుఁడు కుచయుగ
మొక్కటఁదగులంగనేసె - నువిదరొ గనుమా. 25

క. ఏరా మారా నీకిది
మేరా మాబోటివారి - మీఁరీగతిగా
నారాచములేయుచుఁ మీ
బరివారంబులఁ నునోర్వ - వచ్చునెమాకున్. 26

ఉ. హరునిఁజయింపఁబోవ నతఁ - డల్లియు ఫాలవిలోచనాగ్ని చేఁ
బొరిపొరిఁగాల్పఁబూదిగను - బోయిరమామణి గన్నపుణ్య శ్రీ
కరమున నీద్వితీయవ్రత - కల్పనభాగ్యమునన్ సజీవివై
బరువడిక్రూరబుద్ధి నెడఁ - బాయని జన్మమి దేలమన్మథా. 27

ఉ. నీతురఁగంబుఁ బిల్లి దిన - నీదుశరీర విహీనమూన నీ
కేతనమబ్ధిఁబాఱ ఁపరి - కింపఁబలంబు వనంబుఁజేర య
బ్జాతశరంబు నీటఁబడఁ - జక్కెరవింటికిఁగంటులూడ ని
ర్హేతుకవైరమేల పర - మేశ్వరుఁడోర్చునె యెల్ల కాలమున్. 28



సీ. కీరమా ఫలముల - సారమంతయుఁగ్రోలి
కేరుచుండుటనీకు - మేరయగునె
చిగురుటాకులమెక్కి - పొగరెక్కిగడునిక్కి
కోవెలాచెలరేగి - కూయనగునె
పువ్వులందున తేనె - బువ్వగాఁగొనిక్రొవ్వి
తుమ్మెదా రొదలిడి - దూకనగునె
గుండెలదరునట్లు - గుడ్లగూబలఁబోలె
పావురమా మించి - పలుకనగునె

గీ. మలయమారుతమా యిట్లు - వలిజనింపఁ
బరిణయముఁగానివారలుఁ - బ్రతుకనగునె
సోమయీవిధివెన్నెలఁ - జుఱుకుఁజూప
నబలయగునేనుభరియించి - ప్రబలగలనె. 29

ఉ. బండికిఁజక్రమట్లమును - భర్గుడుగూర్చిన కాలమందు నా
గండియుబాధఁగల్గి రణ - కల్పితవాయువుఁ గ్రమ్మిచచ్చి పో
కుండెదు నిన్నురాహువెటు - లుగ్రతఁగ్రమింగి హరించియిట్టి రే
యెండనశింపఁజేయునొకొ-యేనుయెఱుంగ ఁకురంగలాంఛనా. 30

ఉ. మాసముకొక్కమాఱు మటు - మాయముగా నశియింప నల్లుడ
బ్జాసనుఁడాసహొూదరుని - సాయము కై నినునూత్నసృష్టిగా
జేసెడునొక్కనేనెఱుగఁగ - శీతమయూఖ నిరంతరంబు నీ
గాసికిఁనోర్చుటెట్లు కల-కాల మమాసయుఁగాకపోవుటన్. 31

క. సిరితోడబుట్టినందున
గురుసతిఁబొందిననుదాను - గోపముఁగొని నీ

వరకాంతిఁ దొలగునట్టుల
సురగురుఁడొనగూర్చెఁ - జంపఁజూడకఁగరుణన్.

క. గాలియె సర్వజగంబులఁ 32
గ్రాలెడుజీవులకుఁబ్రాణ - కారణ మనగన్
మూలమునీ వై కాముక
స్త్రీలన్దపియింపఁ జేయఁ - జెల్లునె పవనా.

క. పెదవిని దొండఫలంబని 33
ముదమునగొనిపోవఁవచ్చు - మోహంబున నా
కెదురై కీరమ కేరెద
వదుగో మార్జాలరాజు - హరియించు నినున్.

క. అనిమదన సోమపవనులఁ 34
బనివడి యొనరించుక్రూర - భావముఁగని తాఁ
బెనగొన్న దుఃఖవార్నిధిఁ
మునిగియు దేహంబుమరచి - మూర్ఛి లెనపుడున్. 35

**భద్రావతిని చెలిక త్తెలూరడించి యుపచరించుట.**

చ. అదిగనియంగనాజనము - లా సరసీరుహనేత్రిఁగాంచి యీ
ముదితయనంగుబాణముల - మూర్ఛిలెనేగతిఁ జేయనేర్తు మీ
వదనమువాడి మేనగల - వర్ణముమాటి దురంతచింత నా
మదనశరాల కుల్కిపడి - మాటలువేరుగ నాడసాగెడిన్. 36

ఉ. ఈసరసీరుహాక్షి యిపు - డీగతిఁమారుని బాఱిఁజిక్కి యా
యాసముమీఱిమూర్ఛబడి - యక్కటలోకమెఱుంగకుంటచేఁ
మోసముఁగల్గునంచు నొక - ముద్దియబల్కిన వారలెల్ల నా
భాసుర గాత్రిఁగాంచి యొక - పట్టునబల్కిరి యేమిఁదోచకన్. 37



యినమౌని దానిలయ - ధూమినిఁజొచ్చకముందె నీవు నా
కాయజు బాఱికోర్వ ననఁ - గా నికనెట్లన నంతనాత్మలోఁ
యనిచింతనేద్చె నొక - పట్టునగోకిల నాదమొప్పగాఁ
మాయ ముఖారిరాగమున-మానిని రాళ్లుఁగరంగునట్లుగాన్. 38

కాముఁడు వేయసోముఁడును - గాయఁబికంబులుఁగూయఁషట్పద
స్తోమముఁ బ్రోయఁసాగె నికఁ - దోచ దుపాయమునిట్టి వేళ నో
భామిని శీతమారుతుఁడుఁ - బైకొనివీవగ నేమి సేతు నా
కామునివర్యుఁగూర్చు సుగుణాత్మకు లెవ్వరటంచు నేడ్చుచున్. 39

మూర్ఛాక్రాంతయై మరలఁబలుకున్న నక్కాంతా మణింగనుం
గని చెంతనున్న యింతులిట్లనిరి. 40

అతఁడిట కేలవచ్చెఁ గని - యంగనయేటికిమెచ్చెఁ మెచ్చెఁబో
జతఁగొన కేలమానెఁ గదు - సత్యవ్రతుండనిమానె ఁమానెఁ బో
మతిఁధృతి నేలవీడెఁ సుకు - మారియుఁగావున వీడె ఁవీడెఁబో
పతియగు వ్రాతయున్నఁదన-బ్రాప్తముఁదప్పు నెయంచుఁబల్కగన్. 41

ఈలేమమూర్ఛనందెను
యోలలనాయుపచరింప - కుండినయడలన్
బాలిక బ్రతుకన్జాలదు
యాలోచనజేయుఁడనగ - నందొకచెలియున్. 42

విరిపాన్పునమరించి - పరిమళంబులనుంచి
పుప్పొడిఁదానిపైఁ - బోసి నెఱపి
కలువపూలలొకగొన్ని - తలగడగాఁబన్ని
పన్నీరునందంద - పైనఁజల్లి

యగరుజవ్వాది మే - లత్తరాదులఁజేర్చి

చందనంబును యుర - స్థలినిమెత్తి

పచ్చకర్పూరంబుఁ - బన్నీరుగాఁబోసి

కురువేరుసురటిచేఁ - గొంతవీచి

తే.గీ. వేయి శైత్యోపచారముల్ - జేయుచున్న

కాయజుని బారికినిగన్ను - దోయిదెరువ

దెటుల నీబాధమాని యీ - యింతికింక

విరహతాపమువిడునను - తరుణమునను. 43

## సూర్యోదయవర్ణన

చ. సురపతిభార్యయైన శచి - సుందరసింధురమైన బొట్టు శ్రీ

కరమగు పచ్చకర్పురము - కల్పనజేసి మహాముదంబునన్

గురుతుగ నాననంబునను - గుర్చినదోయన దూర్పుకొండపై

నరుదుగనుద్భవించెనట-నందరుఁజూడఁగ వేగుజుక్కయున్. 44

క. ముక్కులతెక్కల నిమురుచు

ప్రక్కలువిదళించి తట్టి - పై మెడలిడియున్

జక్కగలెక్కకు మిక్కిలి

కొక్కొరొకోయనుచుఁగోళ్లుఁ - గూయఁగ సాగెన్. 45

ఉ. దండక మండలంబులును - దత్త్వవిచార ప్రచార గ్రంథముల్

మండితలేడి చర్మములుఁ - మంత్రనిరూపణ మూలమాలలున్

పండితబుద్ధిఁగైకొనుచుఁ - బావనమైన నదీనదంబు లెం

దుందునటంచుఁ స్నానముల-కొయ్యనసాగిరి యోగులందఱున్. 46

క. కమ్మనిక స్తూరిని గుళి

కమ్ములుగా బుగ్గనుంచి - కమలాంగన రే

యిమ్మరచి నిద్రఁగొని యుద

యమ్ముమ్మిన యట్లువెడలె - నళులబ్జములన్. 47

చ. కలకలఁగూసెపక్షులును - కాంతులుమాసెను దీపపంక్తులున్

దెల తెలఁ బాఱెఁ జుక్కలును - దెల్వివహించెను నాల్గుదిక్కులున్

గలువలుమూసెకంజములు - కాంతివహించెడు కాలమాయె నా

పొలమరులెల్ల భూములకుఁ - బోవఁగ సాగిరి యంతలోపలన్. 48

క. కాడులుఁమేడులుఁద్రాడులుఁ

గోడెలుఁ ములుగఱ్ఱ పార - గొనగలఁగొనియున్

వీడుల ఁవిడికాపులుఁజని

బీడులు దున్నకపు ఁబనులుఁ - బెట్టిరివురుసన్. 49

క. ఖరకరుఁడు వచ్చుటనుగని

బరమానందంబునొంది - బహువేడుకగా

సురలు వసంతములాడెడు

తెఱగుననరుణంబుఁ - దూర్పుదెసఁదోఁ చెనొగిన్. 50

చ. గగనరమా ధరించు పత - కంబున రత్నమనంగలోహకుం

ద గణితమైన కాంచనము - నగ్నినిగాచియు నెత్తెనోయనన్

దగి యుదయాద్రియందు విది - తంబుగఁద్మహితుండు భాస్కరుం

డొగిజనియించెఁ సర్వజను - లుత్స వమందుచుఁజూచుచుండఁగన్.

వ. ఇట్లు సూర్యోదయం బైన యనంతరంబున యనంగపరితాపం

బున జగంబెఱుంగ రామిం బడియున్న భద్రావతింగాంచి, నూర

డించి యనుంగుఁజెలులెల్లఁ దదార్తినివారణంబునకై. 52

క. పన్నీటజలకమార్చియు

సన్ననివలిపంపుబట్టు - శాలువమడిగా

నున్నత మొప్పగఁదాలిచి
కన్నెకుఁదిలకంబుఁదిద్ది - కాటుకనిడియున్. 53

క. కురులార్చిజారుముడినిడి
విరిసరు లొకకొన్ని జుట్టి - వేడుకలలరన్
పరిమళములలది నగలిడి
చరణంబులనందెలాది - సవరించితగన్. 54

క. చిగురాకువిల్లు వానికిఁ
బగవాడన వెలయుచుండు - పార్వతిపతి ని
న్నొగి పూజఁజేయ మదినిడి
తగు పూజాద్రవ్యములను - తట్టలనిడియున్. 55

## భద్రావతిని మన్మధార్తి నివారణంబునకై యీశ్వరాలయంబునకుఁ బిల్చుకొనిపోవుట.

క. శివునాలయమున కామెను
ప్రవిమలమగు భక్తి మెఱయ - బహువినయమునన్
గవగూడి మంగళాస్పద
రవములు జదలంటఁ జేర్చి - రమణతమెఱయన్. 56

ఉ. భూసురవర్యు లీశ్వరుని - పూజ యొనర్పఁదెచ్చు కాంచనో
ద్భాసిత రత్నపళ్లెముల - భక్తినిగైకొని మేమునింపుగాఁ
జేసెదు కార్యమేమనిన - జెప్పిరి మీరభిషేకమిప్పు డీ
వాసుకిహారు ధీరు సుర-వంద్యున కర్పణఁ జేయుఁడంచొగిన్. 57

వ. ఇట్లుఁజెప్పిన చెలియలంగాంచి బ్రాహ్మణోత్తము లత్యంత
కౌతూహలాయత్త చిత్తులగుచు. 58



క. క్షీరముఁదధియును ఘృతమధు
నీరాదులఁజేర్చి జ్ఞాన - నిపుణతఁగను నిం
పారగనభిషేకము నా
చారముగనుజేసి రపుడు - శశిధారునకున్. 59

వ. ఆసమయంబున కొందఱు భూదేవోత్తమబృందంబు లానంద
సింధుపునం దోలలాడుచు నత్యంతభక్తి యుక్త ప్రియపూర్వ
మనస్కులగుచు. 60

సీ. పచ్చకప్పురమాది - పరిమళద్రవ్యముల్
శ్రీచందనముతోడఁ - జేర్చి యియ్య
కుందారవిందాది - మందార కుసుమముల్
దెచ్చి బిల్వముతోడ - నిచ్చుచుండఁ
కదళిరసాలముల్ - ఖర్జూరఫలములు
గుడశర్కరలతోడఁ - గూర్చియొసగ
పరతత్వసారాను - భవబ్రాహ్మణోత్తముల్
వేదసూక్తులతోడ - వినుతిఁ జేయ
తే.గీ. పార్వతీదేవి సహితుఁడౌ - భవున కపుడు
ధూపదీపనైవేద్యముల్ - జూపుచుండ
రమ్యమగుషోడ శోపచా - రములతోడ
పూజగావింపగాంచి య - ప్పొలతులంత. 61

చ. కరములు మోడ్చిమ్రొక్కి కర - కంఠుని యాత్మభజించి నిల్చియో
పరమదయాసముద్ర సుర - పాలన యీసతిబాధమాన్పి మా
మొరవినిబ్రోవుమయ్య ముని - ముఖ్యునిగూర్పఁగదయ్య ఇంకనా
మరుశ్రమమాన్పుమయ్య సుకు-మారినిగావఁగదయ్య సమ్మతిన్62

వ. అని యానందహృదయ పూరితనేత్ర బిందుసందోహులగుచు.

చ. హరునిటువేడుచున్నఁ గని - యార్యులు తీర్థమొసంగి సర్వశ్రీ
కరమగు దీవనల్ నిడఁగ - గైకొని వారలయాజ్ఞమీద నా
తరుణికొసంగ మన్మథుని - తాపముఁగొంత శమింపఁగా నమ
స్కరణ మొనర్చి యామె చెలి-కత్తెలుఁదోడ్కొనిపోయిరంతటన్. 64

## భావనాముని పులులఁదోలుకొని హరునికడ కేగుట.

క. అక్కడ నాతాపసవరుఁ
డెక్కుఁడు వ్యాఘ్రములతోడ - నీశ్వరుఁడగు నా
ముక్కంటి సన్నిధికిఁ జని
మ్రొక్కిడి యాపులులఁజూపి - మ్రోలనిలువఁగన్. 65

క. ఒకచర్మమడిగినందుకు
సకలారణ్యములనుండు - సారమెకము లం
తకవైరి ముందునిల్పెను
బ్రకటబలాఢ్యుని నిలింప - పతిగని బొగడన్. 66

ఉ. శంకరుఁడా మహాసుగుణ - శాలి పరాక్రమవిక్రమంబు ని
శ్శంకతగాంచి నీకుసరి - సాటి జగంబునలేరు తాపసే
ణాంకమదీయ వాంఛితము - నంతయుదీఱఁగ వ్యాఘ్రపంక్తి నా
వంకకుఁదెచ్చి నిల్పితివి-వాసవముఖ్యులు మెచ్చునిప్పుడున్. 67

క. ఈపుండరీక చర్మయు
తో పనినాకనుచు నొకటిఁ - దోరపుప్రీతిన్
జూపించి హస్తమూనిన
శాపముఁబోయిన పులి గగన - చరుఁ డొకఁడయ్యెన్. 68



చ. అంతటవాని రూపవిభ - వాతిశయంబునెఱింగి పార్వతీ
కాంతుఁడు వింతనంది యిటుఁ-గాఁదగు కారణమేమటన్న వృ
త్తాంతముఁజెప్పసాగెఁ మును - దాగొను శాపమువంశనామ మా
ద్యంతము దేవదేవయని - ధ్యానమొనర్చుచు నింపుఁగుల్కగన్. 69

ఉ. వాసవవంద్య వింధ్యగిరి - వాటిజరింపుచు నొక్కనాడు ను
ల్లాసమెసంగ నేనతి వి - లాసమెలర్పఁగ నన్నుమించు వా
డీ సురవర్యులందు నొక - డేనియులేడని గర్వసంపదన్
బోసరమెక్కి నిక్కుచును - బోవుచునుండగ నన్నెఱింగి దూ
ర్వాస మహామునీంద్రుడు సు - రప్రముఖుల్గన దిట్టెనిట్టులన్. 70

క. వందిత గంధర్వులలో
సుందర మతిశయము నీకుఁ - జూపించిన నీ
బృందారక వరులందున
క్రిందును మీదెఱుఁగవేమి - కీడుర యనుచున్. 71

ఉ. శాపమొసంగెఁ బెబ్బులుల - సంఘమునందున నీవు నొక్కటై
యేపున సంచరింపుమని - యేనదిఁగాంచి మునీంద్ర నీకు యే
పాపముఁ జేసినాదనని - బ్రార్థనఁజేయుచు మ్రొక్కినిల్వ నా
తాపమెఱింగి యిట్లనుచుఁ-దానువచించె దయాసముద్రుఁడై 72

చ. శివుఁడొక వ్యాఘ్రచర్మమును - ఛింతనజేయఁగ భావనార్యుఁ డీ
భువినుదయాద్రి పర్వతము - పొంతఁజరించెడు నిన్నుఁబట్టి యా
భవుకడ నిల్పదర్శనము - ప్రాప్తమునందిన పూర్వరూప సం
భవమగుఁబొమ్మటంచు ముని-పాలుఁడుఁదాఁజ నెనంతనుండియున్ 73

క. ఆవింధ్యశైలమందున
నావాసము సూర్యపుత్రి - నను నుదయాద్రిన్
జీవింప నిలిపియుండగ
నీ వరముని మిమ్ముఁజూపె - నింపుదలిర్పన్. 74

ఉ. ఏనుగృతార్థుఁడైతి నిక - నేగెద నాజ్ఞయొసంగి జ్ఞాన స
న్మానితఁబంపు పూర్వజన - నంబున జేసిన గల్మషంబులో
దీనశరణ్యబాసె భవ - దీయకృపాతిశయంబు నింత యం
చేను నుతింపఁజాల పర - మేశ్వర శ్రీరజతాచలాధిపా. 75

చ. రవిశశివహ్నిలోచన సు - రప్రముఖార్చిత పాదపద్మ సం
భవనుతపాత్రభక్త జన - పాలిత వేదవినోదయోగి రా
ద్ధవయనిమ్రొక్కివేడి నియ - తంబున నీశ్వరునాజ్ఞఁబోయి తాఁ
భవనమునందుఁ జేరె నిట-పావన మౌనివరేణ్యుఁడంతటన్. 76

వ. ఆపుండరీకంబులోనున్న తేజంబు గంధర్వాకృతిం జనిన యనంత
రంబున. 77

క. అచ్చట నాశార్దూలముఁ
జచ్చిశవంబైన దాని - చర్మముఁగొని యా
పచ్చవిలుకాని వైరికి
నిచ్చుట కాపాకసేను - నేర్పుఱుపంగన్. 78

క. ఆపులిచర్మము సర్వము
రూపముఁజెడకుండఁదీసి - రూఢిగశుచియున్
దీపింపనాసఁగఁ గైకొని
యూపరమేశ్వరుఁడుఁదాల్చె - నానందమునన్. 79



క. కనుగొని మునికులచంద్రుఁడు
మనసిజవైరిని నుతించి - మానసమలరన్
వినయమున హస్తవనజము
లనుహొందగ మోడ్చిమ్రొక్కి - యవుడిట్లనియెన్. 80

చ. తమకరుణాకటాక్షమున - దైత్యుని యుద్ధమునందుఁగూల్చి శ్రీ
విమలసురేశ వంద్యరణ - వీరుఁడనందగు కీర్తి ఁగాంచి నీ
మమునను పుండరీకముల - మందలుఁ దోలుకవచ్చి నీకు చ
ర్మమునిడి చే గృతార్థతను-మాన్యతఁబొందితినన్న నావుడున్. 81

చ. మునిఁగని ఈశ్వరుండుఁ గడు - మూర్ఖపుదైత్యునిబోరఁగూల్చి
ఘనయశమెల్ల లోకములఁ - గ్రాలగఁజేసితి వంతెజాలు నా
చెనటి నసింపసంతసముఁ - జెందితి మండఱమింక జ్ఞాన శో
భనపరమోపకార గుణ - భద్రుఁడ వీవనిబల్కె నంతటన్. 82

క. గిరిపుత్ర యామునీంద్రుని
బరికించి మనంబునందు - బహుముద మొదవన్
వర హైమదంత నామాం
తరమిడ శివుఁదది యెఱింగి-దపసికిననియెన్. 83

ఉ. నీదుయభీష్టమేమి యిక - నిర్మలమానస దెల్పుమన్న నా
వేదవినోదు పాదముల - వేడుకనాత్మఁభజించి మౌని యా
మీదవచించె నీకొఱకు - మిక్కిలిశ్రద్ధవహించి వ్యాఘ్రుసం
పాదనఁగోరి యా వుదయ - పర్వతసీమకుఁబోయి నిల్వగాన్. 84

క. ఇనసుతభ ద్రావతియను
వనరుహదళనేత్రి నన్ను - వరియింపను గో

రిన నీశ్వరాజ్ఞయగునెడఁ
గొని యెదనని వ్యాఘ్రగుములఁ - గొనివచ్చితిటన్.

క. ఆముదితమోహవశమున 85
కాముని వేదనకుఁ గవయఁ - గరమూనిన నో
స్వామి తనయానబల్కితి
భామనుబెండ్లాడు సత్య - పథవచనముగన్.

వ. ఇదిమదీయ హృదయవాంఛితంబని యెఱింగించి. 86

ఉ. తానుతదీయవ్యాఘ్ర సము - దాయము లెవ్విధిఁ జేయదన్న నా 87
సూనశరారి సత్కరుణఁ - జూచి ముదంబలరార నొక్కటిన్
మౌనివతంస వాహముగ - మానకఁబూనుము వీనినెల్ల నీ
వా నవకాననాంతరము-లందున నిల్పుమటన్న నావుడున్. 88

క. మునుసృష్టిఁజేసియుండిన
ఘనుఁడగు నాపాకసేనుఁ - గనుఁగొని శివునా
జ్ఞనుబూని వింధ్యపర్వత
మున నిల్పుమటన్నవాడు - ముదమునజనితాన్. 89

క. పులులకుఁ గాపరియగుచును
యలమునికులచంద్రు నాజ్ఞ - నౌదలనిడి వి
చ్చలవిడి జరింపుచుండెను
కలకాలము నచటసౌఖ్య - కరమొదవుగతిన్. 90

క. అంతటనీశ్వరుఁడా ముని
కాంతునికా సూర్యసుతను - కామినిగను గా
వింతురని పార్వతికి నా
దృంతము వినుపించెఁదెలిసి - యాశ్చర్యపడన్. 91



## భద్రావతీదేవి చెలికత్తెలు ఈశ్వరుని కడకేగుట.

క. అటనుదయాచలమున నా
గటిలాలకఁ బనుపమాని - కుంజరుకొలకా
నిటలాక్షుఁగాంచిమ్రొక్కుచు
వటుతరముగనిల్చి చెలులుఁ - బల్కిరి దెలియన్. 92

క. ఉదయాచలప్రాంతము మా
సదనంబా సూర్యపుత్రి - సఖులముమే మిం
పొదవఁగ రాగతమును విను
మదిసంశయమెల్ల వీడి - మావచనములన్. 93

ఉ. ఈముని వ్యాఘ్రరాజముల - నెందునుగానగరామి వేడ్క మా
భామినియున్న నా వుదయ - పర్వతసీమను జొచ్చి తాను త
ద్భూమిని పుండరీకములు - ప్రోవుగనుంట నెఱింగికోరి యెం
తోముదమంది వాటి నిటఁ - దోడ్కొని రాతలఁపూన నాయెడన్. 94

క. మాభద్రావతి యీముని
శోభనలావణ్య విభవ - సూనృత సుగుణో
త్ప్రాభవమెల్లను గనుఁగొని
దాభర్తగఁ గూడవేడఁ - దయనిడి యితడున్. 95

ఉ. నమ్మివరింపవేడు సుగు - ణమ్ములప్రోవగు నామెమెచ్చి తాఁ
సమ్మతిఁబెండ్లియాడు నటు - సత్యమొనర్చి యనేకవ్యాఘ్ర రా
జమ్ములతోడవచ్చి తమ - సన్నిధిఁజేరె నితండురామి యా
కొమ్మయనంగు బాణముల-కుం భరియింపమిఁబంపె మమ్మిటన్. 96

క. మనలోకమే యెఱుంగకఁ
దనలోకములోన నాత్మ - తత్తరమున నీ
మునిరాకపోకలే బ
ల్కను మదనజ్వరముచేత - కోమలియెపుడున్. 97

క. కనివినినవారు యోగం
బున భూతభవిష్య దర్ధ - పూర్ణాను భవం
బునుగలుగు భవాదృశులకు
ననుభవమగుగాకఁ దెలుప - నన్యులవశమే. 98

క. ఆముగుద మదన జ్వరమున
నీమునిపై మానసంబు - నిడియేమియు ని
త్యామోదకృత్యములు గన
రామిని మైమఱచిబిలచి - రాబంపెనిటన్. 99

క. అంబుజలోచన మధురా
న్నంబైనను నీరమైన - నాలుకపైవే
యంబూనదాయె నికఁ బ్రా
ణంబెట్టుల నుండుననుచు - నాతులుబలుకన్. 100

క. భర్గుండది విని సురముని
వర్గంబులుఁజూడ నర్కు - వాంఛింప నభో
మార్గంబునుండి రయమున
స్వర్గాధిపుఁడాది దేవ - సంఘముఁగనఁగన్. 101

క. వచ్చిగిరీశ్వరు సన్నిధిఁ
జొచ్చి సమస్కృతు లొనర్చి - స్తుతియింపుచు నా



సచ్చరితుఁడేమి కార్యము
మచ్చిక నెఱిగింపుడని యు - మాపతినడుగన్. 102

ఈశ్వరుండా సూర్యునవలోకించి. 103

కులమును శీలమున్ గుణముఁ - కోమలవిద్యధనంబు భూతవ
త్సలతయుఁ శాంతమున్ బరమ - ధర్మముఁ సత్యముఁకీర్తి నైష్ఠికా
దులుఁగల బాంధవంబుఁ గడు - దుర్లభమబ్బుటఁగాన నేడు నా
కలిమిలభించు నీకు నటుఁ - గావున దెల్పెద నాలకింపుమా. 104

క. ఈభావనార్షివరునకు
మీభద్రావతిని గూర్ప - మేమందరము
న్నోభాస్కర దలచితి మిక
నీభావంబేమటంచు - నిటలాక్షుఁడనన్. 105

క. వనజాప్తుఁ డప్పుడిట్లని
వినిపించెను మీరుగోరు - విధమునకేనున్
పనియేమి మారుఁబల్కఁగ
దినశుద్ధియొనర్చి నాకుఁ - దెల్పినయెడలన్. 106

క. దేవేశ పెండ్లిఁ జేయఁగ
నా వరయుదయాద్రి దగును - యానందమునన్
రావలయుమీరు నేనటఁ
గావలసిన పనులుఁజేయఁ - గాఁ జనుదుననన్. 107

క. వినిహరిహరబ్రహ్మాదులు
మునులును దేవేంద్రవిబుధ - ముఖ్యులును మృకం
దుని సూనునడిగి లగ్నం
బనువందగఁజూచి - రపుడు నాహ్లాదమునన్. 108

ఉ. ఫాల్గుణశుద్ధపంచమిని - భార్గవవాసరమందు రేవతిన్
గల్గెడు మిత్రతారయును - గ్రాలెడు నావృషలగ్నమందు నే
జిల్గులులేవు జేయుమన - జిత్తమునుగల ప్రేమనెల్లరన్.
నాల్గుదినంబులుండ దిన - నాధుఁడు రమ్మనిబిల్వ నావుడున్. 109

క. కుందనపుపళ్లెరంబున
చందనతాంబూల కుసుమ - జవ్వాదుల నిం
పొందగ బసుపును కుంకుమ
యుం దగనిడి లగ్నలేఖ - నుంచి సురాదుల్. 110

ఉ. భానుని కియ్యఁ గైకొని స - భక్తినుతించి సమస్త దేవ స
న్మానము లందితాఁగనిన - మానవతీమణిబంపియున్న నా
చానలవెంటఁబిల్చుకొని - చయ్యన నాయుదయాద్రిఁజొచ్చి తాఁ
బూనినప్రేమపూర్వ ఫల - పుణ్యమటంచుఁ దలంచె నెమ్మదిన్. 111

తే.గీ. అంత నాభావనామౌని - యభవుఁడాది
సురలవీడ్కొని గనకాద్రి - పురముఁజేరె
నుదయగిరియందు మార్తాండు - దుదిత సంత
సంబుఁ దనమానసంబున - సందడింప. 112

క. తనసుత భద్రావతిఁగని
మునుజేసిన నీదుపుణ్య - మున నామునినిన్
గని గూడఁ గోరినందుకు
నొనగూడెనుపెండ్లి యుత్త - మోత్త మగతిగన్. 113

చ. కనుమిదె లేఖ లగ్నమును - గాంచుము నింక సమస్త బంధు వా
హినిపరివార స్నేహిత మ - హీసురయక్ష సురాప్సరాదులన్



వనముననున్న యట్టి ముని - వర్యుల కెల్లను వ్రాసివేగ నీ
దినమునబంపునట్లు నతి - ధీరులనే నికఁగూర్పఁబోయెదన్. 114

క. నినుగనిన పుణ్యవశమున
పునరోద్భవ రహితుఁడైన - బుణ్యాత్మకునిన్
గొనగంటినల్లునిగ నా
కునుగల ఫలమెఱుఁగ బ్రహ్మ - కును వశమగునే. 115

క. నీచింత దీరెనికఁదగు
యోచనగావించి మంచి - యుల్లాసముతో
నీచెలులకెల్లఁ బహుమతి
వాచస్థితి నొసఁగి కీర్తి - వడయు మటంచున్. 116

క. జనిసూర్యుఁ డఖిలవస్తువు
లనువందగఁజేర్చి నిర్జ - రాలయముల శో
భనమొప్పఁజేసి గృహముల
పనివడి శృంగారమైన - బనుల సమర్చెన్. 117

**సూర్యుండు తనపట్టణ మలంకరించుట.**

సీ. హరిహరబ్రహ్మాదు - లానందముగనుండ
సౌధంబు లొకకొన్ని - జక్కఁజేసి
దేవేంద్రుఁడాదిగా - దిక్పాలకులునుండ
భవనంబు లొకకొన్ని - బాగుఁజేసి
గరుడోరగాదికి - న్నర సమూహములుండ
గురుగృహంబులఁ గొన్ని - మెఱయఁజేసి
సప్త మహాఋషి - సంఘంబులటనుండ
విడుదు లలంకృతుల్ - బొడమఁజేసి

తే.గీ. రంభమేనక మొదలగు - రమణులుండ
చిత్రమగుమందిరముల భా - సిల్లఁజేసి
యఖిలదేవ సమూహంబు - లమరియుండ
నెలవు లొకకొన్ని వేడుక - లలరఁజేసి. 118

క. ఆ పెండ్లికొడుకు దిగుటకుఁ
జూపులకానంద మొదవు - సుందరగృహముల్
రూపింప నేరుపలఁచెను
బ్రాపగు బ్రహరీలతోడఁ - బహుభద్రముగన్. 119

క. శ్రీయుతమైన గొటాయిని
వేయించెను బహువిశాల - వీధులు నమరన్
బోయెడివారికి సంకట
మేయెడ లేకుండునట్టు - లింపువహింపన్. 120

క. పరిణయవేదికనతి సుం
దరమగుసోపాన మార్గ - తతులిముడుగతిన్
బరికింపమధ్యతలమున
నిరవుగనిమిడించె నచట - నెనలేనిగతిన్. 121

క. చుట్టును జిత్తరువులుఁగల
బట్టలపరదాల రీతి - బహువేదుకలున్
బుట్టగఁగట్టించెను నే
తట్టులఁ జనవలయుననిన - దారులు నమరన్. 122

క. పచ్చనిబందిళ్లను బహు
రచ్చలు వేదికలు నిజ వి - రాజిత గృహముల్



వచ్చెడువారికి మోదము
హెచ్చుగు చిత్రములఁ గొన్ని - యేర్పఱచెఁదగన్. 123

సీ. వరుసకాంతుల బహు - వర్ణపుదీపముల్
కోటిభానులగుంపుఁ - గూర్చుచుండఁ
గనకపుచట్టముల్ - గలనిలు టద్దముల్
బ్రహ్మాండమును గాను - పఱచుచుండఁ
యంత్రపుఁ బంకాల - యవతరించెడుమేలు
శీతవాతము హాయిఁ - జేయుచుండఁ
వాలుఁ దప్పక వ్రేలు - మేలైన రసగుండ్లు
తారలవిధము నం - దనరుచుండఁడ

తే.గీ. పుష్పములఁ జల్లగానుంచు - బొమ్మగుములు
బ్రతికియుండెడు గంధర్వ - పడతులనగ
జాలరకుఁ గట్టినట్టి పూ - సల సరాలు
మేలు ఖద్యోతస్తోమమై - మెఱయుచుండఁడ. 124

వ. ఇవ్విధంబునంగ్రై జేసి యనంతరంబున. 125

క. తురగంబులు నరదంబులుఁ
గరులును యందోళికములుఁ - గాంచనమయ శ్రీ
కరమైన శకటపంక్తులు
వరుసగనమరించె నెల్ల - వారలురాగన్. 126

క. శాకంబులుఁ బహువిధముల
పాకంబులుఁ భక్ష్యభోజ్య - ఫలహారములున్
నాకనివాసులకొలకు న
నేకంబు లమర్చెడిండ్లు - నిర్మించి రొగిన్. 127

క. ఇటుపరిణయమున కనువగు
నటు సామాగ్రులను జేర్చి - యాయుదయాద్రిన్
భటనటకవిగాయక జన
పటలము రాcజేయ నపుడు - బహుముదమొదవన్. 128

ఉ. ఆవనజాప్త కల్పిత మ - హాలయమందున బెండ్లివారు నెం
తోవిభవంబు లొప్పసుద - తుల్ గడు మోదముమీఱ వారికై
త్రోవలుcజూచుచుండ విబు - ధుల్ మతికొందఱుమౌనివర్యులున్
భావజవైరి శ్రీహరియు - పద్మభవాదులు దివ్యయానులై. 129

వ. ఆభావనా మునీంద్రుండుండు కనకాద్రిపట్టణంబుcజేరి యమర లోక
వైభవంబు లతిశయిల్లు వేడుకలుం గావించి యనంతరంబున రాదగు
బంధుబృందంబుల రావించిన. 130

క. మండితజ్ఞాన విశాలమృ
కండుడు తనభార్య మౌని - కాంతలు నా మా
ర్కండేయుcడాది మునికుల
పండిత గుణవృద్ధులెల్ల - బహుసంప్రీతిన్. 131

క. ఆభావనామునీంద్రుని
శోభితపరిపూర్ణ విభవ - సుందరునిగ స
త్ప్రాభవమొప్ప నమర్చియు
నీభువిcగల విప్రవరు ల - నేకులు గుములై. 132

**దేవతలు భావనామునిని యుదయాచలంబునకుc బిల్చుకొనిపోవుట.**

క. బలసినపులి వాహనమున
వలరాజునుబోలు మౌని - వల్లభులిడి రా
గలవారు తురగరథ గజ
ములపై మునుముందు నడువ - మోదం బొదవన్. 133



సీ. గరుడవాహనమెక్కి - సిరితోడ మురవైరి
నందీశుపై నుమా - నాయకుండుc
హంసపై శ్రీశార - దాంబతోc బరమేష్ఠి
కరినెక్కి శచితోడ - సురవిభుండుc
కొక్కువాహనముపై - నెక్కి విఘ్నేశుండు
శిఖినెక్కి యద్దేవ - సేన విభుcడు
గగనయానము లెక్కి - యొగిదేవబృందంబు
నరవాహనంబెక్కి - హరసఖుండు

తే.గీ. ఆదిcగాగలపెండ్లి వా - రపుడు నడువ
నప్సరసులెల్ల మునుముందు - నాడుచుండ
దేవ దుందుభిరవములు - దివినిమ్రోయ
వెడలి యుదయాద్రిcజేరిరి - వేడ్కనంత. 134

క. అదిగని సూర్యుం డప్పుడు
ముదమునcజెల రేగి దేవ - ముఖ్యుల నెల్లన్
సదనంబులందుc జేర్పను
పదcపడితగు వారిcబంపc - బహువేడుకలన్. 135

ఉ. వారలువేడ్క మీఱ పరి - వారముcగొల్వగ సర్వవాద్యముల్
భోరునమ్రోయc బంధు జన - పుణ్యులతో నెదురేగి ప్రీతినిన్
గారవమొప్పc దోడుకొని - గ్రక్కునమోదము నుప్పతిల్ల నిం
పారగవచ్చి సౌధముల - యందునcజేర్చిరి యెల్లవారలన్. 136

క. అంతటc బెండ్లికుమారుని
యంతఃపురమందు నిల్పి - యమరాదులు వా

రెంతో ప్రియమున నచ్చట
సంతోషముఁ గాగనుండు - సమయములోనన్.

క. తగుమృష్టాన్నంబుల నిడి 137
యగరును పన్నీరు పునుగు - నత్తరులను మే
లగు చందనతాంబూలము
లొగివచ్చిన వారికెల్ల - నొసగియు పిదపన్.

క. నలుగు వధూవరులకు నిడి 138
జలకములాడించి కురులు - సవరించియు జి
ల్గుల సరిగశాలువపుడాఁ
జెలియకు ధరియింపఁజేయ - శ్రీకరమమరన్. 139

వ. చేడియలా భద్రావతీదేవికి వేడుకలుఁ జేయం దలంచి 140

క. కమ్మలు జుమికీలాదిగ
సొమ్ములుధరియించి రత్న - శోభిత మణిహా
రమ్ములు కంఠమ్మున నిడి
కమ్మని కస్తూరి చుక్క - గా దిద్దితగన్. 141

క. జడసాదు నాగరంబును
కడియంబులు నుంగరములు - కటిమేఖిలయున్
పదతికి కుసుమములాదిగ
కడువేడ్కఁధరించి కంచు - కముఁ దొడిగిరాగిన్. 142

క. నారీమణి కీవిధి శృం
గారం బొనరించుచుండఁ - గనుఁగొని సురలిం
పారగ పెండ్లికుమారుని
జేరి యలంకార మిట్లుఁ - జేసిరి వరుసన్. 143



మ. కవచకిరీట రత్నకట - కంబులు మౌక్తికహార పంక్తి యున్
నవమణి భూషణావళుల - నాణ్యముగానుధరించి జిల్లు శా
లువయును బట్టుపుట్టములు - లోలతమీఱఁగ మేనగట్టి గా
రవముగ బొట్టుఁబెట్టి మక - రధ్వజుభాతి నమర్చియుంచగన్. 144

క. పౌరోహితమునకా బృం
దారక గురువర్యుఁడమరి - తద్దయు లగ్నం
బారసి రావించిన శృం
గారముగను సర్వదేవ - గణములుఁ గనగన్. 145

క. మారాకారత నతి వ
య్యారంబున వచ్చినిల్చె - నద్భుతగతి నా
చారుని యాజ్ఞనుగైకొని
వారందఱుఁజూడ మౌని - వర్యుం డంతన్. 146

ఉ. తారలమధ్యనుండు హిమ - ధామునిపోలిక సర్వమౌని బృం
దారకులందు నీసుగుణ - ధాముఁడు నొప్పెడు నెందునైన నీ
వీరునిబోలువారు పృథి - వీస్థలిలేరని సభ్యులెల్ల వి
స్తారముగానుతింప వని - తల్ గడువేడుకలారఁగొల్వగన్. 147

సీ. అతిసుందరముగ శే - షాహియోయనవేణి
వెనుకభాగమునందు - గునిసియాడ
రతిరాజుమామయో - రాహువుచే వీడి
వెలుగుభాతినిమోముఁ - దళుకులీన
గర్వోన్నతినిమహా - గహనసీమలనుండి
వెడలెడుగజరాజు - నడకఁజూప

కులగిరులొండొండు - చెలిమిఁజేసెడుమాడ్కిఁ
గంభీరకుచములుఁ - గానుపింప

తే.గీ. వారచూపులసభ్యులఁ - బాఱఁజూచి
సిగ్గుతల కెక్కనోయన - శిరమువంచి
చెలువుమీఱఁగ పరిణయ - సీమఁజొచ్చు
భానుసుతగాంచిసభ్యులు - బల్కిరిట్లు. 148

ఉ. చిల్కలకొల్కిమన్మథుని - చేవిరిముల్కి వయారినారి మే
ల్బల్కులరామచిల్క బహు - పావనమర్త్యపు మొల్కజూడగా
కుల్కుమిఠారిమోహముల - కుం దగుకుందనభేరియార యీ
తళ్కులనేరికైన గల - దాయనియెన్నుచునుండు నంతలోన్. 149

క. వేదోచిత మంత్రంబుల
నాదిమహామునులుస్వస్తి - యనిదీవనలున్
యాదేవమధ్యమున బ్ర
హ్మాదులుఁగొనియాడనిచ్చి - రాసమయమునన్. 150

క. తాతలునవ్వలు నతి సం
ప్రీతినితమతండ్రులాది - పెద్దలుదేవ
వ్రాతములాజ్ఞనుబెండిలి
కూతునిమునివరునినచటఁ - గూర్చొననిడగన్. 151

## భద్రావతీ వివాహము.

ఉ. భానుఁడుఁజాయఁగూడి కడు - భక్తినివచ్చియుపెండ్లి పీఠమున్
బూనికతోడఁజేరి ముని - పుంగవుపూజయొనర్చికన్య కా



దానమునాదిభూషణ వి - తానములప్పుడు దేవసంఘముల్
మానసమందునుబ్బి పర - మంబగు నద్భుతమందుచుండగన్. 152

క. కనకపుకలశముతో నల
వనజాప్తునిభార్యహస్త - వనజంబుల నా
వననిధిజలమును విడువగ
తనయనుముని వరునకపుడు - దత్తంబొసఁగెన్. 153

వ. అట్టిసమయంబున 154

క. భువిదేవ వాద్యరవములు
దివిబగులఁగ మ్రోయభూమి - దేవులువరుసన్
కవఁగూడి వేదసూక్తులఁ
బ్రవిమలమగు సేసవారి - పైఁజల్లునెడన్. 155

క. సప్తమహాఋషిభార్యలు
గుప్తంబుగనిల్చి పెండ్లి - కూతురుతోడన్
నాప్తులవలెనుండగ మణి
దీప్తులుమిఱుమిట్లు నాల్గు - దిశలనువెలుఁగన్.
156

క. దేవతలుఁబొగడవారల
వైవాహికకాలమంధు - వారిజభవుఁడున్
పావనియగునావాణీ
దేవియు తెరబట్టివారి - దీవించునెడన్. 157

క. సిరి జ్యోతిఁజూపుచుండగ
గిరిసుత నందిచ్చెతాళి - గీష్పతివారిన్

సరిసమత నెదురునిల్వఁగ
సురవరులును స్వస్తివేద - సూక్తులఁజదువన్. 158

క. ధాత్రీసురవరులును నుత
పాత్రులునిగమాదిమంత్ర - పఠనముసలుపన్
మైత్రినియామెకు మంగళ
సూత్రంబునుగట్టెమౌని - శుభలగ్నమునన్. 159

క. ఆమీదట హెూమంబును
భూమీసురవరులు జేసి - పూజలునిడగన్
క్షేమముగసేసలందఱు
నీమంబున శిరములందు - నిల్పిరిప్రీతిన్. 160

క. ధనధాన్య పశుసమూహము
ఘనరథమత్తేభతురఁగ - కాంచనమణి శో
భనవస్త్రభూషణాదులు
వనజోద్భవుఁడాది దేవ - వర్గములొసఁగన్. 161

ఉ. చేయగఁగల్గు సాంగముల - చేఁ గడుఁబ్రీతినియావివాహమున్
న్యాయవిధానసారముగ - నైదుదినంబులొనర్చిపిమ్మటన్
తోయజమిత్రుఁడార్యులను - దోరపుబ్రీతి సమస్త దేవ సు
శ్రేయులపాదపూజలను - జేయవధూవరలన్విధించియున్. 162

ఉ. మీకరుణాకటాక్షమున - మిక్కిలిగౌరవమొప్పఁబెండ్లి సు
శ్లోకతఁజేసినారుసుర - లోకనివాస విలాసులార ము
ల్లోకములందునన్ను ఘను - లుంగొనియాడు యశంబుగూ రె మీ
రాకమదీయపుణ్యమని - రంజిలువాడ నిరంతరంబిటన్. 163



క. గావుననాదుసపర్యలు
వేవేలనియెంచిజేయు - వినుతోక్తులు మీ
భావంబునందుతృప్తిన్
గావింపుడునందనములుఁ - గావింతునికన్. 164

ఉ. మేమిదువస్త్రమాల్యము ల - మేయగుణాఢ్యులు నాది దేవతా
స్తోమములైనమీఱు పరి - శుద్ధమనంబలరాఁదాల్చి స
త్ప్రేమవహించి నానుతులు - పెక్కులుఁగైకొని గౌరవంబుగన్
శ్రీమదనంతిసౌఖ్యములఁ - జేకురఁజేయఁభజించి మ్రొక్కెదన్. 165

క. మాకుఁగలశక్తి కొలదిని
జేకొనిపదివేలుఁగాగఁ - జిత్తములోనన్
నాక నివాసులుగృపనిడి
శ్రీకరమొనరింపనుతులుఁ - జేయుదుననగన్. 166

క. సంతోషహృదయమున వా
రంతయుపరితృప్తి నంది - యర్కునిగని న
త్యంతసపర్యలసంతస
స్వాంతులఁ జేయుట యెమాకుఁజాలునటంచున్. 167

క. మనములు నానందాంబుధి
మునుగుచుమీరిడినదెల్ల - ముఖ్యముగను గై
కొనినారమింక నీదగు
తనయను మునివర్యు ననుపఁ - దడవేమియనన్. 168

ఉ. వారిజమిత్రుఁడావిబుధ - వర్యులపల్కులనాలకించి మీ
కోరినయట్లుఁజేయుదని - కూరిమిమీఱగఁకూతునప్పుడున్

జేరగఁజీరి బుద్ధి దగ - ఁజెప్పుచు నంకమునందుఁజేర్చి యా
చారవిచారన్యాయముల - సర్వమెఱుంగగఁజేసియిట్లనెన్. 169

క. తల్లియుఁదండ్రియుఁగురువును
నల్లలితానందమొసగు - స్వామియుజగతిన్
వల్లభుఁడుగాక వేరుగ
నుల్లంబునదలప పాప - మొదవునుసతికిన్. 170

చ. వ్రతములుఁదానధర్మములుఁ - వల్లభునాజ్ఞయొనర్చు చున్మహా
మతి పతిభక్తి నుంచి తన - మాటలునాగమమట్లు నెంచి యే
యతిథుల నైనదైవమటు - లాదరణంబొనరించి జ్ఞాన మా
నితులగు నత్తమామలకు - నేర్పున సేవలుఁ జేయఁగాదగున్. 171

ఉ. యోచనయందుమంత్రి యటు - లూడిగ మందున దాసియట్లు మే
ల్చూచుటయందుమాతయటు - సుందరమందునలక్ష్మియట్లు వే
దోచితయోర్పునుర్వి యటు - లొప్పగుక్రీడలరంభయట్లు నీ
యాచరణంబునుత్తమ కు - లాంగనకుండగఁజెల్లునిమ్మహిన్. 172

క. అనినీతిఁగఱపి యావిధ
మునవాముునివర్యుతోడ - ముద్దియననుపన్
గను దేవబృందములతోఁ
జనునప్పుడువారికమిత - సంభ్రమమొదవన్. 173

క. కరితురగాందోళికములు
నరదంబులుఁరత్న భూష - ణాదులు కాశీ
సరిగంచుటంబరాదులు
పరిచారులనొసగెదేవ - పతిఁగొనియాడన్. 174



క. సంతతసౌఖ్యములొసగు శ
మతంకమణులాది - మంచిమర్యాదలు శ్రీ
మంతులగుకూతు రల్లున
కెంతోసంప్రీతినిచ్చి - యినుఁడదిగాకన్. 175

క. రమణతఁబెండ్లికివచ్చిన
యమరుల యోగ్యానుసార - మగుబహుమఁతులన్
క్రమమొప్పనిచ్చిముదమున
కమలాప్తుఁడుతృప్తిఁజేసి - కడువేడుకతోన్. 176

క. కనకపుపల్లకిపై తన
తనయయుశార్దూలమెక్కి - తనయల్లుండున్
జనుదేరవైభవంబున
మునులాదిసమస్త దేవ - ముఖ్యులునడున్. 177

**భావనాభద్రావతులు దేవతలతో కనకాద్రిపురంబునకేగుట.**

చ. గరుడునిపైననెక్కి హరి - గౌరివిభుండును నందినెక్కి సుం
దరమగుహంసనెక్కి విధి - ధావళదంతిని యింద్రుఁడెక్కి స
త్తురఁగమదేభ యానముల - తో మఱిఁగొందఱు వెంటనంటి రా
ధరణి సురాంగనామణులు - దారతదీవన నేసలియ్యగన్. 178

సీ. ఛత్రంబు లొకవేయి - సంఖ్యఁబట్టుచునుండఁ
వింజామరల్ భటు - లీవుచుండ
నాలవట్టము లొక - చాలుఁబట్టుచునుండఁ
ధ్వజపతాకులు వెంట - దరలుచుండ
శరచాపకులు బరా - బరులుఁ జేయుచునుండఁ
ఖడ్గధారులు ముందుఁ - గదలుచుండ

బౌరాంగనలుతోడఁ - బయలుదేరుచునుండఁ
విప్రులెల్లరును దీ - వించుచుండ

గీ. పణవ భాంకారఝాంకార - పటహభేరి
శబ్దమంబరమును బ్రతి - సలుపుచుండఁ
సరససంగీతగాన ప్ర - సంగులైన
యప్సరాంగనలును బాడి - యాడుచుండఁ.

క. శ్రేయమెలర్పఁగ నపుడా 179
తోయజమిత్రుండు భార్య - తోడన్ జనుచు
న్నాయమను యల్లునిపిరి
శ్రీయుత దీవనలొసంగి - చిరతరప్రీతిన్.

180

ఉ. అందఱు నిట్టివైభవము - లందుచు నావుదయాద్రిదాటి యా
నందపయోధిదేలి సుర - నాయకులాముని వర్యుమెచ్చుచున్
సుందరభానుపుత్రికను - సొంపుగఁదోడ్కొనివచ్చి దేవతా
దుందుభులెల్లఁ బ్రోయపరి - తోషముతో కనకాద్రిఁ జేర్పగన్. 181

వ. ఆపురవరంబునందుండు పౌరజనంబులు భద్రావతీ భావనా మౌనులం
గనుంగొని యత్యంతానందాబ్ధియం దోలలాడుచు, 182

చ. కనక పుసౌధసీమలను - గల్గు విమానములందుఁజేరి యా
మనసిజుపత్నిఁబోలు సుకు - మారవిలాస సురూపగణ్య శో
భనయుతులైన యంగనలు - పావనమౌనినిగాంచి వారు వా
రనుకొని రిట్లుదేవతల - యందున నింద్రునిబోలి యుండగన్. 183

చ. అలరుల విల్తుఁడోయనగ - నందఱు దిగ్భ్రమమందయోగ సి
ర్మలమగుమానసంబు ముని - మాన్యులుఁ గన్గొనిమెచ్చుచుండ బె



ఋలితురఁగంబుఁగాగఁ గొని పుణ్యులతో నపరూపదర్శనం
బలవడవచ్చు బ్రహ్మకుల - పావనుఁడా మునిజూడు మంగనా. 184

వ. అని మఱియొక సుందరీమణి యిట్లనియె. 185

చ. బిరుదులు సర్వదేవతలుఁ - బ్రీతిని నమ్మునికిచ్చినప్పుడా
పురహరుఁడిచ్చినట్టి ఘన - పూజ్యపుటందలమెక్కి నెచ్చెలుల్
వరుసగఁ గొల్వ రూపవిభ - వం బలరారగవచ్చు చున్న భా
స్కరసుత భద్రఁజూడు మిదె - కామిని మన్మథ మోహనా కృతిన్. 186

వ. అని జూపుచున్న నందొక్క మానినీమణి మఱియునిట్లనియె. 187

ఉ. ఈమునిగాదె బ్రహ్మకుద - యించి మహామునియజ్ఞకీలలన్
సోముఁడుఁబోలెబుట్టి మధు - సూదనునాభిసరోజతంతులన్
ప్రేమమెలర్పవస్త్రములఁ - బెక్కువిధంబులసృష్టిఁ జేసి మ
ర్త్యామరకోటిమానముల - నాదటఁగాచిన బుణ్యుఁడోసఖీ. 188

వ. అనుచు నందొక్కయంగనామణి మఱియునిట్లనియె. 189

ఉ. నారదమౌనివల్ల ముని - నాథునిరూప విలాసవైభవా
చారములన్నెఱింగి తన - సమ్మతితండ్రియనుజ్ఞమీద శృం
గారరమాకుమారు సరి - గన్పడునీతనిబెండ్లియాడి బృం
దారకకోటితోడఁజను - తన్వినిజూడు కురంగలోచనా. 190

వ. అనిపలుకుచున్న యామెను గనుంగొని యొకపద్మవిలోచన
యిట్లనియె. 191

చ. సురవరులాదిమౌనులకు - సొంపగు వల్వలొసంగివారిచేఁ
బిరుదులనందిశస్త్రములు - పెక్కులుఁగైకొని క్రూర కాళువా

మరుని వధించిదిగ్విజయ - శూరతఁజూపుచువ్యాఘ్రచర్మమున్
హరునకొసంగినట్టి సుగు - ణాఢ్యునిఁగన్గాను మంగనామణీ. 192

వ. అనియొకరికొకరు వారిరూపు రేఖావిలాస విభ్రమాతియంబు లంగొనియాడుచుండు సమయంబున.

క. శ్రీవిలసిత దంపతులను 193
పావనమైనట్టివారి - భవనంబున నా
దేవతలిడి శుభదీవన
గావించిస్వగేహములకు - కదువడిఁజనగన్.

చ. తదుపరియజ్ఞసంభవుఁడు - తానుసురాదుల యాజ్ఞమీద శ్రీ 194
లొదవుసమస్త సౌఖ్యముల - నొప్పెడియాకనకాద్రియందు నా
మదనవిరోధినాత్మనిడి - మానితజ్ఞాన నిధానయైన యా
ముదితనుగూడిసల్పె నతి - మోదముతోడ గృహస్థధర్మముల్. 195

క. ఎడతెగనిమోహమున నా
పడతిని కవగూడి - కామపరతంత్రుండై
కడుప్రేమనేలుచుండెను
విడువనియనురాగమొదవ - వేడుకలలరన్. 196

క. వ్రతములకును గ్రతువులకును
శతధృతిమొదలైనదేవ - సంఘుంబులకు
న్నతిని వివాహములకు ముని
పతివస్త్రములిచ్చుచుండెఁ - బావనమతియై. 197

వ. భార్యాభర్త లత్యంతానురాగ హృదయులైయుండి 198

చ. గిరివనసాను దేశముల - గీముల సైకతవేదికాది సుం
దరకుముదాలయంబులను - దైవమహీజపుఛాయలందు వా



రిరవుగ ఁదేవతారథము - లెక్కిమనోహర రాచక్రీడలన్
సరసవిలాసభోగముల - సన్నుతలీలల సంచరింపుచున్. 199

చ. అతులితభోగసంపదల - నన్నిటనేమి కొఅంతలేమి నా
సతిపతులుత్తమస్థితిని - సాధుజనాదరణంబుఁబూని శ్రీ
పతి మతినుంచి దేవనుత - పావనకీర్తి వహించి వేద స
మ్మతనుతమార్గమెంచి జన - మాన్యులునై చరియించుచుండగన్. 200

## భద్రావతి సంతానమునకై దుఃఖించుట.

ఉ. సంతతిలేనిచింత కడు - సంకటమాత్మఁజనింపఁజేయ నా
యింతినిరంతరంబు పర - మేశ్వరుసన్నుతిఁ జేసి మ్రొక్కి శ్రీ
మంతులమైనమాకు సుకు - మారకుమారులు లేమిఁజేసి నీ
వెంతసురేంద్రభోగముల - నిచ్చిననేటికటంచు నేడ్చుచున్. 201

చ. ఇహపర సౌఖ్యసంపదల - నిచ్చుకుమారులు లేక యుంట నీ
మహిగలవారలందు నవ - మానముఁగల్గునటంచు నెంచి తాఁ
సహజమనంబుతో మగని - సన్నిధిఁ జేరివచించెనిట్లు నీ
గహనమృగాళికంటె చెడు - కర్మమొనర్చితి నేనదెట్లనన్.
202

ఉ. కోరినసార సౌఖ్యములుఁ - గూర్చినదైవము నాకు దా కులో
ద్ధారకుడొకుమారు జని - తంబొనరింపక ఁబోయెఁబూర్వమే
దారుణపాపముల్సలిపి - ధాత్రినికోమలినైతి నోవనిన్
భూరుహమైజనించినను - పూతయుకాయయులేక యుండునే. 203

క. జన్మంబెత్తి నయందుకు
చిన్మయుఁడగుముద్దుసుతుని - జేకొనిరారా

మన్మథమొలకాయని మదిఁ
దన్మయమునుజెందనట్టి - తనువదియేలన్. 204

వ. అని యవ్వనితామణి మనంబున బెనంగొనుదుఃఖమున, 205

ఉ. కన్నులబాష్పధార చను - గట్టులపైఁబడి పొంగిపొర్లి యా
పెన్నవిధంబుఁబారఁగడు - బేలతనంబున నేడ్చెనిట్లు తా
నన్ననికోకిలస్వరము - చాడ్పునరాళ్లఁగరుంగభర్త పా
దోన్నతపద్మయుగ్మముల - నూతగఁగైకొని పుత్రహీనతన్. 206

చ. అదిగనిభావనార్షి నిజ - మౌ ననిమిక్కిలి నేడ్చుచున్న యా
ముదితనులేవనెత్తి విను - ముద్దియ యాదనుజాంతకుండు తాఁ
హృదయమునందునీకు గల - యిచ్చనుపూర్ణముఁజేయుఁగాన స
మ్ముదమునరమ్మువేగ కడు - ముచ్చటతోడ రమేశుగొల్వఁగన్. 207

చ. అతడుసమస్తకల్మషము - లంతముఁజేసి పురందరాది శ్రీ
యుతులనుబ్రోచినట్టి మహి - తోన్నతభవ్య చరిత్రుడంచు తాఁ
సతిఁజతఁగూడి మౌనికుల - చంద్రుండనంత గుణాఢ్యుడైన శ్రీ
పతిఁగననేగి దీనజన - పాలిటికల్పమహీజుడంచొగిన్. 208

ఉ. క్షీరసముద్రమధ్యమున - శేషునిపై శయనించియున్న యా
వారిజనాభువేద గణ - వర్ణితునాత్మఁదలంచిమ్రొక్కి నీ
పేరుదలంచువారలకు - పెక్కుభవంబులఁజేయుపాపముల్
దూరములౌనటంచు విను-తుల్ దగఁజేయుదు రార్యసంఘముల్ 209

శా. శ్రీకాంతాత్మసరోజమిత్ర సురరా - ట్సేవ్యాగమోద్ధార భూ
లోకాతీత నిరంతరార్యగుణ హృ - ల్లోలాజగన్నాథ సు
శ్లోకానంద దయాంతరంగ మునిరాట్ - స్తుత్యప్రభావోన్నతా
రాకాపూర్ణశాంకకీర్తి నిలయా - రక్షింపుజ్ఞానోదయా. 210



క. అనియివ్విధమున జగదా
వనునాదిసు రేంద్రముఖ్య - వర్ణితచరితున్
మనమునవానందాంబుధి
మునిఁగిమహాముదమునందు - మునివరుఁగనియున్. 211

క. ఇందీవరాక్షుఁడపుడా,
నందాంబుధినోలలాడి - యాతనినుతి కిం
పొంది తనముందునిల్వగ
సుందరముగ మౌనివనియ - శోభితనియతిన్. 212

క. కరసరసీరుహములు రెం
డిరవుగఁజోడించివినయ - మేర్పడ హృదయాం
తరమున గడుభక్తిని సు
స్థిరముగ నెలకొల్పివినుతిఁ - జేయఁదొడంగెన్. 213

సీ. వందనమరవింద - మందిరాత్మసరోజ
మార్తాండరుచిర స - మాననీకు
యభివాదనము జగ - దభినవమృదుపాద
పంకేజసురరాజ - ప్రణుతనీకు
దండముబ్రహ్మాండ - భాండమండితగర్భ
పరిపూర్ణనిర్మల - భావనీకు
జోహారువేద సం - దోహగేహామల
ప్రస్తుతానంద సం - భరితనీకు

తే.గీ. మ్రొక్కులిడియెద ముల్లోక - మూర్తినీకు
నంజలిఘటించెదను పర - మాత్మనీకు

శిరమునొగ్గెదసద్గుణ - శీలనీకు
యేనమస్కృతులిడియెద - నిదియెనీకు. 214

చ. గురుతరసంపదాళులను - కోమల తారగణంబులున్న శ్రీ
కరసుతసోమసంభవము - ఁగాకగృహస్థుని పూర్వకర్మ బం
ధురమగు నంధకారమెటు - దూలియు నైహికసౌఖ్యసంపదల్
దిరిమతిప్రాప్తమంది విను - తింగనుయోగ్యతగల్గనిమ్మహిన్. 215

క. తనజననీజనకులకును
తనవంశీయులకుధర్మ - తత్త్వజ్ఞులకున్
తనగోత్రజనితపుణ్యుల
కును సురకల్పకముఁగాదె - కొడుకొకడున్నన్. 216

క. సుతుఁడుచతుర్దశతరములఁ
గతపితరుల కిహపరంబుఁ - గల్గించెడు ను
న్నతకామధేనువనుచును
శ్రుతలార్యులుఁదెల్పునట్టి - సూక్తులువినమే. 217

క. నీనాభీపద్మంబున
నానలినోద్భవుఁడుఁబుట్టె - నతనియనుజ్ఞన్
మౌనిసుతుఁడైననాకును
సూనులులేకుండఁజేయ - ఁజూచుటఁదగునే. 218

ఉ. ఇన్నివచింపనేల భవ - దీయకృపామహిమంబువల్ల నా
కెన్నిసురేంద్రభోగముల - నిచ్చినమాకులపావనంబుకై
చిన్నికుమాళ్లులేమిఁగడు - చింతజనించెడు మాకులోకమం
దున్నత పుత్రహీనగతి - నొందిన జన్మమదేలమాధవా. 219



పంచచామరము, సరోజనాభనీదుపాద - సారసంబులాత్మలో
స్మరించువారిపూర్వపాప - సంఘముల్ నశింపవే
నిరాపరాధులైనమాకు - నీవెదిక్కుఁగాన మా
మొఱాలకించిబ్రోవుమయ్య - మోహనాంగ సత్కృపన్. 220

క. అనివేడుచున్న మునిఁగని
వనజాక్షుండిట్లుఁబల్కె - వర్ణితు కులపా
వనమూర్తివై ననీకును
తనయులులేర నెడుచింత - తగదికవినుమా. 221

## భావనామునికి విష్ణువుసంతానంబొసంగుట

క. వరజనితపుత్రసంతతి
పరమోత్త మమమరసేవ్య - పావనగుణ శ్రీ
కరమును యశస్కరంబును
సరసానందంబుఁగాన - సత్కృపనీకున్. 222

క. నానాభిపద్మదళములఁ
యేనిచ్చెదనివిగొ శతము - నివిగొనిచనియున్
మానకనేకాదశివ్రత
మూనిననూర్గురుకుమారు - లుదయింతురికన్. 223

క. అనియిచ్చిన గొనివందన
మొనరిచివేదముల మూల - మూర్తియనుజ్ఞన్
తనుబొంది భక్తితోప్రియ
వనితామణిఁగూడిజని ని - వాసస్థలినిన్. 224

చ. అదిమొదలాత్మయందు పర - మాత్ముని నిల్పిభజించినిత్యమున్
వదలకదీనసంతతులు - వచ్చినవారలనాదరించి యా
సదనమునందునార్య జన - సమ్మతినిట్లుపరోపకార మిం
పొదవఁగఁజేయుచుండిరి స-దుత్తముపుత్రులఁగాంచనెంచియున్. 225

క. దశమొంటిపూట యేకా
దశినుపవాసంబునుండి - దైవాజ్ఞను నా
నిశిజాగరంబుతో ద్వా
దశిపారణఁజేసి యన్న - దానంబీడుచున్. 226

క. వారేకాదశివ్రతమిటు
సారానందంబునొదవ - సాంగముగాగన్
శ్రీరమణీశునిగూర్చియు
దారతనొనరించిన వ్ర - తమహాత్మ్యమునన్. 227

క. మునిజేయుమానరక్షణ
మునగలపుణ్యమున దైవ - ముగ తనపతినిన్
యనయంబుగొల్చుఫలమున
గనె తనయులనొక్కశతముఁ - గ్రమమలరారన్. 228

వ. ఇట్లుగనినకుమారులకు నబ్భావనామునీంద్రుండు తత్కాలోచి త
జాతకర్మనామకరణ చౌలోపనయనాదికృత్యంబులాచరించి
బెనుచుచున్న నొకానొక దినంబున, 229

క. తనవంశమూలపురుషులు
ఘనమార్కండేయుఁడాది - గాఁగలబుధులున్
జనుదేరఁబూజలిడితన
తనయుల మ్రొక్కింపవారు - దారహృదయులై. 230



క. అందఱు మార్కండేయుల
నం దగుదురటంచు మౌని - నాయకు లపుడా
సుందరకందార్పాకృతు
లం దనరుచునున్న బౌత్రులం - గనిమదిలోన్. 231

తే.గీ. సంతసముజెంది వీరి వం - శము సమస్త
లోకముల యభివృద్ధి యొౌఁ - గాకయందు
దీవనలుఁజేసి భృగుకుల - దీపుడైన
భావనామునితో నిట్లుఁ - బల్కిరపుడు. 232

క. నీ పూర్వపుణ్యఫలమున
నీ పుత్రకు లుద్భవించి - రిందఱు జగతిన్
గాపాడవస్త్రవిద్యను
యేపుననెటిగింపు మయ్య - యిద్ధచరిత్రా. 233

క. శ్రీరమణీవల్లభు కృప
వీరలుఁజనియించి రమిత - విక్రమ బలవి
స్తారు లుదారులు ధీరులు
కారుణ్యాత్మకులుఁగాన - కడుశీఘ్రమునన్. 234

ఉ. ఆమహనీయమూర్తి కడ - కందటిఁ దోడ్కొనిపోయి వీరికిన్
క్షేమముఁగూర్ప యుక్తమని - జెప్పి మునీంద్రులుపోయిరంత స
త్ప్రేమదలిర్పఁ బల్కఁగల - పెద్దలవాక్యములాలకించి శ్రీ
ధామునిజూడనేగె విది - తంబుగపుత్రులఁగూడి వేడుకన్. 235

క. అత్తరివైకుంఠంబున
జిత్తజసంహారుఁడైన - శివుఁడునువిధి యు

న్మాత్రముగ సర్వనిర్జర
సత్తములుండుట నెఱింగి - సంతోషమునన్. 236

క. తాఁదలఁచిన పనియొకటికి
యాదైవానుగ్రహంబు - నమరుటవలనన్
శ్రీదేవు లొకటనిముడుట
కీదినమే సుదినమని ము - నీంద్రుఁడుఁ గనియున్. 237

సీ. లతగుల్మవృక్ష సం - తతి సురనరమృగ
ముల సృజింపగనేర్చు - మూర్తియొకఁడు
పూర్వజన్మవిశేష - పుణ్యపాపఫలంబు
లనుగూర్పఁ గలిగిన - యనఘుడొకఁడు
కాలనిర్ణయములఁ - గనిపెట్టి విలయంబుఁ
గావింపఁగలిగిన - దేవుడొకఁడు
యజనయాజనదాన - నిజధర్మనిరతికి
స్వర్గభోగములిచ్చు - సరసుడొకఁడు.

తే.గీ. ధీవిశారదులైన ప - తివ్రతత్వ
మమరియుండు జగన్మాత - లాది నొకట
గలసియుండఁగఁజూచు భా - గ్యము లభించె
నింక నాపూర్వఫలము - వర్ణింపవశమె. 238

వ. అనిగొనియాడి హరిహరబ్రహ్మాది దివిజేంద్రులకు దండప్రణా
మంబులాచరించి యామునీంద్రుం డిట్లనియె. 239

క. హరిహరబ్రహ్మాదులు మీ
కరుణారసమునను వీరు - గలిగిరికానన్



పరికించి వంశనియమము
స్థిరముగనొనరించి కీర్తిఁ - జెందింపుడనన్. 240

క. తప్పక నందీశ్వరుఁడును
యప్పద్మజుఁడాది సురలు - నాలోచనకున్
జొప్పడినరీతిజగమున
కొప్పుగ ఁదిలకించుచుండ - నొగినాహరియున్. 241

క. శ్రీవనజభవుని నిర్ణయ
మే వసుమతిశాశ్వతం బ - మేయ నిగమముల్
గావున మునిగర్భోద్భవ
పావనకులనిర్ణయములఁ - బల్కుమటన్నన్. 242

వ. శ్రీమన్నారాయణమూర్తి యనుజ్ఞంగొని భావనామునీంద్రునకు
బ్రహ్మదేవుం డిట్లనియె. 243

సీ. పద్మంబునందు సం - భవమందు నాయాత్మ
భవమందు సుజ్ఞాన - భవుడవీవు
పద్మతంతువుల శో - బన వస్త్రసృష్టిని
గావించి మానము - ల్గాచితీవు
పద్మమిత్రునిపుత్రి - భద్రావతీదేవి
వరియించినటువంటి - వాడవీవు
పద్మనాభునియాజ్ఞ - బడసి యేకాదశి
వ్రతఫలసంతాన - వంతుడీవు

తే.గీ. పద్మసంబంధ మన్నిగా - బడుటవలన
నీ కుమారవరేణ్యు - లీలోకమందు

పద్మశాలీయులనుపేర - ప్రబలి నాదు
వంశ పావనులగుదురో - వరమునీంద్ర. 244

క. నీరేరుహతంతువులను
చీరలనమరించియిచ్చి - శ్రీకరమును బృం
దారకులకుఁగూర్చిన నీ
వారలవంశంబు నాదు - వంశముఁగాదే. 245

## భావనామునిపుత్రులకు హరిహరాదులువంశ నియామకంబులు నిర్ణయించుట.

వ. అనిన శ్రీరమామనోహరుం డిట్లనియె. 246

ఉ. నీరజగర్భునాత్మను జ - నించి మహామునియజ్ఞమందు పెం
పారఁగఁబుట్టినట్టి సుగు - ణాకరవీరికిఁ బద్మశాలులన్
బేరువిధించినాడ నికఁ - బేర్మిని సర్వజగంబులందు నీ
ధీరులుపూజలంది విను - తింగనుచుందురు బ్రాహ్మణాఖ్యులై. 247

వ. అనిన పార్వతీవల్లభుం డిట్లనియె. 248

తే.గీ. వీరి కుదయింపఁగలిగిన - వారికెల్లఁ
గోత్రకారుకులై వీరు - ధాత్రియందు
పరమసౌఖ్యములనుగల్గి - పైవచించు
పద్మశాలీయులని కీర్తిఁ - బడుటెగాక. 249

ఉ. వేదపురాణాశాస్త్ర పర - విద్యలెటింగివిరించిబోలె దే
వాదులలోనమిక్కిలి జ - యంబుయశంబును గాంచియోగ వి
ద్యాదులనభ్యసించి సుగు - ణాలయులై శ్రితపారిజాతులై
యాదికులంబువారలన - నందరిచేనుతియింప నొప్పెడిన్. 250



వ. అనిన నీశ్వరుని నియామకంబువిని విరించి కానందంబుఁజనించి మరల తానా భావనామౌనీంద్రున కిట్లనియె. 251

ఉ. నీవలె వస్త్రరాజముల - నిర్మితులొౘు త్రిలోకవాస సం
సేవనలంది భాను శశి - జీవితకాలము బ్రహ్మవేత్తలై
పావనపద్మశాలికుల - భవ్యులనంజెలువంది నిత్యమున్
భూవలయంబునందు నుతి - బొందుదు రార్యమతానుసారతన్. 252

ఉ. స్నానముసంధ్యయున్ జపము - సత్యముభూతదయా విశేష సం
జ్ఞానము దేవతార్చనము - న్యాయవిచారము రాజయోగ సం
ధాననిదానదానముల - ధర్మముఁదప్పక నైష్ఠికంబులున్
బూనియు నీకుమారకులు - పూజ్యతనందనొప్పు నిమ్మహిన్. 253

క. నినునాదిమూలపురుషుని
గను పూజలొనర్చి యెల్ల - కాలము భక్తిన్
గొనియాడ వీరివంశము
మను రవిశశితార లట్లు - మహితోన్నతిచేన్. 254

క. జీవాంగమానముల నిలఁ
గావఁగఁ జన్మించినారు గావున నీపు
ణ్యావహపుత్రులు తద్విధ
పావనకార్యముల కీర్తిఁ - బడయుదు రెపుడున్. 255

క. ఈనియమ మెవరుమానిన
హీనతనధమాధమమున - నిహపరసుఖముల్
గాననిదారిద్ర్యము గొని
తేనెను బడునీగఁబోలె - ద్రెళ్లుదురవనిన్. 256

చ. నియతిని దప్పకుండ సుర - నేతలలోఁ గదుపుణ్యమూర్తులై
జయమునుబొంది క్రోధమును - జంపి ప్రపంచమునందు సర్వదా
నయగుణ వర్తనంబుగని - నైతికభౌతిక శాస్త్రవేత్త లై
ప్రియమున వస్త్రదానములుఁ - బెక్కొనరించుచు నెల్లకాలమున్. 257

క. దేవాలయోత్సవంబుల
వైవాహికములను దాన - వ్రతజపముల సం
భావన యాగక్రియాదుల
లో వస్త్రములిచ్చి పూజ - లుం గొనదగెడున్. 258

క. సిరికినిపుట్టిలువారును
హరికినియత్తింటి వార - లనదగి సుగుణా
కరులగుచు బహూత్తమ బిరు
దరుదుగఁగొనగలరు వీర - లవనీ స్థలిలోన్. 259

ఉ. నీవు వివేకపూర్ణుఁడవు - నిర్మలమానస వేదశాస్త్ర సం
భావితమూలతత్త్వమవు - భవ్యమహీసురవంశమందు బో
ధావహతత్త్వ వేద్యుఁడవు - న్యాయవిచారివి వీరికెల్ల నీ
పావనవిద్యలిచ్చి భువి - భాసిలఁజేయుము నింకమీదటన్. 260

చ. కృతయుగమందు వస్త్రముల - కింపగు పద్మపుతంతువుల్దగన్
మతినిఁ దలంచుమాత్రమున - మండితమౌవసనంబులౌను నీ
క్షితినటుమీదఁ జేలములఁ - జేయు విధంబెటిగింతుఁదీని మీ
రతులితభక్తితోడ విను - డాత్మఁజలింపక నిర్మలంబునన్. 261

ఉ. దృక్కులవాక్యకర్మముల - త్రేతనుద్వాపర కల్యుగంబులన్
జక్కగవస్త్రసృష్టులను - సల్పగనొప్పెదు న్యాయరీతి మీ



రెక్కడనున్నవైరి జను - లెవ్వరులేమిని మిత్రబుద్ధితో
మిక్కిలికీర్తి cగాంతురు సు - మీయని జెప్పఁదొడంగె నొక్కటిన్. 262

క. మీవంశజాతులకుఁగా
కేవంశమువారికైన - నీవిద్యనిడన్
జీవనహానియెగాకిక
దైవద్రోహము దరిద్ర - దశపథ మమరున్. 263

వ. అని త్రిమూర్త్యాంశ సంబంధంబైన బీజోత్పన్నంబుఁ గావించి బ్రహ్మదేవుం డిట్లనియె. 264

క. కార్పాసబీజములు నివి
యర్పింతుము మీరు దీని - యావలయుగ మం
దోర్పునసృష్టించియు భువిఁ
గూర్పుడువస్త్రముల నెల్ల - కోరిక లలరన్. 265

వ. అని బ్రహ్మదేవుం డిచ్చినబీజంబులంగైకొని తానునిర్ణయించిన నియామకంబులు భావనామునీంద్రుఁడును తనపుత్రులును శిర సావహించినిలుచున్న నయ్యిందిరాదేవి మౌనీంద్రున కిట్లనియె. 266

చ. సరసిజనాళతంతువుల - సారసనాభుఁడొసంగినంత నం
బరములసృష్టిఁజేసి సుర - భర్తలమానముఁగాచు నీవు సో
దరుఁడని యాత్మనెంచితిని - ధర్మదయాపరనీదు పుత్రులున్
జిరతరమైన సంపదలఁ - జెందఁలంచిన సర్వకాలమున్. 267

ఉ. ధాతవిధించుఁ దత్క్రమముఁ - దప్పక సత్కులవృత్తితోడ వి
ఖ్యాతిఁవహించు నాసుగుణ - గణ్యుల గేహములందు నేను సం
ప్రీతినినిల్పి వారలకుఁ బెక్కువిధంబులఁదోడు నీడనై
భూతలమందునుందు జన - పూజిత సంపదలెల్లనిచ్చుచున్. 268

క. అదితప్పి నడచువారల
సదనంబులనిలువనేను - సత్యముగను నిం
పొదవించు తద్విధము సం
ముదినడిపిన వారిఁబ్రోతు - మానకననగన్. 269

వ. భావనామునీంద్రుఁడును తనపుత్రులును నమ్మహాదేవివచనంబు
లాలకించి నమస్కరించి ప్రార్థించుచున్న భవానీవల్లభుండమ్ము
నిపుత్రులం గనుంగొని యిట్లనియె. 270

క. మీరందఱు మాయాజ్ఞలు
మీఱకభయభక్తితోడ - మెలగుచు నియతా
చారప్రవర్తనముల సం
చారములొనరింపుడింకఁ - జనసమ్మతిగన్. 271

క. తలిదండ్రిగురువుదైవము
గల న్యాయములరసియెపుడుఁ - గడుభయభక్తిన్
కులశీలవృత్తివిడువక
నెలమినిజరియింపుఁడని ము - నీశునికనియెన్. 272

క. తగుమునివంశములందున
మగువలఁ గొనివచ్చివీరి - మనములలరఁగా
నొగిపెండ్లిండ్లొనరింపుము
నిగమాగమ వేద్యులగుచు - నెగడువిధమునన్. 273

క. నీపుత్రులతోఁబ్రియమగు
కాపురమునుజేసిమాకుఁ - గడుమిత్రుఁడవై



ప్రాపించువస్త్రరచనముఁ
జూపించుచునుండు మఖిల - శుభవిభవములన్. 274

క. మూర్తిత్రయాంశుడనఁదగు,
కీర్తినిగొనిఁబూజలంది - కిల్మిష హర స
ద్వర్తన సుజ్ఞానము సం
పూర్తిగగని బ్రహ్మపదముఁబొందుమటన్నన్. 275

క. హరునాజ్ఞకపుడు శ్రీహరి
పరమానందంబునంది - బహుసంప్రీతిన్
బిరుదులుఁ ధ్వజములునాదిగ
సుర సంపద లెల్లనిచ్చి - శుభమున ననుపన్. 276

క. వారలొసగినధ్వజములు
శ్రీరమణీయంబటంచుఁ జేకొని లోకో
ద్ధారకుఁడమ్మునితిలకుఁడు
భూరి యశానందహృదయ - పూర్ణతవెడలన్. 277

ఉ. నందనులెల్ల దేవ ముని - నాథమహేశ్వర బ్రహ్మవిష్ణు లా
నందము నంద మ్రొక్కిసుర - నాథులదీవనలంది వారు నిం
పొందగఁగొల్వమౌని బిరు - దోచిత కేతనతూర్యనాదముల్
ముందుఁజెలంగవచ్చి కడు - మోదముతోకనకాద్రిఁజేరియున్. 278

## భావనామునిపుత్రులకు వివాహంబుఁజేయుట

చ. తనకులశీలులైన ముని - దారలగర్భ పయోధిచంద్ర శో
భనగుణ జ్ఞానమానితల - భవ్యవిచారులునైన కన్యలన్

తనయుల కెల్లఁదెచ్చి శుభ - దంబునబెండ్లియొనర్చి పాకసే
నునకొకయంగనామణివి - నోదపులగ్నమునందుఁగూర్చియున్. 279

క. పులులకుఁగావలియుంచిన
బలుడగునాపాకసేను - భటవృత్తికి నిం
పలరారి తనకుగల ధ్వజ
ముల సర్వమొసంగియపుడు - మునిపుత్రులతోన్. 280

క. మీరింకమీదవీనిని
భూరివివేకములతోడఁ - బోషింపుచు నీ
ధారుణి వంశాచారముఁ
గా రక్షణఁ జేయుడంచు - కారుణ్యమునన్. 281

క. కనిపాకసేనునకు ని
ట్లనియెను నాసుతులఁగొల్చి - యాశ్రితనియతిన్
వినయవివేకముతోఁదగు
పనులనుగావించిసుగుణ - భావముమెఱయన్. 282

క. ఇదిమొదలు నీవుననయము
మదశార్దూలంబులాది - మాకుఁగలిగి యిం
పొదవెడు ధ్వజఖడ్గాదుల
ముదమునఁగొని పరమసౌఖ్య - మునుబొందియిలన్. 283

క. పడగలరాజువనంగను
పుడమిన్ బొగడొందినన్నుఁ - బూజించెడు నా
కొడుకులఁగొల్చుచు ననయముఁ
గడుసంతతిబడసి కీర్తి - గాంచుమటన్నన్. 284



క. వినుతించి యతండపుడా
మునికినిమునివర్యతనయ - ముఖ్యులకును వం
దనమొనరిచి పులులంగొని
జనె ధ్వజములఁబూని వింధ్య - శైలంబునకున్. 285

ఉ. అంతట మౌనిపుత్రకులు - నందఱుఁగొల్వఁగ భార్యఁగుడి జం
భాంతకుభోగభాగ్య విభ - వాదిసుఖంబుల నెల్లఁగాంచి ని
శ్చింతవహించి యార్యులకు - సేవలుఁజేయుచు దేవలోకప
ర్యంతము రాకపోకలను - రమ్యతరంబుగ ఁజల్పుచుండగన్. 286

వ. తనపనిబుత్రవర్యులకు - ధర్మపథంబుగఁ దెల్పియుంట నే
దనమున వచ్చి వేడినను - దివ్యదుకూలము లాశ్రితాళికిన్
వినయముతోడనిచ్చి కడు - వేడ్కశుభాదులయందుఁబూజలన్
గొనుచుసమస్త దేవముని - కుంజరులున్ గొనియాడఁనిత్యమున్. 287

క. జననీజనకులఁ గొల్చుచు
వినయంబునవారు నేర్చు - విద్యలనెల్లన్
గనఁజేసి దేవమౌనుల
కనువుగవ ర్తింప భావ - నార్యుండెలమిన్. 288

వ. కాళువాసురుని రాజ్యంబు తనపుత్రుల స్వాదీనంబుఁ జేసినవాడై, 289

క. వనితామణితోడను తాఁ
జని యార్యులవేడి తత్త్వ - సారము మదిలోఁ
గనుచుండి కొంతకాలము
జనసమ్మతిదేశయాత్ర - సలుపుచువనులన్. 290

చ. మునితనభార్యఁగూడుకొని - మోదముతోడను జ్ఞాననిర్ణయం
బునుగని పుణ్యభూములకుఁ - బోవుచునందుమహానుభావులన్
గనుఁగొనివారుఁదెల్పు నిజ - కారణ మూలమెఱింగి పుత్రులం
దునఁగలవాంఛఁజేసి విను - తుల్గొనివచ్చుచుఁబోవుచుం దగన్. 291

**భావనాముని తనపుత్రులను దేశదేశములయందు నిల్పుట.**

చ. భువిఁగలసర్వ దేశములఁ - బుత్రులఁగొందఱినిల్పి దేవతా
ప్రవరులకంబరంబులిడు - పద్ధతినాజ్ఞయొనర్చితాను శ్రీ
ధవభవనీరజోద్భవులఁ - దర్శనపాత్రతనంది భార్యతో
వివిధసుఖానురాగముల - విశ్వమయుండన నార్యసమ్మతిన్. 292

క. తనుప్రాణాయామముఁజే
సినపుణ్యము వలన మున్ను - శ్రీరమ యమృతం
బునునిడిన బలిమివలనను
మునిశాశ్వితబ్రహ్మమట్లు - ముదముననుండెన్. 293

క. అనిసూతమౌనిశౌనక
మునిముఖులకుఁజెప్పవారు - మోదంబున వం
దనమాచరించి బహువిధ
వినుతులుఁగావించిభక్తి - వినయములొదవన్. 294

క. దండక మండలములు మణి
మండిత జపమాలికలను - మానిత నీరా
ట్కుండలములు మృగచర్మము
లండన్ బహుమతులనిడిరి - యాకథకునకున్. 295



క. అదిఁగొనిపరమానందం
బొదవఁగనా సూత్రమౌని - యుత్తమగతి సం
పదలొదవు స్వస్తిఁబల్కుచు
ముదమున నని శౌనకాది - మునిముఖ్యులతోన్. 296

చ. రవిశశితారమండలము - రంజిలునంతకుఁ బంచభూతముల్
దివిజులుఁసర్వ వేదములుఁ - దిక్కులునంబుధులుండు నంతకున్
ప్రవినులమైనయీచరిత - భాసిలునీకథ విన్నశ్రద్ధతోఁ
భువివచియించుచున్న గడు - పుణ్యులకబ్బెడు సర్వసౌఖ్యముల్. 297

చ. రవిశశితారమండలము - రంజిలునంతకుఁ బంచభూతముల్
దివిజులుఁసర్వ వేదములుఁ - దిక్కులునంబుధులుండు నంతకున్
ప్రవినులమైనయీచరిత - భాసిలునీకథ విన్నశ్రద్ధతోఁ
భువివచియించుచున్న గడు - పుణ్యులకబ్బెడు సర్వసౌఖ్యముల్.

క. సరసిజభవసన్నుత సుం
దరనవమన్మథవిలాస - ధర్మనికర శ్రీ
కరకరుణాకర శుభకర
ధరపతిసుత వినుతనామ - దశరథరామా. 298

పంచచామరము. సరోజలోచనామురారి - శంఖచక్రధారణా
పురారివందితాసమస్త - పూజితాఘహారణా
సురేంద్రసేవితాహరీ వి - శుద్ధధీవిచారణా
ధరాధరాపరేశదుష్ట - దానవావిదారణా. 299

గద్య

ఇది శ్రీ సీతారామపరబ్రహ్మ చరణారవిందమరంద పానానంద
మార్కండేయ సగోత్రాపస్తంబసూత్ర భృగుకులపవిత్ర పద్మ
శాలీయవంశ పయఃపారావార రాకాసుధాకర కాకిత్తా
లన్వయోత్పన్న చిన్నిమునిస్వామి సుపుత్ర గటిక వేం
కిటస్వామిప్రియశిష్య శారదా వర ప్రసాదలబ్ధకవితా
ధురంధర సుగుణగణమందిర సహజపాండిత్య
సజ్జనానంద సాహిత్య యార్యజనవినయ
ధుర్య గోవిందదాస కవివర్యప్రణీతంబగు
శ్రీభావనామహర్షి మహాత్మ్యంబను
ప్రబంధంబున సర్వము
తృతీయాశ్వాసము
సంపూర్ణము.
ఓం తత్సత్.
శ్రీ



శ్రీమతి బిట్రా మునెమ్మ - కృష్ణయ్య
ఆలయ ధర్మకర్త
శ్రీ భద్రావతీ భావనామహర్షి ఆలయం,
పాడిపేట - తిరుపతి - 517 503
చిత్తూరు జిల్లా.



# పాడిపేట-శ్రీ కాకితము గోవిందదాస కవి-రచనలు

(కార్వేటినగర సర్వోత్తమ తిరుమలేంద్ర రాజు గారి ఆస్థాన పండితులు 1912-39)

ఆంధ్రనీతిశాస్త్రము, సుగుణ శతకము, ఆర్యశతకము, భగవత్కృతులు,
శ్రీ వేంకట శైలనాయక శతకము, బలగరుడ సత్యగర్వాపహరణ, పురూరవ చరిత్ర,
పద్మావతీ వివాహమహోత్సవ నాటకము, భావనామహర్షి మాహాత్మ్యము,
తిరుపతి శ్రీ వేంకటేశ్వర శతకము , భజనకృతులు రచించిరి.